విషాద సారంగధరము

(నా ట క ము)

క ర్త


ఆంధ్రనాటక పితామహ

శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు

సంపాదకుడు

డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు





ప్ర చు ర ణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు,

హైదరాబాదు.4

Vishada Saraugadharamu— A Telugu Classical Drama by Dharmavaram Ramakrishnama charyulu, Editor Dr Ponangi Sri Rama Appa Rao.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు - 500 004.

ప్రచురణ . 348

ప్రథమ ముద్రణ : 1983

ప్రతులు : 2,000

వెల : రూ. 7-00

ప్రచురణ :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు - 500 004.

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్
హైదర్ గూడ, హైదరాబాదు - 500 001.

తొలి పలుకు

రూపకప్రక్రియతో తెలుగువారికి నన్నయ్య కాలం నుంచి చక్కని పరిచయం ఉన్నది. అయితే పంతొమ్మిదవ శతాబ్దం ఉత్తరార్థంలో కాని నాటక రచన తెలుగులో ఆరంభం కాలేదు. సంస్కృత నాటకాలను మన ప్రాచీనాంధ్ర కవులు ప్రబంధాలుగా మలచగలిగినారే కాని యథాతథంగా అందించలేక పోయినారు. సంస్కృతరూపకాలలో వివిధ ప్రాకృత భాషా ప్రయోగం మనకు కనిపిస్తుంది. సంస్కృతాన్ని తెనిగించి, ప్రాకృతాన్ని ఏ భాషలో తెనిగించాలన్నది ఆ కాలం కవులకు ఒక పెద్ద ప్రశ్నగా ఉండేదేమోనని సాహిత్య విమర్శకులు అభిప్రాయపడినారు.

కడచిన శతాబ్దంఉత్తరార్ధంలో పాశ్చాత్య, పారసీ నాటకాల ప్రభావం వల్ల తెలుగులో కూడా నాటకాలు వెలువడినవి. ముందు అనువాదాలు, తరువాత స్వతంత్ర రచనలు వచ్చినవి. రచనలోనూ ప్రయోగంలోనూ పాశ్చాత్య ప్రభావం అలుముకున్నది.

తెలుగు, సంస్కృతం, కన్నడం, ఇంగ్లీషు భాషలలో అతివేలమైన అభినివేశాన్ని, సంగీతకళలో మున్నత ప్రజ్ఞాపాటవాలనూ సంపాదించుకున్న ధర్మవరం రామకృష్ణమాచార్యులు ప్రాచ్య పాశ్చాత్య నాటక రచనా ప్రయోగ లక్షణాలలోని వైలక్షణ్యాలను సందర్శించి అనేక నాటకాలు రచించి, ప్రయోగించినారు. తాము సిద్ధహస్తులైన నటులుగా, కుశల ప్రయోక్తలుగా రాణకెక్కి 'ఆంధ్ర నాటక పితామహ' అనిపించుకున్నారు.

విషాద సారంగధర నాటకం పాశ్చాత్య భాష ప్రపంచంతో ప్రభావితమైనట్టిది. తెలుగులో తొలి విషాదాంత నాటకం.

ఎన్నో మార్లు ముద్రణ పొందినా ఇప్పుడు ప్రతులు లభ్యం కావడం లేదు. సాహిత్య అకాడమీ చక్కని పీఠికతో, అనుబంధాలతో ఈ నాటకాన్ని పునర్ముద్రించి అందిస్తున్నది.

ఈ నాటకంలోని ప్రాశస్త్యాన్ని ఉగ్గడించిన ఆచార్య తణికెళ్ల వీరభద్రుడు గారి ఆంధ్ర, ఆంగ్ల వ్యాసాలను కూడా జతపరచి ప్రచురిస్తున్నాము.

తెలుగు నాటక వికాసాన్ని గూర్చి పరిశోధించి డాక్టరేటు పట్టాను సంపాదించిన డా॥ పి. ఎస్ ఆర్. అప్పారావు గారు ఈ సంపుటికి చక్కని పీఠికను సమకూర్చి పరిత్యలోకానికి అనేక నూత్నాంశాలను వివరించినారు. అకాడమీ పక్షాన డా॥ పి. ఎస్. ఆర్ అప్పారావు గారికి ధన్యవాదములను సమర్పించుకుంటున్నాను

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి

ఉపోద్ఘాతము

చిత్రనళీయముం బ్రకటించి యెన్నియో యేండ్లాయె. ఆ నాటకము నాలుగు కూర్పుల వెలసె. దానిం గుఱించి యెందఱో గుణగ్రాహులు సుధీజనులు ప్రశంసాపత్రములం బంపిరి. వారికందఱికి నా వందనము లాచరించెద. వాని నెల్లఁ బ్రచురింప సమకట్ట కుండుటకు గ్రంథ విస్తర భీతియు నా పొగడికోలునం దనభిలాషమును గారణములుఁ గాని యనాదరము కాని యుపేక్ష కాని కారణములు కావని నొక్కి వక్కాణించుచు క్షమింప విన్నవింతు.

నేను రచించిన యాంధ్ర నాటకములలో నీ విషాదసారంగధర మాఱవది. రెండవ నాటకమయిన సావిత్రీ చిత్రాశ్వము ముద్రాశాల యందున్నది. నెల రెండు నెలలలో వెలువడఁ గలదు. ఈ నాటకమును మఱి యితరములను నిది వఱకుఁ బ్రచురింపఁబడకుండుటకుఁ గారణము లనేకములు. కార్యాంతర ప్రవిష్టుఁడ నై సందున నాపని నాకితరకార్యముల కెడమియ్యదయ్యె. ఎప్పుడైన నవకాశము కలిగెనా సరస వినోదినీ సభకై క్రొత్త క్రొత్త నాటకములు రచించుచు వచ్చితిఁ గాని రచియించిన వాని న్సవరించి ప్రచురింపఁ జాలనైతి. ఇప్పటికిని నీ నాటకము ప్రచురితమై యుండదు. నా మిత్రులు పెక్కండ్రు నా నాటకము లెట్లైనఁ బ్రచురింపుమని మీఱరాని నిక్కచ్చి యొనర్చిరి. తొలుదొల్త నీ నాటకములు గేయ భూయిష్ఠములై యుండుట వాని నట్లే ప్రచురింపఁ సాధ్యము లేదని యెంత నేఁ జెప్పినను వినరైరి. నా శ్రేయోభివృద్ధిఁ గోరు నొక మిత్రుఁడు నా యొద్దనున్న హస్తాక్షర ప్రతినుండి వ్రాసికొని మొదటి సంచిక (Form) యచ్చొత్తించి నాకుఁ బంపెను. ఆ యుద్యమము గాదనఁజాలక ప్రచురించి యున్నాఁడ

ఈ నాటకము 1887 సంవత్సరమునఁ బ్రప్రథమమున బళ్ళారిలోఁ బ్రదర్శింపఁబడియె నాటకమునందలి కథా విశేషమో జనులకుఁ గల యాదరము

విశేషమో కాని, అప్పటినుండి యింతవఱకు వేఱు వేఱు చోట్ల నెన్నిమాఱు లీ నాటకమాడినను, దిదృక్షులకు నెదము సవరించుటయే కష్టముగానుండు. అది యిదివఱకు దృశ్యనాటకమై యుండి యిప్పుడు దోషజ్ఞుల హస్తముల కెక్క సుంకించుచున్నది.

ఈ నాటకము కథ విషయమున నొక్కింత విన్నవింపఁ దగియున్నది. కథయేమో ప్రసిద్ధమైనది ఇదివఱకు ద్విపద కావ్య మొకటియుఁ బద్యకావ్య మొకటియు నీ చరిత్రముఁ బ్రకటించి యున్నవి ద్విపద కావ్యమునందలి కథను బట్టిచూడ, రాజనరేంద్రుఁడు సారంగధరునకై కన్యల నన్వేషించుటలోఁ జిత్రాంగి రూప పటమును దెచ్చినట్టును, నాయమ రూపమునకు భ్రమసి రాజు తానే యామెను బరిణయమాడినట్టును దెలియవచ్చుచున్నది దీనిఁజూడ రాజ నరేంద్రుని దౌరాత్మ్య మెక్కువగా నేర్పడు తన కొడుకున కని నిర్దేశించిన కన్నియ రూపవతిగా నున్నంత మాత్రనే కొడుకును గాదని తాఁబెండ్లియాడుట నీచకృత్యము గదా? ఇఁకఁ బద్యకావ్యములోని కథ విమర్శింప నీ వృత్తాంత మగపడదు.

> "కం. కలరా యిలరాయనికిన్
> గులసతి రత్నాంగి భోగ కుటిలశిరోజా
> తిలకము చిత్రాంగియు నన
> నెలజవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్."

అని చెప్పఁబడి చిత్రాంగిని పెండ్లియైన తర్వాతనే యతనికి సారంగధరుఁ డను పుత్రుఁ డుదయించినట్లు వర్ణింపబడి యున్నది. ఈ సందర్భమునుబట్టి చూడఁ జిత్రాంగి దౌరాత్మ్యము మిక్కిలి యధికముగాఁ గాన్పించె. స్వభావము నకు సయితము విరుద్ధమనిపించె. రాజు భార్యయై గొప్ప పదవినున్న యొక చెలి ముప్పది యైదేండ్లు మించిన యాఁడునఁ దనకంటె మిక్కిలి చిన్నవాఁడైన తన సవతి కొడుకు పావురమునకై తన యింటికిరా నతనిపై దుర్మోహము చూపి యవగద మొనర్చుట స్వాభావికమగునా? ఈ సందర్భములంబర్యాలోలించియే

యొక విధముగా కథ కుదుర్పఁబడి యీ నాటకము పూర్వ రంగమున పఠింపఁ బడి యున్నది. సారంగధరుని వివాహము కొఱకు రాకన్నియలఁ జూచి వారి రూప పటములఁ గొనివచ్చుటకు దేశదేశములకు బ్రాహ్మణుల రాజు పంపుటయు హిరణ్యుఁడును విభావసుఁడును గ్రమముగాఁ జంద్రకళ యొక్కయుఁ జిత్రాంగి యొక్కయుఁ బటములఁ దెచ్చుటయు, నా రెండు రూపముల సౌందర్యాతిశయ మునఁ దారతమ్యము విమర్శింపరాక యా యిరువురు దన యింట నుండుటకై సారంగధరునకుఁ జంద్రకళను వివాహముఁజేసి, చిత్రాంగిని రాజు తానే పెండ్లి యాడుటయుఁ జిత్రాంగి సారంగధరుని మోహించి యుండినను రాజున కాంత రితుఁడైన తన తండ్రిమాట మీఱఁజాలక రాజరాజుం బరిణయమాడుటయు నివి యున్నియు దాన విశదపడు. చిత్రాంగి మోహము విభావసుఁడెఱిగి యుండియు రాజరాజునకుఁగాని సారంగధరునకుఁగాని యా వార్త యెఱిఁగింపకుండుట వలన మహానర్థము ప్రాప్తించుట విస్పష్టమగు. ఈ కథవలనఁ జిత్రాంగి దుర్మోహమున కించుక క్షమాపణ గలిగెడి

ఈ కథయే యప్రశస్తమనియు సవతితల్లి కుమారుని మోహించుట దుర్నీతిదాయకమనియు నాటకమునకుఁ దగినది కాదనియుఁ గొందఱ యభి ప్రాయము. నీతియు దుర్నీతియుఁ బరస్పరాధారములు గల్గినవి. దుర్నీతి యించుకైనన్ బ్రకటింపకున్న నీతికిఁ గాంతిగలుగదు. రావణుని దుర్నీతి లేకున్న శ్రీరామున కంతకీర్తి గలుగునా? దుర్యోధనుని దుర్నీతి లేకయున్నఁ బాండవుల కంతటి ఖ్యాతి కలిగియుండునా? కావున నీతి కుదుర్పవలెనన్న, దుర్నీతి నించుక ప్రకటించియే తీరవలెనని నా సవినయ విజ్ఞాపనము. రుచి భేదములు నభిప్రాయ భేదములున్న నుండుఁగాక.

ఈ నాటకము విషాదాంతముగా నొనర్పఁబడి యున్నది. ఇది క్రొత్త పద్ధతియగుట యెఱుఁగనివాఁడఁగాను. ఆంగ్లేయభాషయం దిట్టి విషాద నాటకము లనేకములు కలవు. నీతిబోధ విషాద నాటకములయందువలె మంగళాంతనాటక ములయందుఁ గలుగఁజాలదని నాకుఁ దప్పని యభిప్రాయము. కావున నీ క్రొత్త పద్ధతి ననుసరించితి. కథలో సారంగధరుని కరపాదచ్ఛేదమైన పిదప సిద్ధుఁ డొకఁ డరుదెంచి కాలుసేతులు మొలిపించెనని వ్రాయఁబడి యున్నది. ఆరసి చూడ విషాదాంతముగాఁ గథ ముగించుటకుఁ గల యభిలాషము సిద్ధుని రాకకుఁ

కారణమైనట్లూహింపఁ దగియున్నది. కాలుసేతులు మరల మొలచుట స్వాభావికము కాదు కావునను, సారంగధరుని మృతియే స్వాభావికముగ నుండుటయే కాక కథయందలి నీతిని పట్టువంగాఁ గలిగించుట కాధారమగుటం జేసియు, నదియే యాదరింపఁబడియున్నది. సారంగధరుని శిక్షించిన పిదప యాకాశవాణి వలనఁ జిత్రాంగి దుర్నీతి రాజునకుఁ దెలిసెనని కథలో నున్నది. ఇంత తెలిసియున్న యాకాశవాణి సారంగధరుఁడు శిక్షితుఁడగుట వఱకు నీ వృత్తాంతము వెలిఁబెట్టని కైలాటమేల యొనర్చెనో తెలియదయ్యె. ఇదియు స్వాభావికముకామి నయ్యాకాశవాణి సాహాయ్య మీ నాటకమునఁ గోరఁబడదయ్యె.

కొందఱీ నాటకమున సారంగధరుని మృతి నీతిదాయకము కాదని నాతో నంగలించిరి. ఎందుఁగాని నీతిపరులకు సుఖమును దుర్నీతిపరులకు దుఃఖమును గలుగుటయే ఫలశ్రుతిలో సంతసమునిచ్చునది యనియు వచించిరి. లోకమున ననుభవమున నట్లు పరిణమించవని నేను వచించితి. సత్పురుషుల కెందుఁగాని ప్రాయికముగా బాధలు వచ్చుటయే మనము కనుచున్నారము. అదిగాక లోకమున జరుగు విషయములలో నెన్నియో పొరఁబాటులు కలవుగదా ? సద్గుణము కలవార లెందఱికో చెప్పరాని దుఃఖములు కలుగుట చూడమా? వానికన్నిటికిఁ గారణములు చెప్పుటకు సాధ్యమా? అట్లే యియ్యెడ ననూహింపవలయు. మంచివాఁడై, ఏకపత్నీవ్రతుఁడై, యణుమాత్రమైన నపరాధమెఱుఁగని మహానుభావుఁడై యున్నవానికిఁ గొంచెమైనను సుఖముం గలిగింపక చంపినందున నాటకమును జూచినవారు సద్గుణములవలనఁ బ్రయోజన ముండఁజాలదని యభిప్రాయపడుదురని కొందఱివారము. అది యాదరణీయము కాదని నా విన్నపము. ఇతర నీతు లెన్నియో దీనియందుఁ బొడకట్టుచుండఁగా నిట్టి యభిప్రాయమెవ్వరికిని గలుగదు. సారంగధరునియం దపరాధకల్పనమే వలయునన్న తనకెప్పుడు శ్రేయముం గోరు ప్రాణసఖుఁడు సుబుద్ధి మాట యింతైనను విననిది యపరాధమే యని యూహించిన నూహింపవచ్చుఁగదా ?

ఈ నాటకము నందలి పాట లొకటి రెండు తప్పఁ జిత్రనళీయము నందువలె ననుబంధముననే ముద్రింపఁబడియె. నాటకమునందలి యనుబంధము సంఖ్యల నెత్తిచూపిన నయ్యెడనుండఁగల గేయములు తెలియు.

ధ. రామకృష్ణమాచార్యుఁడు.

ఈ నాటకమునందలి ముఖ్య పాత్రలు

పురుషులు

ఉద్దండుడు : అపరాధ స్థాపకుడు అం III

నయార్ణవుడు, నీతిజ్ఞుడు, మతిమంతుడు : రాజనరేంద్రుని మంత్రులు. అం. I రం 1, అం. II రం. 3-4, అం. III

రాజనరేంద్రుడు : కథానాయకుడు అం I రం 1-2, అం. II రం 2-3-4, అం. III, అం. IV రం 2, అం V రం. 1-3-4

విభావసుడు : రాజపురోహితుడు పూర్వరంగము, అం II రం. 3

వీరసేనుడు : తలవరి పెద్ద. అం IV రం 1, అం V రం. 2-4

సదయుడు : న్యాయవాది. అం. III

సారంగధరుడు : రాజనరేంద్రుని పుత్రుడు అం. I రం 1-3-5, అం II రం 1-5, అం III, అం IV రం 1, అం V రం 2-4

సుకలుడు : ఆస్థాన విరేఖకుడు అం III

సుబుద్ధి : మతిమంత కుమారుడు. అం I రం 1-3-5, అం II రం. 5, అం. III, అం. IV రం. 3, అం. V రం. 4

హిరణ్యుడు : రాజ పురోహితుడు. పూర్వరంగము.

తలవరులు, పావురమాటవాండ్రు, పౌరులు, వైద్యుడు మొదలగువారు

స్త్రీ పాత్రలు

కమల : చిత్రాంగి దాసి. అం I రం 4, అం II రం. 1, అం V రం. 3

చంపక : మతియొక దాసి. అం. I రం 2, అం. III

చిత్రాంగి : కథానాయిక అం. I రం 2-4, అం. II రం. 1-2-4, అం. IV రం. 2, అం. V రం. 1-2

రత్నాంగి : రాజనరేంద్రుని పెద్ద భార్య అం. IV రం. 1-2, అం. V రం. 4

శ్రీ విషాదసారంగధర తొలి ప్రదర్శనములలో పాల్గొన్న నటులు కొందరు

రాజనరేంద్రుడు	:	దొడ్డి గోవిందరావు రూపనగుడి కేశవరావు
సారంగధరుడు		ధర్మవరం వెంకటకృష్ణమాచార్య.
మతిమంతుడు	:	తె. భీమసేనరావు
నీతిజ్ఞుడు		వై. భీమసేనరావు
సయార్థవుడు	:	బాలాజీరావు
సుబుద్ధి	:	కర్నూలు విశ్వనాథరావు
పావురాల ఆటవాండ్రు పిచ్చివాళ్ళు తలారులు		ఆర్. మాధవ, బాలాజీరావు, గిరి ఆచార్య, ఎస్. పాండు, సి. శేషశాస్త్రులు, ఆరోని రాజారావు, సీనయ్య, చంద్రశేఖరశాస్త్రి
సదయుడు		బాదనహట్టి సేతురామరావు
ఉద్దండుడు	:	బాదనహట్టి శ్రీనివాసరావు
సుకలుడు		సి. హెచ్. గౌడ్ (రావుబహదూర్ చింతాడి హనుమంత గౌడ్)
వైద్యుడు	:	బాదనహట్టి సేతురామరావు
చిత్రాంగి		హెచ్. రాము (హళగొండి రామచంద్రరావు)
రత్నాంగి		బళ్ళారి సుబ్బారాయుడు (అప్పుడు విద్యార్థి)
కమల	:	నాగేశశాస్త్రి
చంపక	:	కూరుగునూరి నరసింగరావు

పీఠిక

(విషాద సారంగధరము)

విషాద సారంగధర రూపకకర్త ఆంధ్రనాటక పితామహ బిరుదాంచితులైన ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు విషాదాంతమైన సారంగధరుని చరిత్రకలది కావున ఈ రూపకమునకు 'విషాద సారంగధరము' అని నామకరణము జరిగినది. ఆచార్యులవారు రచించిన సుమారు 30 రూపకములలో ఇది ఆరవది. క్రీ.శ. 1887 సంవత్సరమున ప్రప్రథమమున బళ్ళారిలో ప్రదర్శింపబడినది. (తొలి ప్రదర్శనములలో పాల్గొన్న కొందరు నటుల పేర్లు ముందు పేజీలో చూడవచ్చును.) ఇది తెలుగులోని తొలి స్వతంత్ర విషాద రూపకమని చెప్పవచ్చు.[1] ముద్రణము మాత్రము చాలా ఆలస్యముగ 1909-12 ప్రాంతాల జరిగినది

తెలుగులో సారంగధర చరిత్రను తెలిపే రచనలలో ఇప్పటికి లభించినంతలో 'నవనాథ చరిత్రము' మొదటిది. ఇది ద్విపదకావ్యం. దీనిని గౌరన క్రీ.శ. 15 వ శతాబ్ది పూర్వార్థంలో రచించాడు తన రచనకు గిరిరాజకవి పద్య ప్రబంధము మూలమని గౌరన చెప్పినాడు కాని, గిరిరాజకవి ప్రబంధమింతవరకు లభ్యముకాలేదు. గౌరన ప్రకారం సారంగధరుడు మాళవదేశంలోని మాంధాతపురాన్ని పరిపాలించిన రాజమహేంద్రుని కుమారుడు ఆ రాజుకు రత్నాంగి అనే భార్య, చిత్రాంగి అనే ఉంపుడుకత్తె ఉన్నారు. చిత్రాంగి దుస్సాహసం వల్ల కాళ్ళు చేతులు నరుకబడిన సారంగధరుని మీననాథుడు అనే సిద్ధుడు కాపాడి,

---

1. షేక్స్పియర్ రచించిన 'జూలియస్ సీజరు' రూపకమును వావిలాల వాసుదేవశాస్త్రిగారు 'సీజరు చరిత్రము' అను పేర పద్య రూపమున అనువదించినారు. ఇది 1876 లో ప్రకటితమైనది.

దీక్ష ఒసంగి, సిద్ధుగావించి, చౌరంగి అనే పేరు పెడతాడు. కథ విషాదాంతం కాదు. అంతేకాదు, ఈ కథకు తెలుగు దేశానికి ఏ విధమైన సంబంధమూ లేదు

క్రీ.శ. 1647 లో 'బాల భాగవతము' అనే ద్విపద కావ్యాన్ని రచించిన దోనేరు కోనేరు నాథకవి కావ్యం చివర చంద్రవంశపురాజులవివరాలు పేర్కొంటూ భానుమతీ విమలాదిత్యుల పుత్రుడు రాజరాజనరేంద్రుడనీ, అతడు రాజమహేంద్ర వరమను పేర రాజధానిని కట్టించి వేంగిదేశము నేలెననీ, అతని పెద్ద కొడుకు శాంతమూర్తి అయిన సారంగధరుడు పినతల్లి వంచన కలిగిన ఆపదనుగడచి చౌరంగి అనే సిద్ధుడు అయ్యెననీ తెలిపినాడు [2] కాగా దోనేరు కోనేరు నాథకవి సారంగధర చరిత్రను తెలుగు దేశానికి ముడిపెట్టాడనటం స్పష్టం. దీనికి ప్రారంభం కోనేరునాథకవే చేశాడో, లేదా అంతకు ముందే ఇది తెలుగు దేశంలో ప్రచారంలో ఉందో తెలియదు

భాస్కర శతక కర్త అయిన మారన వెంకయ్య ఒక పద్యంలో సారంగ ధర చరిత్రను ఇట్లా పేర్కొన్నాడు

"అంగన నమ్మరాదు, తన యంకెకురాని ఐహోబలాఢ్యు వే
ధంగుం మాయలొడ్డి చెఱుపందలపెట్టు, వివేకియైన సా
రంగధరున్ ఒదంయులు కరంబులు గోయగఁజేసెఁ దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులు పన్ని భాస్కరా !"

ఈ పద్యంవల్ల చిత్రాంగి సారంగధరునకు పినతల్లి అవునో కాదో తెలియటం లేదు కాని, తెలుగు దేశంలో ఈ కథకు గల చిరకాల పరిచితిని మాత్రం స్పష్టం చేస్తున్నది (భాస్కర శతకకర్త అప్పకవికి పూర్వుడు.)

ఇంక తరువాత చెప్పదగినవాడు చేమకూర వేంకటకవి. ఈయన 'సారంగ ధర చరిత్రము' అనే పద్య కావ్యాన్ని రచించాడు (ఇది విజయ విలాసమునకు

2. చూ కోరాడ రామకృష్ణయ్యగారి 'నవనాథ చరిత్ర' పీఠిక.

ముందరి రచన). వెంకటకవి చిరు మార్పులతో గొంప చెప్పిన కథనే స్వీకరించాడు.

మహిని రాజనరేంద్రుఁడు, మాళవపతి,
రాజ రాజ నరేంద్రుడు, రాజ రాజు
ననఁగఁ బేరెన్నికకు నెక్కి యతిశయిల్లు
నింద్ర విభవుండు, రాజ మహేంద్ర విభుడు
కలరా యిల రాయనికిం
గులసతి రత్నాంగి, భోగకుటిల శిరోజా
తిలకము చిత్రాంగియు, నన
నెల జవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్
అతనికిన్ శక్తిత్రయ
రీతింగడుఁ బెంపు గాంచిరి నయార్ణవుఁడున్
నీతిజ్ఞుఁడు మతిమంతుఁడు
ధీతిలకం బలరఁగా సుధీతిలకంబుల్

—సారంగధర చరిత్రము I. 5-7 ప

అయితే ''ఇక్కడ వేంకట కవి ఒక చిన్న పోకిరి పని చేసినా''డన్నారు దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు[8] ఏమనగా, మాళవ దేశాన్ని మాళవదేశంగానే ఉంచి మాంధాత పురాన్ని 'రాజమహేంద్రము'గానూ, రాజ మహేంద్రుని 'రాజ నరేంద్రుడు'గానూ మార్చినాడు అంతేకాదు రాజరాజ నరేంద్రుడు, రాజరాజు అనేవి రాజనరేంద్రునకు పర్యాయ నామములన్నాడు.

సారంగధరుని కథ రాజమహేంద్రవరానికి ఏనాడో ముడిపెట్టబడింది. అది కాదనలేక, 'కథ సత్యసమ్మతము కాదని మనస్సు నమ్మటం వల్ల, అది మాళవం దేశంలో జరిగింది పొమ్మన్నాడు

8 'జితకాశి' వ్యాఖ్యానసహిత సారంగధర చరిత్ర ముద్రణము (1942)నకు పీఠిక-పుట 48.

తరువాత, క్రీ॥ శ॥ 1656 లో 'అప్పకవీయం' గా ప్రసిద్ధి పొందిన లక్షణ గ్రంథాన్ని రచించిన కాకునూరి అప్పకవి సారంగధరుని నన్నయ్యగారి శిష్యునిగాచేసి, తెలిగి కథను తెలుగుదేశానికి పట్టుకొనివచ్చి అవినాభావ సంబంధం స్థిరపర్చినాడు

"రాజరాజ నరేంద్ర తనూజుఁ డార్య
సఖుఁడు సారంగధరుఁడు శైశవమునంద
నన్నయ రచించు నెఱఁబరసం బొనర్చె
నెల్ల తెప్పరెఱుంగ రీయాంధ్ర భక్తి."
"అతఁడు దన కాళ్లుఁ జేతులు
పతిసెటి ఆరపుందు దరుగ మత్స్యేంద్రుని సం
గతి నవి గ్రమ్మర మొలచిన,
క్షితి సిద్ధుఁ గలసి యొక్క సిద్ధుండయ్యెన్"

—అప్పకవీయం-I. 48-49 ప.

పిమ్మట రాజాల శంభుదాసుడు సారంగధర చరిత్రమును ద్విపద కావ్యముగా రచించినాడు. అందులో రాజమహేంద్రము రాజమహేంద్రవరమైనది దాని ఏలిక ఏదేశంలోకో శంభుదాసుడు పేర్కొనలేదు.

కూచిమంచి తిమ్మ కవి కూడా సారంగధర చరిత్రమును ద్విపద కావ్యంగా రచించాడు (క్రీ. శ 1720) ఇందులో చిత్రాంగి రాజకుమార్తె అయింది. సారంగధరుని కోసం వెదకిన పెండ్లి కూతుళ్ళలో చిత్రాంగి కూడా ఉంది. నేడు సుప్రసిద్ధమైన సారంగధర చరిత్రమునకు తిమ్మ కవి రచన మూలమనటంలో సందేహంలేదు [4]

4. చూ. ఆరుద్రగారి 'సమగ్రాంధ్ర సాహిత్యం' సం. 10 పుటలు-104-105.

పై రచనలేకాక అనేక యక్షగానములు, స్త్రీల పాటలు, నాటకములు మొదలైనవి తరువాతి కాలములో వెలువడినవి సముఖము వెంకట కృష్ణప్ప నాయకుడీ సారంగధర చరితమును గద్య కావ్యముగా రచించినాడు (క్రీ. శ. 18 వ శతాబ్ది).

మొత్తంమీద సారంగధరుని కథ మొదట మాళవదేశంలో మాంధాత పురమున పుట్టి, రాజమహేంద్రమార్గమున వేగిదేశమునకు వచ్చి, రాజమహేంద్ర వరమున స్థిరపడినది మాళవదేశమను మాట మాసిపోయినది. రాజమహేంద్ర వరంలో రత్నాంగి మేడ, చిత్రాంగి మేడ, సారంగధరుని మెట్ట (కాళ్ళు చేతులు నరుకబడిన ప్రదేశం)ఏర్పడినాయి. పిచ్చయ్యశాస్త్రిగారు చెప్పినట్లుగా- ''అంతతో ఆగినదా? గుంటూరు మండలమునను ప్రతిఫలించి గులకరించినది. గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకాలో కృష్ణదరిని 'సారంగుపల్లె' యని ఒక చిన్న గ్రామమును, దానికి సమీపమున 'సారంగధర గుట్ట' యను చిన్న కొండయును, ఆ కొండమీద సారంగధరుని కాళ్ళు చేతులు ఖండింపబడెనన్న కథయును కలవు. కొంచెము శ్రమకోర్చి విచారించినచో అందుకు తగిన స్థలపురాణము కూడా ఆ ప్రాంతముల లభింపవచ్చును నెల్లూరు మండలమునను, కోవూరు తాలూకాలో చిత్రాంగికోట, రత్నాంగికోట అను ప్రదేశములు వెలసినవి గాని, ఎందువల్లనో సారంగధరుని కథ మాత్రమా ప్రదేశములకు ముడిపెట్టబడలేదు ఇట్లే సారంగ ధరుని కథతో సంబంధములేని రత్నాంగి మేడ, చిత్రాంగి మేడ ఉన్న స్థలములు కన్నడ దేశములో హంపి సమీపమున నున్న కంపిలినగర ప్రాంతమునను కలవట!''[5]

వేంకటకవి గౌరస కథను యథాతథంగా గ్రహించికూడా పేర్లలో మార్పు చేయటానికి కారణాన్ని ఊహిస్తూ- ''మహాత్ముల కథలను, మహాపురుషుల జీవిత ములను తమ తమ అభిజనములకు - అనువగుచో అన్వయములకును, అతుకు

5. చూ. జితకాశి వ్యాఖ్యానసహిత సారంగధర చరిత్రము - పీఠిక - పుటలు 52-58

పెట్టుకొని యానందించుట మానవ స్వభావము" అని పిచ్చయ్యశాస్త్రిగారు పేర్కొన్నారు.[6]

అసలు ఇట్టి కథకు మూలం ద్రావిడులలోని మాతుల కన్యోద్వాహ పద్ధతి ఔత్తరాహులైన ఆర్యులకు నచ్చకపోవడమే అయిఉంటుందని కేతవరపు రామకోటిశాస్త్రి గారూహించినారు [7] కాని, ఈ కథతాక, మన హిందూ వేదబ్రాహ్మణ పురాణాది ప్రాచీన వాఙ్మయములలో ఎక్కడను ఒక యువతి తన సవతి కుమారుని కామించి కవయగోరిన వృత్తాంతము కానరాదు. (ఊర్వశి - అర్జునుల వృత్తాంత మిట్టిదికాదు) ఇట్టి కథలు గ్రీకు వాఙ్మయమునందు కలవు. కుమారుడు, తెలియక తల్లినే వివాహమాడి సంతానమును పడసిన కథను ఎస్కిలస్ నాటకీకరించినాడు - ఈడిపస్‌రెక్స్. అది ఉత్తమరూపకంగా నేటికిని విమర్శకులచే ప్రశంసలనందుకొనుచున్నది

సారంగధరుని కథవంటి కథ మహారాష్ట్రి భాషలోనూ, కన్నడ భాషలోనూ ఉన్నట్లు తెలియుచున్నది ధుండి రాజకుమారుడగు మాయా పండితుడు మహారాష్ట్రి భాషలో 'నోవీ' బద్ధముగ విరచించిన గ్రంథము ననుసరించి బచ్చు రామన్నగుప్తగారు 'నవనాథ భక్తుం చరిత్ర' రచించినారు. ఆ కథలలోని 'కృష్ణాగరుడు' అనే రాకుమారుడు సారంగధరునివలె పినతల్లి దుర్మోహమునకు బలి అయినాడు శశాంగనృపాలుడు కౌండిన్య నగర పాలకుడు. ఆతని మొదటి భార్య అయిన మందాకిని యొక్క కుమారుడు కృష్ణాగరుడు మందాకిని మరణానంతరం రాజు భుజావంతిని పెండ్లాడినాడు (ఈమె మొదట కృష్ణాగరునికి ఉద్దేశింపబడినదట!) కన్నడ భాషలోని 'కుమార రాముని కథ' కూడ ఇటువంటిదే. పినతల్లి మర్మోహమునకు గురిఅయిన కుమార రామునకు మరణ దండనము విధింపబడినది అందువేత అందులో కర - చరణ ఖండనము, సుత్స్వేంద్ర

6. పైని పుట 59.

7. చూ. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక - మన్మథ, చైత్రము - పుట-45.

మహిమ, చౌరంగి నామకరణము అనునవి లేవు. మొత్తంమీద ఈ పోలిన కథ లన్నింటికీ ఏదో ఒక మాతృక ఉండి ఉంటుందనీ, మరి మన సారంగధరుని కథయే తొలికథ అయిఉంటుందనీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు తలంచినారు [8] అది సత్యమే కాదగును.

మన సారంగధర చరిత్రమును పోలిన కథలు గ్రీకు-రోమన్ సాహిత్యము అందును కన్పట్టటం ఆశ్చర్యాన్ని కలిగింపగలదు [9] గ్రీకు విషాద రూపకకర్తలు ముగ్గురిలో మూడవవాడగు యూరిపిడస్(క్రీ.పూ. 480-406) రచించిన హిప్పొలిటస్ (Hippolitus) అనే విషాదరూపక మందలి కథ, రోమన్ నాటక కర్త అయిన సెనెకా (క్రీ పూ 4- క్రీ.శ. 65) రచించిన 'హిప్పొలిటస్' లేదా 'ఫేద్రా' (Hippolitus or Phaedra) అనే విషాద రూపకమందలి కథ అచ్చంగా సారంగధరుని కథ వంటివే, అందున తెలుగు కథకు సెనెకా రచన మరింత సన్నిహితంగా ఉన్నది

థీస్యూస్ గ్రీసుదేశపురాజు. హిప్పొలిటస్ మొదటి భార్య కుమారుడు; అందగాడు, నీతిమంతుడు దయానా దేవతకు భక్తుడు రాజు రెండవ భార్య ఫేద్రా ఆమెను సవతి కుమారునిపై మోహము కలిగి తపించుచుండెను. ఇంతలో రాజు కార్యాంతర వ్యాసంగుడై దేశాంతరమేగినాడు.

యూరిపిడస్ ప్రకారం-దాసి తన రాణి యొక్క అస్వాభావిక చర్యకు సిగ్గుపడినప్పటికీ ఫేద్రా కామము బలవత్తరమైనదని తెలుసుకొని, రాకుమారుని ఎట్లాగైనా తీసుకొని వత్తునని చెప్పినది. ఎవ్వరికినీ చెప్పవని ఒట్టుపెట్టించుకొని, దాసి, రాణి అవస్థను రాకుమారునకు తెల్పినది. రాకుమారుడాగ్రహోదగ్రు

---

8. సారంగధర చరిత్ర పీఠిక - పుట - 58.

9 చూ రుద్రాక్షల్ల ప్రతాపరావుగారి వ్యాసము-సారంగధర చరిత్ర [గ్రీకు రోమన్ కథామూలాలు] భారతి-శ్రీముఖ-వైశాఖ సం-పుటలు 668-90, 11)

దయ్యూనా, ఒట్టునకు కట్టుబడి తండ్రికి చెప్పలేదు. కాని గౌరవ హాని రాకుండా ప్రాణత్యాగము చేయుటకు ఫేడ్రా నిశ్చయించుకొన్నది. రాజు తిరిగి వచ్చి, రాణి శవమును చూచినాడు. ఆ శవము చేతిలో ఉన్న ఒక కల్పిత లేఖనుబట్టి ఆమె చావునకు కారణము రాకుమారుని దుష్కార్యమని గుర్తించి, తాను నెప్ట్యూను అను దేవుని వలన పొందిన వరము ఫలముగా తన కొడుకు చావును కోరును. రాకుమారుడు ఒట్టునకు కట్టుబడి, దాసికి తనకును జరిగిన సంభాషణమును దాచిపెట్టి, తాను నిర్దోషినని మాత్రమే చెప్పెను. ఆగ్రహంతో రాజు కుమారుని దేశభ్రష్టుని కూడ చేసినాడు. హిప్పొలిటస్ మరణించిన తరువాత డయానా దేవత వచ్చి, రాజునకు యథార్థము తెలియజెప్పెను. కుమారుని మరణమునకు రాజు దుఃఖించుచుండగా రూపకము ముగిసినది. ఇంక సెనెకా ప్రకారం- ''తల్లీ! మా రాణిపై రాకుమారునికి ప్రేమ కలిగించుము'' అని దాసి డయానా దేవతను ప్రార్థించుచుండగా రాకుమారుడు రాణి అంతఃపురమును ప్రవేశించినాడు ఎంత నచ్చ చెప్పిన రాకుమారుడు వినలేదు. చివరకు రాణి మన్మథ పీడితయై రాకుమారుని మీదపడగా, రాకుమారు డసహ్యించుకొని ఆమెను చంపుటకు కత్తి నెత్తి కూడా స్త్రీ హత్యచేయజాలక కత్తిని అచ్చటనే విడిచి విషాదముతో వెడలి-పోయినాడు. గత్యంతరం లేక, దాసి తన రాణిని రక్షించుటకై అల్లరిచేసి, రాకుమారునిపై నేరము మోపి, అతని కత్తిని నిదర్శనముగా చూపినది. తరువాత రాజు వచ్చినప్పుడు ఆత్మహత్యకు పూనుకొన్న రాణి రాకుమారునిపై నేరము మోపినది. నెప్ట్యూన్ వరఫలముగా రాజు కుమారుని మరణమును కోరును. రాకుమారుని మరణ వార్త వినిన ఫేడ్రా నిజము తెలియజెప్పి, ఆ కత్తిపైబడి మరణించినది. రాజు కూడా తన మరణమును కోరుకొనెను. హిప్పొలిటస్ దుర్మరణమునకు కారణము వీనస్ దేవత యొక్క ఆగ్రహమట! ఆమె కోపంవల్లనే ఫేడ్రాకు సవతి కుమారునిపై ప్రేమ కలిగినదట!

రుద్రాభట్ల ప్రకాశరావుగారు పేర్కొన్నట్లుగా యూరిపిడస్, సెనెకా రచనలు చదివిన పిమ్మట సారంగధర చరిత్రను కల్పించి వ్రాసిన తెలుగు కథకుడు సెనెకా రచించిన రోమన్ రూపక కథను అనుసరించెనని స్ఫురింప

గలదు. 'ఆంధ్ర సాతవాహన రాజుల కాలంలో' నౌకాయానం ఉన్నతస్థితిలో ఉండే దనీ, గ్రీకు-రోమ్ మొదలగు పాశ్చాత్య దేశాలతో దక్షిణాపథం పత్తికి వ్యాపారాలు జరిపేదనీ చరిత్ర తెలుపుతున్నది. నెల్లూరు ప్రాంతాల రోమన్ చక్రవర్తుల నాణెములు దొరకటం ఈ చరిత్రాంశాన్ని మరింత బలపరుస్తున్నది. పాశ్చాత్య దేశాలతో పత్తికి వ్యాపారాల ఫలితంగా పొగాకు, మిరియపుకాయలు, మిరపకాయలు మన దేశానికి దిగుమతి అయినట్లే, గ్రీకు - రోమన్ కథలు కూడ దిగుమతి అయి ఉంటాయి. దేశంలో ప్రచారం పొందిన ఈ కథకు తెలుగు దేశంతో పూర్తిగా ముడిపెట్టినవాడు అప్పకవి. అంతేకాదు, రాజరాజనరేంద్రునకు సారంగధరుడనే పుత్రుడు ఉన్నట్లు, అతడు ఆదికవి అయిన నన్నయ భట్టారకునకు శిష్యుడయినట్లు కూడా కల్పించినాడు. ఇట్లా చేయటంలో ఆంధ్ర శబ్ద చింతామణి నన్నయభట్టారక కృతమని నిర్ధారించటమే ప్రధాన లక్ష్యం అయి ఉంటుంది. కాని భారత కృత్యాదిలో నన్నయ భట్టారకుడు ఉదాత్తంగా చిత్రించిన రాజరాజునకు హైన్యమాపాదించుచున్నానన్న ఆలోచన అప్పకవికి లేకపోయినది.

మూలం మెచ్చటిదైనా, పదహారణాల తెలుగు కథగా మారిపోయింది సారంగధర చరిత్ర. పాశ్చాత్య రూపక ప్రభావానికిలోనైన ఆచార్యులవారు, సారంగధర కథను విషాదాంతంగా రచించటమే సమంజసమని భావించారు. సారంగధరుడు తిరిగి బతకటం వారికి నచ్చలేదు. అందుచేత కథను దుఃఖాంతము చేసి, తదనుగుణంగా కథాగతిని మలచుకొన్నారు. (కన్నడ భాషలోని కుమార రాముని కథ కూడా దుఃఖాంతమైనదే !)

విషాద (లేదా విషాదాంత లేదా దుఃఖాంత లేదా ఖేదాంత) రూపకములు (ట్రాజెడీలు) తొలుత గ్రీకుదేశమున పుట్టి, రోమ్ దేశమున వ్యాపించి, ఆంగ్ల దేశమున షేక్స్పియర్ కాలమున స్థిరపడినవి. ఈ విషాదరూపకముల నాయకులు సహజంగా సత్పురుషులు, ధీరోదాత్తులు కాని, ఏదో ఒక కారణంగా వారు పతనం చెందుతారు. ఆ కారణాలు మూడు నాలుగు విధాలుగా ఉండవచ్చు—

1 మానవ సామాన్యమైన దౌర్బల్యం చేత, లేదా అరిషడ్వర్గ ప్రాబల్యంచేత ఏదో ఒక దోషానికి పాల్పడటం, 2. ధీవిభవసంపన్నులైనప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా ప్రమాదకరమైన నిర్ణయం తీసుకొనటం (error of Judgement), 3 దైవికమైన శక్తిని (fate) అధిగమించలేకపోవటం, 4 మనఃపూర్వకంగా రోపాచరణకు పూనుకొనటం గ్రీసు రూపకాలలో సాధారణంగా పై మూడవ కారణం ప్రాబల్యం వహిస్తుంది. షేక్స్పియర్ రూపకాలలో సాధారణంగా మొదటికారణం ప్రాబల్యం వహిస్తుంది. మాక్‌బెత్, ఒథెల్లో రూపకాలు నాలుగవ కారణమునకు ఉదాహరణములు. ఇంక కింగ్ లియర్ రెండవ కారణమునకు తార్కాణము

గ్రీకుభాషలో విషాద - ఆహ్లాద భేదములచేత రూపకములు రెండు విధములే కాని సంస్కృతభాషలో నాటక-ప్రకరణాది పది ప్రధాన రూపకాలు, నాటికాది ఆరు అన్యరూపకాలు, అష్టాదశ ఉప రూపకాలు ఉన్నవి. కాని, ఇన్ని భేదాలలోనూ విషాద రూపకమన్నది లేదు. విషాద రూపకమునకు ప్రధాన లక్షణము నాయక పతనము లేదా మరణము. విషాద నాయకుడు సత్పురుషుడే అయినప్పటికీ ఇంతకుముందు పేర్కొన్న నాలుగు కారణాలలో ఏదో ఒక కారణంచేత పతనం చెందుతాడు. లోకానికి ప్రతిబింబమనదగిన రూపకంలో కూడా లోకమందువలెనే సత్పురుషులు పతనం చెందటం ప్రదర్శింపవచ్చునని పాశ్చాత్యుల మతము. కాని, భారతీయుల దృష్టి వేరు. వీరి దృష్టిలో నాయకు డనగా ధర్మమునకు ప్రతిరూపము అటువంటి ధర్మమునకు క్షతి కలుగరాదనీ, మానవుడెన్ని కష్టాలు అనుభవించినప్పటికీ చివరకు సుఖమును పొందటం న్యాయ్యమనీ, దుష్టశిక్షణ శిష్టరక్షణ కర్తవ్యములనీ, రూపక ప్రదర్శనంవల్ల మానవునిలో నిరాశ జనింపరాదనీ భారతీయుల ఆశయం గ్రామ్య ధర్మ ప్రవృత్తులైన ప్రజలను ధర్మమార్గ ప్రవృత్తులను చేయటానికే నాట్యసృష్టి జరిగినదని నాట్య శాస్త్ర ప్రథమాధ్యాయము స్పష్టము చేస్తున్నది. కావున, కావ్యంలో కానీ, ఎక్కువ హృదయావర్జకములైన రూపకాలలో కానీ ధర్మ పరాజయాన్ని,

నిరాశను చిత్రించటానికి మనవారు పూనుకోలేదు. అందుచేతనే సంస్కృత భాషలో విషాద రూపక రచనకు తావులేకపోయినది.

అయితే సంస్కృత లాక్షణికులు నాయకమరణమును నిషేధించినారే కాని దుష్టుల మరణమును నిషేధింపలేదు. అధర్మం పరాజయం పొందినప్పుడు దుష్టులు పతనం చెందక తప్పదు కదా! కానీ, ఇటువంటి మరణాలను కూడా రంగస్థలం మీద ప్రదర్శించటం కంటె, సూచింపటం ఉత్తమమన్నారు. ఈ ఆశయమునకు భిన్నమైనది పాశ్చాత్యుల దృష్టి. అసలు, వారి నీతిప్రమాణములే వేరు కదా!

క్రీ.శ. 1860 ప్రాంతాల తెలుగులో ఆధునిక నాటక రచన ప్రారంభమైంది. అప్పటినుంచి 1880 లోపల సంస్కృత లక్షణానుసారంగా స్వతంత్ర రచన, సంస్కృత రూపకానువాదం, ఆంగ్ల రూపకానువాదం, ఆంగ్ల పద్ధతిలో స్వతంత్ర రచన, ప్రహసనం వెలువడినవి. 1880 నుంచి ఈ ఆధునిక రూపకముల ప్రదర్శనలు కూడా ప్రారంభమైనవి. 1880 ప్రాంతాల బళ్ళారిలో ధర్మవరం రామకృష్ణమాచార్యులుగారు రూపకరచనా ప్రదర్శనములు ప్రారంభించేనాటికి తెలుగులో రూపకరచనా ప్రదర్శనములు కోస్తాజిల్లాలలో మాత్రం విరివిగా సాగుతున్నవని చెప్పవచ్చు కాని, ఆ విషయం బళ్ళారివారికి తెలియదు. అంతేకాదు స్వతంత్ర విషాదరూపకరచనకు అచ్చట కూడా ఎవ్వరూ పూనుకొనలేదని చెప్పవచ్చు అందుచేత ఆచార్యులవారే తొలి విషాదరూపకకర్త అవుతున్నారు.

తాము విషాదరూపకరచనకు ఎందుకు పూనుకొన్నారో ఆచార్యులవారే విశదం చేశారు ప్రథమ ముద్రణ పీఠికలో[10] "...ఈ నాటకము విషాదాంతముగా నొనర్పబడియున్నది ఇది క్రొత్తపద్ధతి యగుట యెఱుఁగనివాడఁగాను. ఆంగ్లేయ భాషయందిట్టి విషాదనాటకము లనేకములు కలవు నీతిబోధ విషాద

---

10. చూ. ఉపోద్ఘాతము.

నాటకములయందువలె మంగళాంత నాటకములయందుఁ గలుగఁజాలదని నాకుఁ దప్పని యభిప్రాయము కావున నీ క్రొత్తపద్ధతి ననుసరించితిని ''

తెలుగుదేశంలో ప్రచారంలో ఉన్న సారంగధరుని కథ సుఖాంతమైనదే కదా? మరి మీరు దీనిని దుఃఖాంతంగా ఎందుకు మార్చినారన్న ప్రశ్నకు కూడా ఆచార్యులవారు ప్రథమ ముద్రణ పీఠికలో సమాధానం చెప్పినారు–

''......కథలో సారంగధరుని కరపాదచ్ఛేదమైన పిదప సిద్ధుఁడొకఁ డరుదెంచి కాలుసేతులు మొలిపించెనని వ్రాయఁబడియున్నది ఆరసి చూడ విషాదాంతముగాఁ గథ ముగించుటకుఁ గల యనభిలాషము సిద్ధుని రాకకుఁ గారణమైనట్లూహింపఁదగియున్నది. కాలుసేతులు మరల మొలచుట స్వాభావికము కాదు కావునను, సారంగధరుని మృతియే స్వాభావికముగ నుండుటయే కాక కథయందలి నీతిని పట్టుదలగాఁ గలిగించుట కాధారమగుటం జేసియు, నదియే యాదరింపఁ బడియున్నది సారంగధరుని శిక్షించిన పిదప యాకాశవాణి వలన చిత్రాంగి దుర్నీతి రాజునకుఁ దెలిసెనని కథలో నున్నది. ఇంత తెలిసియున్న యాకాశవాణి సారంగధరుఁడు శిక్షితుఁడగు ముందు నీ వృత్తాంతము వెలిఁబెట్టని కైలాటమేల యొనర్చెనో తెలియదయ్యె.[11] ఇదియు స్వాభావికము కామి నయ్యాకాశవాణి సాహాయ్య మీ నాటకమునఁ గోరఁబడదయ్యె ''

కొందరీకథ అప్రశస్తమైనదనీ, మరి కొందరు సారంగధరుని మృతి నీతిదాయకము కాదనీ ఆచార్యుల వారిని మందలించిరట. వీటికి కూడ ఆచార్యుల వారు తమ పీఠికలో సమాధానము రాసంగినారు–

''...ఈ కథయే యప్రశస్తమనియు, సవతితల్లి కుమారుని మోహించుట దుర్నీతి దాయకమనియు, నాటకమునకుఁ దగినది కాదనియుఁ గొందఱి యభి

11 యూరిపిడస్ రచనలో కూడా హిప్పొలిటస్ మరణానంతరమే దయానా దేవత వచ్చి, రాజునకు నిజం తెలిపింది.

ప్రాయము నీతియు, దుర్నీతియుఁ బరస్పరాధారములు గల్గినవి. దుర్నీతి యుండుకైనఁ బ్రకటింపకున్న నీతికిఁ గాంతి గలుగదు. రావణుని దుర్నీతి లేక యున్నఁ రామునకంత కీర్తి కలుగునా? దుర్యోధనుని దుర్నీతి లేక యున్నఁ బాండవుల కంతటి ఖ్యాతి కలిగి యుండునా? కావున నీతి కుదుర్చవలెనన్న దుర్నీతి నించుక ప్రకటించియే తీరవలెనని నా సవినయ విజ్ఞాపనము. రుచి భేదములు, నభిప్రాయ భేదములున్న నుండుఁగాక.''

''కొందఱీ నాటకమున సారంగధరుని మృతి నీతిదాయకము కాదని నాతో మందలించిరి. ఎందుఁగాని నీతిపరులకు సుఖమును, దుర్నీతిపరులకు దుఃఖమును గలుగుటయే ఫలశ్రుతిలో సంతసము నించునదియని వచించిరి. లోకమున ననుభవమున నట్లు పరిణమింపదని నేను వచించితి. సత్పురుషుల కెందుఁగాని ప్రాయికముగా బాధలు వచ్చుటయే మనము కనుచున్నారము. అది గాక లోకమున జరుగు విషయములలో నెన్నియో పొరఁబాటులు కలవు గదా? సద్గుణము కలవార లెందఱికో చెప్పరాని దుఃఖములు కలుగుట చూడమా? వాని కన్నిటికిఁ గారణములు చెప్పుటకు సాధ్యమా? అట్లే యియ్యెడ నూహింపవలయు. మంచివాడై, ఏకపత్నీవ్రతుఁడై, యణుమాత్రమైన నపరాధ మెఱుఁగని మహాను భావుఁడై యున్న వానికిఁ గొంచెమైనను సుఖము గలిగింపక చంపించుచు నాటకమును జూచినవారు సద్గుణములవలనఁ బ్రయోజనముండ దాంచని యభిప్రాయపడుదురని కొందఱి వాదము. అది యాదరణీయము కాదని నా విజ్ఞాపనము. ఇతర నీతులెన్నియో దీనియందుఁ బొడకట్టుచుండఁగా నిట్టి యభిప్రాయ మెవ్వరికిని గలుగదు. సారంగధరుని యందపరాధ కల్పనమే వలయునన్న, తనకెప్పుడు శ్రేయముంగోరు ప్రాణసఖుఁడు సుబుద్ధి మాట యింతైనను వినని యపరాధమే యని యూహించిన నూహింపవచ్చుఁ గదా?''

విషాద రూపక రచనకు పూనుకొనటంలో కానీ, సారంగధర కథను విషాదాంతముగా నొనర్చుటలో కానీ ఆచార్యుల వారికి ఎటువంటి సందేహాలు లేవన్న సత్యం, పైసమర్థనలవల్ల స్పష్టమవుతున్నది. అయితే ఆచార్యులవారు

తన కృషిలో, అంటే నిర్వహణ శిల్పంలో, ఎంతవరకు కృతకృత్యులైనారన్నది ఇంక పరిశీలింపవలసి ఉన్నది.

నిర్వహణ శిల్పంలో ప్రధానమైన అంశాలు మూడు— 1. ఇతివృత్త నిర్మాణము; 2. రచనా విధానము; 3. పాత్రపోషణము.

1. ఇతివృత్త నిర్మాణము :

దేశంలో బహుళ ప్రచారంలో ఉన్న సారంగధర కథను ఆచార్యులవారు చేపట్టినారు. ఇది కేవలం కథ (Story) మాత్రమే. అంటే పట్టి ముడిసరుకు అన్నమాట! ఈ కథలో కొట్టవచ్చినట్లు కన్పట్టే లోపం ఒకటి ఉంది కాని, దీనిని సంస్కరించుకొని, కావ్యన్యాయమునకు అనుగుణంగా మలచుకోవాలి ఉత్తమ రూపకరచనకు పూనుకొన్న కవి. అప్పుడే అది ఇతివృత్తము (Well-Knit plot) అవుతుంది. మహాభారతంలో సుప్రసిద్ధమైన శకుంతల కథను కాళిదాసు ఇట్లాగే సంస్కరించుకొని మలచుకొన్నాడు. ఆచార్యులవారు కూడా ఇదే పద్ధతిని అవలంబించినారు. మూలకథలో దుష్యంతుడు తప్పుచేసి, లోకాపవాదమునకు జంకిన భీరువు; కాని, కాళిదాసు దుర్వాసశ్శాప వృత్తాంతమును కల్పించి, దుష్యంతుని శీలరక్షణ చేసినాడు. ఇంక సారంగధర కథలో చిత్రాంగి లోలత భోగసలి, ఆమెకు వావివరుసలు లేకపోవచ్చును. కాని, తరువాతి వారు ఆమెను రాజకుమార్తెగాను, రాజు యొక్క రెండవ భార్యగానూ చిత్రించినారు కాగా, పినతల్లి కంటకాపరమున సవతి కుమారుని మోహించినట్లైనది. ఇదే ఈ కథయందలి గొప్ప లోపము.

డయానా, వీనస్ అను వారిద్దరు రోమన్ దేవతలు. వీరిద్దరకు పడదు హిపోల్లిటస్ డయానా భక్తుడు అందుచేత వీనస్‌కు హిపోల్లిటస్ మీద కోపం వచ్చినది. వీనస్ దేవత తన ప్రభావంతో ఫేడ్రాకు హిపోల్లిటస్ మీద గాఢమైన ప్రేమ జనింపజేసినది. రాజునకిది తెలిసినప్పుడు కుమారుని శిక్షింప గలడు. ఈ విధంగా వీనస్ తన కసి తీర్చుకొనటానికి కుట్ర పన్నినది. ఈ దేవతల మధ్య

గల శత్రుత్వం వల్ల ఫేడ్రా, హిప్పోలిటస్‌లు ఇద్దరూ ఆహుతి అయ్యారు కావున గ్రీకు-రోమన్ రూపకములందలి విషాదము దైవాయత్తమైనది. ఫేడ్రా అనుచిత మోహమునకు ఇద్దరు దేవతలకు గల శత్రుత్వము హేతువుగా కల్పింపబడినది. ఇంక కూచిమంచి తిమ్మకవి చిత్రాంగి మోసగింపబడినట్లు కల్పించినాడు. సారంగధరునకు కన్యనన్వేషించే ప్రయత్నంలో రాజరాజు చిత్రాంగి పటమును చూచి మోహపరవశుడై ఖడ్గము పంపి వివాహ కార్యము నెరవేర్చి, చిత్రాంగిని రెండవ భార్యగా చేసికొన్నాడు. తాను చిత్రమందు చూచిన వాడును, రాజును ఒక్కరే కాకుండుటచేత సందేహపడిన చిత్రాంగి చెలికత్తెల వలన సత్యమెరింగి తాను మోసగింపబడినట్లు గ్రహించినది దీనినిబట్టి రాజరాజు యొక్క దౌరాత్మ్యమును, నీచత్వమును స్పష్టమగుచున్నవి. చేమకూర వేంకటకవి కథనం ప్రకారం చిత్రాంగిని రాజరాజు చేపట్టిన తరువాతనే సారంగధరుడు జన్మించి నాడు కాగా చిత్రాంగి సారంగధరుని కంటె వయస్సులో చాల పెద్దది. అంతే కాదు-రాజు భార్య ఈ కథనం ప్రకారం చిత్రాంగి దౌరాత్మ్యం మిక్కిలి అధికమవుతున్నది. ఇటువంటి అస్వాభావికాలను తొలగించుటకు మానవ సహజములైన కారణములను కల్పించుటకు ఆచార్యులవారు ప్రయత్నించినారు పీఠికలో వారే ఇట్లా పేర్కొన్నారు–" ... ఈ సందర్భములం బర్యాలోచించియే యొక విధముగా కథ కుదుర్పఁబడి యీ నాటకము పూర్వరంగమున వచింపఁబడియున్నది. సారంగధరుని వివాహము కొఱకు రాకన్నియలఁజూచి వారి రూపపటములఁ గొని వచ్చుటకు దేశదేశములకు బ్రాహ్మణుల రాజు పంపుటయు, హిరణ్యుఁడును విభావసుఁడును గ్రమముగాఁ జంద్రకళ యొక్కయుఁ జిత్రాంగి యొక్కయుఁ బటములఁ దెచ్చుటయు, నా రెండు రూపముల సౌందర్యాతిశయమునఁ దారతమ్యము విమర్శింపరాక యా యిరువురు దన యింట నుండుటకై సారంగధరునకు జంద్రకళను వివాహముఁజేసి, చిత్రాంగిని రాజు తానే పెండ్లియాడుటయుఁ, జిత్రాంగి సారంగధరుని మోహించి యుండినను రాజునకాంతరితుఁడైన తన తండ్రి మాట మీఱఁజాలక రాజరాజును బరిణయమాడుటయు-నివియన్నియు దానవిశదపడు. చిత్రాంగి మోహము విభావసుఁడెఱిగియుండియు

రాజరాజునకుఁగాని, సారంగధరునకుఁగాని యీ వార్త యెఱిఁగింపకుండుట వలన మహానర్థము ప్రాప్తించుటవిస్పష్టమగును. ఈ కథ వలనఁ జిత్రాంగి దుర్మోహమున కించుక క్షమాపణ కలిగెడి."

ఈ రూపకమునకు 'విషాద సారంగధరము' అని ఆచార్యులవారు నామకరణము చేసినారు. విషాదాంతమైన సారంగధరుని చరిత్ర కలది కావున ఇది విషాద సారంగధరమైనది కావున పేరునుబట్టి, ఇందు సారంగధరుడు నాయకుడు కావలయునని కొందరి అభిప్రాయము. తెలుగులో ఇది ప్రథమ విషాద రూపకము కావటం చేతనూ, ఇది విషాద రూపకమని స్పష్టంగా తెలియజెప్పవలెనన్న కోరిక చేతనూ ఆచార్యులవారు 'విషాద' పదమును ముందు చేర్చినారు కానీ, నిజంగా దానిని చేర్చవలసిన అవసరం లేదనీ, 'సారంగధర' అని కానీ, 'సారంగధర నాటకము' అని కానీ అంతే చాలునని వీరి విమర్శ కాని ఇది సమంజసము కాదు. ఈ రూపకమందలి నాయకుడు రాజరాజు కాని సారంగధరుడు కాదు 'ఈ నాటకము నందలి ముఖ్య పాత్రలు' అన్నచోట 'రాజనరేంద్రుఁడు-కథానాయకుఁడు' అని వ్రాయబడినది. ఈ రూపకము ఆచార్యులవారు జీవించి ఉండగానే ముద్రితమైనది కావున ఆచార్యులవారి దృష్టిలో రాజరాజే కథానాయకుడు. సాధారణముగా నాయకుని బట్టికాని, నాయికను బట్టికాని, ఏదేని సన్నివేశ ప్రాధాన్యమును బట్టికానీ రూపకమునకు పేరు పెడతారు మృత్-శకటిక (=చిన్న మట్టిబండి) నాయకుని దోషిగా నిరూపించి, వాని మరణ శిక్షకు కారణమైనది కావున ఆ రూపకమునకు 'మృచ్ఛకటికము' అని పేరు పెట్టబడినది ముద్ర (=అంగుళీయకము) వలన లొంగిపోయిన రాక్షస మంత్రి కలది కావున ఆ రూపకమునకు 'ముద్రారాక్షస' మన్న పేరు సార్థకమైనది కానీ, ఈ రూపకమందు రాక్షసమంత్రి నాయకుడు కాడు (చంద్రగుప్తుడు నాయకుడు) అట్లే, ప్రస్తుత రూపకమందు సారంగధరుడు నాయకుడు కాక పోయినను, విషాద సారంగధరమన్న పేరు మాత్రము చక్కగా కుదిరినది. ఏకైక పుత్రుడు, సౌజన్యమూర్తి, వంశవర్ధనుడు అయిన సారంగధరకుమారుని కోల్పోవటం అనేది రాజరాజు జీవితంలో అత్యంత ప్రధానమైన విషాద ఘట్టము

అట్టి మహద్దుఃఖము (=విషాదము) నకు హేతుభూతుడైన సారంగధరుని బట్టి ఈ రూపకమునకు 'విషాద సారంగధరము' అన్న పేరు సమంజసమే అవుతున్నది నిజంగా రాజరాజు ట్రాజెడీ నాయకుడవుతున్నాడు.

విషాద సారంగధరము పంచాంక పరిమితము. పాశ్చాత్య లక్షణానుగుణంగా, తృతీయాంకంలో తప్ప, తక్కిన నాలుగంకాలలో రంగ విభజనమున్నది. తృతీయాంకము మాత్రము ఏకరంగమే అయితే ఇది రాజరాజు న్యాయస్థానమునకు చెందిన రంగము. పినతల్లిని బలాత్కరించెనని నిందింపబడిన సారంగధరుని నేరమును విచారించిన న్యాయస్థాన మిది. ఈ న్యాయ విచారణ చాల సుదీర్ఘముగా జరిగినది ఇందులో రాజరాజు "ట్రాజెడీ నాయకుడుగా కాక న్యాయమును పాలించెడి చక్రవర్తిగా దర్శన మిచ్చుచున్నాడు. కనుక నాటక మిచట ట్రాజెడీ తనమును కోలుపోయినది" అని రామకోటిశాస్త్రి గారి విమర్శ. కాని రాజరాజు అప్పటికింకను దుఃఖోపహతుడు కాలేదు ముద్దుల భార్యకు అవమానము జరిగినదను భ్రమలోపడి క్రోధావిష్టుడైనప్పటికీ సహజముగా ధీరోదాత్తుడు కాబట్టి, న్యాయాన్వేషణబుద్ధితో అతడు ధర్మాసనమునందుండి ఓర్పుతో దీర్ఘ విచారణమును చేయించినాడు కావున దీనివలన రాజనరేంద్రుని పాత్ర పోషణకు క్షతి కలిగినదని కానీ, అతని విషాదనాయకత్వముపహతమగుచున్నదని కానీ తలంపనక్కర లేదు అంతేకాదు, రాజరాజు న్యాయపక్షపాతము అతని విషాద నాయకత్వమునకు మరింత వన్నె పెట్టుచున్నది.

"నాటక కర్త న్యాయవాది కనుక ఈ యంశము నింతపెంచి వ్రాసినాడు" అన్న విమర్శ కూడ సమంజసం కాదు ఒకప్రక్క భార్యకు జరిగిన అవమానము, ఇంకొక ప్రక్క ఏకైక పుత్రునిపై దోషారోపణము, మరియొక ప్రక్క తన యింటిలోనే ధర్మచ్యుతి జరిగినదన్న చింత— ఈ మూడింటిచేత సంక్షుభితుడైపోయిన నాయకుని కర్తవ్యతావిమూఢత్వమునకు ఈ సుదీర్ఘ న్యాయవిచారణము తార్కాణమని చెప్పవచ్చు. అంతేకాదు. న్యాయస్థాన విచారణ పద్ధతిలోని దోషాన్ని నిరూపించటానికి ఈ అంశాన్ని ఇట్లా పెంచి వ్రాయటం జరిగిందని

కూడా చెప్పవచ్చు. అయితే ఇదంతా భారతీయుల ధర్మదృష్టి. కాని ట్రాజెడీ శిల్పం ఇందుకు భిన్నమైంది

చిత్రాంగి చేత సమర్థవంతముగా రెచ్చగొట్టబడిన రాజరాజు వెంటనే ప్రతీకారమునకు పూనుకొనటం లేదా ఈదుగాని వివాహము వలని అనర్థకమును గ్రహించిన రాజరాజు పశ్చాత్తాపముతో జీవితాన్ని రోసి, మృత్యువునాహ్వానించు కొనటం- చేసినచో ట్రాజెడీ కథకు మరింత పుష్టి కలిగి ఉండేది ఇంక ఉత్తర రంగంలో రాజరాజు నీతిబోధ చేయటం రూపకంలోని సహజ భాగం కాదు. దానిని మానివేసినా రూపకమునకు లోపము లేదు

ఇంకొక్క విషయము- సారంగధరుని శిక్ష అమలు జరుగుటకు ముందే రాజరాజునకు నిజము కొంత అవగతమైనది. వెంటనే శిక్షను అమలు చేయవలదని వార్తాహరుని పంపినాడు. కాని, ఆతడు విధి వశమున దారి తప్పి, సమయము మించిపోయిన తరువాత వధ్యస్థానమును చేరినాడు. ఆతడు సమయము మించక ముందే అచ్చటికి చేరియున్నచో ఏ బాధయు లేకుండెడిది కాని, అతడు దారి తప్పట అన్నది మరల అదృష్టము (Chance) పై ఆధారపడినది ఇంతకంటె శిక్ష అమలు జరిగిన తరువాతనే రాజరాజునకు నిజము తెలిసినట్లు చిత్రించినచో విషాదభారము మరింత అధికమై యుండెడిది.

గ్రీకురూపకంలో యూరిపిడస్ ఫేడ్రా-హిప్పోలిటస్‌లకు సమావేశమే చిత్రించలేదు. దౌత్యము నెరపిన దాసిని హిప్పోలిటస్ నిరాకరించి దూషించ టంతో పరువుపోయినదని భావించిన ఫేడ్రా ఆత్మహత్యకు పూనుకొన్నది ఫేడ్రా శవం చేతిలో రాజునకు కన్పించిన ఉత్తరం బహుశా దాసి కల్పించినదే ఇంక సెనెకా రచనలో ఫేడ్రా-హిప్పోలిటస్‌ల సమావేశం ఫేడ్రా అంతఃపురం లోనే జరిగింది ఇచ్చట వారిరువురకు జరిగిన సంభాషణకు విషాద సారంగ ధరములోని చిత్రాంగి-సారంగధరుల సంభాషణమునకు చాలా పోలికలున్నవి. పాపకార్యవిముఖుడైన హిప్పోలిటస్ తొందరలో తన ఖడ్గము నచ్చట విడిచి

నాడు. అయినా రాసపూరుని పై నేరము మోపినది ఫేడ్రా కాదు, ఆమెయొక్క దాసి! గ్రీకు-రోమన్ రూపకములలోని రాకొమారుడు (హిప్పోలిటస్) వేటకాడు, ఇది నిజముగా యువరాజోచితమైనది. కాని యువరాజైన సారంగధరుడు సామాన్య యువకునివలె పావురాల ఆటకాడు! అందునా వీధులలో పావురాలఆట ఆడటం యువరాజోచితకృత్యంకాదు అయినప్పటికీ సారంగధరుడు పినతల్లిఇంటికి వెళ్ళడానికి ఇదొక హేతువైనది. యూరపిడస్ రచనలోని ఉత్తరం దాసి కల్పితంకాగా, ఇందులో చిత్రాంగి ఉత్తరం స్వయంగా వ్రాసింది, కాని సందర్భంవేరు, అర్థంవేరు. సెనెకా రచనలో నేరారోపణకు కత్తి ఉపయోగపడగా ఇందులో ఉత్తరీయం, కపదాదులు, పావురము సాధనములైనవి ఫేడ్రాను నిజముగా భూతమావేశించుటచేత ఆమె విమోహితురాలైనది చిత్రాంగి సారంగధరుని సహజంగా భర్తగా ఎన్నుకొని, మోసపోయి, విమోహితురాలైనది. థీస్యూస్‌రాజు కార్యవశమున దేశాంతరమేగగా, రాజరాజు ఎఱుకలరాజు ఆహ్వానమంగీకరించి వేటకు వెడలినాడు

కాగా, విపాదసారంగధర కథావిషయమున వచ్చిన విమర్శలు అంతగా పరిగణనీయములుకావు. మొత్తంమీద కథాగతిని చక్కగా మలచుకొని, వస్త్వైక్యమును సాధించారు ఆచార్యులవారు, కార్యకారణ సంబంధాలను చక్కగా కూర్చి ఇతివృత్త నిర్మాణంలో కృతకృత్యులైనారు.

2. రచనావిధానం :

రూపకం ప్రదర్శన ప్రధానం కావటంచేత కథా విషయంలోకానీ, భాషా విషయంలో కానీ సామాజికులు వెనుదిరిగి ఆలోచించుకొనటానికి అవకాశం ఉండదు. అందుచేత కథలో క్లిష్టమైన కల్పనలు కానీ, అసంబద్ధ కల్పనలు కానీ, భాషలో జటిలత్వంకానీ ఉండరాదు. ఈ అంశాన్ని ప్రాచ్య పాశ్చాత్య విమర్శకులందరూ అంగీకరించినారు. ఇట్లా రచింపబడినవే ఉత్తమ రూపకాలుగా పరిగణింపబడుతున్నవి. కథలో క్లిష్టకల్పనలు, అసంబద్ధ కల్పనలు లేవుకానీ, ఆచార్యుల వారి భాషలో మాత్రం జటిలత్వం ఉన్నది. అలనాడు మహాభారతాన్ని తెలుగులో

వ్రాయటానికి నన్నయ భట్టారకుడు ఘోర రణం చేయవలసివచ్చింది! అట్లాగే క్రీ॥శ 1886 ప్రాంతాల ఆచార్యులవారు తెలుగులో నాటక రచన చేయటానికి చాలా శ్రమపడవలసి వచ్చిందట.[12] తెలుగు భాష నాటక రచనకు తగదనియే ఆనాటి పండితుల అభిప్రాయము అందుచేత, ఆ పండితులను కూడా మెప్పించటానికి ఆచార్యులవారు నాటక రచనకు అనువుగాని ప్రాబంధిక శైలిని ఆశ్రయింపవలసివచ్చింది. ఒకటి రెండు ఉదాహరణములు - రాజరాజు చిత్రాంగితో—

"నీ మనోహరమగు కుసుమకోదండుని కాండ కాండముఁ
బోలె ప్రియహృత్పుటమును ఛేదనం బొనర్పఁ జాలిన కటాక్ష
వీక్షణ మొక్కింత సౌమ్యరీతి నాపైఁ బ్రసరింపఁజేయక కినుక
పూనిన నీ మానాయతి నా ప్రాణానిలములఁ బోనార్పఁ జాలఁగదా?"

(పుట. 7)

చిత్రాంగి స్వగతం :

"...బెల్లిదంపుఁ బగులంపుఁ దమిచే నే భయమును బాసి యెట్లయిన నీ మనోహరాకారు లోఁబఱచుకొన నుద్యమింతును తమకింతును యోచింతును. అయ్యో! నేనెంత ప్రేరేపించినను మాతృసమాన వనితాగమనమున కీసుందరుఁ డొడఁబడునా యని చింతింతును. ఉంకింతును పలవింతును. మహాద్రోహమే, ఘోర పాపమే, యని విలపింతును. మఱియు నుంకింతును, తలంతును, వెతగాంతును, ఏమి సేయుదును?" (పుట.7) మొదటి ఉదాహరణమందు ముసలి మొగుడు పడుచు పెళ్ళాం దగ్గర గొప్పగా మాటాడినాడనీ, రెండవ ఉదాహరణలో అవ్యవస్థిత చిత్తంతో చిత్రాంగి మాటాడుతున్నదనీ సమర్థింపవచ్చును కానీ, ఇట్లా సమర్థించుటకు వీలుకానివి అనేకం ఉన్నవి. వచనరచన గ్రాంథికంలో, అంత్యానుప్రాసలతో, శబ్దాలంకారాలతో సుదీర్ఘంగా ఉంటుంది.

---

12 'చిత్రనళీయం' ప్రథమ ముద్రణ పీఠికలో ఆచార్యులవారు నాటి పరిస్థితులను వివరం చేశారు.

నాటి అభిరుచులకు అనుగుణంగా ఆచార్యులు వారు తమ రూపకాలలో పద్యాలను, పాటలను చాలా విరివిగా వాడినారు. నాడు మన దేశంలో ప్రచారం లోకి వచ్చిన రూపకాలు ప్రధానంగా షేక్స్పియరు రూపకాలు. ఈ రూపకాలలో బ్లాంక్ వెర్స్ అనే ఛందస్సు విరివిగా ప్రయుక్తమైంది. లయాన్వితమైన ఈ ఛందోగమనము పాశ్చాత్య విమర్శకులంగీకరించినదే. అరుదుగా శ్లోకాలు, మరీ అరుదుగా గీతాలు సంస్కృత రూపకాలలో కూడా ప్రయుక్తములైనవి. కానీ ఆచార్యుల వారు వీటిని విరివిగా వాడుకొన్నారు. విషాద సారంగధరములో మొత్తం 62 పద్యాలున్నాయి. ఇందులో సీసాలు ఇరవై ఒకటి! ఇవి కాక, రాగ-తాళ నిరూపణలతో 56 పాటలు అనుబంధంలో ఉన్నవి; ఇవి ఉపయోగ పడే తావులు అసలు రూపకంలో గుర్తింపబడినవి కూడా. అయితే స్థూలంగా పరిశీలించినప్పుడు ఈ రచనలో ఒక లోపం కొట్టవచ్చినట్లు కనపడుతుంది. వచనంలో చెప్పిన భావమే వెంటనే ఉన్న పద్యంలోనూ, పాటలోనూ కూడా ఉంటుంది. ఈ పునరుక్తి రచనా శిల్పమున దోషమే, కానీ, ఆ నాటి పరిస్థితులను ఇచ్చట కొంత వివరించవలసి ఉన్నది. నాడు బళ్ళారి సీమలో ప్రచారంలో ఉన్న రూపకాలలో పద్యాలు, పాటలు విరివిగా ఉండేవి, పాడగలిగినవాడే గొప్ప నటుడన్న భావం కూడా ప్రబలంగా ఉండేది. అందుచేత పద్యాలు పాడగలిగిన వారికి పద్యాలు, పాటలు పాడగలిగినవారికి పాటలు, ఈ రెండూ చేతగాని నటులకు కేవలం వచనం ఉపయోగపడటం కోసం ఈ విధంగా ఆచార్యులవారు వ్రాయవలసివచ్చింది. అందుచేత, ఈ నాటకాన్ని ప్రదర్శింపదలచుకొన్న సమాజం వారు, తమ నటుల సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రూపకానికి ప్రదర్శన ప్రతిని (Stage version) సంతరించుకొనవలసి ఉంటుంది. షేక్స్పియర్ ప్రభృతుల రూపకాలకు కూడా ఇట్లా ప్రదర్శన ప్రతులు ఉంటవన్న సత్యం గమనింపదగినది.

నిరుపమానమైన సూక్ష్మగ్రహణశక్తి, అపూర్వమైన జ్ఞాపకశక్తి కలవారు కావటం చేత ఆచార్యులవారు చిన్నతనంలోనే బహు గ్రంథ పఠనం కావించి, చక్కని పాండిత్యాన్ని, కవితాశక్తిని సంపాదించుకొనటమే కాక అష్టావధానం

అవలీలగాచేసి, కొక్కొండ వేంకటరత్నం పంతులుగారివంటి పెద్దల ప్రశంసలు కూడా పొందినారట. అందుచేత కవితాకళ వీరికి చిన్నతనంలోనే అబ్బింది. ఇది వీరికి రూపక రచనలో బాగా ఉపయోగపడింది. అయితే కొన్ని పద్యాలు, పేలవంగా ఉన్నవి కూడా వీరి రచనలో లేకపోలేదు వచనంలో రూపక రచన పూర్తి అయిన తరువాత, నటులను దృష్టిలో పెట్టుకొని తీరుబడిగా పద్యాలు, పాటలు రచించేవారట! ఇట్లా చేయటంవల్ల కొన్ని పద్యాలు, పాటలు పేలవంగా ఉండటం సంభావ్యమైంది ఇందుకు కారణం రాళ్ళపల్లివారు పేర్కొన్నట్లుగా ''పూర్వోత్తర సందర్భములు, ఆయా పాత్రముల పరస్పర సంబంధము, రస-భావముల ధార-ఇత్యాదులు మనస్సులో జీవంతములై యున్నప్పుడు వ్రాసిన పద్యములకును తరువాత నెపుడో యభిప్రాయము మనస్సులో నుంచుకొని కూర్చిన పద్యములకును భేదముండదా ? మొదటివి కథా ప్రవాహములోఁ జేరినట్లుండును. రెండవవి అందచుకులుగా నుండును''[13]

ఆచార్యుల వారి పద్యాలు కొన్ని ప్రాచీనుల పద్యాలకు అనుకరణాలుగా కన్పిస్తున్నవని రామకోటిశాస్త్రిగారు రెండు ఉదాహరణ లొసంగినారు.

రాజనరేంద్రుడు చిత్రాంగి దుఃఖాభినయమును విశ్వసిస్తూ చెప్పిన సీస పద్యము-

"నిండుచందురుఁబోలు నీ ముద్దు మోము
వనిత! యేకరినుండు వాడఁగాఁజేసె ?''

పై పద్యం కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలోని క్రింది సీస పద్యానికి అనుకరణంగా ఉంది.

''వెలలేని కళలతో వెలయు నీ నెమ్మోము
వనిత! యె వికలాండు వాడు పఱిచె ?'' IV-287 ప.

19 చూ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారి 'నాటకోపన్యాసములు' (1936) పుట 72.

ఆకసమున పోవుచున్న పావురమును సారంగధరుడు ఎర్థించిన సీస పద్యం-

''గగనేందిరారామ కయిసేయురవలచే,
బొలుపారు పాపట బొట్టనంగ''

ఈ పద్యం చేమకూర వేంకట కవి సారంగధర చరిత్రలోని క్రింది సీస పద్యమునకు అనుకరణగా ఉంది-

సవహార సంఘట్టనగ్ర స్తపతయాళు
గగనలక్ష్మీ హా క్తికింబనంగ''

ఆచార్యులవారు చిన్నతనంలోనే బహు గ్రంథ పఠనం కావించి ఉండటం ఎల్ల, వారికి ఆయా పద్యాలు ఆయా ఘట్టాలు ఎల్లప్పుడూ జ్ఞప్తిలో ఉండటం సంభావ్యం అందుచేత పోలికలు కనిపించగలవు. అయితే ఆచార్యుల వారి కల్పనలు ఆ ప్రాచీనుల కల్పనలకు ఏమీ తీసిపోవు.

3. పాత్రపోషణము :

విషాద సారంగధరమున ముఖ్య వ్యక్తులు ముగ్గురు-రాజరాజనరేంద్రుడు, చిత్రాంగి, సారంగధరుడు తరువాత గణనకు రాదగినవారు రత్నాంగి, సుబుద్ధి. ఇంక తక్కినవారంతా తక్కువవారే. ప్రధాన పాత్రలు పోషింపబడిన తీరును ముందుగా వివరించుచున్నాను.

రాజనరేంద్రుని గూర్చిన ప్రస్తావన కొంత ఇంతకుముందే వచ్చినది. ఇతడు సహజముగా ధీరోదాత్తుడే. కాని, స్త్రీలోల్యము అనెడి దోషమువలన ...నముగా కోడలు కావలసిన యువతిని భార్యనుగా జేసికొన్నాడు. అందువలన ...నె. మనస్సులో ఆరని చిచ్చును రగుల్కొనజేసినాడు. అందుకు ఫలంగా,

వంశవర్ధనుడైన ఏకైక పుత్రుని చేజేతుల పోగొట్టుకొన్నాడు దీనితో అతడు జీవచ్ఛవమే అయినాడు. ఆదిలో అరదు తన ఏకైక పుత్రునకు రాజ్యపట్టాభి షేకము చేయదలపెట్టినాడు. తరువాత చిన్న భార్యపై ఎనలేని మక్కువ చూపినాడు. అనగా ఇరువురిపైనను రాజునకు సమానమైన ప్రేమాభిమానములు కలవు. కాని చిత్రాంగి చిత్రాభినయమును తెలిసికొనలేక సారంగధరుడు నిజంగా దోషి అనియే నమ్మినాడు. అయినా ధర్మపాలనపరుడు కాబట్టి సంశయం తీర టానికి న్యాయవిచారణ జరిపినాడు సారంగధరుని కరపాదచ్ఛేదనమునకు ఆజ్ఞ నొసంగి వెడలిపోయిన రాజనరేంద్రుడు రహస్య భవనమునకు బోయి, రోదన మొనర్చుచు పెనుమూర్ఛనందినాడు! నేరము స్థిరపడటంచేత శిక్ష విధించినాడే కానీ వాని పితృహృదయం తరువాత కట్టలు త్రెంచుకొని కంగుపడిపడినది. నిజం తెలుసుకొన్న పిమ్మట, నిరపరాధి అయిన కుమారుని రక్షించుకోవలయు నని ప్రయత్నించినాడు, కాని అప్పటికే సమయం మించిపోయింది.

రాజనరేంద్రుడు రెండుసార్లు ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకొన్నాడు (Errors of Judgement) మొదటిసారి - కోడలు కావలసిన చిత్రాంగిని భార్యనుగా చేసుకొనటం (ఈడుగాని వివాహం), రెండవసారి-చిత్రాంగి చిత్రాభి నయమును నిజమని నమ్మటం ఈ రెండు స్వయంకృతాపరాధాలవల్లనే రాజ నరేంద్రుడు పతనం చెందినాడు, నిజంగా ట్రాజెడీ నాయకుడైనాడు

చిత్రాంగి పాత్రపోషణము కడు కట్టుదిట్టముగా జరిగినది. ఆమె నిజంగా ప్రేమైకమూర్తి. ఆదిలో తలచినట్లు ఆమె సారంగధరునకు భార్య అయిఉన్నచో వారిది నిజంగా ఆదర్శ దాంపత్యమయ్యేదిది కాని రాజు, బ్రాహ్మణుడు కూడా ఆమెను వంచించినారు. సహజమైన ప్రేమను నిర్మూలించుకొనలేక ఆమె పాప మునకు కూడ ఒడిగట్టినది. అయినా ఆమె మరల పంచితురాలైనది ఇంతటితో చిత్రాంగి విచిత్రాంగిగా మారిపోయినది. భగ్న ప్రేమికురాలైన చిత్రాంగి నిర్దోషి అయిన సారంగధరునిపై నేరం మోపి, మొత్తం మీద ఆ వంశనాశనము నకు కారణమైంది. ఆ పాత్ర క్రమోన్మీలనాన్ని ఆచార్య తణికెళ్ల వీరభద్రుడు

గారు తెలుగులోనూ, ఆంగ్లంలోనూ చక్కగా విపులంగా విశదీకరించినారు[14] ఒక తెలుగు రూపకం మీద ఇటువంటి విమర్శ ఆంధ్రాంగ్లాలలో వెలువడటానికి ఇదే మొదలని చెప్పవచ్చు ఆ రెండింటిని సహృదయుల సౌకర్యార్థము 2, 3 అనుబంధములలో ముద్రించినాను అందుచేత చిత్రాంగి పాత్ర పోషణమును గూర్చి నేనింక అధిక ప్రసంగం చేయటం లేదు.

ఇంక సారంగధరుడు. ఇతడు యువరాజు. రేపో మాపో రాజ్యపట్టాభిషిక్తుడు కావలసినవాడు. సర్వసద్గుణోపేతుడు. కాని, ఈతడిందు ప్రతినాయక తుల్యుడైనాడు. పాపకార్యమునకు వెనుదీసినందులకు చిత్రహింసకులోనై ప్రాణములు విడువవలసి వచ్చినది. కాని సారంగధరుని పాత్ర రూపుకట్టలేదని విమర్శించినారు రామకోటిశాస్త్రి గారు. ఇదికొంతవరకు నిజమే. "ఇంక గొన్ని దినములలో నీ వీ భద్రపీఠము నారోహింపనున్నాడవు గదా!" అని రాజనరేంద్రుడు చెప్పగా, ''జనకా ! ఇంకను శతవర్షంబు లీ పీఠ మెక్కకుండుటకు దైవముం బ్రార్థించు చున్నాను" అని సమాధానం చెప్పటం తండ్రి మీద గౌరవానికి చిహ్నమే; కానీ, "... ఏ భారమును లేక నీవు మనినంతకాలము నాడుకొను చుందును'' అనటం యువరాజోచితంగా లేదు. సుబుద్ధి ఎంత హితబోధ చేసినా వినక చిత్రాంగి నగరునకు పోవటం విజ్ఞతకు నిదర్శనం కాదు. ఇదే ప్రమాదకరంగా పరిణమించింది చివరకు. కాని, చిత్రాంగి విషయమున అతడు చూపిన మనోధైర్యము అనన్య సాహసము. అంతేకాదు. పినతల్లి దోషమును చెప్పరాదన్న ఒక నిర్ణయం తీసుకొన్నవాడు తనపై నేరారోపణం జరిగినా, కరపాదచ్ఛేదనం జరిగి చివరకు ప్రాణంపోయినా అతడు తన నిర్ణయాన్ని ఏ మాత్రము

14. చూ ఆంధ్రపత్రిక ఉగాది సంచిక - 1916. త్రివేణి ఆంగ్ల ద్వైమాస పత్రిక - Vol. No. 2 (Mar, Apr 1931). తెలుగు వ్యాసములోని అధికభాగం 'విషాదసారంగధర' ముద్రణములలో కొంత కాలము కనిపించేది,

మార్చుకొనలేదు ఇది అపూర్వమైన ఉత్తమగుణం.[16] ఇటువంటి మేరునగధీరుడైన పుత్రుని కోల్పోవటంచేతనే రాజనరేంద్రుని విషాదం మరింత దీప్తమైంది.

రత్నాంగి రాజుగారి పట్టమహిషి అయినప్పటికీ ఆమె పాత్ర తదుచితంగా తీర్చబడలేదు. సుబుద్ధి "చతురుపాయధురీణుఁడనియు, రాజనీతి విదుఁడనియు, అతీతానాగత దురూహ్య సర్వ విచారపరిణతుఁడనియుఁ బేరునకెక్కిన" మంత్రి మతిమంతునకుఁ దగిన కుమారుడట! ఇట్టివాడు తనకు సంతతసఖుడై యుండుట వలన తన భాగ్యమునకు మేరలేదని సారంగధరుని భావము కాని, ఇంతటి వాని హితబోధ కూడ చెవిని పెట్టకపోవుట సారంగధరుని యందలి లోపము. నిర్దోషి, అయిన ప్రాణస్నేహితుడు శిక్షితుడు కావటంతో పాపం సుబుద్ధికి పిచ్చి ఎక్కినది.

ఇంక తక్కిన పాత్రములు యథోచితములుగా పోషింపబడినవి.

ప్రాచ్య-పాశ్చాత్యులు నిర్వహణ శిల్ప విషయమున సమ ప్రాధాన్యమునే చూపినారు. కాని భారతీయులు రసపోషణ మందెక్కువ మక్కువ చూపగా, పాశ్చాత్యులు పాత్ర పోషణమందును చిత్తవృత్తి నిరూపణమందును ఎక్కువ మక్కువ చూపినారని సాధారణముగా చెప్పుచుందుము నిజం చెప్పవలెనంటే ఇదొక పెద్ద భేదంకాదు. షేక్స్పియర్ ప్రభృతుల రూపకములందు పాత్ర పోషణ కెట్టి ప్రాధాన్యమున్నదో శాకుంతల-మృచ్ఛకటిక- ఉత్తరరామచరిత-ముద్రారాక్షసాదులలోను అట్టి ప్రాధాన్యమే ఉంది. కావున, నాటకోపన్యాసములలో అనంత కృష్ణశర్మ గారు పేర్కొన్నట్లుగా "ప్రాచ్యులకును, పాశ్చాత్యులకును నాటక రచనలో తత్త్వమునందంతగా భేదము లేదు. ఇరువురును ముఖ్యముగా రసోపాసకులే" (పుట-58). కాని వారివారి పరిభాషలలోనూ, నీతి విషయ

15. యూరిపిడస్ రచనలో కూడ హిప్పోలిటస్ దాసికి తాను చేసిన వాగ్దానము ననుసరించి రహస్యమును వెలిబుచ్చలేదు; మరణమునకు సంసిద్ధుడైనాడు.

మునను మాత్రము భేదములున్నవి. పాశ్చాత్యులు భావ సంఘర్షమునకు అధిక ప్రాధాన్య మొసంగుదురు. "శకుంతలను పరిగ్రహించుటా? నిరాకరించుటా?" అని దుష్యంతుడు సందిగ్ధావస్థలో పడిన ఘట్టములవంటి వానియందు కూడా భారతీయులు తద్విపులీకరణమునకు ప్రాధాన్య మొసంగరు. ఇటువంటి ఘట్టాలను కూడా వీరు సూచనామాత్రంగా తేల్చివేస్తారు; కాని పాశ్చాత్యులలో ఇటువంటివి చాలా ముఖ్యములు.

అసలు ప్రాచ్య-పాశ్చాత్యమతములు రెండింటను ఇతివృత్తమునకు అధిక ప్రాముఖ్యముకలదు. రసవంతముకాదగిన కథను ఎన్నుకొని, ప్రతిభావంతుడైన కవి దానిని సంస్కరించుకొని, కార్యకారణ విహితముగా సన్నివేశములను వింగడించుకొని, శిల్పసమ్మతముగా సంవిధానమొనర్చినచో రస-పాత్ర పోషణ ములకాతడు ప్రత్యేకించి శ్రమించనక్కరలేదు, వానిఅంతట అవియే సమకూరగలవు ఇట్లు నిర్మితమైనకథకే 'ఇతివృత్త' మనేపేరు చెల్లుతుందని నాట్యశాస్త్ర వ్యాఖ్యాత అయిన అభినవగుప్తుని నిష్కర్ష. ఆచార్యులవారు స్వప్రతిభతో పైవిధంగా సంవిధానం చేయటంలో సిద్ధహస్తులే అని చెప్పవచ్చు. అయితే దొరలిన దోషాలకు కారణాలు లేకపోలేదు. ఆనాటికి తెలుగులో రూపకరచనకు సుప్రతిష్ఠితమైన మార్గముకానీ, ఆదర్శముకానీ లేదు. విషాద రూపక రచనకు తమకుకూడ అదే ప్రారంభము, నాటిప్రజల అభిరుచికి కొంత తలయొగ్గవలసిన వారై ప్రాబంధిక శైలిని ఆశ్రయించవలసి వచ్చినది. అయినా, మొత్తంమీద ఆచార్యులవారు తెలుగునాటకచరిత్రలో ఒక క్రొత్త అధ్యాయానికి మూలపురుషులైనారు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు పేర్కొన్నట్లు "పది శాకుంతల నాటకములు చేసినంతపని తెలుగువారికిది యొకటే చేసినది". (నాటకోపన్యాసములు - పుట 87).

—పోణంగి శ్రీరామ అప్పారావు

తే॥ గీ॥ కలఁడుగాదె కౌశికగోత్ర కలిత కృష్ణ
మార్యపౌత్రుండు కృష్ణార్యు నగ్రసుతుఁడు
ఆంధ్ర గీర్వాణ కర్ణాటకాంగిలేయ
గీర్విశారదుఁడగు రామకృష్ణ సుకవి

—చిత్రనళీయ నాటక ప్రస్తావన.



ఆంధ్ర నాటక పితామహ

శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు

1853 – 1912

విషయసూచిక



విషాద సారంగధర నాటకము

ప్రస్తావన

[ప్రవేశము : నటుఁడు]

శా. శ్రీరాజీవదళాక్షి తా నురమునన్ జెన్నొంద లోకాళులన్
స్మేరాంకూరమునన్ గృతార్థులయి రాజిల్లంగఁజేయంగఁదాఁ
బ్రేరేపించుచు భక్తసంతతిఁగృపన్ బెంపొందఁగాఁ జేయు నా
సారంగాననుఁడిచ్చుఁగావుత మహైశ్వర్యంబు లెల్లప్పుడున్.

(అనుబంధము - 1)

లోకమున కంతయు క్షేమము గలుగనీ. నటీ! ఇటు రమ్ము

[ప్రవేశము : నటి]

నటి. ఏమి సెలవు ?

నటు: నేఁడు,సరస వినోదముగాఁ జేయఁబడిన విషాదసారంగధర మను నాటకము నభినయింప వలయుఁగదా? పాత్రలన్నియు సిద్ధమయినవా?

నటి: కొదవయేమి ? అంతయు సిద్ధమయినది. ఈ పండిత మండలియె నాదరించువారుండవలయుఁగాక, యెట్టి నాటకములు వెలువడలేవు ?

నటు: కానిమ్ము. ఇంకాలస్యమగును. నీ గానవైశద్యము వినగోరి యీ సదస్సు ఎదురుచూచుచున్నారు ఏదీ! ఏదైనగొంత కృతి నుగ్గడింపుము

నటి: ఆర్యా ! ఏ ఋతువును గురించి వర్ణింతును ?

నటు: నేఁడు ఋతువేమియువలదు ఇప్పుడు రాఁగల [illegible] రాజనరేంద్రుని సభను వర్ణింపుము

నటి. కం. తనరారెడు ఘనతేజో
దిననాథుఁడు రాజరాజు ధీరవరుఁడు భూ

జన మాగధ జనసంతతి
మనసారఁగ సంస్తుతింప మానితుఁ డగుచున్.

(అనుబంధము - 2)

కం. కులశేఖరు లల సచివులు
బలుమంత్రము లొనఁగుచుండఁ బరమానందం
బలరారఁగఁ గలవాణులు
కలగాన మొనర్చుచుండ ఘనవిభవమునన్.

నటు : ఆహా! కామినీ! నీ గానము నవీనము, అనూనము, ప్రవీణము, అసమానము

కం. అలివేణి! నీ మనోహర
కలగాన మనూన మిందుఁగలవారికి ని
య్యలరారు గానమాధురి
తల లూఁపఁగఁజేసె వికచతామరసా!

ఇంకఁ బోవుదము రమ్ము. (నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన.



విషాద సారంగధర నాటకము

పూర్వరంగము

[ప్రవేశము హిరణ్యుఁడను బ్రాహ్మణుఁడు]

(అనుబంధము - 3)

హిర · నాకేమో వేయివరహాలు చిక్కినవి. ఇట్లుగదా యుంచవలయు? ఇటు పది దినములలో నింత సంపాదించితిని ఇట్లే నిత్యమున్న బంగరు గోడలు వజ్రముల మేడలు కట్టవచ్చును. మా రాజనరేంద్రరాజుఁ బోలిన యుదారు డెందైనఁ గలఁడా ? తన కొడుకు సారంగధరునికై కన్యల నన్వేషించుట కొఱకు దేశదేశములకు బ్రాహ్మణుల నంపెను. నేను విదర్భరాజపుత్రిక యగు చంద్రకళాదేవిపటముఁ దెచ్చితి. మా విభావసుఁడు భోజరాజపుత్రికయగు చిత్రాంగిదేవి పటముఁ దెచ్చెను మా యిరువురికి వేయివరాల నిచ్చినాడుగా! భలా! భలా! రాజరాజు వేయేండ్లు బ్రతుకనీ ! సారంగధరున కింకొక నాలుఁగు పెండిండ్లు కానీ. ఇదిగో! విభాసుఁ డిక్కడికే వచ్చునట్లున్నది.

(ప్రక్కకుఁ బోవును)

[ప్రవేశము : విభావసుఁడను బ్రాహ్మణుఁడు]

(అనుబంధము - 4)

విభా : ఆహా! మఱల వేయి వరహాలు వచ్చునట్లున్నది. ఏమి నా పుణ్యము! హిరణ్యుఁడెక్కడ నున్నాఁడో ?

హిర : (ముందటికి వచ్చి) ఇక్కడనే యున్నాఁడు. మిత్రమా! మఱేమి విశేషము?

విభా . హిరణ్యా! ఏమని చెప్పవలెను ? రాజు మఱల నీనాఁడు నన్ను బిలిపించి నీకు నాకుఁ జెరి వేయి వరహాలు వచ్చు విషయము సెప్పి యున్నాఁడు.

హీర : అదియేమి?

విభా : మఱల నీవు విదర్భకు నే భోజపురికిం బోయి చంద్రకళను సారంగ ధరునకు చిత్రాంగిని దనకు నిశ్చయించి రావలయునంట.

హీర . భళిరె భళిరె! (అని గంతులు వేయును)

విభా : అయిన నాకొక్కటిమాత్రము చింతాకరముగా నున్నది. మనము తీసికొనిపోయిన చిత్రపటమును జూచినది మొదలు చిత్రాంగి సారంగ ధరునే ధ్యానించియున్నది. నన్ను రహస్యముగాఁ బిలిపించి తన మనవి సారంగధరుని కెంతెంతో చెప్పుమన్నది. నిన్ను గాకింకొక్కనిఁ బతిగాఁ బడయనని విన్నవింపు మన్నది. ఆమె కెంతాశాభంగము గలిగెను!

హీర : మఱి నీవు సారంగధరునితో నిది చెప్పితివా?

విభా : వల్లకాదు! వేయువరహాల సంభ్రమమునసె నా ప్రౌఢ్వంతయుఁ బోయి నది.

హీర . మఱి యిప్పుడు చిత్రాంగి రాజరాజు నెట్లు పెండ్లియాడును?

విభా : ఎట్లు? మన యాంధ్రరాజు సామాన్యుఁడా? అతఁడు కోరఁగా వలదని యుపరాజు నెవతెయైనఁ బెండ్లియాడునా? అదిగాక భోజరాజు మన రాజున కాంతరితుఁడు. బలవంతముననైనఁ బెండ్లిచేసి యిచ్చును.

హీర : అయిన నిప్పుడు చిత్రాంగియొద్దకుఁ బోయెదవుకదా? ఆమె సారంగ ధరునితో నా విన్నపము చెప్పితివా యన్న నేమి చేయుదువు?

విభా : ఆమెను జూడనేచూడను. విధిలేక చూడవలసివచ్చినా యేదోయొక టొంకు టొంకెదను. ఇప్పుడిదియేల? మనకుఁ బ్రొద్దుబోయెను. పోవుదము. (నిష్క్రమింతురు)



విషాద సారంగధర నాటకము

ప్రథమాంకము

ప్రథమరంగము

రాజరాజనరేంద్రు నాస్థానము

[ప్రవేశము : నయార్ణవ, నీతిజ్ఞ, మతిమంతులు]

మతి — నీతిజ్ఞా! నయార్ణవా! మన రాజుగారి శిరశ్శూల యిప్పుడెట్లున్నదని తెలిసినది?

నీతి — మతిమంతా! నీవు వినలేదా? నేడుదయముననే నయముగా నున్నదని చిత్రాంగి దేవితోఁ గ్రీడించుచుండిరనియు వింటిమి. నయార్ణవా! అదేమిటికి నేఁడు సారంగధరుని నాస్థానమునకు రమ్మని యన్నారఁట!

నయా — అదియేమో తెలియకున్నది మతిమంతా! నీ వేమైన నెరుఁగుదువా?

[ప్రవేశము సేవకుఁడు.]

సేవ — అమాత్యచంద్రులారా! యువరాజుగారు విచ్చేయుచున్నారు

(అందఱు లేచెదరు)

[ప్రవేశము. సారంగధరుఁడు, సుబుద్ధి.]

సారంగ — మతిమంతా! నన్నెందులకు రాజుగారు పిలిపించియున్నారు?

మతి — ప్రభూత్తమా! ఇపుడే తెలియఁగలదు.

సారంగ — సుబుద్ధీ! కూర్చుండుము. (తండ్రికి నమస్కరించి సుబుద్ధి కూర్చుండఁగా) మతిమంతా! నయార్ణవా! నీతిజ్ఞా! మీకందఱకుఁ గుశలమా?

మతి — జగద్విదిత పరాక్రమాంచితుఁడై ధరాపాలనము సమబుద్ధి నొనరించుచున్న రాజనరేంద్రుని కొలువున నున్నవారిని "క్షేమమా" యని యడుగ వలయునా? యువరాజా! నీకు సంతోషమే కదా?

సారంగ : మతిమంతా ! నా తండ్రి నాకేమిటఁ గొఁడవ చేసియున్నాఁడు ? ఆదిగాక చతురుపాయధురీణుఁడనియు, రాజనీతివిదుఁడనియు, అతీతానాగత దురూహ సర్వవిచార పరిణతుఁడనియుఁ బేరున కెక్కిన నీ యట్టి వానికిఁ దగిన కుమారుఁడని వాసిఁ గాంచిన యీ సుబుద్ధి నాకు సంతతసఖుఁడై యుండుటవలన నా భాగ్యమునకు మేరయే లేదు.

కం. మతిమంత! నీకుమారుం
డతిశయ నయవేది బహుగుణాఢ్యుఁడు, నాకున్
హితుఁడై సఖుఁడై చన స
మ్మతి నాభాగ్యం బది యసమానముగాదే?

మతి. ప్రభుచంద్రా ! నన్ను గాని నా కొడుకుం గాని యింతగాఁ బ్రశం సింపవలయునా ! సర్వజ్ఞుఁడవు సర్వజ్ఞశేఖరుఁడవగు సారంగధరుఁ డవు. శుక్లపక్ష క్షపాధ్యక్షు చంద్రమున విలసిల్లు నీ యెదుట నీ సుబుద్ధి రీతి యెంత ?

కం భూపాల! నీమనీషా
వ్యాపారము భానుకాంతివలె రాజిల నా
పాపని ధిషణ యది దివా
దీపంబగుఁ గాదె నామదిం దలపోయన్.

సారంగ మతిమంతా ! స్వనిందయు, పరస్తుతియు సుధీజనులకు నైజము, కావుననే...

[ప్రవేశము . సేవకుఁడు]

సేవ : మంత్రిసత్తములారా ! రాజుగారి స్వారి

[ప్రవేశము : రాజరాజనరేంద్రుఁడు]

రాజ మంత్రిశ్రేష్ఠులారా ! నా రాకకుఁ గొంత యాలస్యమాయెను

నయా :
నీతి :
మతి :
} ప్రభువు నాజ్ఞ !

రాజ : సారంగధరా! సర్వశాస్త్రోపపత్తిగల నీకు రాజనీతియు, ప్రభుత్వ భంగియు నలవఱుపవలె నని నిన్ను బిలిపించితి. ఎట్లును నింకఁ గొన్ని దినములలో నీవి భద్రపీఠము నారోహింప నున్నాఁడవు గదా?

సారంగ : జనకా! ఇంకను శతవర్షంబు లీపీఠ మెక్కకుండుటకు దైవముం బ్రార్థించుచున్నాను.

రాజ : పుత్రా! నీవు నా యాయుర్వృద్ధి నభిలషించుట విహితమే. అట్లే కానిమ్ము. ఉండినను రాజ్యభారధురంధరుఁడవై పృథివీపాలనము నీ వొనరింపఁ గన్నులారఁ జూచి సంతసింపరాదా? నీవు రాజ్యభారవహనక్రమము నభ్యసింపవలయు ననియే నా కోరిక. ఇందు మూర్తిత్రయరూపముననున్న యీ మంత్రిత్రయము వలన సర్వనీతులు శ్రవణానందముగా వినవచ్చును.

(అనుబంధము-5)

సారంగ : అయ్యా! నీ యాదేశము వేదమంత్రము సర్వ పరిచయము వలయుదుఁ గాక. నాకు రాజ్యభారము మోపెట్టుపోటఁ బ్రకృత ముజ్జగింపవలయు ఏ భారమును లేక నీవు మనినంతకాలము నాడు కొనుచుందును ,

(అనుబంధము-6)

రాజ : పుత్రా! ఇటులేల? ఇఁక నొక పది దినములకు నీ యిఱువదియవ యేఁడు నిండుఁగదా? నీకంటెఁ జిఱుతపయసుగల రాజకుమారు లెందఱు భూభార ధురంధరులయి యుండలేదు? ఏటికి వెనుద్రొక్కుచున్నావు? నీవు తండ్రివగుటకు నున్నాఁడవు కదా?

సారంగ : (లజ్జించును.)

నయా : రాజుగారు సత్యమాడిరి

నీతి : నిక్కము పచించిరి.

మతి : పరమసమ్మతమైన మాట.

సేవ రాజేంద్రా! నిన్న వచ్చిన యొఱకరాజు వచ్చి కాచియున్నాఁడు.

రాజ. ఆహా! మఱచితి. మంత్రిసత్తములారా! నిన్న వింధ్యాటవినుండి వచ్చియుండిన శబరుఁడు చెప్పిన మాటపై నాకు వేఁటతమి మిక్కుట ముగఁ గలిగినది. రేపే ప్రయాణమయ్యెదను. ఈ సారంగధరుని వర్షవర్ధంతి కింక నొకదినము ముందుగనే తిరిగివత్తును. సారంగ ధరుని పుట్టిన దినము మహోత్సవము నెఱపి మఱునాఁడే రాజ్య పట్టాభిషేకముఁ గావింప నెంచియున్నాను. ఉత్సవమునకు సర్వ సన్నాహములు మీరు చేయించి యుండవలయు. సేవకా! రేపే వెడలెదననియు, సన్నియు నాయితము సేయవలయుననియు నా యొఱకతోఁ జెప్పుము.
సారంగధరా! పోదము రమ్ము.

(రాజు, సారంగధరుఁడు, సేవకుఁడు నిష్క్రమింతురు)

నీతి. నయార్ణవా! మన రాజున కింకను మృగయావ్యసనము విడువలేదు.

నయా. ఇదియొక పిచ్చి. ఇతని కిది, సారంగధరునకుఁ బావురముల పిచ్చి.

(అందఱు నిష్క్రమింతురు)

--*--

ద్వితీయ రంగము

చిత్రాంగి నగరు

[ప్రవేశము : చిత్రాంగి యొక చిత్రపటముతో]

(అనుబంధము-7)

చిత్రాంగి. మనసా! ఈ దుర్బుద్ధి నీకేల? మొదట నేమో మోహాతిశయ ముండెఁ గదా! అతడు కుమారుఁడై యున్నాఁడే? నీకీ చింత యేల? అకటా! నేనేమి చేయుదును? ఎంత యాఁపిడిల్లెదమన్నను సాధ్యము కాకున్నది. సారంగధరునిఁ దప్ప వేఱొకని దెండ్లియాడ

నని నేను పట్టిన పట్టు నాకట్లె యుండరాదా ? నా తండ్రియేమొ
బలవంత మొనరించెను ఆ బలవంతము గావనఁజాలక యిపుడీ
బలవంతము నే నెట్లభినయింతును? మూర్ఖతతో నుండిన నతఁడేమి
చేసియుండును ? హా ! (పటము చేతఁదీసికొని) అయ్యో ! నే నెట్లు
సహింతును ? ఈ జగన్మోహనరూపము నా మనఃపీఠమున నెలకొని
యున్నది గదా ? ఏమీ యీ రూపవైభవము ! సారంగధరుఁడనుట
సార్థకమాయెను రాకున్న నిండుపున్నమనాఁటి చందురు నంద
మీమోమున నుండునే? అదేటిమాట? ఆ సారంగధరుఁడగు చంద్రుఁడు
సకలంకుఁడు, దోషాకరుఁడు ! మఱియొక సారంగధరుఁడందమా,
వాఁడు సర్వమంగళాంచితుఁ డన్న మాట వాసియె కాక సంతత
శ్మశానవాసి, అతని తుల యెట్లగును? అకటా ఇట్టివాఁడు నాకు లభింపక
పోయెఁగా ! ఇట్లగుటకే కాఁబోలు నా పెండ్లికి ముందు నేను సారంగ
ధరుని మెచ్చినపుడంతయు నీ పాడు దక్షిణ నేత్రమదురుచువచ్చెను.
బెల్లిదంపుఁ దగులంపుఁదమిచే నే భయమును బాసి, యెట్లయిన నీ
మనోహరాకారు లోఁబరచుకొన నుద్యమింతును. తమకింతును
యోచింతును. అయ్యో ! నే నెంత ప్రేరేపించినను మాతృసమాన
వనితాగమనమున కీసుందరుఁ డొడఁబడునా యని చింతింతును.
శంకింతును. పలవింతును. మహాద్రోహమే, ఘోరపాపమే యని
విలపింతును. మఱియు నుంకింతును, తలంతును, వెత గాంతును,
ఏమి సేయుదును ?

(అనుబంధము-8)

[ప్రవేశము : దాసి]

దాసి : రాజుగారు వచ్చుచున్నారు. (నిష్క్రమించును)

చిత్రా : (చిత్రపటము నెదపై దాఁచి పండుకొనును.)

[ప్రవేశము : రాజరాజనరేంద్రుఁడు]

రాజ : (చిత్రాంగి ముసుఁగుదీసి) ప్రియా ! అపుడు మేలుకొనియుండి
యింతలో నీకి నిద్రవచ్చెనా? ఏది ! (ముట్టఁబోవఁ జిత్రాంగి చే

విసరును) ఆహా! నాపై నింతకోపమా? కారణము లేక నేను రత్నాంగి యింటికిఁ బోయియుందునా? అందు భోజనముమాత్ర మొనరించితిని చింతయంతయు నీపైననే యుండెను. నీ మనోహరమగు కుసుమ కోదండుని కాండకాండముఁబోలె ప్రియహృత్పుటమును భేదనం బొనర్పఁ జాలిన కటాక్షవీక్షణ మొక్కింత సౌమ్యరీతి నాపైఁ బ్రసరింపఁజేయక కినుక పూనిన నీమానాయతి నా ప్రాణానిలములఁ బోనార్పఁజాలుఁగదా!

(అనుబంధము-9)

చిత్రా (కన్నీరునిండి లేచి) ప్రాణేశా! నా యపరాధమైన నేమి? ననుఁ గంటఁ జూడక సంవత్సరమాయెను.

రాజు : ప్రియా! ఇదేటిమాట? నిన్న నొకరాత్రిగదా నేను రాకుండినది?

చిత్రా నీ కొక రాత్రిగఁ గనుపించెనేమో? నాకేమో సంవత్సరమైనది.

రాజు : ఆ మాటకా! నిన్న విధిలేక రత్నాంగియింట భుజింపవలసి వచ్చెను.

చిత్రా : అంత విధిలేని పనియేమి?

రాజు మతియొక్కరితో నుంటిని.

చిత్రా : ఎవరితో?

రాజు : నీ కొడుకు సారంగధరునితో. అహా! కామినీ! ఇట్లేల యులికిపడితివి? నీ కొడుకన్న మాత్రమున నింతాయాసమేల? ఆహా! తెలిసెను నీ కట్టి కొడుకులు గలుగరై రనికదా యోచింతువు? ఇంతలోన నింతవ సరమా!

(లోపల భేరీధ్వానము)

చిత్రా : నాథా! ఇదేమి రణభేరి మ్రోయుచున్నది?

రాజు : ఇది ప్రయాణభేరి. నేను వింధ్యాటవికి నీ మధ్యాహ్నమున వేటకు వెడలెదను

చిత్రా : (స్వగతము) హృదయమా! తొందరపడవలదు. (ప్రకాశము) ప్రాణ ప్రియా! ఇంతక్రూరభంగిగా న న్నెదఁబాసిపోవ నా నేరమేమి?

రాజ . అకటా క్రీడార్థమై మృగయా కుతూహలమునఁ బోయెదఁగాక. ఎడఁబాయుదునా?

చిత్రా ప్రాణేశా! అయిన నా విన్నప మొకటి కలదు.

రాజ అది యేమి?

చిత్రా . నేను నీ వెంట వత్తును. తోడ్కొనిపోవలయు

రాజ అయ్యో! తన్వీ ఇట్టి భ్రాంతి నీకుఁ దగునా? భీకర మృగసమూహము లచే నిండిన ఘోరాటవి నీ వెట్లు ప్రవేశింతువు- సమ్మిశ్రిత బహు ధనుర్జ్యారావమును, ప్రపీడిత సింహ శరభ శార్దూలాది భయంకరా రావమును, ప్రేరిత కాలభైరవనిభ ఘోరసారమేయ భీమఘుర్ఘు రారావమును నేకమై ఘనభోంతరాళముల నిండియుండి, మర్దిత శిక్షిత ప్రహత విపినమృగ సమూహ నిర్గళదస్రవారిపూరంబునఁ బెనురొంపియై దుర్గోచరంబగు హాలికలనువోలె వెలవెలఁ బాఱెడు నమ్మహారణ్యభూమి?

మ. శరభేభేంద్ర తరక్షుగండక మహాశార్దూల హర్యక్ష భీ
కరమై భూరిలులాయ సంగతవనీ కౌలేయ కారావ బం
ధురమై సంతత రోదసీ పరిబురద్దుర్వార భూదార ఘు
ర్ఘురమై యొప్పెడుఁగాదె కోరఁదగునే ఘోరాటవిం జేరఁగన్?

క్షణక్షణమునకు యోజనము పాఱుతెంచు ఘోట్టాణపైఁ బరువెత్తుచున్న నా దంత నీ వెటుండఁ గలవు? రెండు దినములలో వత్తుఁగదా? నన్ను శుభముగఁ బంపుము.

చిత్రా . (కన్నీరునించుచు) నాథా! నాకేమియుఁ దోఁపకున్నది. నీవెంతయు శీఘ్రకాలమున రావలయును.

(అనుబంధము - 10)

రాజ . భామామణీ! అవశ్యము వచ్చెదను. చిరకాలమైన నీ వియోగమును నేను మాత్రమెట్లు సహింపఁగలను? (అలింగనముదేసి నిష్క్రమించును)

చిత్రా. ఆహా! ఎంతటి కపటకృత్యము నభినయింపఁ బాల్పడితిని. ఒకనాఁడు నాథుఁ డొద్దలేకున్న నేనేమో పతివ్రతమ గలుగుఁగా? ఇఁకఁ బతి దినము లొంటిపాటు గలిగెడు నే? ఎట్లు తరింతును? (నిష్క్రమించును.)



తృతీయ రంగము

సారంగధరుని యిల్లు

[సారంగధరుఁడు, సుబుద్ధి చదరంగమాడుచు నుందురు.]

సారంగ. సుబుద్ధీ! మాతండ్రి యొద్దనుండి యింకేమి వృత్తాంతము తెలిసినది?

సుబుద్ధి. ఏమి? మొన్నఁ దెలిసినదే కదా? నేఁటికి వారు వేఁటాడఁబోయి యేడు [illegible] ఇప్పటికి వేట ముగిసియుండును. నేఁడు వెతలు [illegible] రెండు మూఁడు దినములలో రాఁగలరు.

సారంగ. మా యమ్మ యిప్పిసపిదప నాకుఁ బట్టాభిషేకము వలయునినను జేయుచున్నాఁడు. ఓహో! ఈ యాటలన్నియు నాకెక్కడ నుండగలవు? ఆ నాఁటినుండి నాకుఁ బ్రియమగు పావురములాట యింక నా [illegible] చేయుందెను. కాపున సుబుద్ధీ! నేఁ డుదయమునఁ బావురముల [illegible] నందఱిని రప్పింపుము. కోర్కి దీరఁగ నాటాడవలయు

సుబు. నేనెప్పుడో మీ యాజ్ఞతో విన్నవించియున్నాను. ఆ యాట నాకెన్నటికిని రుచింపదు. మీ రెట్లాచరింతురో తెలియదు.

సారంగ. అవును. లోకమంతయు భిన్నరుచికమే కదా? ఒకరికి రుచించినది మఱియొకరికి రుచింపదు దానికేమి చేయవలయు? నీ వెన్ని మాఱులో చెప్పితివి సత్యమే. ఆ యాటలో నీవు నాతోఁగూడ రానైన రావు. అయినను దానియందు నాకభిలాషము తీఱలేదు ఇది కదాట, ఎట్లైనను జేసి యాయితము సేయింపుము. అయ్యో! ఆ పావురము లాట యెంత మనోహరము! నీవు వలవందువే!

(అనుబంధము-11)

సుబుద్ధి : అయిన మీ చిత్తము. నేను తే పథ్యంజనము చేసికొన సున్నాఁడఁ గాన క్షమింప వలయును.

సారంగ : అవును. నాకంతయుఁ దెలియును లెమ్ము. ఇదియొక సాకు. నీవెపుడు వచ్చి యుంటివి ?

సుబుద్ధి : అయ్యో ! అట్లుగాదు. నిక్కువముగా—

సారంగ : క్షమాపణ మేమియు వలదు. నేను రాజునై, నీవు మంత్రివైనవ్వు డిట్టి క్షమాపణములు చెప్పవలెగాని ఇపుడు మనము మిత్రులము పోవుదము రమ్ము. (నిష్క్రమింతురు.)



తురీయ రంగము

చిత్రాంగి నగరు

[ప్రవేశము. చిత్రాంగి]

చిత్రాంగి :

చం. అనదవిధంబు వాటిలె ననంగుని బారికి నోర్వఁజాల నీ
యెనిమిది నాళ్ళు నొక్కగతి నేడ్చుచుఁ బాపితి నింకఁ దాళ నా
మనసిజరూపవైభవుని మానవతీ నవమోహనాంగునిన్
దినకర తేజునిన్ విభవదివ్యలిదౌజునిఁ గూడకుండినన్.

నేనేమి చేయుదును ? ఎంతెంతో యూఅట దెచ్చుకొంటిని. ఎట్లెట్లో మోహాతిశయము నడంచితిని ఎట్లును మీఱఁజాలకున్నాను నేనై ముందు పడినను నా సారంగధరుని కనురాగము నాపైఁ గలుగునా! ఇది యెట్లు పరీక్షింపవలయు? ఒకనాఁడైన నా యొద్దకు రాఁడయ్యెఁ గదా? ఈ యెనిమిది దినము లిట్లే యొక యుగంబైఁ కాలము గడపితి. ఇంక భరింపఁజాలను. వాఁ డిచ్చటికి వచ్చు మార్గమైన నెయ్యది ? నే నే యెట్లయినను దెగించి వానికొక జాబు వ్రాయుదు. అదియొక

చిత్రముగ నుభయార్థముగ వ్రాయుదును. నా డిచ్చుటకే వచ్చెనా యుంతనే యున్నదిగదా! రాకుండెనా దానియం దేమితప్పు? జాబు వ్రాసినను, నా ప్రాణనాథుఁడుకాదు - దేహనాథుఁడు ఊరలేని యెడ నతఁడు వచ్చునా? ఏలరాకుండును? నేను విభావసుఁడను బ్రాహ్మణునితోఁ జెప్పి యుంచిన నా సంగతి నంతయు నతఁడు వినియే యుండుఁగదా! దానిపై నారూపలావణ్యప్రశంసయు వినక యుండఁడు. ఎట్టివాడు గాని మగవాఁడు తనకు సమవయస్కయై రూపవతియై యున్న యాఁడుది యాస్పదమిచ్చిన, వాఁడు కొడుకగుఁగాక యెవఁడైన నగుఁగాక దానిఁ గైకొనకుండఁ గలవాడెవడు గలఁడు? కావున నీ విధముగ నా కోరిక యవశ్యము నెఱవేఱఁగలదు (అని జాబు వ్రాసి) దీని నెవరితోఁ బంపుదును? అతిభాషిణియగు దాసి కారాదు. ఏమియు నెఱుఁగనిపంద కారాదు మిక్కిలి యుపాయశాలినియుఁ గూడదు ఆహా! తెలిసెను మా కమలయే యింపకుఁ దగును. దాని బంపెద. కమలా!

[ప్రవేశము కమల]

కమల : (ఆత్మగతము) నేఁడేమో వచ్చెను (ప్రకాశము) అమ్మా!

చిత్రా : దాసీ! నీవు నేఁడు నాకొక్కపని చేయవలయును. ఇది దేసిన నీకు మంచి బహుమాన మిత్తును చెప్పెద నిటురమ్ము!

(నిష్క్రమింతురు)

—*—

పంచమ రంగము

[ప్రవేశము : సారంగధరుఁడు, ఏవురు పావురముల వారు]

(అనుబంధము-12)

అందఱు :

(నిష్క్రమించి మరలనొక ప్రక్కనుండి వత్తురు)

1. ఆటవాఁడు : ఓరీ! ఎక్కడపోయెరా ఆ పావురము?

2 ,, అదిగో! అక్కడ నున్నది చూడు.
3 ,, ఎక్కడరా? కానరాలేదు.
4 ,, గ్రుడ్డి! అదిగో చూడు.

(అందఱు పైచూపు చూడఁ దలగుడ్డలు క్రిందఁబడును. నవ్వుదురు)

5. ,, ఆ పీథి పైపున నట్టెపోయెనే, అది యెవరి పావురమురా?
1 ,, నాదీ నహా
2. ,, నాదీ బైరీ.

సారంగ : అది నాది, నాయదిరా

తే. గీ. ఎల్లయొడ్డీలు బకరాల్లు పల్లటీలు
మేలిదొరాలు చిలుగోకీలు జంగి
లీలు మోటీలు పక్కావల్ జాలరీలు
బిరి నా పావురమునకుఁ బాటియగునే?

చూడు మాకాశమున నెట్లాడుచున్నది!

సీ. గంగనేందిరారామ కయిసేయు రవలచేఁ
బొలుపారు పాపట బొట్టనంగ
సమయశంకరమౌళి నమరి ప్రపుల్లమై
కొమరారు మల్లికా కుసుమ మనఁగఁ
బగలైనఁ దనకాంతిఁ బాయక వినుపీథి
నక్కజంబుగఁ దోఁచు చుక్కయనఁగ
నెండనైనఁ బ్రకాశ మెసగింప వర మొంది
పొడకట్టు మిఱుఁగురు పురు వనంగ

తే. గీ. ముద్దులవహించి తెక్కలమురువు నించి
యరలగతి గాంచి కలరు లే దనఁగ మించి
యాకసమె తనయిల్లను ఱోకదోఁప
నార! యెటులాడుచున్న దీ పారువంబు!

ఆహా! ఇదేమిది? అట్లుపోవుచున్నది! ఓహో! మా పినతల్లి యింటిపై
వ్రాలెను.

1. ఆటవాఁడు ఆయ్యో! ఇంటిలోనికే పోయెను!

2. ఆటవాఁడు : ఎట్లు పోయినది ?

సారంగ : అయ్యో! ఇంకేమి చేయవలెను?

1 ఆటవాఁడు : అంత యెందుకు? మఱియొక పావుర మాయెను.

సారంగ : ఆయ్యో! నా ముద్దుపావురమే! నాబంగారు పారావతమే! నా రత్నమే
యది! దాని విడువఁ దగునా?

తే గీ ఖగముగాదది బంగారుసగముగాని
పక్షిగాదది శృంగారకుక్షిగాని
పులుఁగుగాదది నింతు రేవెలుఁగుగాని
పిట్టగాదది సొగసుల పుట్టగాని.

ఎవరికైన నందుఁ బంపసురాదు నేనే పోవలయును. సేవకా! నా
యింటికిఁ బోయి నా యుత్తరీయము దీసికొనిరమ్ము.

(సేవకుఁడు నిష్క్రమించును.)

1. ఆటవాఁడు. రాజేంద్రా! నీ పావురము మేడపై వ్రాలవచ్చుగాక. లోపలికిఁ
బోయినదియే యాశ్చర్యము!

[ప్రవేశము . ఒక సేవకుడు]

సేవకుఁడు ప్రభూత్తమా! మా సుబుద్ధి మంత్రి యీ జాబు వ్రాసియున్నాఁడు.
(అని జాబిచ్చును)

సారంగ ఏమిది ? ఇట్టి చిట్టి కాగితముపై వ్రాసియున్నాఁడు సేవకా! అపుడు
సుబుద్ధి యేమి చేయుచున్నాఁడు ?

సేవకుఁడు స్వామీ! అభ్యంజనము చేసికొనుచున్నాఁడు

సారంగ. అందుకే యీ కాగితమున నూనె మఱకలైనవి (జాబు చదువుకొనుచు)
చెలికాండ్రారా! మీకు సెలవిచ్చియున్నాను తేఁపు మరలఁజేరుదము.
(ఆటవాండ్రు నిష్క్రమింతురు) సేవకా! సుబుద్ధిని శీఘ్రముగ
రమ్మనుము (సేవకుఁడు నిష్క్రమించును) ఏమి సుబుద్ధి యిట్లు వ్రాసి
యున్నాఁడు? తాను వచ్చి మాటలాడువఱకు నేను పోవరాదఁట.
ఏమి చిత్రము! అయినను వతఁడేమి చెప్పునో విందము.

[ప్రవేశము : సేవకుఁడు]

సేవకుఁడు. దేవా! తమ యుత్తరీయము. (ఇచ్చును)

[ప్రవేశము . సుబుద్ధి]

సుబు రాజేంద్రా! విజయోస్తు.

సారంగ : సుబుద్ధీ! రమ్ము. ఇదే మిట్లు రాలు వ్రాసియున్నావు?

సుబు : మీరిపు డెక్కడికిఁ బోవ నెంచి యున్నారు?

సారంగ నా పావురముసకై నా పినతల్లి యింటికి.

సుబు . నా మాట వినవలయు, మీరిపుడు పోవలదు.

సారంగ : అదేల?

సుబు రాజాజ్ఞ లేదు.

సారంగ . లేకున్న?

సుబు : అంతఃపురము.

సారంగ మా పినతల్లిగదా?

సుబు . అటుకాదు. మీ రెఱుఁగరా ? పోవలదు.

సారంగ . కారణము తే కూరకవలదన్న నేమి ప్రయోజనము?

సుబు కారణము చెప్పిన మది కేమి తోచునో?

సారంగ . నిర్భయముగాఁ జెప్పుము.

సుబు . చిత్రాంగిదేవి పడుచుఁదనమున్నున్నది. ఈనాఁటి సంగతులు సంశయాస్పదములు మీరు మీయిల్లు వెడలిన కొంతసేపటికి,నామె యింటి దాసి మీయింటికి వచ్చియుండెనని తొలుత నే వింటిని మీరు పావురము లాడించు కాలమున నా దేవి మేడపై నుండెనని తెలిసినది పావురము దు వ్రాలినది లోనికిఁ బోయినది. వెలికి రాలేదు. మీ రిపుడు పోవుట మిక్కిలి యనుచితము.

సారంగ . సుబుద్ధీ! తెలిసి తెలిసి యేమి మాటలాడెదవు? నీవిపు డుగ్గడించిన విషయము లన్నియు నేల సందేహాస్పదములు? చిత్రాంగిదేవి యింటి దాసి నాయింటి కెన్నడును రాలేదో! ఆ దేవి యెన్నఁడును మేడపై నెక్కి యుండలేదో! తల్లి యింటికిఁ గొడుకు పోరాదో?

సుబు . అయ్యో! అటుగాదు. ఒంటిపాటుననున్న తరుణులయెడకుఁ బురుషులు పోవఁ జనునా? స్త్రీల మనసు నెవరెఱుంగుదురు!

సారంగ హరిహరీ! చాలును. నాకెంత పాపము గట్టితివి? ఇది చెప్పుటకా నీవింత దూరము వచ్చినది?

(అనుబంధము-13)

సుబు రాజేంద్రా! నా మాట వినకున్న నేనేమి చేయఁగలను? మాఁటికి మాఁటికిఁ జెప్పెదను మంచి కార్యము నేఁడు, వలదు వలదు.

(అనుబంధము-14)

సారంగ : సుబుద్ధీ! తరుణుల పురుషుల సామెత చెప్పెదవుగాక. తల్లికొడుకుల సంగతి చెప్పవే! ఈ బుద్ధులు నీవలన నేఁడువింటిని. చిన్నప్పటినుండి హెచ్చైన చనవిచ్చినందునకా నీకీ బహుభాషణంబులు గలిగె? చాలు నింకఁబొమ్ము. (అని శీఘ్రముగా నిష్క్రమించును)



శ్రీ

విషాద సారంగధర నాటకము

ద్వితీయాంకము

ప్రథమ రంగము

చిత్రాంగి నగరు

[ప్రవేశము : సారంగధరుఁడు]

సారంగ ఏమిది! పరిచారిణి పోయి ఎంతసేపాయెను! మా పినతల్లి యేమనెనో? నేనెంత యవివేకిని! ఒక పావురమునకై యెవరు లేనియెడ నిట్లు రావచ్చునే? ఇది యిందువచ్చు వఱకుఁ దోఁపకపోయెనే! వచ్చి, వచ్చిన వృత్తాంతము చెప్పనంపి, వెనుకకుఁ బోవచ్చునా? అదిగో! దాసి వచ్చెను. దాసీ! ఆహా! మా పినతల్లి రమ్మనెనా? వచ్చెదను. నీ వెక్కడికిఁ బోయెదవు?

(వెనుక యవనిక నెత్తిన వెంటనే చిత్రాంగి కనిపించును)

తల్లీ! నమస్కారము. (నమస్కరించును)

చిత్రా : ఆహా! ఇదియేల? మనము సమవయస్కులము గదా?

సారంగ : అమ్మా! కడుసాహసమున రాజులేనియెడ నీ యిలు సొచ్చినందుకు క్షమింపుము.

చిత్రా సారంగధరా! కూర్చుండుము నీవింత క్షమాపణము చెప్పుకోవలయునా?

సారంగ అమ్మా! నా మోహపుఁ బావురము వచ్చియుండిన నిటు వచ్చితి.

కం. తీరనివగ నా మోహపుఁ
దారువ మిటు వచ్చియుండ వచ్చితినమ్మా
నేరములెంచక నాదగు
పారాపత మిచ్చి నన్ను బనుపుము తల్లీ!

చిత్రా కూర్చుండుము. ఆ రాజును వేఱు, నిన్ను వేఱుగా జూచెదనా?

సారంగ : అమ్మా ! కూర్చుండనేల ? తడయనేల ? పావురము దయచేసి, నాకు సెలవిమ్ము.

చిత్రా : సారంగధరా ! బహుదినములనుండి నాకు నీపైఁ గడు ప్రేమ. అట్టి ప్రియుండవైన నీవు రాక రాక నా సదనమునకు వచ్చి, భోజనమైనను జేయక పోవఁ జూచెదవా ? నేను విడువను.

సారంగ తల్లీ ! నీ ప్రియుఁడు వచ్చిన పిదప నేనవశ్యము వచ్చి భుజింతును. ఇపుడు నాకు సెలవిమ్ము.

చిత్రా : ఆహా ? నా ప్రియుఁ డేల రావలయును ? నీవు తగవా ? నా యెడనా నీవు భేదమెంచవలయు? ఇంత ఫలాహారమైనను జేయకున్న నిన్ను విడువను.

సారంగ · అమ్మా ! తల్లి బిడ్డల కెన్నటికైన నెరవు గలుగునా ! ఆ ఫలాహారము లన్నియు నాకిగా నీయొద్ద దాఁచియుంచుము మరలవచ్చి భుజింతును

చిత్రా (యోచించి యూరకుండును)

సారంగ : అమ్మా ! ఏమి యూరకైతివి ? నా పావుర మిప్పించి నాకు సెల వొసంగుము

చిత్రా . ఊరక కాకేమున్నది ? వచ్చి, యొక్కింత ఫలాహారము గైకొని, మనసు రంజింపజేయుమన్న వలదని నిరాదరణ మొనర్చువానితో నేదిమాట ?

కం॥ ఎన్నఁడును రాక వచ్చి మ
హోన్నతి నా కోర్కె దీర నుపహారము గై
కొన్మన్ బాగను మనవిని
మన్నింపని వానితోఁడ మాట లిఁకేలా !

సారంగ అమ్మా ! నీ విటు కోపము సేయవచ్చునా ?, మసలుట యనుచిత మందుఁ గాక నాకు నిరాదరణము కలదా ? అవశ్యము ఫలాహార మిమ్ము.

చిత్రా : ఇంతమాత్రము కరుణ గలిగిన నేమైనను జేయవచ్చును. నీ కపటా దులఁ దీయుదువు రమ్ము.

సారంగ . (స్వ) ఇదెట్లు వచ్చెను నాకు ?

చిత్రా . ఏల యోచింతువు? నేఁడు నాచేఁ జిక్కితివి. ఎట్లు తప్పించుకొందువు? రమ్ము (ఉభయులు వెడలుదురు.)

వెనుక యవనిక నెత్తినఁ బడకటిల్లు గనుపించును

[ప్రవేశము సారంగధరుఁడు (విగత కవచుండును, సోత్తరీయుఁడునై]

(అనుబంధము-15)

సారంగ మా పినతల్లి యెంత నిశ్శంకముగా నాతో మాటలాడుచున్నది ! పరమ సుస్వభావ గనుకనే కొడుకనైన నాయెడ నిర్భేదముగా ప్రవర్తిలుచున్నది తన యీ పడక టిల్లు చూడ నెంతయో నిక్కుచ్చి చేసెను. తడయుట యనుచితమని యెంచుకొంటిఁ దడవగుచు వచ్చెను. ఇంకాలస్యము చేయనియ్యను. పావురమును గైకొని యిపుడే పోయెదను

[ప్రవేశము చిత్రాంగి (ఒక వైపున)]

(అనుబంధము-16)

(ముందటికి వచ్చి) చూచితివా సారంగధరా, నా పడకటిల్లు ?

సారంగ : తల్లీ ! కడు రమణీయముగా నున్నది

చిత్రా నీపడకటి ల్లెట్లున్నదో ? మీ తండ్రి నిరెట్టి లోపము చేసియున్నాఁడో యెఱుఁగను. నిను జూచినముందునుండియు నీపై నాకు మోహము మెండు నీ సౌఖ్యమునకుఁ గొఱంతయైన నోర్వఁజాలను. ఇదియే నీ పడకటిల్లుగాఁ జూచిన నానందింతును.

సారంగ అమ్మా ! తల్లిదండ్రుల స్వత్వము తనయునిదేకదా కాఁగలదు !

చిత్రా నీవనుమాట తల్లిదండ్రుల యనంతరమున గదా ? నాకటుగాదు. నే నుండగనే నీ సొత్తుగాఁ జేయనెంచి యున్నాను. నీయిష్టాను వర్తనమున నీఁడు గోరికవన్నియు నెఱవేఱఁగలవు తెలిసితివా ?

సారంగ తల్లీ ! నీవన్నమాట మిక్కిలి మృష్టముగా నున్నది.

చిత్రా : నా మాట మర్మమంటివా !—

సారంగ : తల్లీ నేనొకనాఁడును—

చిత్రా : క్షమాపణమేమియునవలదు, నీవేమన్నను హితమే. ఉండనీ. ఒక మాటడిగెదను. నీ పెండ్లికిఁ బూర్వము కన్యాన్వేషణము సేయుచు మాయూరికి వచ్చి యుండిన విభావసుఁడను బ్రాహ్మణుఁడు నీతో నెంతవఱకుఁ జెప్పెను ?

సారంగ : అమ్మా ! కన్యాన్వేషణమేమి ? బ్రాహ్మణుఁడెవఁడు ! నీ వాడు మాట మిక్కిలి చిత్రముగా నున్నది !

చిత్రా : (స్వ) అయ్యో ! ఎంత పాపాత్ముఁడా బ్రాహ్మణుఁడు ! (ప్రకాశముగా) పోనిమ్ము సారంగధరా ! నీ భార్య చంద్రకళకును నీకును నన్యోన్య మోహాతిశయము మిక్కిలిగా నున్నట్టువిన్నాను. ఏల సిగ్గుపడెదవు ? నీ సౌఖ్యము నేనుగా కింకెవ్వరనుభవింపవారు ? నేను మీ తండ్రి భార్యనైయున్నను వయసున మన మిరువురము సమానులము. నీవేల దూరముగఁ జూచెదవు ? మఱియొక మాట చెప్పుము. నేనును నీ భార్యయు నున్నారముగదా ! మాయిరువురిలో నెవరు రూపవతి?

సారంగ : అమ్మా ! ఇదేల యీ భంగి నడిగెదవు? ఈ తీరున నా భార్యకు నిన్ను-

చిత్రా : మాఱుగాఁ జూచెదవో ?

సారంగ : ఏమంటి వమ్మా ?

చిత్రా : ఏమంటిని ? విశేషమింకేమున్నది ? అదియుండనీ, నీవెపుడైనఁ బర తరుణులపై మనసువాఱియున్నదా ?

సారంగ : అమ్మా ! ఇదేల నన్నెడిగెదవు ?

కం. తల్లీ యిది యేమిటి కే
నెల్లప్పుడుఁ బరసతు లన నెంచెద నిక్కం
బుల్లంబులోన నాదగు
తల్లులవలె నెందుఁగాని దరలని భక్తిన్.

పరతరుణులన్న నా రత్నాంగిదేవిని నిన్ను నెటు చూచెదనో యటు-

చిత్రా   నా మాట యటుండనీ, తరుణవయఃపురుషమనోమత్స్యములకు వలలఁ బోలె వింటిల్లు చెలుల తెలిచూపుల నులివోవక వెలిఁజేరు మానవుఁ డెవఁడు ? నీ మాటపై నాకు విశ్వాసము కలుగదు. ఎన్ని పద్మినులపై నీ కాయ షట్పద మిదివఱకుఁ దిరుగాడియున్నదో ?

సారంగ · అమ్మా ! ఆ మాట లిప్పుడెందుకు ?

చిత్రా : అదిగో ! నేను చెప్పలేదా ? నా మాటలబద్ధములా ? ఏది ! నీ విలా సాంబుధిఁ దేలియాడు భాగ్యముఁగన్న యీ తరుణీమణి యెవ్వరింత చెప్పుమా ?

సారంగ . అమ్మా ! నీవు పొరబడితివి. ఈ సమయమున నా మాట లెందుకని యంటిఁ గాక మఱియొక్కటి కాదు.

కం. అమ్మా యదిగా దీసమ
యమ్మున నా మాటలేటి కంటినిగాధే
సమ్మతివడితినె యెఱుఁగవు
పొమ్మా నాసురుల నిందుఁ బొరవడితివిగా.

నేను వచ్చి మిక్కిలి తడవాయెను. సెలవిమ్ము

చిత్రా . పోయెదు గా కీచిత్రపటములనింత తిలకించి పొమ్ము

సారంగ అమ్మా! మఱియొకసారి వచ్చి చూతునులెమ్ము (అని పోవఁబోఁగా.)

చిత్రా : (ఎదురువచ్చి) మిత్రమా! ఆదేల యింతాతురత? ఎంత తడవైనది? నాకును దీవరపుగనేయున్నది. కొంచెమీ పటములఁ జూచిపొమ్ము. (కూర్చుండబెట్టి) ఇది చూడుము. కృష్ణుని రాచక్రీడ నిరూపించు చున్నది

(అనుబంధము-17)

దధి మథింపుచున్న గోపిక నెందుఁబట్టి యున్నాఁడు చూడుము.

(అనుబంధము-18)

మైమఱచి నిదురించుచున్న యాగోపికఁ గాంచి నవ్వుచు నెట్లు వచ్చు చున్నాడు!

సారంగ : తల్లీ! ఇంకఁజాలును. నేఁబోయి వత్తును.

చిత్రా : ఇది యొకటి మాత్రము చూడుము. దీనఁ దారాచంద్రుల యుల్లాస మెట్లున్నది?

(అనుబంధము-10)

ప్రియశిష్యుఁడై కుమారునికిఁ దోడైన చంద్రునిపై మోహ మగ్గలము కాఁగా నీతార చంద్రు నెట్లు వేఁడుకొనుచున్నది చూడుము! ఆహా! మోహమెంత చెడ్డది! కుమారునైనఁ గవయింపఁ జేయుచున్నదిగదా! ఈ చంద్రుఁ డెంత టక్కులాఁడు చూడుము! రూపవతియగు మగువఁ గనుగొన్న హరుఁడైన మీఱిపోఁగలఁడా? అంతయెందుకు! ధైర్య మొకటి గలిగియుండవలెఁ గాక నేనే నిన్ను గామించి పైఁబడిన వలదని త్రోయుదువా!

సారంగ : కృష్ణ! కృష్ణ! హరి! హరీ! అమ్మా! ఎట్టిమాటలాడితివి! ఎంత పాపము వినుపించితివి!

చిత్రా : (స్వ) ఆహా! ఈ రాకుమారునితోఁ బుట్టుమాటలింకఁ బనికిరావు (ప్రకాశముగా) రాకుమారా! నేనెన్ని మార్గములఁ జూపినను నీ వూహింపఁ జాలవైతి. నిక్కము దాఁపఁజాలను. నీవు సాహసమన్నను, పాపమన్నను నేమన్నను, దీఱరాకున్నది. నీ వివాహమునకు ముందు దేశదేశముల నున్న కన్యల నన్వేషించుకొఱకు మీ తండ్రిచేఁ బంపఁబడిన బ్రాహ్మణుఁడు మాయూర నాఁడు నీ రూపపటమిచ్చినదిమొద లంకురించిన మోహాతిశయము లెక్కింపఁజాలను. నిన్ను గాకింకొక్కనిఁ బతిగాఁబడయనని నిర్దేశింతును నిన్ను నాపతిగఁజేయ వేయిదేవతలఁ గొలుతును. ఆనవరతము లోక మోహనమైన నీ రూపమును, లోకవిదితమైన నీ ధవళయశమును, గుణించిన చింత మానను. అయినను నా భాగ్యము దౌర్భాగ్యమైన కతమున మీ తండ్రి సీతాచంద్రకళను గూర్చి, నన్ను దా నర్థించెను మా తండ్రి మీ తండ్రి కాంతరితుఁడై నందున మీఁబఁజాలక నేనెంత వలదని మున్కురభావము వట్టినను మానక, నాకాసవెట్టి, బతిమాలి, నిర్బంధపెట్టి మీఁబరాక్కుఁజేసి, నన్నొప్పించెను, నొప్పించెను, నిను దప్పించెను అతనిఁదెగనాడఁ

బాలక పితంద్రికి భార్యనైతిని. పేరునకుమాత్ర మైత్రిఁగాక వేశ్యా ర్కటిగాదు కాయ మాతని యొద్ద నిలిచె, మనసు నీయందుఁ దప్ప దాయె. నను గోపింపకుము. దూఱకుము. రాణివాస నిర్బంధము నుండి యొకనాఁడు నినుఁ జూచనైతిని. అయినను నీ రూపము నా కన్నులఁ గట్టినట్టె యుండెను నేఁడు నినుఁ గన్నులారఁ గాంచు భాగ్యముఁ గంటిని తల్లివావియని నన్నూరక తెగడకుము. నేఁ దల్లిని గాను నీ కొఱకై యేర్పడియున్నదాన ను ఇతరుల స్వత్వమును కాను. నిర్బంధమున, బలసంతమున, అసమ్మతిని, ఆ విధిమూలమున, నీ తండ్రి నా శరీరము గ్రహించి నీ కొక తల్లివావిఁ గల్పించి యున్నాఁడు. నిన్నొక నాఁడైనను గని, నీ వన్నుగ్రహింప ధన్యత నొందవలయుననియే ప్రాణముల నతి భారముగ మోసికొనియుంటిని నేనూరక యవిచార మూలమున నీ పట్టు పట్టిన దాన ననకుము ఎంత పాటుపడి, యెన్ని బాధలొంది, యెన్ని దినము లాలోచింప కుండిన, నీ విన్నప మీలాగున నొనరింతును? ఇది యంతయుఁ గల్ల గాదు ఇందునకు నా మన సొకసాక్షి దైవమొక సాక్షి ఇంకొక సాక్షిఁ జూపెదను. ఇది చూడుమా! నీ రూపపటము (చూపి) దీని నెల్లపుడు ప్రాణపదముగ భావించి సిదురించునపుడు సైతము స్తనసీమపై ధరించి "అకటా! పటరూపములకు జీవమిచ్చి చక్కని ప్రాణులఁ గాఁజేయు మహామంత్ర మేమహాత్ముఁడైన నాకుపదేశింపఁడా" యని పందురు చుందును. అనయము వేఁకరుచుందును. నీ విపు డంగీకరింపకున్న నీ యాన నేనీ యసువుల ధరింపఁజాం. పాల ముంచినను నీట ముంచినను నీవే!

(అనుబంధము - 20)

మనోరమణా! ఎట్లయిన నీ గాఢాలింగన సౌఖ్య మిచ్చి, క్రొవ్వి నా సరి యెవ్వరని చెలరేగుచున్న యా క్రూరమారుని జయింపఁజేయుము,

సారంగ · (స్వ) నేఁ డేమి దుర్దినము నాకు! సుబుద్ధీ! నీమాట విసనైతినే! (ప్ర) అమ్మా! నీ విన్నిమాట లాడుపఁలకు నూరకుండుట, సంతాపకరమై, సత్యశోహరమై, దుర్గతి బంధురమై, పుణ్యలోకాపహరమై యున్న నీ మాటలంవలన జనించిన నిశ్చేష్టాభిచరమైన మహాశ్చర్యము నిరు త్త

ర్గంతతఁ బ్రాణములత్వేరల దారుణవహ్ని దహించి నొంచు నా
రంగధరున్ దలంపవె వృథా మదనుం డనుభీతి యేటికిన్?

చిత్రా: మనోహరా! రంగధరుఁ డుండనిమ్ము. ఉండకుండనిమ్ము. చచ్చిన పిమ్మట నేమగుటయు నెవ్వరెఱుఁగుదురు? ఇపుడు పంచబాణుఁడు సతసుశ్రాణుఁడై యారోహితశరకంఖాణుఁడై నా ప్రాణానిలములఁ బోనాడ్చుచున్నాఁడు. స్త్రీ హత్యాదోషమునకు నీ వోర్చుకొందువా?

సీ. సంకూలరాఁగతాదుల లెక్కగొనని నీ
విదిత రూపంబున కిది ఫలంబె?
శరణాగతుల ధీరసరణి రక్షించు నీ
సదయావిరారత కిది ఫలంబె?
తిలకించు నలివేణి పలపింపఁజాలు నీ
యెనలేని సరసత కిది ఫలంబె?
మాటమాత్రనె సర్వమహి నేలఁజాలు నీ
తుదలేని చతురత కిది ఫలంబె?

తే.గీ. వెలయు గంభీరగుణమన్న వేలకొలఁది
లలిత మందస్మితంబు లక్షల కొలంది
కొసరు కనగంటి చూపన్నఁ గోట్ల కొలఁది
యెసఁగు నీ విలాసంబున కిది ఫలంబె?

సారంగా! కోమలమగు నీ శరీరము, కోమలాతి కోమలములగు నీ ముద్దు మాటలు, అట్టి నీకీ వజ్రహృదయ మెట్లుకలిగె? శూలములఁ బోలు నీ మాటలు నా యెద నాట నుత్క్రమించియు నదేమి దైవాయత్తమో కందుకములఁ బోలె నీ యొద్దకే యెదురేగుచున్నవి నీ యాన - నా యాన - ఆమదనునాన - నిను మానఁజాల - నీ యాశ్లేషసుఖమునుగోరు నా కాశాభంగ మొనర్చినందుకొకటే ప్రతిక్రియ. నేనే దాని రాఁదీసి చూరలాడుదును.

(ఆలింగనముఁ జేసికొనఁబోవును)

సారంగ: శివ శివా! (అని యుత్తరీయమును మాని యావలఁబోయె) ఔరా! తల్లివని చెప్పఁబోనఁ ద్రొక్కిన నిన్నొకథంగిఁ ద్రిప్పుటకై యింత సంభాషిం

చిన నీ మతము దుష్టకీటక విషముఁబోలె నంతకంత కెక్కుడగుచు వచ్చెను ! ఇంకఁజాలును

(పోఁబోవును)

చిత్రా — ఔనా ! నిక్కమా ! పోయెదవా ? మానిని మాత్రము సాహసింపఁ దొడఁగెనా యది యొనర్పఁజాలని కార్యమే లేదు నీపై నాకున్న ఆశనంతయు వెలిపఱచితిని నా మనోధనముం గ్రహించితివి. దాని ననుభవింపకున్న నిను దక్కనీయదు సుమా ! నన్ను నీ విటు వెలార్చుట కాలాహిహాలముఁ ద్రొక్కుట యగు కడతేలఁజాలవు. నా సాహసమున నీకుఁ బ్రాణాపాయము న్బొసగింతు.

సీ. నా మాట వేదమంత్రముగాఁగ నడపించు
 ధవుని యాదర మింత తలఁప వలదె
పట్టుతీర్పఁగ నెంతపనినైనఁ గావించు
 తరుణి సాహసమింత తలఁప వలదె
పినతల్లి బలిమిమైఁ దనయుపైఁ బడెనన్న
 పలుకు నమ్మరటంచుఁ దలఁప వలదె
పురుషుండు చెఱిచె సుందరియైన సతి నన్న
 ధరణి నమ్మదు రంచుఁ దలఁపవలదె

తే.గీ. తనయువావి గణింపక యెనయు సాహ
 సంబుగల యింతి కసృతంబు సంఘటించి
 నదికి నోడక చంపించు సాహసంబు
 గలుగకుండునె యనుమాట దలఁపవలదె.

అయ్యో! సారంగధరా! నన్నెంతమాటలాడఁ జేసితివి! ధనమువోలె - సర్వస్వమువోలె - పెన్నిధానమువోలె - దైవమువోలె నమ్మియుండిన నీపైఁ గినియఁ జేసితివి ఇవి ప్రణయోన్ముఖ సంభాషణంబు గాక నిక్కంపుఁగనలు గాదు ఏదీ ! నా మనోహరుఁడవే - నా మన్మథ మన్మథుఁడవే - నా ప్రాణదాయకుఁడవే - నా సారంగుఁడవే ! నీ కేల కరుణరాదు?

(అనుబంధము-25)

[illegible] నీ మూర్ఖతకుఁ మిచ్చిన మతియొకసారి కొసరను రమ్మా!
[illegible] చెపవు? (అంటఁబోవును)

సారం: అమ్మా! నీకిట్టి దృష్ఠబుద్ధి యెటు పట్టుపడియె? మన వంశమున [illegible] నీవు జనించినట్లున్నది. అకటా! రాజరాజు [illegible] పాదయుగళుఁడై లోకమున వాసికెక్కి యున్న [illegible] తండ్రిం బెట్టిపట్టి, మాతృతధికార మాననీయవై యుండి, తప్పు [illegible] బ్రొక్కనున్న నా యట్టివారికిఁ ఇదివేవురకు వివేకము [illegible] పుస్తానమునుండియు, జగద్గర్హిత కామాంధకారమునఁగన్నుగానక, [illegible] పాపకృత్యయనక, విన్న వారికిఁ గడు హేయమగునని [illegible], [illegible] యని యించుకయు విచారింపక, నను మన [illegible] నిచ్చెనమెట్టులనుండి యొకటొకటిగా దిగినకరణి [illegible] సహించి యిపుడునను బెదరింపఁ జూచె [illegible] మాటలకు భీతిఁ జెంది యీపాట చెప్పరాని పాపమున [illegible] తలంచితివా? కడుఁదప్పుఁ దలఁచితివి! నీవు [illegible] నను దండింపఁ గలనని విశ్వసించితివా? ఎట్టి [illegible] నీవన్నయట్లే నీ లొంకు మాటవలన నాకుఁ బ్రాణా [illegible] కానిమ్మ! ఆ యపాయమును దప్పించు [illegible] పాపమొనరింపఁ గలయంతటి దలంతునా! నీతోడఁ గూడ [illegible] దిగ నుద్యమింతునా? నీ సాహసము నే నేమనఁ [illegible]! అమ్మా! నీవెంతకుఁ దెగించితివి! నీ పతికి నీపైఁ బ్రేమ [illegible], నీవు తలఁచినవారిఁ దలనఱుకఁ బంపునా? ఎన్ని [illegible] మార్గము చూపితివి? నీవాడిన మాటలన్నియు [illegible] ఇతరుల నమ్మఁజేయఁగలవా? కలుష మానసము నీ [illegible] గలిగి నీ చరితము వెలిఁబెట్టిన నపాయమగు [illegible] నపుడే మాయోపాయములఁ బన్నితివా? ఏల [illegible] చెపవు? ఏల ఇట్టి జేలవైతివి? నీకుఁగలిగిన దుశ్చ [illegible] యంతరంగమున సంతాపము గలిగెనో యా [illegible]! నీ పాపము నీకే పశ్చాత్తాపముఁ గలిగింపచుంత

దాని నే వెలిఁబెట్టుదునా? అట్లు చేయనెంచిన నిందే యొకకూఁతవెట్టిన నెందఱురారు? ఎవ్వరు తెలియఁజాలరు? నీవే చెడుకాలముకలిమి నేదేని బొంకుఘటించిన నాకేమి యపాయము గలుగఁ గలదో చూచెదఁగాక! నీ వేమి చేయఁగలవో చూచెదఁగాక! ధర్మమున కట్టి దుస్థితి గలుగఁగలదేమో చూచెదఁగాక!

సీ. పతి కెంత ప్రీతి నీపై నున్న నేఁడాయె
  న్యాయంబుఁ బాలింప నరయఁదమ్మ
నిజము కల్లగఁజేసి నీవెంత బొంకిన
  వడినమ్ము వా రుండ వలదఁటమ్మ
పిన్ననాఁటనుగోలె నన్నెఱింగినవారు
  పండితు లీయూర నుండరమ్మ
ఇంతయాడుట నీకు హితమంచుగాని నీ
  వెఱపింపుమాట కే వెఱవనమ్మ

తే.గీ. పూనివచియింతు నా మనసైనఁ గనుము
కోటిబాధలు పడిన నా నోటి వెంటఁ
జెలఁగి నీ కలుషమ్ము వచింపసుమ్ము
ప్రతినవట్టితి నిదియె నీ పాదమాన

అయ్యో! నీ బెదరింపులకు నాకు నవ్వు వచ్చుచున్నది! మన మిరువురమే యుందుండు వారము గావున నీవేవి చెప్పినను జెల్లివచ్చునని సాహసించితివా? ఎంత వెఱ్ఱితల్లివి! లోకానుభవ మెంత నీకుఁజాలదు!

సీ. ధాత్రియంతయు నహోరాత్రముల్చరియించి
  సర్వంబు గను సూర్యచంద్రులార!
పగటివేళ నదృశ్యభంగి నుండియు లోక
  చారంబుఁ దిలకించు తారలార!
మెలఁగి యెవ్వరికైన మీఱకుండ జగంబుఁ
  భ్రామిన యష్ట దిగ్గ్రామలార!
మిగుల లోకపుటింటి మిద్దెగా నేలగాఁ
  గ్రాలిన గగనభూకాంతలార!

తే.గీ. వింటిరే! యిట్టి యాశ్చర్యవృత్తమెందు?
అమ్మయఁట! బొంకునట! బొంకినంత నమ్మ

వారటంటి నమ్మి ననుజంపు వారలంట
మీర లిందుకు సాక్షులుగారె తేరె!

అమ్మా! నేఁబోయివత్తును. కొడుకననగుట నేనెంత స్వాతంత్ర్యమున హితోపదేశ మొనర్చినను నాపైఁ జనవుగలదు ఇదివఱ కేమంటినో యంతటఁ బోపనిమ్ము. నీకొఱకై వచించెద గాక, నాకొఱకుఁ గాదు లేదు—లేదు—నాకు లేదు భయము నీవెట్లాడినను దైవము నమ్మి యుండఁగలవాఁడ! నీ యుక్తుల నా కపాయము కలిగినను సంతసమున భరించెదను. దానికై యింతైనఁ జింతింపను. నీవూరక నీ మొదటి మాటలాడుచుండిన నీ కలుషమునకుఁ బరితపించుచు మనసుననే మ్రింగి యూరకయుందును తిన్నఁగ నీ పాదములపై బడి నీ కిది బుద్ధి గాదని విన్నవించుచుందును. భయముఁజూపి నీవు నన్ను గవయనెంచి సందున నున్నమాట యింత వచియించితి ఇంత యెఱిఁగియు నీవు నాపైఁ గలుష మొసరించితివా నీయిష్టము - నేను వలవసను. ప్రాప్తి నెవరు తప్పించువారు ?

సీ. మన వాదముల నొరుల్వినలే దనుచు నమ్మి
వాయెత్త కిటులాడ వలవ దమ్మ!
పెరవారు వినరేల పిదపఁ బశ్చాత్తాప
సరణి నించెదు మనస్సాక్షి లేదె!
కల్లలాడి జగంబు కనుమూయ వశమౌనె
సత్యమే జయమన్న సాక్షి లేదె!
చలిచీమగతి నొరున్ జంపింతు నని పల్క
కర్మమౌనే ధర్మసాక్షి లేదె!

తే గీ. తిన్నవారని లేరని యెన్నుసాక్షు
లకట యేటికిఁ గృతసాక్షి యమృత సాక్షి
చిత్రసాక్షి జగత్సాక్షి చెడనిసాక్షి
యరయ నీ సాక్షి నా సాక్షి హరుఁడు లేఁడె?

(నిష్క్రమించును.)

చిత్రా - హా! హా!

(అనుబంధము-26)

అకటా! నేనెంత వివేకహీనుడనైతిని! ఎంత బేలనైతిని! ఎంత మోస పోయితిని! గాంభీర్య గుణమింతైన లేక మనోధర్మము దాపఁజాలక యెంత పలుచదనముఁ దెచ్చుకొంటిని! నా బ్రతుకింకేల? అసువులఁ బాసెదను - ఆహా! ఎంతకట్టిఁడి యనిపించుకొన్నను, ఎంత రట్టడి తనము వహించుకొన్నను ధీరగుణము మాను కామిని యొక కామి నియా! నన్నింత అవ్వ చేసినవాని నూరక విడుతునా? ఏటుచేయఁ జాలను? ఆ ముదుసలి నేనేమిచేయుమన్నఁ జేయఁడు? సారంగ ధరుని యందలి మోహమా! ఇల్లే వెడలిపొమ్ము. క్రోధమా! తత్స్థానము నధిష్ఠింపుము కాని - చూతము.

[ప్రవేశము: కమల ఒక వైపునుండి]

కమల (స్వ) ఇప్పుడంతయుఁ దెలిసెను! జాబును దెలిసెను. ఈయమ బాధ నాకు యమబాధయై యుండెను ఇంక నాచే నీజాబు చిక్కినది. నేనే చిత్రాంగిని, అదియె దాసికాఁగలదు! ప్రాణము పోయినను దీని నియ్యను (అని జాబు నొకచోట దాఁచి) దేవి! సారంగధరుడు...

చిత్రా. దాసీ! నీవెప్పుడు వచ్చితివి?

దాసి: పావురములాడఁబోయియుండెను

చిత్రా: అది యుండనీ! నీవెంతసేపైనది వచ్చి?

దాసి: ఇప్పుడే వచ్చితిని.

చిత్రా. ఏమీ! ఒక్కఅగడియ యైనఁ గాలేదా?

దాసి ఎక్కడిదమ్మా?

చిత్రా ఇప్పు డీనగరునుండి యెవరైన వెలికిఁబోయిరా?

దాసి: ఎవరు పోయిరి?

చిత్రా నేనిచ్చిన జాబేది?

దాసి. ఆ సారంగధరుఁ డింటనుండలేదు —

చిత్రా. ఉండనీ మండనీ! జాబునిమ్ము

దాసి వానికిఁ దావురములాడు పిచ్చి వదలలేదు—

చిత్రా : వాని పావురములు వాఁడు కాదు చేసినీ! ఈ బహుభాషణము లేల ? జాబునిమ్ము.

దాసి : జాబునకేమి ? ఇపుడే యిచ్చెదను అయిన మరల నన్ను వాని యొద్దకుఁ బంపెదవో ?

చిత్రా. ఇఁక నెక్కుడు మాటలాడిన నీ దయ్యము విడిపింతు! జాబిమ్ము.

దాసి : (కోఁకముడిలో వెతికినట్లు చేసి, చీరవిదలించి) అయ్యో! నా గ్రహ చారమా! అయ్యో! నా గ్రహచారమా!

చిత్రా దాసీ! ఏమిటిదేయది ?

దాసి అమ్మా! జాబిక్కడ నుంచియుంటిని. ఎక్కడనో పోయినది!

చిత్రా : ఔరా! నీకింత కావరమా? అది తెచ్చియియ్యకున్న నీ కంఠచ్ఛేదనము గావింతును.

దాసి : అమ్మా! నీవు వ్రాసిన జాబుగాక వేఱు కాదే? దానికింత కావల యునా ? అయ్యో! నా కంఠచ్ఛేదనమా ? నేను దాని నెట్లోర్చు కొందును ? తల వేఱైపోవుఁగదా ? అప్పుడింకెట్లు మాటలాడుదును ? భోజనమెట్లు చేయుదును ?

చిత్రా : గయ్యాళి! ఈ బంపెతనము నెప్పుడు నేర్చుకొంటివి? నిక్కముగా నీవు మాత్రము జాబియ్యకున్న—

దాసి మఱి యింకేమియు ననకుము ఇంటనే పడియుండవలయు- చిక్కినఁ దెచ్చి యిత్తును.

చిత్రా చిక్కకున్న ?

దాసి చిక్కకున్నను దెచ్చియిత్తును లెమ్ము. (నిష్క్రమించును.)

—౪—

ద్వితీయరంగము

చిత్రాంగి నగరు ముందటి పడసాల

[ప్రవేశము. రాజరాజు]

(అనుబంధము-27)

రాజ . ఆహా! వచ్చినవెంటనే యెదురుగా నడతెంచి, నా కాశ్లేషసౌఖ్యమిచ్చి ప్రోచు నా చిత్రాంగి, దూరముపోయి నే వచ్చియున్నను రాకయున్నది! దాసి నడిగిన మేడపై నున్న దనియెను. ఎందు వెదకినను జిక్క కున్నదే! తరుణీ! చిత్రాంగి! ఎంతైన సిందు వలయునని నా మన సరయఁగోరి డాఁగి యున్నావా?

(వెనుక యవనిక నెత్తిన వెంటనె చిత్రాంగి పడకటింట గాసిపడి పండుకొని యుండును.) ఆహా! నా కన్నులం కేమైన భ్రమ కలిగెనా? లేక నిక్కపముగా నా చిత్రాంగినిఁ జూచుచున్నానా? అయ్యో! ఈ పెన్నెలులు పాయలై చిక్కువడి యానగుమోము వాడి యొడలంతయు గందువాఱి జీరువాఱి క్రొన్నెత్తు రుబ్బుటకుఁ గారణమేమి? నారీమణీ? నీ చంచముఁ జూడ నెమ్మది తల్లడిల్లుచున్నది. కటకటా! నీ ముద్దుమో మ్రుసుధాసార నిష్క్రమణముచే వసివాళ్వాడుచున్నదే! ఎట్లోర్తును? ఒకమాటాడుమా! నీ భంగపాటునకుఁ గారణమేమి?

చిత్రా . (రాజు చేఁ దప్పి యావలఁబోయి) రాజశేఖరా! నా ప్రాప్తి కేమందును? అయ్యో! ఏమని వచింతును? అవాచ్యమే!

రాజ కలికీ! నీవేల దాఁచెదవు? నీకు భంగపాటెట్లు వాటిల్లె? ఎవరికతమునఁ గలిగె? సర్వధరణీచక్రి మేలెడు రాజేంద్రునకు రాణివాసమవై యతని ప్రాణంపు ప్రాణమవై యగ్నిశిఖవోలె నొకరికిఁ జేరరాకుండ నున్న పొలఁతుల మేల్బంతివగు నిన్నొకరు చెనకి బ్రతుకఁగలరా!

చిత్రా . రాజేంద్రా! ఏల నన్నడిగెదవు? అనుభవింపరాకున్నను జెప్పరా కున్నది. చేపట్టిన కులాంగన మానహానికిఁ బ్రతీకారము సేయవలయు నన్న బంధువులనెల్ల నెక్కుడగువాని శాసింపవలసివచ్చును.

రాజ . దేవీ! నా మన సెఱిఁగియు నేల యిట్లు పట్టి చూచెదవు? లోకశాసనము నంతయు నఱచేతియం దిడుకొనియున్న నా యట్టివాఁడు, చేపట్టిన యువతి మొఱఁ దీర్పకున్న పతినామము గాల్పనే? నినుఁ బరిభవించిన వాఁడు సోదరుఁడైన నేమి, పుత్త్రుఁడైన నేమి, జనకుఁడైన నేమి? ఎట్టివాఁడైనను మృత్యువునోటఁ జిక్కినవాఁడే!

చిత్రా రాజచంద్రా! వానిపై నాకేమియుఁ బగ లేదు వాని శిక్షించిన నాకు సంతోషమును గలుగదు. చెప్పకున్న నీయెడ విశ్వాసభంగ మొనరించినదాన నగుదుఁ గావున విధిలేక చెప్పెదను వాఁడు నిర్భీతిగా నీ యెడకుఁ జనుదెంచి నే బతిమాలినను, భయపెట్టినను, మానక— యింకేమి వచింతును! వినక- బలిమిమై పట్టి- (ఏడ్చును)

రాజ . మానినీ! ఆ దుర్జాతి యెవఁడు? ఆ కఠినాత్ముఁ డెవఁడు? ఆ మహాపాపుఁ డెవఁడు? నా కోపాగ్నికింధనముగానున్న యా ఘోరకలుషుఁ డెవఁడు?

సీ. నిండుచందురుఁబోలు నీ ముద్దు మోమును
వనిత యేకరినుండు వాడఁజేసె?
విరిదామరల నేలి వెలయు నీ కన్నుల
నెలఁత యేకలుషుండు నీరుదెచ్చె?
అళిపాళిఁ బోఁదోలి యలరు నీ పెన్నెఱుల్
చెలువ యేపలుగాకి చిక్కు పఱచె?
తలిరు పూఁదీఁగె చందము మించు నీ మేను
నళిన యేదుర్జాతుఁ డగడు పఱచె?

తే.గీ. చెప్పు మిట్లేల యోచింప నొప్పులాఁడి!
వాని దండింతు ఖండింతుఁ బఱతుఁ జెఱతుఁ
గడఁగిచంపుదు నొంపుదుఁ గలతు నలతుఁ
దెరల నడఁతును బొడుతు పధింతుఁ ద్రుంతు.
వాఁడెవఁడు? ఎవఁడువాఁడు?

చిత్రా ! ఏల యూరక తీఱరాని ప్రతిజ్ఞలు చేయుదువు?

రాజ : రమణీ! చెప్పకున్న నీకు నా యాన గలదు.

చిత్రా : అయ్యో! నాకేటి యానవెట్టెదవు! నా నోట నా దుశ్చరితము నేల వచింపఁ జేసెదవు? ఇంకెట్లు చేయుదు? (యోచించి) రాజచంద్రా! నిన్నటినుండి నీ తొలుతటి వావి నాకుఁ దప్పెను. నీవు నాకుఁ బతివి కావు; మామ సువుమా! (ఏడ్చును)

రాజ : ఏమీ-ఏమీ-చిత్రాంగి! ఏమంటివి?

చిత్రా : ఇంతకంటె నే నేమనఁగలను? నీ కుమారహతకుఁడగు సారంగధరుఁడు నిన్న మన్మానధనసారంగహరుఁడాయెను.

రాజ : హా! శ్రీహరీ! (అని మూర్ఛిల్లును.)

చిత్రా : రాజేంద్రా! (అని లేపి) నాకున్న దుఃఖమునకుఁ దోడుగా నీ సంతాపమా? నీకుఁ జెప్పవలయునని నాకభిలాషయే లేదు. అయినను గనక కలశంబులఁబోలెఁ బూజనీయంబులుగ భావించి సుఖలీలఁ బట్టియుఁ బట్టక నీవాదరించుచున్న నా స్తన యుగళము దురాగ్రహ దుష్కృతగ్రహావేశశరీరుఁడగు నా రాజకుమారుని మదనోన్మాద ప్రేరిత కఠినకరయుగమునఁజిక్కి యగడువడిన సంతాపము——

రాజ : హా! హా!

చిత్రా : ప్రాణవల్లభా-అయ్యో! నాకింకను మరులు విడువదు. కాల వశమునఁ బతిపదముఁ బాసి తత్పితృపదము నారోహించిన నిన్ను ''ప్రాణవల్లభా'' యని సంబోధించుచున్నాను. రాజేంద్రా! తిన్నని గిలిగింతలచే మనసుఁ గరఁగించి పూఁదేనియఁ దుమ్మెదవోలె నా విలాసరస మాకర్షించుచుంటివే! నీ వెన్నఁడైన నిట్లు జీరువాఱ నెత్తురుగారునట్లి నఖక్షతములు-ఈ ఖడ్గక్షతము-లొనర్చితివే!

రాజ : శ్రీహరీ!

చిత్రా : ''అన్నా! నీవు నా సుతుఁడవు. నేఁ దల్లిని. వావిగాదు'' అని బలిమాలుకొలఁది ''తన్వీ! నీవు నాకొక ముద్దొసగినఁ బదివేల ప్రార్థనములు నాకెక్కినట్లు'' అని యుత్తరమిచ్చియు, ''ఓరీ దురాత్మా! నా పతివచ్చిన నీ యసురుఁదీయుంతు'' నని భయపెట్టిన సంతట

"తరుణీ నాకంటె నీకుఁ బతి వేఱెవఁడు ? కాముకు ప్రేరేపింప వావివరుస లెవ్వరు గణింతురు" అని మారాడియు నిట్టూర్పులఁ గూరిచెను.

రాజు : హా ! హా ! సారంగధరా !

చిత్రా : ధరణీశా ! వాని కెంతటి బలమో ! మదనభూతము సోఁకినందున మితిమీఱి చేయగలిగెనో ! వాని కౌఁగిటఁజిక్కి కాలుకేలుఁ గదలింపఁ జాలకుంటిని.

రాజు : హా ! దైవమా !

చిత్రా : ఇంత లేఁ బ్రాయమువాఁడు ! ఎంత నేర్చినవాఁడు ! భూరమణా ! నీవు నన్నెంత ముద్దుచేసి ముద్దుపేరులు పెట్టితివి ? ఎన్నియున్నను వానిని నా కొసఁగిన యభిధానములలో దశాంశమునైనను నీ నోట వినలేదు. "లోకమోహన మనోహరరూపిణి" యఁట !

రాజు : అయ్యో ! !

చిత్రా : "మదనశాంబరీశబరవిముక్త లీలాకురంగి" యఁట !

రాజు : (చెవులు మూసికొనును)

చిత్రా : "కలాకలిత విలాస లలితాక్షిణ కళానిధినిటల" యఁట !

రాజు : (తలపైఁ జేయి పెట్టుకొనును.)

చిత్రా : "రతీ సతీ సమాదృత మయూరి" యఁట ! ఎన్నియని వర్ణింతును ?

రాజు : (ముఖముఁగొట్టికొనుచు) చిత్రాంగీ ! ఒక్కింతసేపు నను విడువుము. నా మానసము నిండి యున్నది.

చిత్రా : ఇంత వంతకు నేను గారణమా ! నీ యాన సత్రిమింపను. పోయి వత్తును.

(పోవును.)

రాజు : హా ! దైవమా ! శ్రీహరీ !

[పునఃప్రవేశము : చిత్రాంగి]

చిత్రా : ధారుణీశా ! ఒకమాట నీకు విన్నవింపవలయు. నాకొఱకని నేఁ జెప్పికొనను తరుణులన్న నీకు వేనవేలు గలుగఁగలరు. ఎట్టి దుశ్చరితుఁడై యుండినను నొక్క పుత్రుఁడు లభింపవలయునన్న సరిది.

కావున వాని క్షమించుట ధీరగుణము. నన్ను విడువుము. నే [illegible] కొందును. పోయివత్తును.

([illegible])

(అనుబంధము-29)

రాజు : ఆహా! ఇది నా యంత్యమునకుఁ బ్రారంభము — [illegible] ద్రోహియగునే? ఏవేళ శెట్టివాని కెట్టిగుణము [illegible] యెవ్వ రెఱుంగుదురు? కరుణ యెన్నటికైనఁ జూపవచ్చునా. అయ్యో! ఎన్ని తీర్థయాత్రలో ఎన్ని పూజలో చేసి యుప్పుకల్లు [illegible] పుత్రునిఁ బడసితినే! ఈ దుఃఖ సాగరమేగతి దరింతును? హా! [illegible]! (మూర్ఛిల్లి లేచి) సేవకా!

[ప్రవేశము · సేవకుఁడు]

నిరీక్షణము సరిపోయి- ఈ రాత్రియే సభ చేయుచున్నా [illegible] ముగా నయార్ణవ, నీతిజ్ఞ, మతిమంతుల రావలె [illegible] చెప్పుటయే కాక, మతిమంతుని ఇపుడే ఇప్పటికి [illegible] నుము- (సేవకుడు నిష్క్రమించును.)

హా! హా! ([illegible])

—☆—

తృతీయరంగము

రాజనరేంద్రుని సభ

[ప్రవేశము. నయార్ణవ, నీతిజ్ఞ, మతిమంతులు]

(మాటలాడుచుండఁగా ప్రవేశము : రాజు)

(క్రింద వారితోఁ గూర్చుండును)

రాజు : మతిమంతా! జాబుఁ బంపితివా? పంపెద నంటివే?

మతి : పంపియున్నాను. ఇంతలోఁ బ్రత్యుత్తరము [illegible] దొరలిన యభిప్రాయముఁ జెప్పవచ్చుఁగదా! నాకేమో [illegible] పుట్టను. సావంగనరుని తిన్నగాఁ [illegible] చూచి [illegible] గదా!

''వీథిని వాహ్యాళి వెడలునపుడు నేలఁజూచి నడుచుఁగాక యేవైపునను
జూడఁడు. శృంగార గ్రంథముల స్త్రీ వర్ణనము చదువ వలసి వచ్చు
నన్న లక్షించు'' నని నా కొడుకు సుబుద్ధి చెప్పుచుండును.

(అనుబంధము-30)

వానికిట్టి యాగడమన్న నెట్లు నమ్మవచ్చును?

రాజు : సరియే! అయిన నిట్టినింద రాఁ గారణమేమి?

మతి : దైవమెఱుఁగు! అదిగో బ్రాహ్మణుఁడును వచ్చెను! ఇప్పుడే తెలియు.

[ప్రవేశము : విభావసుఁడు]

బ్రాహ్మ : రాజేంద్రా! విజయోస్తు!

మతి : అందు జరిగినదంతయు రాజుగారి యెదుటనె వచియింపుము

బ్రాహ్మ : మంత్రిసత్తమా! నీ జాబు సారంగధరున కిచ్చితిని. దానిఁ జూచిన
వెంటనే నిశ్చేష్టితుఁ డాయెను. కన్నీరునించుచుఁ బలుమారులు
వేర్వేఱుగా జాబులు వ్రాసి తుద కిది పంపెను అందువలన నాలస్య
మైనది (జాబిచ్చును.)

రాజు : మతిమంతా! నీ యాక్షేపణము లేకున్న నా జాబునందు-

మతి : అయ్యో! ఆక్షేపణ మేమున్నది. అవశ్యము చదివెదను. (చదువును.)
''మంత్రి శేఖరా! నీ జాబునందలి విషయము వజ్రహత యద్రివోలె
నా మానసము నగలించెను. కటకటా! నేనేమని వంచితును! ఒక్క-
నాఁడైన నిట్టి భంగి నాకుఁ గలుగునని యెఱుఁగనైతి కలనైన
నెన్ననైతి. ఎవరి నేమనవలయు? నా విధి యిట్లున్నది. నేనేమి వ్రాయు
చుండుటయు నేనే యెఱుఁగను. ఎన్నెన్ని విధములనో యీ జాబున
కాకృతి నియ్యనెంచితి, ఇది వ్రాయునప్పుడు నాకుఁ గన్నీ రెట్లు
కాఱుచుండుటయు దీని వలననే తెలియును. అన్ని భంగుల యుక్తా
యుక్తముల యోచించి తుద కీ నిర్ధారణ మొనర్చితిని. మా తల్లినే-
మా పిన్నతల్లినే - మరల మా యయ్య నడుగుమనుము. ఏమి జరిగి
నదియుఁ బ్రమాణ పూర్వకముగఁ జెప్పమని యడుగుమనుము.

ఆ యమ యేమి చెప్పినను దానికి బద్ధుఁడ నయ్యెదను ఆ యమ మాట నమ్మఁదగినదియై నమ్మి మా తండ్రి యెట్లు విధించినను సంతసమున ననుభవించెద

ఇట్లు,
సారంగధరుఁడు."

రాజు . హా! శ్రీహరీ! మతిమంతా! ఇప్పుడైనను వాఁ డపరాధియగుట నీకు రూఢమాయెనా?

మతి : అయ్యో! రాజేంద్రా! దీనిఁ జూడఁ జూడ వాఁడు నిరపరాధియనుట నాకు స్పష్టమగుచు వచ్చెను.

కం చింతించి చూడు మేదికిఁ
బంతం బిది నిరపరాధి భంగి దెలుపదే
వింతగఁ దోఁపదె మది భూ
కాంతా! సారంగధరునిఁ గానమె యెందున్.

రాజు నీకు మూఢవిశ్వాసము, అధిక భ్రాంతి (జాబు చదువును.) వాఁడు సజ్జనుఁడను మతము పట్టువడినందున నాడెదుగాక యెట్టి సజ్జనుఁడైనను గాలవశమున నొకప్పుడు దుష్కార్యముఁ జేయుననుట నూహింపఁ జాలవు.

మతి . (స్వల్ప కోపమున) ప్రభువు చిత్తము వాని ప్రాప్తి.

రాజు : నీ వొడఁబడకున్న నా తప్పిదముగాదు.

నీతి . రాజేంద్రా! క్షమింపవలయు. ఈ జాబున మరలఁ జిత్రాంగిదేవినే యడుగుమన్నాఁడు.

రాజు . ఏమి ప్రయోజనము? అయినను కాదనను. మీరు మువ్వురును రండు. వినికిడి దూరమున మిమునుంచి యడిగెదను– సేవకా! దివ్వటి.

[ప్రవేశము సేవకుఁడు దివ్వటితో]

(దివ్వటి వెలుఁగున నందఱు నిష్క్రమింతురు.)

తురీయ రంగము

చిత్రాంగి నగరు

[ప్రవేశము చిత్రాంగి, రాజు]

(ప్రక్కన దూరమున ముగ్గురు మంత్రులు)

రాజు దేవీ! నీవు పరమ సుస్వభావ వగుటయు సూనృత వాదావిభవ వగుటయుఁ దెలిసి యున్నను నిన్నతుగఁదగియున్నది. "ఎట్లు జరిగినదియుఁ బ్రమాణపూర్వకముగఁ జెప్పవలయు" నని సారంగధరుఁడు నిన్నె మరల నడుగుమన్నాడు. దైవము ముంచుఁబోలె నా యెదుట మరల నన్నియుఁ జెప్పుము

చిత్రా : రాజేంద్రా! సారంగధరుఁడు నా యింటికి రాలేదు. నేను వానిముఖము చూడలేదు

రాజు . ఏమిటి యిట్లాడెదు? మొదట నన్ని సంగతులు జెప్పితివే!

చిత్రా అవి యన్నియు నా కలలోఁ గలిగినవి

రాజు : ఏమి! ఆ యొగలి జీరలు, ఆ పెన్నెఱుల చిక్కుపాటు - అవియుఁ గలలోనైనవా ?

చిత్రా రాజేంద్రా! నన్నేల యడిగెదరు? సారంగధరుఁడు నిరపరాధి. నేనపరాధిని. నను శిక్షింపుము

రాజు . రమణీ! నీ మాటలచందము దెలిసెను. నిన్ను మరల నడుగుట యని ద్వ్యాసమున ననియెంచి విసుపుచే నిట్లాడెదు. ఇది పిన్నాటకాదు, దైవము నెదుటఁబోలె వచింపవలయు నీ ఉగ్గడించు చరిత్రను వినఁదగినవా రీయంతఃపురమున స్థలాంతరమునను న్నారు. వినుచున్నారు. నిక్కము చెప్పుము

చిత్రా రాజేంద్రా! ఏల యిటుల జాజాపులు చేసెదవు? ఇపుడైనగేలి చాలదే! పరిభవమైన వెంటనే ప్రాణములఁ బాయక భరించినది నా యపరాధమే. ఎవరేల వినవలయు? అయినను దైవభీతితో నింతవచింతును. (పఱుపుక్రింద నున్న యుత్తరీయము దీసి) ఇదియే నాకథయంతయు జెప్పఁగలదు రాజేంద్రా ! ఇంతటి పాటుగలిగియు నేను షన

వలయునా? దుర్భరము. వెనుకనుండి చూచెదులెమ్ము! ననువధించి పుణ్యముఁ గట్టుకొనుము. కొడుకును క్షమింపుము. నీవొనరింపకున్న నేనే యాపనిఁ జేసికొందును (అని రాజా కరవాలముఁ దనకంఠముపై నుంచుకొనఁబోవ)

రాజ : హా! హా! (అని పలవించును).

చిత్రా : మహీశా! ఆమరణాంతదుఃఖభాగినియగు నొక ప్రాణిని దుఃఖము వలనఁ దప్పించు పుణ్యము నీకుఁ గలుగు.

(అనుబంధము - 31)

యాచింపకుము. ఖండింపుము. మామా! ఖండింపుము. (ఏడ్చును. మూర్ఛిల్లును)

(అనుబంధము - 32)

దేవీ! అలంతజెందకుము. ఊఱడిల్లుము. నీ పగ దీర్ప నేనున్నాఁడను- (అని పర్యంకముపై శయనింపఁజేసి ముందటికి వచ్చును. వెనుక తెరపడును.)

రాజ : (ముగ్గురు మంత్రులతోఁ గలసి) మంత్రిసత్తములార! ఈ యాన వాలున కేమందురు ?

నయా : ఇది సారంగధరుని దసుటకు సందేహము లేదు.

రాజ : సేవకా!

[ప్రవేశము - సేవకుఁడు]

నేనొక జాబు నిచ్చెద - కొనిపోయి తలవరి పెద్దయగు వీరసేన కిచ్చి సారంగధరుఁడు రాజనందనుఁడని యించుకైనఁ గరుణింప క భుజపాద బంధనము గావించి, నిర్బంధమున నుంచి న్యాయ విమర్శ నమునకు వలయు సన్నాహములు చేయను దత్తదధికారులకు నియో గనులఁగైకొని పొమ్మనుము - మంత్రులారా! మీకు సెలవిచ్చి యున్నాను-మీరు మువ్వురును తేఁపు న్యాయసహాయులు గావలయును. (నిష్క్రమించును)



పంచమ రంగము

కారాగృహము

[ప్రవేశము : సారంగధరుఁడు భుజపాదబద్ధుఁడై]

(అనుబంధము - 33)

సారంగ : అకటా! పినతల్లియని నమ్మి యిల్లు సొచ్చిన నింతకార్యము చేయునే! ఇంత దుర్గతికి మూల మాపావురమేగదా ? అదెక్కడ నాకు దాఁపుర మాయెను !

సీ. పారావతము లాట పనిఁ బూని నాకు నే
దెంమినాడెరు బుద్ధి యేల కలిగె ?
కలిగెఁగా కకట నా కలరవం బటుపోయి
యేటికిఁ బినతల్లి యిల్లుసేరె?
చేరిన నేమాయెఁ దెలఁగి దానిఁ గొసంగ
నేఁ బోవు దుర్బుద్ధియేల పొడమె ?
పొడమెసఁర సుబుద్ధి పోవరాదని చెప్ప
నింతైన వినక నేనేలపోతి ?

తే.గీ. పోవుటయె నేరమా ? ఎందుఁ బోయిరారొ
తల్లులఁగనంగఁ దనయు ? అధర్మ బుద్ధి
యామెకు జనింపనేల ! యట్లాడనేల?
ఇంతరానేల ? అపకీర్తి యెసఁగనేల ?

నే నామె నేమిచేసితిని? బుద్ధికాదు తగదు వలదని విన్నవించితిఁ గాక వేఱేమైన నంటినా ? ఆ దుష్టమతము నితరులకుఁ గడకు సుబుద్ధికైనఁ జెప్పితినా ? ఆమె యిటుచేయఁజనునే ? కట్టా ! తన మర్మతమునకు తోఁబరక యింద్రియ నిగ్రహముఁ గలిగి ధీరగుణముఁ బూనినందుకా నాకీ బహుమతి గలిగించెను? అన్నంతపట్టు లేసియున్నదే! అయ్యో! ఈ నింద నేనెట్టు పాయుదును? మా తండ్రియు దీని నమ్మెఁగా! హా! దుఃఖము - ఇస్సిరో ! నేనేల యింత యోచింపవలయు ? ఏల వెను

దీయవలయు ? ఉన్నదంతయు నా తండ్రికి విన్నవింతు. ఇంతకు వచ్చిన పిదపయేల ? ఆ చిత్రాంగిదేవి సిగ్గునంతయుఁ బాపెదను. అయినది కాని, ఓరీ! తలవరీ!

[ప్రవేశము : తలవరి]

తం : సామీ!

సారంగ : నీవిక్షణంబునఁ బోయి — (యోచించును)

తల : ఏమి సెలవు ? ఎక్కడికిఁ బోవలయు ?

సారంగ : (ఊరకుండును)

తల అయ్యా, ఆనతి యేమి ?

సారంగ ఓరీ! నిన్ను నేను పిలిచితినా ?

తల : అదేమట్లు మాటలాడెదరు?

సారంగ · ఏమియులే దూరక పొమ్ము.

తల . చిత్రము!

సారంగ ఆహా! ఎంత కార్యముచేయ నొగ్గితిని! మతిమంతునికిఁ బ్రత్యుత్తరము వ్రాయునపుడు చేసిన నిర్ధారణమేమి? ఇప్పుడు చేయనున్నది యేమి? పరమ పురుషా! నారాయణా! నీ యెదుటఁ జెప్పెదను ప్రమాణ మొనర్చెదను మిన్నువిఱిగి పైఁబడినను నా నోటివెంట మా పినతల్లి యుదంతము వెలిపెట్టను. ఇతరు లెవరైనఁ జెప్పనున్న నా శక్తి కొలఁది నాఁపెదను. నాకింక వేఱుమది పుట్టకుండఁజేయుము. మనసా! నీకుఁగల దేహాభిమాన మింక విడువుము

[ప్రవేశము . సుబుద్ధి]

సుబు (సారంగధరుని యొద్దకు వచ్చి)

(అనుబంధము - 34)

అయ్యో! యువరాజా! నీ కోమల బాహువులకా ఈ కఠిన రజ్జు బంధనములు!

సారంగి

తే.గీ. సచివ చంద్రమ! నీ సువిచార బుద్ధి
సరయలేనైతి, సవివేకమంది నీవు
పెంచు పెంచుచుఁ బలుమారు పలుకుమాట,
కినిసి వినసైతి వినసైతి వినకపోతి

సుబుద్ధీ! నీమాట వినమిచే నీ తగుల మొచవినది.

సుబు: సారంగధరా! భయపడకుము. నేనంతయు విచారించియున్నాను. నీ యపరాధ విమర్శన కాలమున నన్నియు వెలువడి, క్రుంకిన యోడ తేల, తేలిన యోడ క్రుంకఁగలదు

సారంగి: మిత్రమా! ఏమి విచారించి యున్నావు? ఏమి తెలిసి యున్నావు?

సుబు: నీకుఁ దెలుపకయే చేయవలయునని యుంటిని అయినఁ దెలిపి నీ భయమును దీర్చినందున లోపమేమియులేదు. నిన్న నీ ముఖభావమును గమనించి నేనెంత యడిగినను జెప్పవైతివి. రాత్రి నిను బంధితునిఁ జేసిన వెంటనే విచారింపఁదగిన చోటులన్నియు విచారించితి. చూచితే! నిజము వెలిచేయను దైవమెన్ని మార్గములఁ గల్పించియున్నాఁడు! నీ యుదంతము నంతయుఁ జిత్రాంగి యింటనున్న కమల యను దాసి యెఱిఁగియున్నది అదేమి దైవాయత్తమో నీవు పావురమునకై యచ్చటికిఁ బోవటముంచు నీ కొకజాబు చిత్రాంగి వ్రాసి దానిచేఁ బంపియుండెనఁట! మరల నది చిత్రాంగి యింటికిఁ బోవువేళకు నీవును జిత్రాంగియుఁ బెనఁగులాడుటయు మీ సంవాదమును జూచి విని యున్నది దైవానుగ్రహముచేతన దాని దాఁచియున్నది నేను దానిం బరికించితిని. చరిత్రమంతయు నా జాబే విశదపఱచు. ఇపుడు నీ యుద్దను వచ్చుచో మా తండ్రి మతిమంతుని యొద్దనుండి నిన్న నీకు జాబుఁ దెచ్చియుండిన విభావసుండను బ్రాహ్మణుం గంటి. అతఁడీ చరిత్రము స్థిరపఱుపఁగలఁడు. నీ కొఱకై కన్యాన్వేషణము చేయుచు నెచటకో పోయియుండిన కాలమున నీ చిత్రాంగి యతనితో నిను గురించి కొన్ని మాటలు చెప్పియున్నది తేపే యభియోగ విమర్శ [illegible] జాబుతో దాసియు బ్రాహ్మణుఁడును సాక్ష్యమియ్యఁగలరు.

సారంగ — సుబుద్ధీ! నీవు నాకుఁ బరమ మిత్రుఁడవుగదా! నా మాట జరుపుదువు గదా ?

సుబు : — రాజకుమారా! నీ కొఱకై యగ్గిఁ జొరుమన్నఁ జొత్తుఁగదా!

సారంగ — నీవు ప్రమాణము చేయవలయు. నేఁ జెప్పినట్లనుము "శంకరా! నాకు నీ యానగలదు! ఈ సారంగధరుఁడు చెప్పుమాట హితమయినను నహితమయినను నడపింతును. ఇందుకుఁ దప్పిన బ్రహ్మహత్యా పాపమును సురాపాన కిల్బిషమును స్వర్ణాపహరణ కలుషమును నాకు సిద్ధించు గాత"

సుబు : — (పైమాటలని) ఇదియేటి కింత ఘోరప్రమాణము?

సారంగ — విషయమట్టిది. నా చేయిపైఁ జేయివేయుము

సుబు : — (వేయును.)

సారంగ. — ఇదే నామాట. ఈ వృత్తాంత మొక్కరితోడను నీవు చెప్పఁగూడదు దాసిగాని యెవరుగాని సాక్ష్య మిచ్చునట్లుండినను కలదనవలయు.

సుబు : — అయ్యో! ఇదేమి? ఈ దుర్బుద్ధి యెట్లుగలిగె? దోషము లేదనుము, ప్రమాణము మరలఁ గైకొనుము.

సారంగ. — దీర్ఘాలోచన మొనరింపక నేనిపట్టు పట్టితినని యెంచకుము. నీ వాస రించు కార్యమున నా నేరము మాసి మా పినతల్లి నేర మేర్పడుఁగదా? అందున నాకేమి కీర్తి? ఆమెకపకీర్తి గలిగిన నాకుఁగాదా? నా కెట్లును గలిగియే యున్నది తేఁపు విమర్శన సమయమున సంపఱు నన్నెఱిఁగినవారలే వారే దీని నమ్మరు. కావున నాకేమియు భయములేదు. ఇట్లుండ నోరారఁ బనిలేని పనిగా మా పినతల్లి దుశ్చరితము నుగ్గడింతునా? మీఁది నను వధించినను సంతసమున ననుభవింతుఁ గాక! మా పినతల్లి నిందకు నేనోర్వఁజాలను.

సుబు — అయ్యో! సారంగధరా! నీవింతజ్ఞుఁడ వగుదువే? పినతల్లియఁట! చరిత్ర మఁట! నీ తర్క నైపుణి నీవే యెఱుఁగుదువు అందునకై నీవు వధింపఁబడుదువో నీ ప్రాణమును కెక్కుపెట్టిన పినతల్లి యుండిన

నేమి ? మండిననేమి ? నీకిపుడు వచ్చు దుర్యశమెన్ని జన్మములకుఁ బాపికొందువు ? ఉపసంహరింపుమా నీ ప్రమాణము.

సారంగ : నా మతము నాకు శ్రేష్ఠము. బాస యొనర్చి యున్నాఁడవు ! నీ యిష్టము.

సుబు (నెత్తిఁ గొట్టుకొనుచు) వలదయ్యా, యీ దుశ్చరితము !

సీ. ఇంతైన నపరాధ మెఱుగనివాఁడ వీ
మౌనమూనుట యెట్టి మార్గమయ్య ?
పినతల్లి కపకీర్తి యెనయునేయని నీవె
దండింపఁబడు టెట్టి ధర్మమయ్య ?
నిను వధింపగ లేనినేరము ల్మోపిన
తరుణి యెక్కడి పినతల్లియయ్య ?
ఏ పాపమునులేక యేపారు నీ కీర్తి
బోకార్చు టెట్టి వివేకమయ్య ?

తే. గీ ఊర కీఘోరదుర్యశం బొందకయ్య
ధర్మమును నిల్పు మార్గంబు దలఁపుమయ్య
మదిని యోచించి నీ పట్టు మానుమయ్య
వేఁడికొనియెద నా మాట వినఁగదయ్య.

అయ్యో ! నీకీసంగతి నేనేటికిఁ జెప్పితిని ? తన్నురిదీయఁ ద్రాళ్ళుతాఁ దెచ్చుకొనె నన్నటు చేసెదవే ? తండ్రీ ! నిను వేఁడికొందు. వలదు. ఉజ్జగింపుము-కాకున్న నీ యెదుట నిప్పుడె ప్రాణములు విడిచెదను.

సారంగ : సుబుద్ధీ ! నేను త్రిప్పఁజాలను. ఇఁక నీవు దాని విషయమై మాటాడిన నీకు నా యానఁ గలదు.

సుబు : (ఎద ముఖముఁ గొట్టుకొనుచు) మాలదైవమా ! పాపిమౌర్ఖ్యమా !

(అనుబంధము-35)

(నిష్క్రమించును)

—*—



విషాద సారంగధర నాటకము

తృతీయాంకము

రాజరాజనరేంద్రు నాస్థానము

[ప్రవేశము రాజరాజ నరేంద్రుఁడు (న్యాయాధిపతి)
మతిమంతుఁడు, నయార్ణవుఁడు, నీతిజ్ఞుఁడు మొదలగువారు]

(న్యాయ సహాయులు)

[సారంగధరుఁడు (నిందితుడు), ఉద్దండుఁడు (అపరాధ స్థాపకుఁడు),
సదయుఁడు (నిందితుని న్యాయవాది), సుకలుఁడు (ఆస్థాన విలేఖకుఁడు),
తలవరులు, అంగరక్షకులు, తదధికారి.]

ఉద్దండ (లేచి) మనీషాంచితులారా! ఇప్పుడు జరుగఁబోవు నభియోగము మహాఘోరము మీరు విని చూచియుందరు. ఇపుడు నిందితుఁడుగ మీయెదుట నున్న సారంగధరునకు రాజరాజ నరేంద్రుని రెండవ భార్య చిత్రాంగిదేవి పినతల్లి కావలయు రాజుగారు మృగయార్థమై వెడలియుండి యూర లేనియెడ నితఁడామె యింటికిఁబోయి దుష్కృత్యముగ మోహించి పెక్కు పేరులఁ బిలిచి దుర్మోహ మెక్కుడై యామెను బలిమిఁబట్టెను. మీరు వినఁగల సాక్ష్యము వలన నంతయు నెఱుంగఁగలరు. చిత్రాంగిదేవి బలుగాసివడియుండుటఁ జేసియు, నబలయగుటం జేసియు, రాజు భార్య యగుటం జేసియు, నామె సాక్ష్య మొకయధికృతుని మూలమునఁ గొనఁదగియున్నది. ఆతఁడే యిందు మొదటిసాక్షి. జాతవేదా!

[ప్రవేశము : జాతవేదుఁడను నధికృతుఁడు]

సుకల : నేను చెప్పినట్టు చెప్పుము - "దైవము సాక్షిగా, సూర్యచంద్రుల సాక్షిగా నిజము దప్ప వేఱొక్కటి చెప్పను."

జాత (చెప్పును)

సుకరం : తండ్రిపేరు?

జాత : సురూపుఁడు.

సుకరం : వయస్సు ?

జాత : దెబ్బది.

సుకరం : వాసము ?

జాత : రాజనగరు.

ఉద్దండ : నీవు చిత్రాంగిదేవి సాక్ష్యముం గొనుట కధికారము నొందియున్నావా?

జాత : అవును

ఉద్దండ : ఆమె సాక్ష్యమును వ్రాసియుండుటయేకాక యామె నడుగఁ దగినవని యే యే ప్రశ్నలు నీకుఁ దోఁచెనో వానినన్నింటి నడిగి తెలిసికొని యున్నావా ?

జాత : అవును.

ఉద్దండ : ఆమె సాక్ష్య మేదీ నీవు వ్రాసినది?

జాత : (కాగితము నిచ్చును)

రాజ : సుకరా! దీనిఁ జదువుము.

సుకరం : "భోజరాజపుత్రియగు పదునాఱు సంవత్సరముల యీడుగల రాజనరేంద్రుని భార్య చిత్రాంగిదేవి ప్రమాణ పూర్వకముగాఁ జెప్పునది- మొన్న బహుళపంచమీ గురువార ముదయమున నావిభుఁడు నాకుఁ జెప్పి వింధ్యాటవికి వేఁటకు వెడలెను. మొన్న ద్వాదశీగురువారము మధ్యాహ్న మిరువది గడియల కాలమున సారంగధరుఁడు నా యింటికి వచ్చి నన్ను మోహించినటుల మాటలాడెను. నయభయగతుల నేనెంత చెప్పిన వినక నన్ను నానావిధములగు పేరులుపెట్టి పిలిచి బలిమి మైఁబట్టి చెరిచెను అవంతచే శుక్రవారము ఉదయమువఱకు దెలివి లేక యుంటిని ఆనాఁడు నేనేమియు భుజింపలేదు. ఆ సాయంతనమున నా నాథుఁడు రాఁగా నీయుదంతము నంతయుఁ జెప్పి నా గాయములు చూపి వాఁడు నా పడకపై మఱచియుంచిన వాని యుత్తరీయ మిచ్చితిని. ఇదియే యుత్తరీయము" (జాతవేదుఁ డిచ్చును.)

రాజు . సదయా ! నీవేమైన నడిగెదవా ?

సదయ. న్యాయసహాయ్యులారా! ఈ నిందితుఁడు తా నపరాధి కానని చెప్పెఁ గాని యదేమి కారణమో వేఱొకమాటఁ జెప్పఁడు. అయినను [illegible] భంగి నడుగవలసినది నా ధర్మము కావున నడిగెదను. [illegible] చెప్పుము. తుది విషయ మెక్కడ జరిగినది.

జాత . ఆ యమ పడకటింట జరిగినది ?

సదయ: తొలుత నామెను సారంగధరుఁడు చూచిన దెక్కడ?

జాత : (తన యొద్దనున్న కాగితముఁ జూచి) పడకటింటి ముందరి పడసాల యందు.

సదయ: అతఁడపు డేమి యుడుపులు ధరించుకొని యుండెను?

జాత : కవచాదుల నెల్ల ధరించి యుండెను.

సదయ: ఆమెను గలసినపు డవియన్నియు నుండెనా ?

జాత : ఉండలేదు.

సదయ: అవి యేమైనవి ?

జాత . దుష్కార్యానంతర మామెకుఁ దెలివి లేకుండినందున నేమయినదో యెఱుఁగదు

సదయ: అతఁడు తొలుతఁ జూచినపు డామె భూషణాలంకృతయై యుండెనా?

జాత సర్వభూషణములు ధరించియుండెను.

సదయ. జడయు జడసొమ్ములు నన్నియు నుండెనా?

జాత : ఉండెను.

సదయ. శుక్రవారము రాజు చూచినపు డవి యన్నియు సక్రైయుండెనా ?

జాత లేదు. శరీరమంతయు గాసియైయున్న భరింపఁజాలకామె యుదయమున వాని నన్నిటిని దీసివైచినది.

సదయ: రాజామెను జూచినపుడు వెండ్రుకలన్నియుఁ జిక్కుపడియుండెనా?

జాత : అవును

[illegible] ఏమి పేరుం బిలిచెను?

[illegible] సచివా! అవి యన్నియు నెందుకు ?

[illegible] భాగ్యము! ఎన్నఁడును సారంగధరుఁ డామెనుఁ జూడలేదా?

[illegible] లేదు.

[illegible] ఎప్పుడు నామె యింటికి రాలేదా ?

[illegible] లేదు.

[illegible] ఎన్ని గాయములైనవి ?

[illegible] ఇరువది, ముప్పది.

[illegible] రక్తమై యుండెనా ?

[illegible] రవికె యక్కడక్కడఁ దడిసియుండెను.

[illegible] (హాస్యించును)

[illegible] చంపక !

[ప్రవేశము . చంపక యను దాసి.]

(ప్రమాణము చేయింతురు)

దాసి తండ్రిపేరు [illegible]. వయస్సు పదునెనిమిది. పేరు చంపక. వాసము రాజనరేంద్రు నగరము.

[illegible] మొన్న గురువారము సాయంతనమున నీవు చిత్రాంగిదేవిఁ జూచితివా? ఆమె యెట్లుండెను ?

దాసి . సొమ్మసిల్లి కడు బడలియుండెను.

[illegible] ఆమె నంతకుముం దెప్పుడు చూచితివి ?

దాసి ఆ మధ్యాహ్నమున పదునొకండు గడియల కాలమున.

[illegible] అప్పుడెట్లుండెను ?

దాసి . సర్వాభరణ భూషితయై బాగుగా నుండెను.

[illegible] [illegible] మీ యింటి కెవ్వరైనఁ బురుషులు వచ్చియుండిరా?

దాసి : సారంగధర రాజుగారు వచ్చియుండిరి.

ఉద్దండ : (కూర్చుండును.)

సదయ: అతని నీవు చూచితివా ? అప్పుడెవరుండిరి ?

దాసి : చూచితిని. నేను మాత్రముంటిని.

సదయ. మీరాణియొద్ద నెందఱో సేవకులుందురే ? వా రేమైరి ?

దాసి . నన్నును కమలయను దాసింతప్ప మిగిలినయందఱిని సుద్యాన వన మునకుఁ దాను వచ్చెదననియు నందుఁ బోయి యుండవలయుననియు జెప్పి మా దేవి పంపియుండెను.

సదయ. ఎపుడు పంపియుండెను ?

దాసి . మధ్యాహ్నమునఁ బంపియుండెను.

సదయ. కమల యేమాయెను ?

దాసి : దానినేదో వేఱుపనికొఱకప్పుడే పంపియుండెను.

సదయ . మంచిది. సారంగధరుఁడు వచ్చినపిదప నీవెక్కడ నుంటివి ?

దాసి ఆయనరాక మా దేవి కెఱిఁగించితిని. అతని రమ్మనుమని చెప్పుచు నుద్యాన వనమునకుఁ బోయియున్న దాసీజనముఁ బిలిచికొనిరాను నన్పంపెను.

సదయ : వారిని దోడితెచ్చుట కతిత్వరితమైన నెంత సేపగును?

దాసి : దాదాఁపునఁ బావయామునుసకంటె గొంచెమెక్కువగా నౌను పట్టును.

సదయ . "అమ్మా! ఎవరునులేరే? నేను పోయినసెట్లు" అని మీదేవితో నీవనలేదా?

దాసి : అంటిని "మఱియొకతె యింతలో వచ్చును. నీవు వేగిరమపొమ్ము" అనెను.

సదయ . మీ దేవి యెప్పుడైన నిట్లాతరు లేని ధంగిఁ జేసినది కలదా ?

దాసి . నా యెఱుకపట్టున లేదు.

సదయ . (కూర్చుండును.)

ఉద్దండ . నీ వూడిగము (జేరి యెన్నిదినములయినది ?

దాసి : ఒక సంవత్సరమైనది.

ఉద్దండ · వసుదేవా !

[ప్రవేశము : వసుదేవుడు]

(ప్రమాణము చేయుంతురు తండ్రి నందనుడు, వయస్సు సలుఖది)

ఉద్దండ · వసుదేవా ! నీ యిల్లెక్కడ ?

వసు . చిత్రాంగిదేవి భవనమునకు గొంతదూరమున నదే వీథిని నా యిల్లున్నది

ఉద్దండ : మొన్న ద్వారకా గురువారము సారంగధరుని నేమైన జూచితివా ? ఎపుడు ఎక్కడనుండి యెట్లు వచ్చుచుండెను ? అంతయు చెప్పుము- (కూర్చుండుము.)

వసు సాయంతనమున ప్రొద్దుగ్రుంకుటకు రెండు గడియల ముందు మా యింటి వెలి తిన్నెపై గూర్చుండియుంటిని. చిత్రాంగిదేవి నగరు వెలువడి సారంగధర రాజు కిరీటము, కవచము, నుత్తరీయము నేదియులేక యతిచింతతో వచ్చుచుండెను. నేను మాటలాడించినను మాటలాడలేదు. దూరమున నొక యింటివారిచ్చిన యుత్తరీయము గైకొనిపోయెను.

సచయ (చేరి సారంగధరునితో నేకాంతమాడి) మహారాజ! నాకేమియు ప్రశ్నము లేదు.

ఉద్దండ : రాజేంద్రా ! ఇంకను పదునొకండ్రు సాక్షులున్నారు. వారిలో విశేష సంఖ్యవారు నిందితుడు వచ్చినదియు బోయినదియు జూచిన వారు నిందితుని వాదమింత యరసి విచారించుట మేలు.

రాజ . అవును, నిందితుడా ! నిన్ను గొన్ని ప్రశ్నము లడుగవలయు.

సారంగ · భాగ్యము.

రాజు : నీవు మొన్న గురువారము మధ్యాహ్నము మీరినవేళ చిత్రాంగిదేవి యింటికి బోయియుంటివా ?

సారంగ · పోయియుంటిని.

రాజ : నీకుఁ గవచకిరీటాదు లుండెనా ?

సారంగ . ఉండెను.

రాజ . సాయంతనమున నామెయిల్లు వెలుపలికిపోయితివా ?

సారంగ : పోయితిని.

రాజ : అప్పుడు నీ కవచాదు లుండెనా ?

సారంగ : ఉండలేదు.

రాజ · ఉత్తరీయము ?

సారంగ అదియు నుండలేదు.

రాజ · అవి యేమయినవి ?

సారంగ . మా తల్లి యింటఁ జిక్కినవి.

రాజ . తల్లి యెవరు ?

సారంగ · చిత్రాంగిదేవి.

రాజ . రానిమ్ము అక్కడ తేలపోయితివి ?

సారంగ : నా పావురమందు ప్రాలియున్నఁ బోయి యుంటిని

రాజ · చిక్కెనా ?

సారంగ · నా తల్లి చిత్రాంగిదేవి యియ్యలేదు.

రాజ : నీ పావురము వచ్చినది యామె యెఱుఁగునా ?

సారంగ నాకుఁ దెలియదు

రాజ నీవు చిత్రాంగిని గవసితివా ?

సారంగ · రామరామ ! నాకింత పాపమా ? అంత ద్రోహినా ?

రాజ అయిన నీపైన నీ యభియోగము రాఁగతమేమి ?

సారంగ : దైవమున కెఱుక, ఆ చిత్రాంగిదేవి కెఱుక

రాజ : నీ షైఖుగవా ?

సారంగ : చిన్నంగేమియు నడుగకుము. నే వచింపజాలను.

రాజు : కానిమ్ము, ఉద్దండా! ఇంకేసాక్షులున్నారు ?

ఉద్దండ : ఇంకే సాక్షులను విమర్శింప నక్కఱలేదు

రాజు : సదయా! నిండితునిపర మెవ్వరైన సాక్షులున్నారా ?

సదయ : రాజేంద్రా! నా కొక కాలుగడియ సారంగధరునితో మాటలాడ నవకాశమియ్యవలయు

రాజు : కానిమ్ము. (ఏమో వ్రాయఁదొడఁగును.)

(సదయ, సారంగధరులు నిష్క్రమింతురు.)

[పునఃప్రవేశము : సారంగ, సదయులు]

సదయ : రాజేంద్రా! ఈ సారంగధరుఁడు నాకేదియుఁ దన ప్రతివాదముఁ జెప్పఁడు. మౌనవ్రతము పట్టియున్నాఁడు.

రాజు పట్టఁదగినదేకదా ? కాని సాక్షులెవరైన నున్నారా ?

సదయ : లేరు.

[ప్రవేశము : సుబుద్ధి-నెత్తి మొత్తము గొట్టుగొనుచుఁ బరుగెత్తుచు.]

సుబుద్ధి : ఉన్నారు, ఉన్నారు. సాక్షులున్నారు. అందఱు సాక్షులే! దైవ మొక సాక్షి! నేనొక సాక్షి! అయ్యో, సారంగధరా! ఇప్పుడైనను చెప్పవేమి.

సారంగ : ఓరి కాపరిఁ బొమ్ము నీ నవివేకివి.

సుబుద్ధి : (మొత్తముఁ గొట్టుకొని యెగురులాడుచు) సాక్షులున్నారు, సాక్షు లున్నారు, నేను.

రాజు : సుబుద్ధీ! ఇదేం యిట్టిఘ్యంతరము చేసెదవు? సారంగధరుఁడు చిత్రాంగి యింటికిఁ బోయినపుడు నీవుంటివా ? సాక్ష్యమిత్తువా ?

[illegible] : సాక్ష్యము! సాక్ష్యము! ఊఁ! ఊఁ!

రాజు అట్లైన నీవు చిత్రాంగి యింటియొద్ద నుంటివా ?

సుబుద్ధి చిత్రాంగి! చిత్రాంగి! ఊఁ! ఊఁ! చిత్రాంగి యెవరు ?

రాజ : ఆహా! చిత్రాంగినే యెఱుఁగవా! మతిమంతా! నే కుమారుఁ డిట్లాయెను!

మతి : సుబుద్ధీ? యిటురమ్ము.

సుబుద్ధి : నీ వెవరు! చిత్రాంగివా? ఛీ! ఛీ! నిన్ను జూచిన దురితము.

మతి : అకటా!

ఉద్దండ : రాజేంద్రా! ఇతఁడు సారంగధరుని పరమమిత్రుఁడు ఇతని కాపద గలుగుట వినినందునఁ జిత్తచాంచల్యము గలిగి పిచ్చిపట్టియున్నది.

రాజ : తలవరులారా! వీని నున్మాదవైద్యశాలకుఁ గొనిపోయి నిర్బంధమున నుంచుమని యా వైద్యునితోఁ జెప్పుడు. పిదప విచారింతము.

(తలవరులు సుబుద్ధి యనువానిఁ గొనిపోదురు.)

సదయ : రాజేంద్రా! ఈ సుబుద్ధి వలనఁ గ్రొత్త విషయము లేర్పడునట్లున్నది. వానిపిచ్చి తీఱువఱకు నీ యభియోగమునకుఁ గొన్నిదినము లవకాశ మియ్యవలయు

రాజ : దినములు కాదు ఒక్క క్షణమైన నవకాశమియ్యను ఊరక వాదములు కానిండు

సదయ : చిత్తము.

ఉద్దండ : (లేచి) రాజేంద్రా! ఆలకింపవలయు. న్యాయ విమర్శకులారా! ఈ విషయమును మీరు చక్కఁగా నాలోచింపవలయు. ఇట్టి వృత్తాంతము మీ యనుభవమున నెన్నఁడుగాని వచ్చియుండదు. తలఁచుకొన్నంతనే మహాఘోరముగా నున్నది ఈ నిందితుఁడు రాజకుమారుఁడే యని యించుకైన మీ మనసునఁ గరుణ యుంచరాదు ఒక నీచమానవుఁడు నిందితుఁడై వచ్చిన నపరాధ స్థాపనములేక మీరు తెగఁదీయుదురా? అట్లే యీ యెడను రాజు కొడుకై యుండుఁగాక, బ్రహ్మ కొడుకై యుండుఁగాక! అపరాధ నిర్ధారణము గలిగినవాఁడు కరుణానర్హుఁడు. న్యాయవిరోధ మొనరించిన వానిని గరుణించితిరా, దేశమున కప కీర్తి, దుష్టుల కానందము, సజ్జనులకు మనఃక్లేశము, దైవమునకు విరోధము. పిదప నేను మీరు నితరులు జీవించుటయే కష్టము దయా

గుణము వహింపవలసిన చోట్ల మెండుగా నున్నను నది యించుకైన వహింపఁ దగనిచోట్లును గొన్ని గలవు. అందు న్యాయ విమర్శనము మొదటిది. ఇట్టి విషయము తటస్థించినప్పుడు మన యింట్ల మన యాండ్ర నిట్లెవ్వరైనఁ బరిభవించి యుండిన నెట్లొనర్చుచుంటిమో దాని మది నుంచవలయు.

ఈ నిందితునిపై నున్న యపరాధమునకు మేరయే లేదు. బ్రహ్మహత్య లోనగు నెట్టి మహాపాతకమును నిందుకుఁ గ్రిందు గాఁగలవు. అట్టి యపరాధిని నిజముగా వాఁ డపరాధియై యున్నఁ గరుణింప వచ్చునా? రాజు కొడుకనుట మీకు గాదు, ఎల్లవారికి నాదరణీయమే! నాకుఁ దేరా? నే నూరక సంతోషమునకా కుత్సితమునకా యీ పాడుపనిఁ బూనియుండుట?

ఈ రాజేంద్రుఁడేల న్యాయాధిపతి కార్యముం బూని యున్నాఁడు? తన కొడుకని కరుణించిన నింత విమర్శ యెందుకు? ఇది యంతయు న్యాయమునకై, ధర్మమునకై పూనిన పని. మీరు నట్టి ధర్మబద్ధులు కార్యాలోచన మొనరింప వలయును. ఈ యుపదేశము నిష్ప్రయోజనమని యెంచకుడు. సర్వశాస్త్రకోవిదులై సర్వానుభవవిదులై జ్ఞానవయోవృద్ధులైన యెట్టి వారును విమర్శన స్థానమున నుండియు వారికిఁ గరుణించు బుద్ధి కలుగకపోదు. దాని వలన నిరుద్దేశముగా ధర్మవిరోధ మొనరింపఁ బాల్పడుదురు. కావున నింత వచించితి, క్షమింపుఁడు. కార్యభాగము నరయుఁడు.

ఈ నిందితునిపైఁ బినతల్లిని బట్టిన నేర మారోపింపఁ బడి యున్నది. ఇతఁడీ ద్వాదశీ గురువారమునఁ జిత్రాంగిదేవి యింటికి సకపట కిరీటోత్తరీయుఁడై పోయియుండుటయు, నా సాయంతనము వనే యేవియేవియు లేక వెడలిపోయి యుండుటయుఁ జిత్రాంగిదేవి యొక్కయు, దాసి యొక్కయు, వసుదేవుని యొక్కయు సాక్ష్యము వలనఁ దెలియుటయే కాక నిందితుని యొప్పుకోలువలనను దెలియుచున్నది. వేమాటలేల? నేర మొక్కటి తప్ప మిగిలిన సంగతు లన్నియు నీ నిందితుఁడే యొప్పుకొనుచున్నాఁడు. వసుదేవుని మాట వలన నితఁడు మరలిపోవుచో నధిక చింతాయుక్తుఁడై యుండె

సనియుఁ దెలియుచున్నది ఇంకేమి కావలయు ? చిత్రాంగిదేవి స్వలిపిమైఁ బట్టెకన్నదికదా నిర్ధారణ పరుపవలయు ? ఈ నిందితుఁ డామె యింటికిఁ బోయినది సదుద్దేశమున నని యెట్టి నిదర్శనము జూపఁబడి యుండలేదు. ఇది మాకు మిక్కిలి సహకారి.

ఈ నేరమునకుఁ జిత్రాంగిదేవిని మించిన సాక్షి మఱి యెవరుండ గలరు ? నిందితుఁ డట్టిదుష్కృత్య మొనరించు సమయమున నెవరైన నుండినఁ జేసి యుండునా? కావున వేఱుసాక్షి యుండుట కనుకూలమే లేదు ఆమె మాట విశ్వసనీయము కాదనుటకు నెట్టి తార్కాణము నడుపఁబడదు చిత్రాంగిదేవి తనపై నెందుకీనింద మోపినదని రాజుగారడిగిన ప్రశ్నమున కీనిందితుఁ డిచ్చిన ప్రత్యుత్తరము నాలో చింపుఁడు. దైవమున కెఱుకయఁట ! ఆమెకే తెలియునఁట ! తానె ఱుఁగఁడఁట ! అపరాధియగు వాఁడిట్టి యుత్తరము గా కింకెట్టి యుత్తర మియ్యఁగలఁడు ? ఇరత తెలిసికొనఁజాలమా ! ఇతఁడు చెప్పిన తీరునఁ బాపురమునకైడే యా దేవి యింటికిఁ బోయినాఁడను కొందము పావురమునకుఁ బోయినవాఁడు కిపచాదులఁ దీయఁ గారణ మేమి ! బలపంతమున మఱియొకరు వానిఁదీయఁజాలరు గదా! ఇది యొకటె చాలదా నేరము స్థాపింపను ?

ఒక యువతి తా నితరులవలన నెంత పరిభవ మొందినను వెలికిఁ జెప్పుకొనుట యసాధ్యము అందులో సమధిక గౌరవోపేత యగు రాజుభార్య తన పరిభవము నెంత సంకటము నొందినది కాకున్న వెలికిఁ జెప్పునా ? అందును దన కొడుకు వలన నిట్లు కలిగెనని చెప్పుకొన్న నపకీర్తి నూఱు మడుంగులగుఁ గదా ? ఈ దేవి తన మానహానికైన నోర్చి యేల లేనియపవాదముఁ గల్పించును? లోకులందఱు చిత్రాంగి దేవిని నెఱుఁగరా ? ఎన్నఁడైన నామెయం దిట్టి దోషము కలిగియుండెనని యొకరైనఁ జెప్పఁగలరా ? ఈ నిందితుఁ డీయపరాధ మొనర్చినాఁడనుట నిక్కువము - సత్యము - నిస్సందేహము-నిర్ధారము

ఇంత పాపమా ! ఇంతాటిడియా ? ఇంత దురుద్యోగమా ! లోకము పాడాయెనా ? రాజ్యము మునిఁగిపోయెనా ? ఇంత నిర్భ

యదమా? ఎవరు చెప్పువారు లేరా? ఇంతరాజకమా? లోకమున సురూపముగల సుందరులుండరాదో! వారు మనరాదో? కన్నులఁ జూడరాదో? ఎక్కడనో పేరులేని బీదవాని గృహిణియా? లోకశాసన మంతయుఁ గొనవ్రేలియం దిడుకొని నిరంకుశాధికారము వహించిన రాజు భార్యయే! ఎక్కడనో యే సంబంధములేని యభిసారికయో, వేశ్యయో యందమా? తన తండ్రి చేపట్టిన పతివ్రతా తిలకమగు పినతల్లియే! ఇట్టియామె నిట్టుచేసిన లోకమున నెవరింక బ్రతుకువారు? ధనమానప్రాణముల నెవరింక నిర్భీతిగా దక్కించుకొనువారు? ఇది నా భార్య యని యెవరింక నిరాటంకముగాఁ బలుకఁగలవారు? వీఁడు నా మగఁడని నిశ్శంకముగా నింకేతన్వి యనఁగలదు? ఇది పతివ్రత, ఇతఁ డేకపత్నీవ్రతుడు అని యే తరుణి నే పురుషునిఁ బలుకవచ్చును? ఈ రాజ్యము క్షేమరాజ్యము, రామరాజ్యమని యే ప్రజలందురు? ఇట్టినస్థితిని మాకు దండనము గలుగునే, యుండరామి యనునే మని యే వారు, లే చోసరింక భయపడఁగలరు?

ఇతని నేఁత దుర్ఘనుఁ డసంభయము! చిత్రాంగిదేని నొకనాఁడైనను గాంచిన వాఁడుకాఁడు అయినను జగన్నుతమైన యామె సౌందర్యాతిశయము వినియుండెఁ గాఁబోలు! వినినంతనే నీ దుర్మతము మనసున నిండెఁ గాఁబోలు? తీఱరాక సమయము నిరీక్షించుచుండెఁ గాఁబోలు! రాజూరలేని సమయము తటస్థించినంతనే కన్నులు మందెఁగాఁబోలు! ఎనిమిది దినము లూరకుండెనే, ఎవ్వరి దుష్కార్యము సేయుదమా వలదా యని దోలాయిత మానసముగ నుండెఁ గాఁబోలు! రాజింక రెండు నాళ్ళలో వచ్చునను వార్త దెలిసినందున నింక సమయము తప్పునని తెగించి కార్య మొనరింప నిశ్చయించెఁ గాఁబోలు! నిశ్చయించి యీ దురాత్ముఁడు, పాపమునకు భయింపదగిన సాహసమని యెంచక వాలేనియెతఁ దన కన్నతండ్రి సంసారిమణి యున్న యిలుఁ జొచ్చి కపటాములఁ బల్కి కన్నతల్లికంటె నేమిటం దక్కువగాని పినతల్లిం బలిమిమైఁ గసనెగదా! ఆహా! ఏమన వలయు? ఈ దురాత్మునిఁ గాలాహివాలాభీల వరాళాసిధార నంటింతగా ఖండించినను దానమగునా? ఇందుపై మీ యిష్టము.

(కూర్చుండును.)

సరయ. (లేచి) సుధీమహిమాంచిత మహాగుణభూషణులారా!

నా కార్యము మిక్కిలి కష్టకార్యము నిందితుఁడు తనయుదంతమునంతయుఁ జెప్పకుండుటయు, నున్న విషయముల శోధించి యుపన్యసించుటలో సాపరాధుని మీరెంచఁబోవు వారి నిరపరాధులఁజేసి గొప్పవారి మనసున కతృప్తిఁ గలిగించు భంగియగుటయు నా కష్టము నినుమడిగాఁ జేయును. అయినను నాకుఁ దోఁచిన యభిప్రాయము వెల్లడి పఱుపకుండుట చెప్పరాని యధర్మము కావున నిర్భీతిగా-నెవరికి రుచ్యమైనను, నెవరి కరుచికరమైనను బ్రకటించెద. నా వాదము దుర్వాదమని మీరెంతురేని యది నాయపరాధముగాదు. ఎఱిఁగి యెఱిఁగి మనఃపూర్వకముగ నే నొకరిపై నిందను మోపువాఁడను కాను సహేతుకముగా విమర్శించి, విషయముల సన్నిటిని మెదపి, దధి మథించినఁ దేలు హైయంగవీనమువోలెఁ దేలనున్న సారాంశమును విశదీకరింతును

ఇట్టి యభియోగముల ధర్మములనెల్ల మీరెఱిఁగియున్నను నేనొకటి యూఁది చెప్పఁదగియున్నది అదేమన్న- ఏ నేరముగాని యావంతైన సంశయమున కాస్పదము గాక రూఢిపడిననే నిందితుఁ డపరాధియని స్థిరపఱుపవలయు పెక్కు నిందితులు విముక్తశిక్షు లయినను దోషము గలుగదుగాని యొక నిరపరాధి శిక్షితుఁడగుట యనంత పాపప్రదము. ఈ యపరాధము నిస్సంశయముగా రూఢమాయనా యని మీరు తొల్తయోచింపవలయు ఇంక విషయముల వినుఁడు-

దుష్కార్యముకొఱకే సారంగధరుఁ డామె యిలు సొచ్చి యుండినఁ గవచాదులతో నేల పోవును? తాను పోవుటకుఁ గొంచెము ముందుగాఁ బరిచారకు లుద్యానవనమునకుఁ బంపఁబడి యుండుట యితనికిఁ గనఁబడెనా? ఇట్టి దురుద్యోగము గలవాఁడు పగటివేళ నీ కార్యమునకై పోవునా! ముప్పది గడియల రాత్రి దినదినము నున్నదే? ఎట్లో పోయినాఁడనుకొందము. మరలఁ బోవునపుడు కవచాదులమాని యేలపోవును? ఆవెంతభారము? అందులోనఁ జిత్రాంగిదేవి యపుడు విస్మృతయై యున్నట్లు తెలియవచ్చెను. ఇట్టి సమయ

మున వాని మానిపోవ వానికేమి భయము? పోనిండు, పాప మొనరించి నందువలన భయమున నట్లేపోయినాఁడనుకొందము అట్లుపోవువాఁడు సందుగొందులఁబడి యయినగక వస్త్రహీనుఁడైన తనుగాంచి వీథివారు అప్పచేయుదురని శంకింపక వీథిఁబడిపోవునా? పోవుచు నితరులిచ్చు సంబరనుఁ గైకొనునా? ఈ యపరాధము చిత్రాంగిదేవి శయ్యా గృహమున జరిగినట్లును, సారంగధరుఁడు తొత్తివచ్చినపు డాదేవి బహిర్భవనమున నున్నట్లును వింటిమి. బలిమినైన నామె నక్కడ నుండి యంతర్భవనమునకు నెత్తుకొనిపోవ సాధ్యమా? పైఁబడవచ్చిన వానికిఁ బడకటిల్లేం? ఆ బహిర్భవనమునఁ బర్యంకములు లేకున్నవా? పాన్పులు లేకున్నవా? సారంగధరుఁడు కవచాదులు విప్పినది యా దేవి చూచి యుండవలయుఁగదా! అవి యేమయినవి? గ్రద్దలెత్తుకొని పోయెనా? ఎలుకలు మ్రింగెనా? అయిన నితనిపైఁ జిత్రాంగిదేవి యేటికిట్లు నింద మోపినదని యడుగుదురు. వినుండు-

ఇట్టి నిందకు రెండు తప్ప వేఱు కారణములు లేవు. ఈ నిందితుఁ డీ యపరాధమొనర్చి యుండవలయు ననుటొకటి సరియే గదా? రెండవది అ దేవియే యీ నిందితుని గవయఁగోరి, యితఁడు సమ్మతింపక తప్పించుకొనిపోవుటచే నాగ్రహము వొడిమి, యెప్పు డైన నా వార్త నితడు వెలిపెట్టిన జనింపఁగల యపకీర్తిఁ బాపుకొను టకై, మున్ముందితనిపై నపరాధము మోపి యుండవలయు ననుట. ఈ రెండవ భంగియే జరిగియుండవలయుననుట కెన్నియో కారణ ములు గన్పట్టుచున్నవి. అదిగాక, తన యిల్లు సొచ్చిన పురుషుని బలిమిఁబట్టనెంచు స్త్రీ సాహసమునకును, కామించి తల్లి వావిగల తరుణిని బట్టు కుతూహలమున నామె యింటికిం బోయి యందు దుష్కార్య మొనరించు పురుషుని సాహసమునకును, దారతమ్య మరయఁ, దొలుతటిది సాధ్యమనియు రెండవది యసాధ్యమనియుఁ దోఁపకపోదు

ఇంకఁ గారణములు వినుండు. ఈ చిత్రాంగిదేవి తన పరి చారికల నొకరికిఁదప్ప సందఱికిని వేఱు వేఱు పనులు గల్పించి పంపియుంచుట యీ సారంగధరునితో నొంటిపాటున నుండుట

కిచ్చయించుట సూచించుచున్నది. ఇతఁడు తనయొద్దకు రావోవు
టామె కెట్లు తెలిసెనన్న నది మన మూహింపఁజాలము. ఆ పరమా
త్ముని కాదేవికిఁ దప్ప నితరుల యెఱుకకు రాఁజాలదు. వెనుకటి
సంగతు లీ యాశయమును స్థాపించుచున్నవి. సారంగధరుఁడు
వచ్చుట తెలిసిన వెంటనే యామె మేమి చేసినది? పతి యూరలేఁడని
యతని రావలదనెనా? కొడుకని రానిచ్చెనందము. అట్టి సమయమున
లేనివారినందఱిని తనయొద్దకు రాఁగోరుటమాని యున్న యొక దాసిని
సయితము కాలుజాఁపువఱకు రాఁగూడని యొక పని గల్పించి
పంపునా? నిజమాడిన నిట్లుగదా యుండవలయు? తన్ను బలిమి
నొకఁడు పట్టియున్న నామె నో రేమాయెను? ఒక రూఁత యిడిన
నెందఱురారైరి? ఆ రాత్రంతయు నామెకు విస్మృతి గలిగియుండె
నఁట! దీని నమ్ముదురా? మఱునాఁడు తన యాభరణము లన్నియుఁ
దీసివైచెనట! ఎందుకు? తన కిఱుపది ముప్పది గాయము లయిన
వఁట! రవిక కందందు నెత్తురయి యుండెనఁట! ఎట్టి కట్టిఁడి రాక్ష
సుఁడు పరిభవించినను నిట్లగునా? రాజు చూచినపుడు వెండ్రుక
లన్నియు విరిసి యుండెనఁట! ఏటికో యూహింపుఁడు! ఇవి
యన్నియు యోచింపఁ దనమీఁది తప్పు వేఱొకనిపైఁ బెట్టు విధాన
మున రాజు నమ్మవలయునని చేసిన బాఁగగయ్యాళితనము గాక
వేఱొక్కటి యగునా?

అయిన నొక విషయము నన్నడుగుదురు - ఈ నిందితుఁడు
తన కవదాముల విడుచుటకుఁ గారణమేమని! నాకుఁ జూడఁ దనకూరిమి
యితనికి వెల్లడిచేయకపునుపే యేదో యొక కారణమున, మోసమున
నా యమయే తీయించి యుండునని తోఁచుచున్నది. ఉత్తరీయము
పడకటింటఁ జిక్కినందున నందీకార్యము జరిగినట్టు చెప్పవలసి
వచ్చెను. ఈ వెడఁగు వేదనలుల మీరు మన్నింతురా?

ఈ సారంగధరునిఁ జిన్ననాటినుండి యెఱుఁగని వారెవ్వరు?
సముచిత శాంతిసముపేతుఁడగు నీ న్యాయాధిపతియు, మహానుభవ
విజ్ఞులగు నీ న్యాయసహాయులును, పారంగత ధర్మశాస్త్ర నైపుణులగు
నీ న్యాయవాదులును, లోకసంచలన మహానుభవతదభియోగ నిర్ధారణ

దరిలాపేక్షా దీనృక్షానుహాయాలులగు నీ పౌరజానపదులును నిందిస యొద్దోంగమున నెవరైనలేరి యెదపైఁ జెయ్యినిడి వ్రేలుచూపి యితఁడు మున్నిట్టికార్యము మొనరించెనని చెప్పసాహసింపఁగలవా రున్నారా ? ఏమి ప్రయోజనము? చండభానునిఁబోలె నొకరికిఁ జూడరాకుండ, శాతవేదునిఁబోలె నొకరికిఁ జేరరాకుండ వెలయు తేజోమహిమాంచి తుఁడై దిగంతవిస్తారిత సుధాధవళ సత్కీర్తియుతుఁడై పదియు నవపదియేండ్లకైన నితరులార్జింపఁజాలని సద్గుణసంపత్తి నొక్క యిరువదియేండ్లకే లోపలంద తానౌనన నార్జించిన యీ మహనీయు నకా, యీ నిష్కళంకునకా, యీ యశఃప్రభావునకా, యీ యతిలోకమహో న్నతునకా, యీ సారంగధరునకా యిట్టి నింద? తలఁచుకొన్న మాత్రమునకే యెట్టి వజ్రపు గుండెయయినను వ్రక్కలగును గదా! ఏమి మాట! ఇతఁడఁట! రాజు లేనియెడఁ బినతల్లి యింటికి బోయి యామెన్నలిమిఁ బట్టెనఁట! ఎవరైన నమ్ముదురా? విన్నవారు నవ్వ కుందురా?

మహాజనులారా! చక్కఁగా నాలోచింపుఁడు. ఉపేక్షామతి మీ రేదైన నన్యాయము చేసితిరా యీ చూడవచ్చినవా రందఱు నగఁ జెందుదురు. మీకు రాజహత్యాదోషము తప్పక వచ్చును. అన్నింటికిని సుబుద్ధికిఁ గొంచెము తెలివివచ్చునటుకుఁ దాళిన మేలని నాకుఁ దోఁచుచున్నది ఆ సుబుద్ధి వచ్చి యీ యెతఁ జిత్రాంగిచేసిన దూషించినంచుననే నాకింత తెలిసినది. చెప్పఁదగినదంతయుఁ జెప్పి యున్నాను. మీ చిత్తము! (కూర్చుండును.)

ఉద్దండ. (లేచును)

రాజు. వద్దంత! నీ వేమియుఁ జెప్పవలసిన పనిలేదు న్యాయసహాయాను కారమున నున్న మంత్రిసత్తములారా! ధీప్రగల్భులగు నీ యిరువురు న్యాయవాదుల వాదముం వింటిరి గదా? నే నిం కేటి కెక్కువగాఁ జెప్పవలయు?

మంత్రి రాజేంద్రా! ఈ నదయుఁడు కోరినం తవకాశమిచ్చువఱకు నాడు చిమన్నింప సాధ్యము కాదు

రాజు : ఏమిగీ? వచ్చిన సాక్ష్యముపై నభిప్రాయ మిచ్చుటి తప్పదు.

ఉద్దండ : రాజేంద్రా! అంత బలవంతమేల? తనకొడుకు పాపమునఁ గలిగిన శోకంబున నీ మతిమంతున కేమియుఁదోఁచకున్నది. మిగిలినవా రేకాభిప్రాయులయి యున్నఁజాలుఁ గదా!

రాజు : సత్యము. నయార్ణవా! నీతిజ్ఞా! మీ యభిప్రాయ మేమి?

నయా,నీతి: ఈ నిందితుఁ డపరాధియనియే మాయభిప్రాయము.

రాజు . సమంచితాభిప్రాయము ఉత్తమాశయము. నిందితుఁడా! ఈ యభియోగమున నిపుడు నిర్ధారణమిచ్చువాఁడు ఉభయ వాదాధారములు విని నిక్కమిదియని తీర్పు న్యాయాధిపతిగాక నీ తండ్రియని యెంచకుము. నీపైనున్న యపరాధము మిక్కిలి ఘోరము. దాని క్రౌర్యముఁ గొలఁదిసేయుటవిషయ మొక్కటియుఁ గానరాదు. నీ న్యాయవాది యొనర్చిన వాదము వింటిని ధీశాలియు యుక్తిశాలియునగు న్యాయవాది యా వాద మొనరించుట ధర్మమయ్యెగాక! నీవె యటు చెప్పియుండిన నీ యపరాధము వేమడుఁగులుగా బలిసిపోవుచుండెను. అతనిది యుక్తివాదముకాక గ్రంథసమ్మత వాదము కాదు. ఏదైన నొక ససాక్ష్యమగు ప్రతివాదముగాని సకారణమగు క్షమాపణముగాని నీకుఁ గలిగియుండిన దానియం దెట్టిలోపము లున్నను సరకు గొనక యాదరించి యీ న్యాయవిమర్శకులును, నీ దండవిధాయియు నిను క్షమించుటకు సిద్ధులయి యుండిరి. వారి కే ముత్తర మొసఁగితివి? నోటిమాటలపైన నిది యిట్లని చెప్పితివా? ఒకనాఁడును నీ పినతల్లి యింటికిఁ బోవక, యామె పతి యూరిలేని యెడ నేకారణములేక, నిర్భీతిగా నగరునొచ్చి, పినతల్లియను వరుస నిందుకైన గణింపక చిత్రహింసపెట్టి చెప్పరాని పాప మొనర్చితివే! ఇట్టి దుష్కలుషుఁడు మున్నెందైన వినంబడెనే! నిర్బంధితుఁడా! నీ వెట్టి కార్యము మొనర్చితివి! నిన్నేమనవలయు? నీవు నీ తండ్రి కేల జనింప వలయు? అతఁ డొనర్చిన జన్మాంతర సంచిత మహాదురితమునఁ గదా నీ వట్టి ఘోర పాపునకుఁ దండ్రి యనిపించుకొను మహాప

యుక మితనిని బంధించెను? లేఖకా! ఈ విమర్శన ఫల మీ యప రాధిని వినిపింపుము. (కాగిత మిచ్చును)

సుబుం ''ఈ నిందితునిపై నారోపింపఁబడిన నేరము రూఢమైనది. చిత్రాంగి దేవి సాక్ష్యము వలననే స్థాపింపఁబడియె. ఆమె సాక్ష్య మవిశ్వసనీయ మనుట కెట్టి కారణములుం గనఁబడవు ఆమె వాక్యసరణియు పొసఁగ నవలయు నామె సత్యమాడుట నిర్ధారణ మొనర్చెడు. నిందితుని యొప్పికోలువలననే యతఁడు సకవచశిరోవేష్టనుఁడై చెప్పిన సుమవారము మధ్యాహ్నము మీఱినవేళ నఖిరామోక్త గృహాంతఃపురముఁ బోయి యందింతసేపుండి, మరల సాయం సమయ మున విముక్త కవచుఁడై నిర్గత శిరోవేష్టనుఁడై పరిత్యక్తోత్త రీయుఁడై వెడలిపోయెననుట రూఢమయ్యె నిందితుని న్యాయవాది నిందితుఁడైనను జెప్పని యొక ప్రతివాద మొనర్చెను. అది యాదర ణీయము కాదు.

''చిత్రాంగీదేవి పరిచారిణులు లేకుండుట తెలిసియే యీ నిందితుడు మదన దుర్మదోన్మాద ప్రేరితుఁడై పోయి యున్నాఁడు. తండ్రిని యామె నిర్భేద భావమున రానిచ్చినది విధివశమున నట్లు ప్రేరితయై యామె కొడుకున కుపచారములు సేయుటకుఁ దగియుద్యమున్న దాసినిఁ బరిచారిణులఁ బిలిచికొని రాఁ బంపినది. వారి యొక్క మోసమున నామె నీ నిందితుఁడు పతకటింటిరిఁ పిలచుకొనిపోయి యందీ కార్యము జరిపినాఁడు నిందితుఁ డొనర్చిన యవాచ్య పాపకృతిచే నుదయించిన తిచ్ఛపాటువలనఁ జిత్రాంగిదేవి మూర్ఛపొందవచ్చును ఘోరహింసాజనిత మహోపద్రవమున నామె మనఃపరిస్థితియు విస్మృతయై యుండినది. అందువలననే యన్ని గాయములు లయ్యెను. తన యాభరణములన్నియుఁ దీసివైచినది. అందువలనఁ బోరలాడిన కారణమున వెంద్రుకలు చిక్కుపడినవి. [illegible] ప్రభూతమానహానివలన జనించిన యనుతాపమునఁ [illegible] పుత్త్రియైన పిడప స్వభావమువలననే యుద్భ [illegible] నిక్షేపితుఁడై యీ నిందితుఁడు తవచాడుట మతిరిపోయినాఁడు. ఆ తిచ్ఛపాటువలన నేమియుఁ దోఁపక పీఠిఁబడి

పోయినాఁడు. కావున నిందితుఁడు శిక్షార్హుఁడు. ఇట్టి యపరాధమున కరణ్యమునఁ గరపాదచ్ఛేదన మొనర్పవలయునని ధర్మశాస్త్ర మున్నది. శిక్ష కొంత చేయుటకుఁగాని, క్షమించుటకుఁగాని యెట్టి కారణములు లేవు. కావున నీ యపరాధిని నీయూరికిఁ గోశత్రయ దూరమున నున్న మహారణ్యమున నీనాఁ డర్ధరాత్రమున నేఁగా రాత్రి షట్‌నైదు గడియలవేళఁ గరపాదచ్ఛేదన మొనర్పవలయునని విధింపఁబడినది ''

రాజు : (లేచిపోవును.)

మతి : (ఏడ్చును.)

సారంగ : సదయా! నీ సుధీకుశలత పరహృద్భుతము. మంత్రిసత్తములారా! నాకయి మా తండ్రి యొసంగిన స్వత్వమింకను నాదేయని యతఁ డెంచిన, దానిలో సగము నా భార్యకును మిగిలిన సగ మీసదయునకు నొసంగుటకు నే విన్నవించితినని చెప్పుడు.

సదయ : (దుఃఖించును.)

సుకల : తలవరులారా! ఏల యాలస్యము చేసెదరు? (దుఃఖించును)

సేవకుఁడు : మంత్రులారా! రాజుగారు రహస్యభవనమున రోదన మొనర్చుచుండిరి ఇప్పుడు పెను మూర్ఛ నొందియున్నారు.

(అందఱు నిష్క్రమింతురు.)

(తలవరులు సారంగధరునిఁ గొనిపోదురు.)

—:*:—



విషాద సారంగధర నాటకము

చతుర్థాంకము

ప్రథమ రంగము

ఊరి వెలివీథి

[[illegible] : [illegible] బద్ధుడైన సారంగధరునితో]

1 [illegible] [illegible] మున్నాలము! ఏమి శేశంద్రా యీ సామి?

2 [illegible] [illegible] ఎట్ల నరకాల్రా మనం?

3 [illegible] [illegible]!

4 [illegible] [illegible] యీకారస శేశిండ్లే! సూస్త్రే ముప్పంగయ్యిండాడు. [illegible]

1 [illegible] [illegible] యెప్పుడికైనా శేశిండేంద్రా?

2 [illegible] [illegible] పలికుంటోవ్! నీకు ఓమానాలైనా రావు. [illegible] చెప్పక.

3 [illegible] [illegible]! తప్పు చిక్కితే యిట్లుండాలె! ఊరికే సంగప్పసామి [illegible]

4 [illegible] [illegible]! [illegible]! అమ్మోరో వస్తుండాది!

[ప్రవేశము : రత్నాంగి - దాసితో నాలప్రక్కన]

(అనుబంధము - 36)

[illegible]

[illegible] నా పెన్నిధానంబు
[illegible] నా సూనుఁ డేఁడి?
[illegible] నా [illegible]
నా [illegible] నా కుమారుఁ డేఁడి?

నా బాలసూర్యుండు నా పూర్ణచంద్రుండు
నా తండ్రి నా తనూజాతుఁ డేఁడి?
నా ప్రాణపదకంబు నా యేకబంధుండు
నను బ్రోచు నా ముద్దుతనయుఁ డేఁడి?

తే.గీ. నా చిదానందనుండు నా నందనుండు
నా యసారతవిహితుండు నా సుతుండు
నా పురుషులేని జగజెట్టి నాడు పట్టి
యేఁడి యెటుపోవుచున్నవాఁ డేడి యేఁడి?

ఏఁడే నా కుమారుఁడు?

దాసి : అమ్మా! ఇదిగో, పోవుచున్నాఁడు

రత్నాంగి: (సారంగధరునిపైఁబడి)

(అనుబంధము-37)

కం. హా రామ రామ యింతటి
ఘోర విధానంబె నీకు గురుసుకుమారా!
సారంగధరా ముఖజిత
సారంగధరా విభూతి సారంగధరా!

కం. ఈ రాయిడ కేగతి నీ
వోరిచితివొ నిన్ను గాంచి యోరువ వశమే
సారంగధరా బలజిత
సారంగధరా సుశౌర్య సారంగహరా!

అయ్యో! పుత్రా! ఏమి చేసితివి? నీ బాహు మృణాళములకా యీ మప్పిరి త్రాళ్ళుకట్లు? కుమారా! నేనెట్లు ధరింతును? తండ్రీ! నే నొరకటి, యా చిత్రాంగి యొకటియా? ఏమి కార్యము చేసితివి! ఎంత నిందపడి యెంత గలి తెచ్చుకొంటివి!

సారంగ : తల్లీ! నీవది విశ్వసింపకుము పతివ్రతాతిలకమని వాసికెక్కిన నీకుఁ గుమారుఁ డనిపించుకొన్నవాఁ డట్టి కార్యము చేయునా? ఆ దేవియే

నన్ను మసలించి విడిసి నే నొప్పక పాలుతెంచిన నాపై నిట్టి యప
రాధముం గల్పించినది నీ పాదములం బట్టి వచించెద.

కల్యాణి: అయ్యో! తనయా! ఈ మాట లాస్థానమున నేల చెప్పవైతివి?

సారంగ. తల్లీ! నిజము చెప్పెదను. ఆ దేవికి వచ్చు నపకీర్తి నాకుంగాదా యని
నే నెంతకిని చెప్పకుంటిని! నీకును జెప్పియుండను. నీవు నను
సంశయించిన మాట లాడినందున నిట్టి దుర్మతియగు కొడుకును
గంటినే యని నీవు మింద దుఃఖింపకుండుటకై చెప్పితిని.

కల్యాణి: అయ్యో! కుమారా!

కం. తనయామిషుల నయారే
మనయాతన ననుభవింపఁ గననాయెనయా!
వినయార్జనయా సునయా
తనయా మనయాత్రికెడియు ధారుణి నెనయా

భట. అమ్మా! మాకు జాగైంది.

కల్యాణి: తలవరులారా! మిమ్ముఁ జేతులంటి వేడికొందు. నా కుమారుని రక్షిం
పుడు

భట. రాణోరుండ్లె! తెప్పుకోపోమ్మా. హూ—

సారంగ. తల్లిరో! సెలవిడంగదమ్మా. నా యాస విడువుము. హరిధ్యానమునం
గాలముం గడపుము కొడుకును వధించెనని నీ పతిపై నలుగకుము.
పతిభక్తి మానకుము. అమ్మా! రాణివాసమవగు నీ వూరివెలి కేల
వచ్చితివి? పొమ్ము. నాకు సెలవిమ్ము. అమ్మరో! దయయుంచుము.

(అనుబంధము-39)

సీసమాలిక

తల్లిరో! ఇటువేళ తల్లడిల్ల మహార్తి
నింక ఆగగుం ఖరి కేగు మమ్మ!

రత్నాంగి: అకలంకఘనరూప మకరాంక యిటు నిన్ను
మాని యెక్కడి కేగుదాననయ్య?

సారంగ: అఖిలకార్యములు దైవాయత్తములు గదా,
ఇందుకు దురపిల్ల నేటికమ్మ?

రత్నాంగి: కులశేఖరుని నిన్ను గోల్పోయి యసువు లే
నెట్టియూఅట ధరియింతు నయ్య?

సారంగ: అతలు దీఱఁగ నీకుఁ గొడుకే కలుగఁ గంచు
మదినెంచి యంగద మానుమమ్మ!

రత్నాంగి: నినుఁ జూచి ప్రయ్యలై తునియదె హృదయంబు
కటాకటా! యిది యెంత కఠినమయ్య!

సారంగ: దూఱదు మమ్మ యిం కూఱకు మమ్మ యీ
యలమట నొకఫలం బతర రమ్మ.

రత్నాంగి: వేయాఱు తపసులు సేయంగఁ గలిగిన
పట్టి కెంతటిపాటు పుట్టె నయ్య!

సారంగ: తే.గీ. తనయు వధియించెనని పతిఁ గసల కమ్మ!

రత్నాంగి: యయ్యయో క్రూరదైవ మిల్లాఱ్పె నయ్య!

సారంగ: మరిని నెందు నాపై దయ వదలకమ్మ!

రత్నాంగి: కాయముం బాయ నా కేయుపాయ మయ్య!

(అని పైఁబడి యేడ్చును)

దాసి: అమ్మా! రాజభటులు వచ్చుచున్నట్లున్నది. ఇంకఁ బోవుదము రమ్ము. (అని సారంగధరుఁ గౌఁగిలించి పడంకున్న రత్నాంగి నీడ్చుకొనిపోవును.)

(నిష్క్రమణము.)

—*—

ద్వితీయ రంగము

[ప్రవేశము . చిత్రాంగి, రాజనరేంద్రుడు]

చిత్రాంగి : నా మాట వినుము. నాకంటె నీ కెవరు చెప్పువారు? ఎంత దురాత్ముం డైనను గొడుకు గలుగుట దుర్లభము. ఆ కొడుకు పోయిన నీవు మనఁగలవా ? నీ కేమైన నాపద గలిగిన నేను మనఁగలనా? ఈ దుఃఖమునఁ దొలఁగనే, నేను మనఁజాలను. నన్ను గోల్పోవుట కాక వానినేల పోఁగొట్టుకొందువు ? ఇపుడు మించిపోయినదేమి ? ఇంకను సాయంకాలమైనఁ గాలేదు. క్షమాపత్రము బంపుము నేను క్షమిం చెదఁగదా! నీ కేల వైరము?

రాజు : హరి హరీ !

చిత్రాంగి రాజేంద్రా! అయిన కాగితము లేఖినియుఁ దెత్తునా ?

రాజు : ఇంత యాపదకు మూలము నీవుగదా! ఇంత దుఃఖముఁ దెచ్చిన విధపవు నీవు గదా? నీ పరిణయమైననాఁడే ప్రళయమై యుండ రాదా ? కాక నీవు చచ్చియైన నుండరాదా ?

చిత్రాంగి : (ఏడ్చుచు) నే నేమి చేయుదును? నా పాలి మాలదైవము నన్నింత అన్యా చేసెను. నేను చెప్పనంటినే? నా కాస వెట్టితివే ?

(అనుబంధము–39)

సీ అరుదార సౌందర్య యౌవనవంతులౌ
నరనాథు లెందఱో నన్నుగోర
వలదంచు జనకాజ్ఞ పాలించి ముదుసలి
యైన నాథుండైన నతఁడె దైవ
మని మదిలో నమ్మి యలఘుపతివ్రతా
మహిమ నుండిన నాకు మానభంగ
మదరించె బలిమిమైఁదొడరి యుద్భాపచ
ఛండాలు గతుల దుర్గాతుఁ డొకఁడు

ఆ.వె. అట్టి భంగ మొంది ప్రాణము లర్పింప
నెంచియున్న సతికి నిట్టి శాస్తి
తగదె ప్రాణనాథ తగవనేటికి నాకు
నపని యేల యింక నసువు లేల ?

నన్ను మాని వాని క్షమింపు మంటివే! కనికరము గల మగఁడే హింసింపఁబడిన పెండ్లము నూఱడించుట మాని నిష్ఠురములాడవలె నన్న నేమనవలయు? అప్పుడే ప్రాణములు వాయకుండినది నా యపరాధమే. రాజేంద్రా! నాఁడు నీ కరవాలమునఁ బ్రాణము పోవఁగొట్టు కొననున్న నన్ను మాన్పినది యిట్లనుటకా ? ఇప్పుడేమయినది ? ఎక్కడనైనఁ గూపము చూచికొందును (పోఁబోవును.)

రాజ . (నిలిపి) అలివేణీ! మన్నింపుము. నాకు దిగ్భ్రమము గలిగి యున్నది. ఏమంటినో నేనే యెఱుఁగను.

(అనుబంధము-40)

ప. అలివేణీ! క్షమియింపు మొందెఱుఁగ దుఃఖావేశమేఁచన్ భ్రమన్
దెలియం జాలక యేమి పల్కితినొ ? నీ నిర్వైర శశ్వత్కృపా
కలనంబున్ గొనియాడఁగా వలదె ? నీశాంతి స్మది నెన్నెచ్చితిన్;
మలయం జేయక నీ దయాపరత న న్మన్నించి రక్షింపవే.

ఆ. వె. ఎనసి ద్రోహబుద్ధి వినరాని యనరాని
యఘ మొనర్చి త్రుళ్ళియాడువాని
మాతఁ బట్టువాని మన్నించునంత య
క్కటిక మేల ? వాఁడు కటికవాఁడు.

అయ్యో! ఆ కటికవాని క్షమింపుమంటివే! నీ క్షమాగుణ మెంత పూజనీయము ? అట్టి మాతృద్రోహి మనియుండఁదగునా! వాని చింత మానుము.

(కూర్చుండఁబెట్టును)

[ప్రవేశము : దాసి (చంపక)]

దాసి : రాజేంద్రా ! దేవి రత్నాంగిదేవి వచ్చుచున్నది.

రాజు : ఇచటికి రానియ్యకుము-

దాసి (తిరిగి పోవుమంత దానిఁ ద్రోసికొని)

[ప్రవేశము రత్నాంగి]

రత్నాంగి : నాథా ! నీవు రానియ్యకున్నను రావలసిన సమయము వచ్చినది.
అయ్యో ! గుణభూషణుఁడగు పుత్రునిఁ గోలుపోవఁ జేసితివే !

(ఏడ్చును)

(అనుబంధము-41)

సీ. ఏ నాడుఁ బయో పోనాడితివి నేఁడు
నా నేర మదియేమి ప్రాణనాథ !
యేమేః దయమీఁ భావించు పట్టిపై
నీ వైరమేల రాజావతంస !
ఈ రీతి విధియించ సారంగధరుఁ బట్టి
నేరం బొనర్చునే ధారుణీశ !
మన్నించు నీ పట్టి కన్నాకు వధియింప
నున్నావె వాని సంపన్నభోగ !

తే. గీ. ఒక్కె కాఁడు గుణాఢ్యుండై మన్నవాఁడు
పిన్నవాఁడు లసత్కీర్తిఁ గన్నవాఁడు
చిన్నెలాఁడు పదవికి రామన్నవాఁడు
చిన్నవాఁడు కట్టా ! యిఁక లేమన్న రాఁడు.

(ఏడ్చును)

రాజు : హా ! నారాయణా ! నారాయణ !

రత్నాంగి : అయ్యో ! ఏమియులేక యింత వందురుచున్నావే ! నేఁ దర్థ రాత్రి
నీ కు పుత్రు కుమారుని వధింతురే ? ఎట్లోర్తువు ? పిలిపింపుమా నీ
కులాభరణమును-నీ కుమారుని-సారంగధరుని-

చిత్రాంగి అక్కా! నీకు వాయోడి యీ రాజేమియు నసచేసున్నాఁడు. పినతల్లిఁ గవసి చీకాకు చేసినవాని నెట్లు క్షమింపవచ్చును? ఉదారగుణముఁ బూని నే నింతవఱ కదియే చెప్పితిని. వినఁడు మనకు సాధ్యమా? వలవని దురాశలు మానుము.

రత్నాంగి : అయ్యో! ఎంతటి గుణవతివే! ఎంతటి పతివ్రతవే! ఎంతటి యుదార గుణశాలినివే! పినతల్లివని నమ్మి యింటికి వచ్చిన కుమారునిపై దుర్మోహము గలిగి యెంతటి కార్యము చేసితివే?

చిత్రాంగి : యువతీ! నీ వెంతటి ప్రత్తిగింజవే! నీ కుమారుఁ డెంతటి సద్గుఁణుఁడే! నోట ప్రేలిడినఁ గొఱుక నేరఁడు! అట్టి దుశ్శీలునిఁ గన్న తల్లివి కావుననే యిట్లాడెదు.

రత్నాంగి : మాయలాఁడీ! ఇంకఁజాలునె.

చిత్రాంగి : అంకులాఁడీ! ఇంకఁబోవె

* బాలకోకిల

రత్నాంగి. శ్రీలుఁడే ధీరోఁడే సచ్ఛీలుఁడే భూపాలుఁడే
బాలుఁడే నిర్దాలుఁడే నా పాపఁడే యిట్లాడకే

చిత్రాంగి. కాశివే ధూర్తాశివే పెన్గాలివే గయ్యాళివే
చాలునే యీ లీల నిన్నున్ సారసాక్షి మెచ్చితిన్.

మత్తకోకిల

రత్నాంగి : నేరమా బలువైరమా కననేరమా యిది బీరమా
సారెసారెకుఁ గోరివేఁడెద సారసానన ప్రోవవే

చిత్రాంగి. గారివే జడదారివే బయకారివే పెనుమారివే
కారణంబులు వార కీనయగారము ల్పచరింపకే.

---

* వృత్తములుగా పాడిన యీ రెండును గానదరాగము నట తాళముగల పాటగా రచియింపఁబడినవి. మొదటి వృత్తము పంచమదశ ఛందంబున సమ వృత్తముగా నుండి మాత్రల మత్తకోకిలవలె నుండి చిన్నదిగానున్నందున ''బాల కోకిల'' యని పేరిడఁబడియె.

సారంగ. అమ్మా! తల్లీ! నను క్షమింపుము. నీతో వాదమునకు వేళగాదు. ఘోర పరపరాత్పరుడైన నేమో యంటిని అమ్మా! ఎంత ద్రోహినైతి నను వాడు నా కొడుకు గదా! నీరాజు నామాటకు మాటాడకున్నాడు. నీ చేతులంటి నీ చరణములంటి నిను వేడికొందును. తల్లీ చిత్రాంగి దేవీ! నాకు పుత్రభిక్ష మిమ్మా! (కాళ్ళుపట్టబోవ)

చిత్రాంగి: (లేచి) మంచి గయ్యాళితనము అడుగవలసినవారి నడుగుము.
(నిష్క్రమించును.)

సారంగ. రాజేశ్వరా! నా యపరాధమేమి? ఏల మాటలాడవు? ఈ చిత్రాంగి మాటలే నీ మనసున కెక్కెనా? నీ చెవులే నీకు గనులాయెనా! [illegible] సంప్రదాయము నుండి యెఱిగిన పుత్రుడు నీ కిపుడు శత్రుడాయెనా?

సీ. [illegible] దినయామినుల బొక్కి
[illegible] లాసరించి [illegible]లేదె?
[illegible] సుకుమారుష నిలువూన[illegible]
[illegible] లాసరించి యలయలేదె?
[illegible] వాచి వెతనందుకొనగ గ్రతు
[illegible]సంచము మోసచ్చి దడయలేదె?
[illegible] యొసదార్చనని[illegible]
[illegible] లాసంగి కలగలేదె?
తే. [illegible] ఫలముగా దనయుండు
[illegible] ముప్పుతల్లుఁబోల
[illegible]పరాధ వాని గరుణించి ప్రాణేశ!
[illegible] నాకు పుత్రభిక్ష మీవె?

[illegible] [illegible]! [illegible] ద్రోహ మొనరించిన వాడు పుత్రుడయినను [illegible] మిత్రుడయినను దయకు బాత్రుడగునా? ఏల ప్రార్థించెదు?

ద్రుతవిలంబిత వృత్తము

అలఘుకల్మషమారఁగ దల్లిపైఁ
దులువయై కతుద్రోహ మొనర్చెఁగా
పలువయే తలఁపం బలుగాకియే
మెలఁత వాని క్షమింపఁగఁబోలునే!

రత్నాంగి : రాజచంద్రా! వాఁడు ద్రోహి యనుటఁ దప్పఁ బలికితివిసుమా! ఇట్టి దుర్గుణమెన్నఁడైన నుండెనా? నీ కొడుకిట్లు చేయుట నీవు నమ్మితివా? నిను నెంత దూషించుకొనినట్లు?

రాజు : (కోపమున) వాఁడు నా కొడుకైన నట్లు చేసియే యుండఁడు.

రత్నాంగి : హా! దైవమా! (యోచించి) రాజేంద్రా! నన్ను నోనాడుట కిది గదా సమయము? నా కాలబలము! వాఁడు నీకుఁ గలిగియుండఁడా! నేను వాని నెవరి కెట్టి కరినాత్మునికిఁ గని యున్నను నా కొడుకగుఁ గదా! వాని నాకు దాన మొసంగరాదా! వా దపరాధి యయిన మన్నింపవలదు మమ్మిరువురఁ బరరాష్ట్రమున కంపుము. మనినంత కాలము సంకెలతోఁ కారాగృహమున నునుపుము ఎన్ని శిక్ష లొసంగ రాదు? చంపనేవలయు ననునంత పగ యేల?

(అనుబంధము-42)

శా. ఈ కార్పణ్యము నీకుఁ గల్గఁ జనునే యెగ్గేమి నేఁ జేసితిన్
నాకయ్యోసుతుఁ డొక్కఁడే యగుఁగదా నన్నైన దండించి మా
రాకారున్ సుతుఁగావవే——

రాజు : అబలా! ఇట్టి ద్రోహి పరరాష్ట్రముననైనను, ద్వీపాంతరముననైనను గారాగృహముననైనను మనియుండఁ జనునా? చావనేవలయు.

ఉ. ఎంతమహాపరాధ మిది యేటికి వేఁడెద వింతభీతి లే
కంతిపురంబు సొచ్చి యిటు హాపడిచేసిన ద్రోహి యక్కటా
కాంతరొ చావనే వలయుఁగాక మనంగను జాతియౌనె ద్వీ
పాంతరమందునైనఁ జెఱనైన మహావనినైన ధారుణిన్?

చిత్రాంగి [illegible] కాఠిన్యము నీకేలగలిగె? తన్న కొడుకుపై - కాదు - నమ్మిన భామామణిపైఁ గరుణింపకుందువే? నీకన్న నను రక్షించువారెవరు? నా కొడుకు [illegible] సన్న ననుఁ జంపక విడువను. నీ పాదమే నాకు శరణము

(కాళ్ళపైఁ బడఁబోవును)

రాజు [illegible]! నీవు నా యా నగలదు! దూరకపొమ్ము.

చిత్రాంగి

(అనుబంధము-43)

యశము పుణ్యంబెంచి స న్నోర్చిరివా

[illegible] గన్నటే తనయు నేరే నాకు హా దైవమా!

హా! దైవమా! (నిష్క్రమించును)

— * —

తృతీయరంగము

ఉన్మాదవైద్యశాల

[ప్రవేశము ఏవురు పిచ్చివారు, సుబుద్ధియు]

1 పిచ్చి. ([illegible] చేతులు త్రిప్పుచుండును)

2 పిచ్చి. ([illegible] నానాభాషణము లాడుచుండును)

3 పిచ్చి. ([illegible] చెప్పుచుఁ దానే యూకొట్టుచుండును.)

4 పిచ్చి. ([illegible] చుట్టుకొనుచుండును.)

5 పిచ్చి. ([illegible] పాట పాడును)

[illegible] కొనుచుఁ [illegible] వేసికొనుచు - దాసి - [illegible] - సారంగధర - చిత్రాంగి యనుచుండును)

[ప్రవేశము ఉన్మాదవైద్యుఁడు, సేవకుడు]

[illegible] (అం యొకనిఁ జూపును.)

పిచ్చి : అయ్యో, నాకు బాగైనది. ఇపుడేమి లేదు. కావలసియున్న నీ స్త్రీ నడుగుము. (అని మఱియొకని(జూపును)

వైద్యుడు (నగుచు) సేవకా, ఈ సుబుద్ధి కెట్లున్నది ? మంత్రికుమారా ! నీ పేరేమి?

సుబుద్ధి · (రహస్యముగ) దాసి

వైద్యుడు. నీ కిపు డెట్లున్నది?

సుబుద్ధి . బాగు.

వైద్యుడు: నీకేమి కావలయు?

సుబుద్ధి చిత్రాంగి.

వైద్యుడు: చిత్రాంగి కావలయునా?

సుబుద్ధి . ప్రమాణమే! ప్రమాణమే! అయ్యో! అయ్యో!–(ఎగురును)

(యవనిక జాఱును.)

— • : —



విషాద సారంగధర నాటకము

పంచమాంకము

ప్రథమరంగము

చిత్రాంగినగరు

[ప్రవేశము. చిత్రాంగి-చిత్రపటముతో]

[illegible] ప్రశంసించుటకు నా శక్తువ మతియఁగలఁడు. రత్నాంగి [illegible] రేమి బుద్ధి పుట్టునో యని బెగడుపడి [illegible] అరీ! చిత్రాంగీ! ఇంతకార్యము [illegible] చేసియుందురు!

(అనుబంధము-44)

[illegible]ద్రానంద వృత్తము

[illegible] నెవ్వారుంద్రు నీ రేఖాస్యంగ్
[illegible] గూర్చి తెంతో చిత్రమున్
[illegible] విన్యాణంబులన్
[illegible] వైరస్ దీర్చి సిద్ధిం గంటివే.
[illegible] బాడి నాటత్ దీర్చి పెన్
[illegible] కావ్యం బెందితే
[illegible] మోటగెట్టస్ షామి నింగిన్ గూర్చునీ
[illegible] గోళింగాని భూమింగల్గరా

అదేమి [illegible] ప్రారబ్ధమో ఆ మూర్ఖుఁడించుకైనఁ బ్రతివాదము [illegible] మతిమంతుఁడను ముదుసలియు సదయుఁడను

[illegible] డినది. [illegible] ప్రయోగర ఛ్ఛందము [illegible] ద్రానంద వృత్తమని పేరిడఁ

పదరుబోతునుదప్ప నెవ్వరు నా మాట సంశయింపలేదు ! ఔరా ! ఇట్లుగదా వ్యూహము బన్నవలయు ! (పటముఁజూచి) ఆహా ! సారంగధరా ! నా మాట వినవైతివి. పలు కాదరించి యుండినఁ జిత్రాంగి యొక్కతె నినుఁ ద్రోచియుండుఁ గాక, నీ ధర్మగుణంబు నిన్నేమైన రక్షించెనా ? - (ఊరకుండి) ఏమిది ! సారంగధరుని యాయుఃపరిమితి ప్రతినిమేషము దగ్గుచుండఁగ నా మన సిట్లు భీతిఁ జెంది కళవళించుచున్నది ! అకటా ! నేనెం తకార్యముఁ జేసితిని ! -ఎట్టి నిరపరాధిని నేలపా లగునట్లు చేసితిని ? ఏల యిట్లు సాహసించితిని ? వాని రతి గోరితిని ! ఇప్పుడు నా కబ్బెనా ? దుర్గతి యొక్కటి యబ్బెంగాక. అతఁడు మనియున్న నెప్పుడైన సురూపము జూచి తనివి గలుగుచుండెఁగా ! ఇంక నేనెవ్వరిని జూడవలయు ? నా మనోహరుని- నా ప్రాణవిభుని- నా జగన్మోహనుని-నా సారంగధరుని వెగటార్చి నే నెట్లు ప్రాణముల ధరింతును ? రాజు, పుత్ర వియోగమున నొక్క నిమిషమైన బ్రతుకఁడు అతని ప్రాణమునకు నెసరు పెట్టితిని. పతివ్రతాతిలకము నా సవతి రత్నాంగి దేవిని పథింపఁ జాల్పడితిని కులక్షయ మొనరించి విధవనై దుర్మరణము నొందు భంగిఁజేసితిని. నిజ మెప్పుడైన వెలుపడకుండదు. అప్పుడు నన్నాబాలచండాలముగ నుమ్మి-కరిగొని తిట్టరో ! ఆ సారంగధరుని గట్టెదుటికిఁ బోయి మడియుదునా ? కాక రాజున కున్న యుదంతము విన్నవించి యా పన్నెకాని మన్నింపుమని కాళ్ళఁబడుదునా ? చేసిన పాపములన్నియుఁ దీఱ నురిపోసికొందునా !——

(అనుబంధము-45)

ఉ. అంగము బారికోర్వక మహాఘము నూరక మోపి నిన్ను జం
పంగఁ దెగించినట్టి ఘనపాప మదెంతని యెంతు? సత్కృపా
పాంగద సాంగదృష్టి నపరాధముఁ ద్రోసి క్షమింపరావె సా
రంగధరా ! మహోజ్జ్వల సురంగధరానన ! మారసుందరా !

[illegible] ! రా[illegible] రేపుత్రుఁడే ! రాజ రతిరాజ రాజరాజ
[illegible] సౌందర్య [illegible]పుఁడే ! సన్మన్మథోలు సుందరాంగి
[illegible] వైచిననూ జలింపని జితేంద్రియుఁడే ! అంతటి
[illegible] పెట్టి[illegible] నా తప్పుం నింతయయిన గణింపని
[illegible]ఁడే ! రంపా దేసుమంత్రైన నౌరులకుఁ జెప్పని
[illegible] ! [illegible] స్థిరప్రియుఁడే ! మహానుభావుఁడే ! అక్కట
[illegible] చేసితిని ! నేను మోపెట్టియుండిన మహాపరాధము
[illegible] నాకదే పదివేలుగా నుండెనే ! లేని నేరము
[illegible] ! [illegible]! ఎందుఁ[illegible] ? మా సారంగధరుని ఎవరు
[illegible] నా వెదన మెవ్వరు దీర్చువారు ? నా దుష్కార్యము
[illegible] ! [illegible] దేవి హృదయ శల్యము నెవరు
[illegible] రాజరా[illegible] [illegible]వరు ప్రతికించువారు ? దైవమా ?
[illegible] ! సారంగధరా ! చిత్రాంగీ ! (మూర్ఛిల్లును)

[ప్రవే[illegible] . రాజనరేంద్రుఁడు]

[illegible] చేతాలు గోయించి
తపి[illegible]చి [illegible]కెట్లు [illegible]వాఁడ ?
[illegible] నా లోక మస్తమించెఁ గలంగి
[illegible] ప్రాణముల ధరియింతువాఁడ ?
[illegible] కొడుకుఁ బోకార్చి యె
[illegible] గా[illegible] జీవింప వలయువాఁడ ?
[illegible] వైధవ్యము ధనంయు
[illegible] నెందుఁ గాల్చువాఁడ ?

[illegible] పుత్రవధపాప మెంతకలదొ !
[illegible] వైప్రద్రోహ మెంతకలదొ !
[illegible] దుష్కీర్తి యెంతకలదొ !
[illegible] కలదొ !

[illegible] దాకిని మారియై యవతరించిన
[illegible] పైని సారంగధరుఁడేల? ఊరివారం

వయిం బడి పరిభవించియున్నను నాకు మాత్రము తెలియకున్న నే దుఃఖమును లేకయుండుఁగదా ।

ఇంక నైదుగడియలకు సారంగధరుని మృత్యువు కాఁగలదు. వాని బొలిపుచ్చిన తలవరు లాయుదంతము నాకుఁ దెప్పిన రెండవ క్షణముననే నాపై గ్రద్దలు వ్రాలవా ? ఈ దేవత యుండిననేమి పుండిననేమి? నా కుమారుఁడు నాకు లేకపోవుఁగదా? తండ్రినైన నేను గటికబుద్ధి నక్కటికముఁ జూపకున్నను తలవరులైన వాని నొక్క తకుఁ బంపి నాతోడఁ జంపితిమని చెప్పరారే । మఱియు నింతలో నరగడియ యాయెఁగదా । గడియారమా । నీకేల యింతాతురము ? నీవు జీవమున్నదని తెలుపు నీ డోలయొక్క ప్రతి శబ్దము నా యాయుః పరిమితి సంతకంతకుఁ దగ్గించుఁగదా । తన్నుఁగట్టఁ ద్రాళ్లు కాఁదెచ్చు కొన్నటు లీదుఃఖము నేన యెదుర్కొననేల ? నాకొక రక్షమా ? నా ముద్దు కుమారుని నవశ్యము క్షమింతును. దీనికై గదా యింత భయ పడవలయు ? ఇదియుండిన పూనెఁ బోయినపూనె నా కొడుకునకంటె నిది హెచ్చా ? (కాగితము వ్రాసి మడచును) ఆహా । నా కింత చాప ల్యము తగునా ? నాకు గృహిణియై తనకుఁ దల్లియై నేను గలసిన కాంతనుబట్టిన చండాలుఁ డూరనున్న వాని ముఖమును జూచినప్పు డంతయు నాకుఁ దలపునకుఁ లుగా నుద్భవించు లజ్జవలనఁ బొడమెడు సంతాపమున దినదినము నింతంతగాఁ జత్తుఁగదా । ఆ దావేటికి ? ఇప్పుడే యొకయూఁకునసె పోవనీ । కరుణింపఁజాలను.

(అనుబంధము - 46)

కం. అన్నన్న యింత పాపము
విన్నారమె మదిఁ దలంప వెక్కసమయ్యెన్
కన్నకుమారుండె కానీ
మన్నింపన్ దగునె యది? యమానుష మనఁగే ।

భుజంగ ప్రయాతము

అహో ! యెట్టులోర్తు న్మహాపాయ మయ్యున్
వియోగంబు దాళన్ వివేకంబు దూలెన్

భయోత్పాతమె కాని ప్రాణంబె పోసి
దయాబుద్ధిఁ జూపంగ ధర్మంబె నాకున్ ?

చిత్రాంగి అయ్యో ! సారంగధరా ! సారంగధరా !

రాజ : ఆహా ! ఆ దురాత్ముఁ డొనరించిన పరిభవముఁ గలయందును గలవ రించునే !

చిత్రాంగి : ఒక ముద్దీయ్యి — ఇంకఁజాలును

రాజ . ఎంత వలయైనను దూరవలయుఁ దిట్టవలయుఁగాక ముద్దిమ్మనునె ? ఏమిది ? ఇట్లనుచున్నది ?

చిత్రాంగి . ఫలహార మొనరింపుము కవచము విప్పుము.

రాజ ఇదేమి చిత్రము ! (ఊరకుండి) ఫలహార మొనర్చుటకా కవచాదులు విప్పుట ? సదయుఁ డొనర్చిన వాదమునకు సహకారిగ నున్నదే ! వాని కవచ మేమాయెను ? ఇందే యెందో యుండవలయుఁగదా ! వెదకెద (వెదకి యొక మూలనున్న కవచముం దీసి) ఆహా! ఇట్టిది మూలనుండఁ గారణమేమి ? సారంగధరుఁ డిట్లుంచి యుండఁడు. దీనికిఁ దెలియక యిది యిటుంచఁబడునా ? ఇందేమో యున్నది? త్వరిత వాని శిక్ష నిలిపి పిదప విచారించెద (కాగితముఁ దీసికొని) నాకేమి భ్రాంతి ! ఎవరైన దాసి దీని నుంచియుండఁగూడదా ? ఈ కలవరింపుల నమ్మియా కార్యమొనరింపవలయు ? దీని మేలు కొలిపి విచారింతును (అని యొద్దకు వచ్చును.)

చిత్రాంగి నీ చిత్రపటము మాత్రమా-(గొణుగును.)

రాజ : ఏమిది ? చిత్రపట మనుచున్నది ? ఇందెందైన నుండునేమో విమర్శింతును. (వెదకి చిత్రాంగి ప్రక్కనున్న పటముగైకొని) ఆహా ! ఇపుడంతయుఁ దెలిసె. ఇంకఁ దడసినఁ బ్రమాదము. ఓరీ !-

[ప్రవేశము · సేవకుఁడు]

నీవీ క్షణమున నీ బాలుఁగైకొని నా గుఱ్ఱముపై నెక్కి సారంగధరునిఁ గొనిపోయియున్న యరణ్యమునకుఁ బోయి తలవరుల పెద్దయగు

వీరసేనున కిచ్చి నా రెండవ యుత్తరువు వచ్చువఱకు దండనము నిలుపుమని చెప్పుము నీవు సంతోషవార్తఁ దెచ్చిన నీకొక గ్రామము బహుమతి యిత్తును-పొమ్ము-పొమ్ము.

(సేవకుఁడు నిష్క్రమించును.)

ఇంకను నర్ధరాత్రమునకు నాలుగు గడియ లున్నవి. అశ్వము నాయత్తము చేయుటలో నొకగడియ సావకాశమైనను రెండు గడియలలో మూఁడు క్రోశములు పోవఁడా? ఎట్లును నింకొక గడియ యుండును. వేళ కేఁగఁగలఁడు. ఆహా! ఎంత కార్య మగుచుండెను! తనమీఁది తప్పు నంతయు నొకటియు నెఱుఁగని చిన్న కుమారునిపైఁ బెట్టి యింత పాటిది కలుగఁజేసెఁ గదా! దీని నిప్పుడే కరవాలమున ఖండించెద (కత్తినెత్తి నిలిచి) ఇంత త్వరయేల? ఈ సారంగధరుని కవచ మందుండినందున దానిలోనుండి యీ పటము జాఱిపడి యుండఁగూడదా? ఇది సారంగధరుని పెండ్లికిఁ బూర్వము వ్రాయించినది వాఁడే యుంచుకొనియుండెనేమో? కవచము నింకఁ బరీక్షించెదను (కవచముఁ బరీక్షించి దాని కీసరలోనున్న జాబుదీసి) ఆహా! ఇట్టి జాబు నేల యుంచుకొనినాఁడు? మలినమై నూనె దవిలిన చిట్టికాగితమే? ఏమో చూచెద. (చదువును.)

"సారంగధర రాజశేఖరా! మీ పావురము చిత్రాంగిదేవి మేడపై వ్రాలి యామెయింట దూఱె ననియు దానికై మీ రచ్చటికిఁ బోవుచున్నారనియు మీ యుత్తరీయముం దేఁబోవు సేవకుని పలుక విని యీ జాబు వ్రాసి యున్నాను. ఆ పావురము మేడపై వ్రాలినదిగాకింట దూఱినది యాశ్చర్యము! కావున నేను వచ్చి మీతో మాటలాడు వఱకు మీరు పోవలదు. ఇప్పుడశ్వారోహణము చేసుకొనుచున్నాను. అరగడియలో వచ్చెదను

గురువారము.

హితసేవకుఁడు, సుబుద్ధి."

అకటా! ఇప్పు డీజాబువలన నన్నియుం దెలిసెను పచ్చినవానిఁ జిక్కించుకొని యిప్పుడు నా యింత చేసితి తీరకపడి యభిప్రాయ

మెయ్యరాదు. వాఁడు సమద్దేశమున వచ్చియున్నను నీ దుష్కార్యము నేల చేసియుండరాదు ? సుబుద్ధిని విచారింతము. ఓరీ ! -

[ప్రవేశము. సేవకుఁడు.]

నీవీక్షణమున నున్మాదవైద్యశాలకుఁబోయి వైద్యుని నడిగి యందున్న మతిమంత కుమారుఁడు సుబుద్ధినిఁ దోడుకొనిరమ్ము. ఈ యుంగరమ నానవాలు గాఁగొమ్ము.

(ఉంగరముతో సేవకుఁడు నిష్క్రమించును.)

ఇపుడు తెల్లమగు. అయిన వచ్చిన పావురమెందుఁ బోయినది ? ఎందైన నున్నదేమో పరికించి చూచెదఁగాక. (నిష్క్రమించును.)

—:o:—

ద్వితీయరంగము

అడవి.

[ప్రవేశము : సారంగధరుఁడు, తలవరులు, వీరసేనుఁడు.]

వీర. అయ్యా ! మా మాట లొకటియైనఁ బాటింపవే ? మఱి యొక్కటి యైన వినుము. నిన్నుఁ గడికండలు చేయఁజాలము. నీవిక్కడ నుండి తొలఁగిపోయిన చాలు. మేము రాజుతో నేమయినఁ జెప్పి సరిచేసెదము.

సారంగ. వీరసేనా ! నీ వాసరించు రాజద్రోహమునకు నేఁ దోడ్పడుదునా ? నేనిక్కడి నుండి పోవను, మీ యిష్టము. ఇంకొక్క గడియ యున్నది. హరి భజన చేసెదను.

(అనుబంధము - 47)

సీ. ఉరగాశనోదార తురగాత్మ విదార
సురగాయకోద్ధార శుభవిచార
యతిమానసోల్లాస ప్రతిమారహితభాస
ధృతిమానసనివాస ప్రతివిలాస

పరనీరదామేయ హరినీలసుభకాయ
గురునీతినిర్ధేయ పరమగేయ
హరిరాజనరవేష గురురాజదున్మేష
కరిరాజపరిపోష క్రమతభాష

తే.గీ. దళితదానవకులజాల ధర్మశీల
కలితతాపససందోహ జలధిగేహ
అనుపమామ్నాయలోల కృపాలవాల
వెలయ నీ సన్నిధికి నన్ను వేగఁ గొనవె

శ్రీహరీ! నేను నికృష్టుఁడను గాను, నిష్కల్మషుఁడ నేని, ఏకపత్నీ వ్రతుఁడనేని, అనవరతము నిన్ను భజించువాఁడనేని, నిరాయాసముగా నీ సన్నిధికి నన్ను గై కొనుము. నా తలిదండ్రులఁ రక్షింపుము. మా పినతల్లికిఁ గుందురాకుండ నా నిందఁ బాపుము. (కనుమూయును)

తలవరి. ఏమి చెయ్యాల?

పిస: తలవరులారా! ముసగొలఁగి మీతినది తీరకుంటిమా మాపైనఁ దప్పు వచ్చును.

తలవరులు: అయ్యో! అయ్యో!

సారంగ: హాఁ! హాఁ!

వీస: (సారంగధరునిఁ గరుండఁబెట్టి చెయ్యి కాలుఁ బట్టి రెండు దెబ్బలకు ఖండించి దుఃఖించును.)

సారంగ: నారాయణ! నారాయణ! హా! హా! (పొరలాడును)

(లోపలఁ గొమ్ముధ్వని)

(ప్రవేశము: అతిశీఘ్రగమనమున గుఱ్ఱముపై రాజసేవకుఁడు)

రాజసే: (వెలుతురు పట్టుకొని) వీరసేనా! చిక్కితివా! నీ కొఱకింతదూరము వెదకితిని. రాజుగా రీపత్రిక నిచ్చియున్నారు. రెండవ యుత్తరము వచ్చువఱకు సారంగధరుని శిక్ష. ఏ మిట్లు చేసెదవు?

వీర: అయ్యో! అయ్యో! (మూర్ఛిల్లుక.)

రాణి. : హా సేనా! ఇదియేమి! (సారంగధరుని జూచి) హా దుఃఖము! హా దుఃఖము! (మూర్ఛిల్లును)



తృతీయరంగము

చిత్రాంగి నగరు

[ప్రవేశము : రాజేంద్రుడు పావురము పంజరముతో.]

తే.గీ. కంటి వాకిటి నెంతంట తుంటతనము
కంటగింపంగ నాసవా క్రొంటుకొలది
వెంట వెంటనె తెలిసె నీగొంటు నడత
కంటి హాయని నా యంపియుంటఁజేసి

ఓహో! ఈ పావురము సారంగధరుని దంటదే యేమి సందేహము? కాని పేరే దీనిపై వ్రాసి వేయబడియున్నది. ఇది గాకున్న దీని నెవరు పట్టియుంచువారు? ఈ ముద్దు పావురమునకై కదా వాఁడు వచ్చినది? ఓహో! నేటెంత సుదినము! నాలుగు గడియల పిదప నివి యన్నియుఁ దెలిసిన నిష్ప్రయోజనమై యుండుఁ గదా! సమయమునకే తెలిసి నందున నింతయాటకుఁ గారణమయినది. ఇంకను విచారింతము, ఇందు వేనినైనఁ గొంటెం దిలకించి యీ పావుర మేల వచ్చి యుండ రాదు? దాని సుందరముగా నున్నందున దాసీజన మెవ్వరైన నేల నిర్బంధించి యుండరాదు?

[ప్రవేశము · సేవకుఁడు]

సేవ. : రాజేంద్రా! ఉన్మాద వైద్యుఁ డీజాబిచ్చి యున్నాఁడు (ఉంగరము, జాబు నిచ్చును)

రాజు : (విప్పి చదువును)
''దేవా! మతిమంత కుమారుఁడగు సుబుద్ధి నేఁడు రాత్రి రెండు గడియల వఱకు మిగుల సుస్మృత్యావస్థ నుండెను, ఆ కాలమున 'చిత్రాంగి' 'దాసి' 'చాటు' 'సారంగధరుఁడు' అను మాటలు మాత్రమే యాతఁ

చుండెను. చికిత్స యొసర్పఁగా సవ్యవస్థ తీరెను. జ్ఞానము వచ్చిన వెంటనే సారంగధరున కేమాయెన దని యడిగెను. ఉన్న సంగతి విన్నవించితిని. దుఃఖించెను వాఁడు నిరపరాధుఁ డనెను. నీవేల చెప్పవైతి వంటిని. ఆ మూర్ఖుఁడు దాని నెక్కడఁ జెప్పవల దని ఘోర ప్రమాణము దనతోఁ జేయించికొనియుండెనని చెప్పి యతని నూరక తిట్టెను అతనికి మేలై యున్నందునఁ గావున నీ విషయమున నే నొక్కింత యేమఱితిని ఇప్పుడు రెండు గడియలనుండి యెందును గానరాకున్నాడు వెదకించుచున్నాను. ఉన్న సంగతి విన్నవించి యున్నాను "

ఆహా! ఇదేమి చిత్రము! దాసియఁట, జాబఁట! దాసి యెవరు ? ఒకదాసి సాక్షిగా విచారింపఁబడియె. మఱచి నది తనతో నింకొక కమలయను దాసి యున్నట్లు చెప్పెఁగదా ! విచారించిన నేమయినఁ దెలియునా ? చూతము సేవకా ! కమల యనుదాసిని బిలుచుకొని రమ్ము. (సేవకుఁడు నిష్క్రమించును.) దీనియం దేమో మహార్థ మున్నది, అనర్థమున్నది ఏమయినను నే నాజ్ఞాపత్రికఁ బంపియుండి నందున నింత నెమ్మది గలిగియున్నది. ఏ కారణమునఁగాని పోయిన సేవకుఁడు వేగ ఁరుగకున్న నెట్లు? అకటకటా ! ఆ మాటఁ దలఁ చుకో రాదు. దాసి వచ్చిన జాబు సంగతి నె ట్లడుగుదును ? నీ చేత నున్నజా బందునా ? నీకుఁ జిత్రాంగి యిచ్చినదా బందునా ? నీవు చూచిన జాబందునా ? నీ విచ్చిన జాబందునా ?

(ప్రవేశము సేవకుఁడు, కమల)

రాజు . కమలా ! అజాబేమాయె ?

దాసి : దేవా ! ఏ జాబు ?

రాజు ' ఏ జాబు ? నాకంతయుఁ దెలియును. నీ వబద్ధమాడిన దండింతును.

దాసి : మహాస్వామి !

రాజు : మహాస్వామియు వలదు అల్పస్వామియు వలదు జాబు సంగతిఁ జెప్పుము.

దాసి . ఏది ? చిత్రాంగిదేవి సారంగధరరాజునకుఁ బంపిన జాబా మీ రడు గునది ?

రాజు : (స్వ) ఆహా ఏమనవలయు ? (ప్ర) అవు నదియే.

దాసి : (ఊరక చిత్రాంగివైపునఁ జూచును)

రాజు . అక్కడ నేమి చూచెదవు ? నే నంతయు నెఱుఁగుదును నీవు మసలిన నిన్ని కరవాలమున ఖండించెద (కత్తిఁ జూపును.)

దాసి . అయిన దానిం దెచ్చి యీవలయునా ?

రాజు : (స్వ) అది దీనియొద్దనే యున్నట్టున్నది (ప్ర) ఇప్పుడే తెచ్చి యియ్య వలయు, ఈ క్షణమున.

దాసి : (తన పోఁక ముడియున్న జాబిచ్చును.)

(అనుబంధము - 48)

తే.గీ దేవరా కావరంబున నేవతాదె ?
వేరమా నేరమాయన్న ఘోరమాయె
ఎంచి నా మంచి నమ్మి మన్నించి నన్ను
కావవే దేవ ! వేఁడెద భావవేది !

దేవా ! నా యపరాధములన్నియు క్షమింపవలయు

రాజు : నీవెఱిఁగిన దంతయుఁ జెప్పిన నిన్ను మన్నింతును.

దాసి : స్వామీ ! ఈ జాబు నా కీదేవి యిచ్చి సారంగధరు నొద్దకుఁ బంపెను. అతఁడు పావురము లాడింపఁ బోయి యుండెను నే నింటికి బోయి ఘటించి యిచ్చుటకిరాఁగ సారంగధరుని యుత్తరీయ మీ దేవి పట్టు కొని యుండినది చూచితి సారంగధరుఁడు మిగుల వేఁడుకొను చుండెను ఈ దేవి విడువకుండెను తుద కీదేవి యతని నాలింగనము చేసికొనబోవ నత దుత్తరీయము మాని వెడలిపోయెను. అతని కవదాచు లక్కడ నుండినందున నేను భయమున నందు దాఁచి యుంచితిని. నిన్న సుబుద్ధి నన్నడుగ నీ సంగతులన్నియుఁ జెప్పి తిని, జాబుఁ జూపితిని నన్ను నాస్థానమున సాక్ష్య మియ్యఁ జేర్చె చెను. నేఁడు మరల వచ్చి సభయున నల దనెను.

రాజు : దాసీ ! నిన్ను క్షమించియున్నాను. వెలపట నుండుము. ఆహా ! ఈ జాబు నెట్లు చదువుదును ? (విప్పి, చదువును)

"నీవు మహామహుండ వని మిగుల వింటి, నాపై
నా నాథుని పెన్గూర్మి నిను(గాంచు భాగ్యము నాకు
ఘటింప దాయె. రాజులచే(దు కాలయాపనము
మో చింతచే(గష్ట మయ్యె, నాకిపుడు గల దాహ
ము నిం తస(జాలు బడి బాధి తెను మహోదార
తిలకుండవు నీవు రావలయు నీ యాగతిని
దే(కువ గలుగుగాక ! వేయుకాదు. మద(గాల్చి
కాయము పేల్చుచున్నది వైద్యు(బిలిపించి నిన
కుదిరింప(జాలుదు. నీవు విచ్చేయ(జాలకున్న
బ్రదిమి నాకిం కసాధ్యము. దయారసమ(నిను
క(జాలు నీకై నే(డెదురు చూచుచున్నదానను
—అద్యంతము నిను(జూడ(గోరు చిత్రాంగి "

ఇది యేమి జాబు ? దీనికి జాబ్యు మెట్టిది గలిగె ? పలికియున్న నాతో జెప్పి యుండదా ? ఏల యిట్లు వ్రాసియున్నది ? (నానావిధముల(జదువుకొని) "అద్యంతము నిను(జూడ(గోరు చిత్రాంగి"–అద్యంతము చూచుటయేమి ? అద్యక్షరములు సంక్షేపముగు సంకేతింప(బడి యుండునా ? ప్రతి పంక్తికిని నీకాలుగు(బదునాలుగక్షరములున్నవి (ఆదివర్ణములుచదివి) ఏమియు నర్థము కాలేదు. (అద్యంతములు కలిపి చదివి)

ఆహా ! ఇదియెంత జగడంత ! ఈ అద్యంత మొదలు తొన వర్ణములను గలిపి, "నీపై నాకు ఘనమోహము కలిగినదేల్చి కాపకున్న బ్రదుకను" అని యేర్పడు గదా ? చిత్రాంగీ ! చిత్రాంగీ ! చిత్రాంగి ! (అని ముమ్మాఱు కోపమున.)

చిత్రాంగి : (భయమున లేచి) నాథా ! ఏమిది క్రూరపు(జూపు జూచెదవు ?

రాజు : "నాథా!" యని యేల పిలిచెదు? మామను నావా?

చిత్రాంగి : ఆ దుఃఖము ఘరల నేటికి(దెచ్చెదవు?

రాజ : నిన్ను గొన్ని ప్రశ్నము లడుగవలయు దిగివచ్చి నిలువుము.

చిత్రాంగి : మరల నిదేమి యాగడము? (వచ్చి నిలుచును)

రాజ : నీ యాగడమే! ఈ సారంగధరుని కవచాములు నీ యింట మూల నెట్లు వచ్చెను?

చిత్రాంగి : నే నేమెఱుగుదును?

రాజ : ఆ సారంగధరుని పావురమేమి చేసితివి?

చిత్రాంగి : పావుర మెక్కడిది?

రాజ : (పంజరముఁ జూపి) ఇదెక్కడ వచ్చెను?

చిత్రాంగి : నాకెట్లు తెలియును?

రాజ : అది నీ యింట నుండెను

చిత్రాంగి : దాసి యేమయిన నుంచినదేమో?

రాజ : దాసి యన్న జ్ఞాపకము వచ్చెను. సారంగధరుఁడు వచ్చుటకు పూర్వము నీ యొద్ద నున్న దాసి నెక్కడికిఁ బంపితివి?

చిత్రాంగి : ఉద్యానవనమున నున్న పరిచారికలఁ గలుప

రాజ : అది నా కింకొక్కతె

చిత్రాంగి : జ్ఞాపకము లేదు.

రాజ : లేదా జ్ఞాపకము?

చిత్రాంగి : ఇట్లేలతిగెదవు? నాకుఁ గలిగిన పరిభవమునకుఁ దోడుగ నీ కుత్సిత ప్రశ్నములు!

రాజ : కుత్సిత ప్రశ్నములు? కుత్సిత ప్రశ్నములా? ఇది పిన్నాటగాదు.

చిత్రాంగి : ఏమీ నిరోధము?

రాజ : నిరోధము? నిరోధము?

(అనుబంధము - 49)

పంచచామరము : నిరోధమో విరోధమో వినిందితాపరాధమో
పరాభవానురోధమో యపాస్తసర్వబోధమో
కరాసిఁ గోయువాఁడ నిన్ను గల్లలాడితేని దు
ర్భరాఘమెంచి యుత్తరంబు పల్కు మా కృశోదరీ!

చెప్పుమీ చిత్రపట మెక్కడిది?

చిత్రాంగి : ఇది సారంగధరుని దున్నట్టున్నది! ఎక్కడఁ దెచ్చితి?

రాజు : నీవును జిత్రాంగి యున్నట్టున్నావు! నీ పడకపై నెట్లు వచ్చెను?

చిత్రాంగి : అయ్యో! నా పడకపై నెట్లు వచ్చెను?

రాజు : ఒక గడియకుముందు దీనిపైఁ బడి యుంటివి. కన్నీరేమైన నింత యుంచితివా?

చిత్రాంగి : రామ రామ!

రాజు : ఈరక వాచాలత్వమున దైవము పేరుకొని యేమి కసృతమాడెదవు? చెప్పుము. నీ వా దాసిని సారంగధరు నొద్దకుఁ బంపలేదా?

చిత్రాంగి : దైవమా! ఎవరు చెప్పిరి?

రాజు : నీ దాసియే చెప్పెను.

చిత్రాంగి : ఆహా! తెలిసెను—(నవ్వి)—వెఱ్ఱిరాజా! ఇంతేయుఁగదా! ఇది యంతయు రత్నాంగి కృత్రిమము. నా దాసిని లోఁజేసికొని నే నిదురించు కాలమున నా పడకపై దీని వేయించి వాని పావుర మిందుంచునట్లు చేసియున్నది గదా!

రాజు : ఎంతటి గట్టివాయివే! ఎంతటి చంపెలాఁడివే! ఎంతటి వృథ కలుషవే నీవు!

చిత్రాంగి : (గడియారముఁ జూచి)—రాజేంద్రా! నీకుఁ బ్రొద్దుపోవదా? చూడు మర్ధరాత్రముమీఁది-గడియ యయినది.

రాజు : జాణే! నీవు గడియారముఁ జూచినప్పుడే దెలిసితిని. సారంగ ధరుఁడు రక్షితుఁడు కాలేదు నీ ప్రీతిమొల్ల నెఱిఁగి శిక్షా పత్రముఁ బంపితిని.

చిత్రాంగి : అయ్యో! ఏం యిట్లందువు? నా ప్రాప్తి కేమందును?

రాజు : ఏది! నన్ను గన్నారఁ జింతింపుము! నా మోమిట్లు చూడుము.

చిత్రాంగి : దైవమా!

సీ. నాథా నిఖిలసజ్జనాధార నీ విట్లు
క్రోధింప నా యపరాధ మేమి ?
విలయంబుగా నాకె తెలియంగరాని దు
ష్కృత్యంబు నేనేమి సలిపినానా ?
ఏవేళ దృఢభక్తి భావంబులో నిన్ను
దైవంబుగా నెంతు సేవఁజేసి
ఏపారఁ గడుభీమరూపంబుఁ బూని యీ
కోపంబుఁ జూప నా పాప మేమి ?

రాజు. పోసీ? ఈ జాబు నెవరు వ్రాసిరి చెప్పుము.

చిత్రాంగి. నేనే వ్రాసితిని.

రాజ. ఏల వ్రాసితివి?

చిత్రాంగి: నాకింపక యాయాసముగా నుస్నందున వ్రాసితి.

రాజ: సారంగధరు నిందు రమ్మని వ్రాసితివే ?

చిత్రాంగి: అవును

రాజ నాతో నేల చెప్పవయితివి ?

చిత్రాంగి: అది యేమాశ్చర్య కార్యమని చెప్పవలయు ?

రాజ. అందలి మొదలు కొనవర్ణములు కలిపి చదువుము.

చిత్రాంగి. ఆ హా హా! దైవమా! (మూర్ఛిల్లును)

రాజ. ఛీ మాయలాఁడి! మూర్ఛ లింకఁ జాలింపుము దీని శేషంబును
చెప్పుము—

చిత్రాంగి: రాజేంద్రా! ఇంకే లడిగెదవు? ఏమి చెప్పుదును ?

తే. గీ. వేఁడరానేల నా చంద మాదరాదు
చూడరాదు నాతో మాటలాడరాదు
కీడు రాదేల నాకొఁక కీడురాదు
నేఁడు రారాజ నను పయఁజూడరాదు.

రాజు : సేవకా ! దీనిఁ గొనిపోయి తలవరుల కొప్పింపుము. ఏ విచారణము లేకయే, యే విమర్శనము లేకయే దీని వధించినానని చెప్పుము. కత్తులు కటార్లు వేసిన మూఁతతొట్టిలో దీని నుంచి దినమొక నాలుగైదుమార్లు దొరలింప యెనిమిది దినములకుఁ బ్రాణము పోవునట్లుచేయ విధించియున్నా నని చెప్పుము. శిక్షాపత్రిక నిత్తును.

చిత్రాంగి : అయ్యో! అయ్యో!—(క్రిందపడి తన్నుకొనును)

రాజు : (పత్రికవ్రాయ నుద్యమించును)

[ప్రవేశము సేవకుఁడు. (ఒక ప్రక్కను)]

సేవక : (స్వ) అకటా! నేనేమి చేయుదును? రాజున కెట్లుచెప్పి మెప్పుఁ గింతును?-(ముందరికివచ్చి) (ప్ర) స్వామీ! ఎవడును వీరిసేనఁ దిరుగ నున్నాఁడని తెలియక వెదకికొనిపోవుటకు—ఏమి చెప్పఁగలను'

రాజు : ఏమి ? ఏమి ?

సేవక : మీఁదిపోయినది

రాజు : హా! కుమారా! సారంగధరా! (మూర్ఛిల్లును.)

సేవక : (సేదదేర్చును)

దాసి : (ప్రవేశించి చిత్రాంగినిఁ జూచి సేవకుంతో) అన్నలారా! ఈ దేవి ప్రాణములు పోయినవి.

సేవ : హా ! హా !

రాజు : (లేచి) - హా! కుమారా! రత్నాంగి! సేవకులారా! ఈ క్షణము రాజవైద్యునిఁ బిలిపించి సారంగధరుని యొద్దకుఁ బంపుఁడు. నను మా రత్నాంగి యొద్దకుఁ గొనిపొండు

సేవక : భాగ్యము. మహాస్వామీ! ఈ చిత్రాంగి దేవి మృతి నొందియున్నది గదా !

రాజు : (చిత్రాంగినిఁ గాంచదన్ని) ఈ దుర్మార్గురాలను గోటవాకిట మూఁడు దినములు కట్టియుంచి పిదపఁ గుక్కలకు నేయుఁడు.

(నిష్క్రమింతురు.)

—o—

తురీయ రంగము

అడవి

[ప్రవేశము. సారంగధరుఁడు (కరపాదహీనుఁడై పడి)]

సారంగ : హా! హా! నేనెంత ఘోరపాప మొనర్చి యుంటినో పూర్వజన్మమున! ఆ కర్మఫల మనుభవింపక తీరునె! ఆహా! నా కరపాదచ్ఛేద మొనరించిన యా తలవరులఁ గంఠచ్ఛేద మొనరింప వేఁడుకొన నైతినే! ఈ పశ్చాత్తాపబుద్ధి నా కేలగలిగె? అకటా! నా ప్రాణముల నిప్పుడే బాపు పుణ్యాత్ముఁడెవ్వఁడైనఁ గలఁడా?

(అనుబంధము-50)

మత్తకోకిల.

ఇంత మెందును గానకున్న మహాపదన్ దురపిల్లచున్
స్వాంతమెల్లఁ గలంగె నాదగు ప్రాణము ల్దలఁకించెడిన్
పంతమూరఁగ వచ్చి యల్లన ప్రాణముల్హరియించి నా
చింతఁ దీర్చెడుపుణ్యముం గనువారు గల్గరె యక్కటా!

తల్లీ, చిత్రాంగిదేవీ! నన్నెంత చేసితివి? ఇంత నింద నాపై మోపెట్టి యాలతి పెట్టుదే? ఇప్పు డిక్కడి కేతెంచి ననుఁ జూడరాదా? అప్పుడైన నీకుఁ గరుణ గలుగునేమో!

మత్తకోకిల

కల్లలాడి మహాపరాధము గంటగింపఁగ జూపి న
న్నొల్లఁబోవఁగఁ జేయుదే కరినోగ్రశాపము మించఁగాఁ
దల్లి యో పినతల్లి! యీ పనిఁ దాల్చి నన్ జనుదెంచి న
న్నుల్లసం బలరింపవే దయ యప్పుడైనను గల్గదో!

చిన్నతల్లిరో! నా కరపాదబంధనములఁ జూచియే యంత [illegible] చితివే! ఇపుడు నను బాసిన నీ మానస మెట్లుండునో? హా! హా!

[ప్రవేశము . సు. వృ]

(అనుబంధము-51)

కం. పిలిచిన నోయనవలదే
బలుకాన న్నెమకి నెమకి బాధించెదు?
విలసిత చారు శరీరా
సలలిత సుకుమార ధీర సారంగధరా!

కం. ధీరా సురూపనిర్జిత
మారా ఘననిర్వికారమహితవిచారా
సారంగధరాశ్రితహిత
వారా సత్యావతార పలుకవవేరా!

నా పుత్రరత్నము! పతివ్రతా సుకృతరత్నము! రత్నాంగిదేవి తీవరత్నము! నా సారంగధరుఁ డెక్కడ? (చూచి) హా! సారంగధరా! (మూర్ఛిల్లి లేచి) అయ్యో! నాయనా! నిన్ను నిట్టి గట్టిఁడి వానికిం గరుణ పుట్టదే? అయ్యో! నాతోఁడ నీ వెందుకిట్టి క్రూరపు శాసనఁ గైకొంటివి? దుష్టులైన ప్రజలఁ గరుణించు బుద్ధి నీకెటు గలిగె? తండ్రి! ఎవరిని మెప్పించఁ బుట్టి గోలుపడితివి? ఒకనాఁడైన నొకరి కపకారమెంచని వాఁడవే! నీకా యిట్టిపాటు?

(అనుబంధము - 52)

సీ. కలనైన నలఁతినవ్వులనైన నొకనాఁడు
నసృతంబులాడవే వినుతశీల!
*అరికైన మఱియు నెవ్వరికైన నేనాఁడు
నపకారమెంచవే యపుంబుకు!
కనియైన మదినొప్పిఁ గనినైన నేనాఁడు
నొకరి నోనాడవే ముదువిరా!
వెలయాంధ్రగాని యన్యాంధ్రమైగాని నే
కన్నెత్తి చూడవే ఘనవిలాస!

---

* "పరసైన వలఁగీయు నెన్నఁడు" అని పాఠాంతరము.

తే.గీ. కడలుకొను నాపదల నెంత బడలియైన
సడలవే సద్గుణంబు లెయ్యెడలనైన!
అట్టిసముదారునకు నయో యిట్టిగతియె?
నిలుచు నిలుపును హృదయంబు నీఱుగాదె.

[ప్రవేశము. వైద్యుఁడు, తలవరి]

వైద్యుఁడు (చూచి) అయ్యో! అయ్యో! ఎట్టి బంగారము వంటి రాజు కొడుకున కెట్టి యవస్థగలిగె? (నాతి చూచి) సుబుద్ధీ! ఇక్కడి కెట్లు వచ్చితివి?

సుబుద్ధి వైద్యుఁడా! ఏమయిన నాశయున్నదా?

సారంగ: వైద్యచంద్రమా! నీ వేల వచ్చితివి? ఎవరు పంపిరి?

వైద్యుఁడు: మీ తండ్రి నీకొఱకే పంపెను.

సారంగ: మా తండ్రి యేల పంపెను?

సుబుద్ధి: మీ తండ్రి నెత్తిపై నొక పెద్దబండ పడుఁగాక! ఆ దురాత్ముఁడు నీవు చత్తువో చావవో యను భీతి శీఘ్రముగా నిను సంతమొనరింపఁ బంపెఁగాఁబోలు.

వైద్యుఁడు. సుబుద్ధీ! అటుగాదు ఈ తలవరి చెప్పఁగాఁ దెలిసె. ఆ చిత్రాంగిదేవి దుశ్చరితమునంతయు నెఱింగెనఁట! ఆమెయు మృతిఁ బొందెనఁట. పుత్రునరయుటకై నన్నంపియున్నాఁడు.

సారంగ: అయ్యో! మా పినతల్లి మృతిఁబొందెనా? ఎంత దుఃఖము వింటిని! మా తలిదండ్రులిందు వత్తురేమో! భిషగ్వరా! వారి దుఃఖము నేఁజూడలేను. శీఘ్రముగఁ బావ నొకమందున్న నిమ్మా!

సుబుద్ధి. అయ్యో! వెజ్జుఁడా! ఇంతసేపైనదే నీవు వచ్చి! ఏలయాలస్యంపు? చికిత్సయొనరింపుమా, వైళము.

వైద్యుఁడు: (సుబుద్ధితో రహస్యముగ) నీవు దుఃఖింపకుము. ఇతని ప్రాణ నాడు లలో నున్న రక్తమంతయుఁ బోయినది. అశ్వినులు వచ్చినను నితని కాయుపీఁజాలరు.

సుబుద్ధి : అయ్యో! అయ్యో! (అని మూర్ఛిల్లును)

సారంగ . వైద్యుఁడా! ఏమిది? ఆహా! తెలిసెను. నా స్థితి సర్వాంగపుచంద మె సుబుద్ధితోఁ జెప్పితివో! నా కొఱకై పరితపించు నా మిత్రమా! నిన్నూరార్చుటకైన నాకు లేకున్నదే

వైద్యుఁడు: (స్వ) నా యవస్థయేమి? ఇతని కిట్లాయెఁ గదా! నడుమ నితఁడు నిటు రావచ్చునా? నేనెక్కడికి వచ్చినను నిర్దేశము గదా! అదే రాజు గారి పల్లకి వచ్చుచట్లున్నది (ప్ర) తలవరీ! నేను పిచ్చి చూచిపోయితి నని రాజుగారితోఁ జెప్పుము. (నిష్క్రమించును)

[ప్రవేశము - రత్నాంగి, రాజనరేంద్రుఁడు]

(వారివెంటఁ బురజనులు దూరము నుండి చూచుచుందురు)

ఇరువురు : హా పుత్రా! (అని సారంగధరునిపైఁ బడుదురు)

రాజు : (లేచి) అయ్యో! వైద్యుఁడు రాలేదా?

తలవరి : ఆయ్యా! వచ్చియుండి యిప్పుడే పోయెను

రాజు : అకటా! ఇట్టివాని జెవ రేమి చేయఁగలరు?(సుబుద్ధిని జూచి) అయ్యో! సుబుద్ధి! నీ పిచ్చికింతైన నర్థము విచారింపనైతినే! అది తీరుపఁజాలకైన నిలువనైతినే!

సుబుద్ధి : అయ్యో! అయ్యో! (అని యేడుచుచుఁ బరువెత్తును)

రత్నాంగి. హా సారంగధరా! సర్వజ్ఞశేఖరా కుమారా! మోహనాకారా! రూపజితమారా! కులవిస్తారా! పాపవిదూరా! జితారివీరా! సత్కవిధారా! ని న్నిన్నినాళ్ళు పెంచినది యిటు చూచుటకా! అయ్యయ్యో! కుమారా! ఎటు భరింతును?

రాజు . తండ్రీ! భూరియశోమహనీయుఁడవై శాంతాపతాపమై యున్న నీకుఁ దండ్రి యగుటకుఁ దగుదునా? కట్టా! ఎంత నింగఁ ద్రోసితిని! ఎంత కటకటపడఁ జేసితిని. ఎంత పాపముఁ గట్టితిని! ఎంత ఱాయిడి పెట్టితిని! కుమారా! సుబుద్ధిపుత్రుఁడవగు నీ వత్యంత కలుషాత్మునకు నా కెట్లు దక్కఁగలవు?

(అనుబంధము-53)

ఇంతయ్యు నిన్ను బ్రతికింపఁ జూచితినే. నా పాడు విధి నే సంపిన సేవకుని దారి తప్పించి యింత దురవస్థ దెచ్చునే! పట్టీ! నీవు గట్టిగా నున్న నా యపరాధములన్నియు క్షమింపనుంటివిగా? అయ్యో! నిర్లజ్జయై నీ ప్రాణముల కెక్కుపెట్టిన యా గయ్యాళి నాయాతతాయి నాటంపెలాఁడినే వెలిఁబెట్టవయితివే, నను క్షమించి యుండవా?

సారంగ: తండ్రీ! నీ వేమొనర్చితివి? క్రమమయిన విమర్శన మొనర్చితివి. అం దపరాధి యని నిశ్చయింపఁబడిన నన్ను వధింపవలసినది ధర్మమే కదా? నా ప్రాప్తి కెవరేమి చేయఁగలరు? దైవవిధికిఁ బ్రతి కలదా? నా యవసానము సమీపింపవచ్చె. ని న్నొక్కటి యడిగెద. కోపము రాదు గదా?

రాజ: తండ్రీ! ఏల సందేహించెదవు? నిరపరాధుఁడగు కన్నకుమారు వధించిన క్రూరకర్ముఁడ నగుట భీతిల్లెదవో? అది యేమి నీ యపేక్ష? వచింపుము.

సారంగ: అయ్యో! మా పినతల్లి మృతిఁజెందెనట కదా? నీ—వే–మి–యు—

రాజ: కుమారా! నేనే చంపియుందునని యెంచితివా? ఘోరపాపక్రిమి వేరంటి నిర్భాగ్యల మొనర్పనుండ నాపలాశి నొక్కరు నటుకవలయునా?

సారంగ: ఇపుడు నాకు నెమ్మది గలిగె.

రత్నాంగి: నిను వధించిన పిదప నా చిత్రాంగి యేమయిన నేమి?

సారంగ: తల్లీ! తాళుము. మాటల కవకాశము లేదు. ప్రాణము గదలి యున్నది. తల్లిదండ్రులారా! చింతిలకుఁడు. పుత్రాదుల యునికి ఋణానుబంధరూపము. శోకమున నేమియుఁ బ్రయోజనము లేదు. మనఁగలనాళ్ళు దైవభక్తి గలిగి వెడలింపుడు. ఘోరకార్య మొనర్పకుఁడు

గేయము

మురారి దానవవిరామ కేశవ పరాత్పరా భవమోచనా!
హరారివందిత ధరాధినాయక వరాంబుజాతవిలోచనా!

అపారనిస్తులకృపాకరా భక్తపాపతతి విచ్ఛేదనా!
విపాక కారణ విపక్షనాశన సుపావనా మధుసూదనా!
దినాధిపాబ్జనయనా రసూవర వినాయకాంచిత వాహనా!
ఘనఘనాంచిత వినీలవిగ్రహా సనాథలోకవిమోహనా!
నారాయణా! నారాయణా! నారాయణా! (చనిపోవును.)

రాజ
రత్నాంగి. } హా! కుమారా! (అని మూర్ఛిల్లుదురు.)

(యవనిక యొక్క విఘటికకాలము పడి మరల నెత్తఁబడును.)

రత్నాంగి: కుమారా! నీ పుద్భవించియుండియు నాకు వంధ్యానామము కలిగెనే! నీవు పెరిఁగి పెద్దవై యుండుటచూడ నోఁచనైతినే! నీ కొడుకుల నా మనుమల ముద్దాడనోచనైతినే? అయ్యో! ఎట్లు భరింతును?

కుమారా! ఒక మాటాడరాదా? ఎంత మేలుకొలిపినను లేవని నిద్ర యేలవచ్చె? హంసతూలికాశయ్యమాని యీ కటికరానేలఁ బండియున్నావే? నీ యొడలెంత నొచ్చుచున్నదో? అయ్యో! నీ కాలు సేతు లెట్లు విరిసియున్నవి. మో మెంత కళాహీనమైయున్నది. నెత్తు రెంత కారియున్నది.

సీ. పున్నమచందురుఁబోలె రాజిల్లు నీ
వదనమా యిది యెట్లు వాఁడుచెందె!
ఎనలేని చెంగల్వ లనఁగ రంగారు నీ
కన్నులా యివి యెట్లు కాంతిఁ దఱఁగె!
మోఁకాలిదాఁక నిమ్ముగ విలసిల్లు నీ
చేతులా యివి యెట్లు చిదుమబడియె!
హంసతూలికఁ ద్రొక్కినంతనె కందు నీ
కాళులా యివి యెట్లు కత్తిరిల్లె!

తే.గీ. పసరు పిడువిని రిక్కలఁదాఁకు నీదు
వెండ్రుకలె యివి యేరీతి విరియఁబడియె!
ఎన్ని యాసలో మోపెట్టియున్న నాదు
సుతుఁడవే నీవు నీ కిట్టిగతియె తండ్రి?

తనయా! నీ చంద్రకళ నిన్నిపుడు చూచిన నెట్లు భరింపఁ గలదు? అయ్యో! ఆ తన్వంగిఁ జూడవైతివే. చంద్రకళా! నీ పుట్టినింటి కేల పోయితివి? నీ మనోహరుఁ జూచుటకైన లేకున్నదే దైవమా!

రాజ : అయ్యో! నేనెంత పాపకర్ముఁడను ఎంతటి కఠినాత్ముఁడను! అకటా! దూరదర్శియగు మతిమంతుఁడును సుధీకుశలుఁడగు సచివుండును చెప్పినమాట పాటింపకపోయితిని. కటకటా! నాల్గుదినములు నిర్బంధమున నుంచి విచారింపనైతి. పావురము లోనగు దృష్టాంతములను విమర్శింపక సుతునికి దిష్టాంతము గలిగించి యగడు పడితి రాజ్యభ్రష్టునైనఁ గావింపనైతి దృఢవైరము సాధించితి క్రూరకర్మ మొనర్చి కులనాశము కాఁజేసితి. మారిని,మృత్యుదేవతను బూజించితి. మహాగుణభూషణు, నిందువంశాబ్ధిసోము, మహోదారు, నా కులశేఖరుడు, నా ముద్దుకుఱ్ఱ, నా యనుంగపట్టి, నా చిన్నిపాపనిం గోలుపోయితిని.

హా! చిత్రాంగీ! మృత్యుదేవతా! నీవు నాకేల భార్యవైతివి? చెఱగున నిప్పుమూట గట్టినట్టు, ఇంటికి మారినిఁ బేరంటమును పిలిచినట్టు, వ్యాఘ్రము నోటికిఁ దల యిచ్చినట్లు, వృశ్చికమును ముట్టిడి కొన్నట్లు, సింగముఁ గౌఁగిలించినట్లు, కాలాహి నడుము పట్టినట్లు నిను జేపట్టితిఁగదా!

హా! సర్వాలయములనుండు సర్వదైవములారా! నా కుమారుని బ్రతికింపుఁడు. భూదేవీ! నా ముద్దుసుతు నీలోఁ గలపి కొనకుము. దిక్పాంవరులారా! నా పట్టికి జీవదానమిండు. (రత్నాంగిఁ జూచి) తపస్వీ! నీవు పూతచరిత్రవు పతివ్రతవు నా కుమారు నీ వెట్లయిన బ్రతికింపఁ గలవు చరణములంటి వేఁడెద, నాకుఁ బుత్ర భిక్షమిమ్మా!

(కాళ్ళఁబడును)

రత్నాంగి: అయ్యో! నాథా! ఇది యేమి భ్రాంతి?

రాజ : (రత్నాంగిఁ జూచి) దుర్జాతా! చిత్రాంగీ, నీవుగదా నా సుతుఁ జంపిన దానవు? నీమాటల నమ్మి కదా యిల్లానిండిన ముద్దుసుతుఁ గోలుపోయితి! నా సారంగధరా! వచ్చితివా? నీ కాలుసేతు లెట్లువచ్చెను? తలవరులు నఱుకలేదా? ఆహా! వా రెంత పుణ్యాత్ములు? అదేం యిట్లు దూరము

పోయెదు? నాపైఁ గోపమా— తాపము— సంతాపము— కిలికిలాసురూపము — గరళప్రతాపము — ప్రాణ ప్రతీపము — దురాలాపము — పాపము— విలాపము—— (మూర్ఛిల్లును)

రత్నాంగి: హా! దైవమా! మా యంత్యమున కేల యాలస్యము చేసెదవు? శీఘ్రముగ సంహరించి మా కష్టముల కంత మొనరింపుమా——

రాజు . (లేచి) తన్వీ! ఇంకెట్లు భరింతును? ఏ దేవుఁడు మన పాలఁ గలఁడు? శ్రీహరీ!

తే.గీ. శ్రీహరీ! శౌరి! నారాయణా! హరా! య
సంతభూషణ! భూతేశ! నందికేశ!
వైనతేయ! వాయుసుతా! భవాని! కాళి!
యెసఁగ నిసుపున కసువుల నొసఁగ రారె!

తనూజా! ఇట్లగు నని నే నొకనాఁడు నెఱుఁగఁగదా? గట్టివాయి పొలఁతి మాటల నమ్మి నిరపరాధుఁడగు కొడుకుం జంపిన దుర్గాతిము న్నెన్నఁడైన వినఁబడెనే? భూదేవీ! నను మ్రింగరారా? జలనిధులారా! నను ముంచరారా! కానసహా! ఒక యగ్నిఁ బుట్టించి మము దహింపరాదా? తనయా! ఏల మాటలాడవు? ఏల మేల్కాంచవు?

సీ. శంకరాభరణంబు సరణి భూభారంబు
మోవ రాజ్యమునేల రా వదేల?
శ్రీరాగసంపదఁ జెలువారునధరంబు
గదల మాటాడంగఁ గాదె తనయ?
తోడివారలఁ గూడి యాడంగ నేఁ దేల
రాకున్నవాఁడ వయ్యో కుమార?
భూపాల సుతులలోఁ బురు డెందులేని నీ
ప్రాభవ మది యింత వ్యర్థ మగునె?

తే.గీ. మోహనాకార నీ ముద్దుమోముఁ జూచి
యీ మహాకష్ట మీ బాధ యీ విరాప
మీ మనఃక్లేశ మీ చింత యీ దవాగ్ని
యీ యశనిపాత మీ ఘోర మెట్టులోర్తు? (మూర్ఛిల్లును)

రత్నాంగి: తనయా! ఎంత పనిసేసి నా హృదయము ఇంత కుమిలియు బ్రీల
వ్వదే! పంకశేఖరుఁ డగు నీయట్టి పట్టి నా కెట్లుదక్కుఁను?
అమ్మా, యమ్మా యని పిలుచుచు నడుగడుగునకు వచ్చుచుంటివే?
ఊరివార్త లన్నియుఁ జెప్పుచుంటివే! ఎన్ని నేరుపులో చూపుచుంటివే!
చంద్రకళ ముద్దరాలి చెయ్యిం పట్టించి నవ్వించుచుంటివే! నా
యుత్సంగమున నడుగడుగునకు శయనించు చుంటివే! తేఁపు నా
యొనకుపచ్చునా రెవరు? నాతో మాటలాడువా రెవరు? నన్ను బ్రోచువా
రెవరు?

సీ. ఏ వార్తలనెల్ల సూరక వర్ణించి
యింపుగాఁ జెప్పువా రెవ్వ రింక ?
పలుమారు చనుదెంచి తులలేని కూర్మి
నమ్మా యనెడువార లెవ్వ రింక ?
కడు బ్రేమ పర్వి నా యొడి తలఁగడగాఁగఁ
బవ్వళించెడువార లెవ్వ రింక ?
తనివీరఁ దనయాలి మురువసుద్దుల నాకు
నవ్వంగఁ జెప్పువా రెవ్వ రింక ?
తే. గీ. సాటి బాలాపతనుల ముచ్చటల నాకు
నెంచి మీఁద వర్ణించువా రెవ్వ రింక ?
యుపుడు తెలియార్చి దయఁ బేర్చి నా కొఱంత
దెల్ల దీర్చి యోదార్చువా రెవ్వ రింక ?

అయ్యో! ఆకటా! నేఁడు నీ పుట్టినదినముగదా! ఎట్టిదినమాయెను!
నే నింకెవ్వరిని బిడ్డా యని పిలుతు? ఎవరి నాలింగనము చేసికొందు?
ఎవని ముద్దుమాటల విందు? ఎట్లు తీఱు నీకుందు! దీని కెయ్యది
మందు? నేఁ జేఁగలనెందు? నా కెవ్వ రీఁగలరు నా చందు?
అమ్మా! ఇంకెట్లు?

(మూర్ఛిల్లును.)

రాజు - (ప్రవేశించి) నా కోరిక లన్నియు ఫలించె. నా యభీష్టము తుదముట్టె (దరి
చేరి) తనయా! ఎట్లు పండుకొనియున్నావు! నీ కాలుసేతు లెట్లు
తెగియున్నవి? అట్లయ్యుఁ నీ మోము ముద్దుగారుచున్నదే! సంపూర్ణ

పంకజాతరిఁబోలు నీ నగుమోమా యిది? దీని కే గ్రహణము గలిగె! నిండార విరిసిన కెందామరలఁబోలు నీ కన్నులా యివి? వీనిపై నేవర్షము గురిసె! బంగారు తెలిదామరతూండ్లఁ బోలు నీ బాహువులా యివి? వీని నేకరి చిదిమె! భద్రదంతావళకలభ కరముఁ బోలు నీ ముద్దుకాళ్ళా యివి? వీని నేసింగము త్రుంచె! ఈ యమావాస్యాంధకారమున నైతమెంత వెలుఁగొందుచున్నావు!

అయ్యో! నేనా పాడువేఁటకుఁ బోవకమునుపు నీకు తేఁపట మఱు నాఁటఁ బట్టాభిషేకము చేసెదనని చెప్పియుంటినే! రాజ్యపట్టాభిషేకము మాని శ్మశాన పట్టాభిషేక మొనర్చితివే కట్టా! పట్టీ! నినుఁ దెగఁదీయ కేతెంచి యున్న తలపరులైన నిన్ను మానియుండరాదా? కొంత సేపైనఁ గరుణింపుఁడని వారల వేఁడికొని యుండరాదా నీవైన! అయ్యో! నీ కడుపున నొక కొడుకైనఁ గలుగఁడయ్యెనే! నీ చంద్రకళ యొద్దకు విదర్భకుఁ బోయెదనని నన్నడిగితివే పదునైదు దినములకు ముందు! వలదంటినే! నిన్నుఁజూడ కొకనాఁడు నే నుండఁజాలనంటినే? అయ్యయ్యో! నీ చంద్రకళయు నీ కిరాత సంజాతయు నెనలేని సౌందర్యము గలవారై యుండ నీకొక్కతెంగూర్చి నేనొకతెఁ గైకొంటినే! ఆ దుర్బుద్ధి నాకేల పొడమె? ఆ పుత్రఘాతుక నిను మరిఁ గోరియుండు బెఱుఁగనైతినే? దాని తండ్రి యనుహాతకుఁడైన నాకుఁ జెప్పకపోయెనే? విభావసుఁడను బ్రాహ్మణబ్రువుఁడును మోస మొసర్చెనే? నా కులనాశనమయ్యెనే?

సీ. నా పారిజాతంబు నా దైవదైవంబు
నా భద్రరత్నంబు నాకు లేఁడె!
నా నిల్వుటద్దంబు నా భాగధేయంబు
నా భాగ్యజలరాశి నాకు లేఁడె!
నా సర్వసుఖదాత నా కామధేనువు
నాదు చింతామణి నాకు లేఁడె!
నా ముద్దుకొమరుండు నా నోముఫలంబు
నా కన్న జనకుండు నాకు లేఁడె!

తే.గీ. నా తనూజుండు నా పట్టి నా సుతుండు
నా మనోజుండు నా కూర్మిసామి వన్నె
కాఁడు పాపఁడు బుడుతఁడు కడిఁదితేఁడు
నాదు చెలికాఁడు మన్నీఁడు నాకు లేఁడె ?

(అనుబంధము - 55)

ఎవరి కింకఁ బట్టము గట్టుదు ? ఎవరినిఁ బట్టి యంచుఁ జేపట్టుదు ? ఎవరి మోమింకఁ గందు ? ఎవరి నాలింగనము చేసికొందు ? ఎవరు నా కొడుకు నిచ్చువారు ? ఎవరీ హృదయశల్యముఁ బుచ్చువారు ? ఎవరు నసుఁ బ్రోచువారు? దాపకుండఁ గాచువారు? నా పగఁ దీర్చువారు ? నా ప్రాణానిలములఁ బోకార్చువారు? నా సుతు నన్నుఁ గూర్చువారు? హా!

—*—

ఉత్తర రంగము

రాజు (పౌరులఁ జూచి)

ద్వి ప ద

నా చరిత్రంబు సుకంబున నరయ-వైచిత్రియింతని వాకొనఁదరమె ?
నాపమాటం నమ్మి "ఇదమిత్థ" మంచుఁ-జింతింపఁజాలక సిలుగులఁబడితి. 4
అతుకంబున నిక్క మరయలేనైతిఁ-బ్రీతియెల్లసుమాని పెంపుగోల్పడితి
తప్పక యిడికల్ల తగదంచు హితము-చెప్పువారలమాటఁ జెవిఁబెట్టనైతి. 8
నామోహసీమటి నామోహనాంగి-నాముద్దువగలాఁడి నాపూవుఁబోఁడి
చెల్లఁబోయిందైనఁ జిత్రాంగి తెలిసి-కల్లలాడునె యంచుఁ గడునమ్మి చెడితి. 12
అపమానమున నన్ను మహితరబుద్ధిఁ-దనదైవమని ప్రేమ దైవారఁ బలికె,
నామాట యింపక్కైనను జవదాటఁ-దేమఱకాలించి యేవేళ నడపె. 16
ఒకనాఁడు నేఁ దనయొద్ద లేకున్న-నొక వత్సరం బాయెనో నాఁగఁజేసె,
నేటికై పనికి నే వెరలెదకన్నఁ-జాలింప కెంతయు వగఁజెందు కుంది. 20

వినకాసపెట్టి నీ వెంట నేవత్తు-ననిపల్కి విశ్వాస మలరంగఁజేసె.
దీనికై కాదె యుదీర్ఘవైరమున-మేనెఱుంగనిరీతి మెఱయు రోషమున 24

నంధతవెలయంగ నక్కటా ప్రాణ-బంధుత్వమింతైనఁ బాటింపనైతి.
దీనికై కాదె యేత్తైఱఁబట్టుపట్టి-జ్ఞానాఢ్యులైనట్టి సచివులు సఖులు 28

నీతీరు కల్లయం చెంత చెప్పినను-నీతిమార్గము నింత నిలుపకపోతి
దీనికై కాదె యెత్తిన రోషభరము-మానక దీనయై మదిఁదాళలేక 32

కరుణించిపుత్త్రి భిక్షంబిమ్మటంచు-నరుదారు వేదనం బడరంగ మిగులఁ
గటకటపడి తన కరుణాంపుభంగి-కఠిక మానసమైనఁ గరగంగ వేఁడు 36

రంగారు కులసతి రత్నాంగిదేవి-యంగనామణి మాట లటు త్రోసివైచి
యంతనిష్ఠురములై యషరు వాక్యముల-స్వాంతంబుఁ దూలించి పాపంబునించి 40

చింతలఁబెంచి దుస్థితిముంచి మించి-యంత మొందఁగఁజేయ నైనఁబాల్పడితి.
దీనికై కాదె నా తేజోధనంబు-నా నోముల ఫలంబు నా నిధానంబు 44

నా కూర్మి చుట్టంబు నా చెలికాఁడు-నా కుమారుం డిటు సనఁబాసిపోవ
శోకాగ్ని దహింప సుకుమారుఁ జూడ-నేకాటి దరిఁజేరుచే కానలేక 48

వగలొందికుంది నెవ్వగఁదెందిరంది-జగతి దుఃఖపుఁబావు చావలేనైతి
తానె మోహముకూరి తనయునిఁ గోరి-మానక బతిమాలి మరులునఁ దూలి 52

వలవంతదగదొట్టి బలవంతపెట్టి-వలదని పోవంగ వాసిదొలంగ
బూటకంబులఁ గూర్చి బుద్ధిపోకార్చి-నీటి మూటలఁగట్టి నెమ్మిపోఁగొట్టి 56

లేనిమాటలఁ బుచ్చి లీలలగుచ్చి-వాని రూపనుఁ బాపి పరిణీతిమాపి
భీమపాపముఁగట్టి పేరు బోఁగొట్టి-తామసంబునరోసి తలఁకంగఁ జేసి 60

హీనదోషముపెట్టి యెఱుక పోదట్టి-దీనుని గావించి ధృతిఁబోనడంచి
రదఁగి దూలించి దుఃఖముల సోలించి-యరఁకించి యుదికించి యకట
చంపించె. 64

ఇంతటి జగజంత యింతటి దిట్ట-యింతటి గయ్యాళి యింతటి ఱాఁగ
యింతటి దుర్జాతి యింతటి పలువ-యింతటి పలుగాకి యెందైనఁ గలదె? 68

ఈమృత్యుదేవత యీమాయలాడి-యీమారి యీ భూత మీ పిశాచంబు
మధురవాక్యమె వేదమంత్రంబు గాఁగ-విధవిధంబులనమ్మి పిలిఁడిన్నైతి 72

కులముద్ధరించెడు కొమరుఁడే, జ్ఞాన-ఘనసమగ్రుండగు పుత్రియే ధీర
వారభూషణుఁడగు పాపఁడే, యత్యు-దారగుణుండగు తనయుఁడే యంచు 76

నింపకంతయు గణియింపఁగా లేక-సంచలించి తపించి సదలించిముంచి
దాఁగోపించి మీసరము దూలించి-కేలుతాలిటు నటికించితిఁ గాదె! 80

ధీరగుణమునుయని తివిరికొన్నాళ్లు-కారాగృహంబునఁ గలఁగంగ నుంచి
పిదపవిచారించు విధమైననింత-మదిఁదోఁపదాయె నెమ్మది గల్గదాయె. 84

పొంగిసమ్మతివాసెఁ జీఁకటిమూసె-విలయంబుదాసె వివేకంబుపాసె
పొంపక యాలిలు బప్పమంల్దెచ్చి-నాయాతురంబెకాసన్నింత చేసె! 88

త్వరయది కలుషంబు త్వరయది కీడు-త్వరయది శత్రువు త్వరయది చేటు
దీపితకాంతి ప్రదీపమాతురము-పాపపుంజములకు ధనసమాతురము 92

దుష్కార్యములకెల్లఁ దోవయాతురము - నిష్కరుణకు వాసనిలయ మాతురము
పుణ్యాబ్ధిఘటోద్భవ మూలమాతురము-సఖ్యనాశన రాజసరణి యాతురము 96

శాశ్వభంగముఁదెప్ప కలుషమాతురము-ధైర్యాబ్ధి గానగోన్నాత మాతురము
ధరణి సెప్పఁడుగాని తంపోసి చూడ-గురుతరాతురు మెంచఁగాఁజాలరు

సుంతి ! 100

చెలులారపల్లవ శ్రీపాణులార-కలవాణులార యోషనవేణులార
పలికి చిత్రాంగి యీ కలుషంబుచేయ-నిలఁ గారణంబదియేమున్న

యదియొ ? 104

దాసి మోహింపుఁడు తరళాక్షులార-మీ నెమ్మనంబుల మిగుల యోచించి
చనదుష్కృతంబది సహజంబు దాని-కని చెప్పఁబోయెన వది గామనుండి. 108

చలిత ప్రారబ్ధంబు భంగి యుట్టుండె-నని చెప్పఁబోయెద వదిగాదనుండి.
మనమున్నె యాతని మోహించియుండె-నని చెప్పఁబోయెదవదిగాదు

నుండి. 112

అదియఁ గాదిదియుఁ గాదన్న నెట్లన్న-మదిరాక్షులార నా మాట వినుండు.
శంకుకాని వివాహ మిదికారణంబు-జోడుదాలని వెండ్లి యుద్ధాపరాధ 116

మిదికార వేఱొక్క టేదికారణము !-పదునాలుగేడ యేఁబదియేఁడు లేవ
పడతి రూపముఁజూచి భ్రమసితిఁగాక-ముదరు గర్జనుసంప వెంటఁ గట్టితిని. 120

ధారుణిలో నిట్టు తనరు పెండిండ్ల-మీరలెఱుంగరే మృగనేత్రలార ।
ఒక వత్సరంబేమి యొగి రెండునేమి-ప్రకటించి కాంతుఁ బరగింత్రు పెండ్లి 124
ధనమొంతు మాత్రంబుపనరిపఁజాలు-నౌనర నింకొకమాట యోచించువారె ।
ముసలియగుఁగాక మూర్ఖుఁడౌఁగాక-యదయాత్ముఁడగు గాక యబలుఁడౌఁ
గాక 128

బాలిశుఁడగుఁగాక పలువయౌఁగాక-గోలయౌఁగాక పెన్గూళయౌఁగాక
యప్రకుంఠగుఁగాక యనదయౌఁగాక-దుర్భగుండగుఁగాక దోషియౌగాక 132
జాత్యంధుఁడగుఁగాక శ్వపచుఁడౌగాక-వ్రాత్యుండెయగుఁగాక బధిరుఁడౌఁగాక
కుంటివాఁడగుఁగాక క్రూరుఁడౌఁగాక-తుంటరియగుఁగాక తుందియౌఁగాక 136
ఎట్టివాఁడైన ధనేచ్ఛచే సుతలఁ-గట్టిఁడితనమునఁ గట్టెద రకట ।
ఘనధారుణీశులు కప్పముల్గట్టఁ-బ్రబలుత గౌరవమున రాజనై విభవ 140
గలిమియున్నా గతియిట్టులైన-నితరులమాట యింకేల లెక్కింప ?
ఓదవౌ వెదనింకనో చెలులార । ఈడుగాని వివాహ మెందును దగదు. 144

(అని దుఃఖముతో నిష్క్రమించును)

(యవనిక దిగజారును)

విషాద సారంగధర నాటకము సంపూర్ణము.

—*—

అనుబంధములు

అనుబంధము-1

(పాటలు)

1. కమాజ్ రాగము రూపక తాళము

నటుడు. కమలారమణవిబుధ కలుషహరణా ||పల్లవి||
శ్రీకరాబ్జలోచనా లోకపాళిసేచనా
నాకలోకమోచనా నీతిబుధ - యోచనా 1
శరధివరనికేతనా పరమభవ్య చేతనా
పరిహృతభవయాతనా గరుడవిదితకేతనా ! 2

2. బ్యాగ్ రాగము - రూపకతాళము

నటుడు వాదామగోచరముగా-బలు విభవంబు వెలసెను
తనరారెడుఘన తేజో - దిననాథుడు జననాథుడు
చనుమాగధజనమూరక - మనసారగ గొనియాడగ 1
కులశేఖరులల సచివులు - బలుయోజన లలరింపగ
గలవాణులు బలుగాయకు - లలరారగ కెలువారుచు.

3 హిందూస్తాని రాగము - ఆది తాళము

హిరణ్యుడు: ఆనందమాయె ఆనందమాయె ||పల్లవి||
చిక్కెనిక నాకీ చక్కనైనమాట
ఎక్కడికిబోయిన నేమిభయమింక 1
రంగుమీఱునింక రత్నభూషణాలు
బంగారుంగరాలు పట్టుపచ్చడాలు.

4. హిందూస్తాని రాగము - ఆది తాళము

విభావసుడు. బళిరె బళిరె యదృష్టమేమందు
బలము నాకు నిక గలుగును
భూషణము ! రమణీయరీతిగా రాజు పూజచేసెగా
తమిదీరరూకలిం కమితములౌగాదా 1
రెండువేల ద్రవ్యము నిండుగాను చిక్కెను
దండిదండియింక భూమండలములోనను 2

5. సురటి రాగము - ఆది తాళము

రాజు: చాల సంతసింపభూమి - నేలుము తనయా
ఏలుము తనయా - భూమి నేలుము తనయా ॥పల్లవి॥
సహజముగాఁగ - జగమున నాకు
బహుమానమబ్బు భూమి - నేలుము తనయా 1
భూరి సామ్రాజ్య - వైభవమెల్ల
నౌర నీకు నబ్బు భూమి - నేలుము తనయా!

6 పకుళాభరణ రాగము - అట తాళము

సారంగ. పోలఁగ రాజ్యము - నేలఁగా నేఁతాలను
పోలఁగా లీలగా - కీ నేల నేలఁగా నేఁజాలను ॥పల్లవి॥
పావనముగ శతాబ్దములు నీ - భూపలయమును నీవయేలుచును
దేవ ధరణిదేవ గోగణ - దీనజనంబులఁ బ్రోవఁగదె ॥దాలఁగ॥ 1
మాని యీ భూభారమును నా - పై పరేశ్వర మోపకుండినను
జ్ఞానమహిమాతీత యియ్యెడ - నేను ధన్యుఁడ నౌదుఁగద. 2

7 సురటి రాగము - ఆదితాళము

చిత్రాంగి। కోరకుమా - కోరకుమా - కూడని వాని ॥పల్లవి॥
ఆరడియా నోమనసా - బీరము మాని ॥అను॥
ఘనమగు తాపమె యెనసినఁదాళక
యనయము తీరని మోహముఁ లూని 1
అందనిపండుల కాసవహించిన
చందము గలుగఁగ - సత్యముహాని. 2

8. కల్యాణి రాగము - ఆది తాళము

చిత్రాంగి: ఈ మహానుభావుని - నెందుఁ గూడుదానను ॥పల్లవి॥
విమల ప్రకాశము - భ్రమ గొల్పుచున్నది 1
తిమిరారిమించు నీ - కమనీయ తేజము
ఈ నరేంద్రమౌళి తా - నూనబాణసాహ్యుడు 2
మానసీయుడౌ సతీ - మానసచిత్తచోరుఁడు

9. బ్యాగ్ రాగము - రూపక తాళము

రాజ : చేరఁగదే నన్ను నిటుసతీ - వారణగతి ధీరమతీ ॥పల్లవి॥
దీనగతిని బొందువాఁడ - మానినీమణీ
సూనబాణు గెలుపఁజేయ - మానిగలి మానవతి 1
మేలిముద్దుగారు మోము - లీల చూడక
బాలయెన్నఁడైన నేను - తాళఁగలన యో లలనా! 2

10. మోహన రాగము - ఆది తాళము

రాజ : వరధరోద్యదురోజ - సరోజ విలోచనా
కషు - విరాన వత్తునె నేను - వర ॥పల్లవి॥
చిత్రా . వర ధరావర రాజపరాజితమన్మథా
కనికరింపఁగ భార మాయెనె - వర ॥పల్లవి॥
రాజ : లస దరాళ సుకుంతలా - తగునే యిటాడఁగను ఘా
నసమునఁ జింతసేయునా - యీ వంత యేలా 1
చిత్రా . చనఁబురాకృత పాపమే యిటులీవిధంబుగ వెలయ
ఘనముగ ననునేపఁగ - నిన్నుఁ బాపమా 1
రాజ : సురుచిరాంగనామణిరో - ననుదూరకే
వర మరాళగమనా కోప మేటికే - నేనోపనే నేసయో 2
చిత్రా . స్మరశరాళి సహింపఁగాఁ - దరమే యిదే
వరకరాంజలిడి నేవేఁడుకొనఁగా - దయఁజూడరావా. 2

11. కమాజు రాగము - అట తాళము.

సారంగ . ఫళిఫళి చూచవె ఫళిఫళి పొలుపుగాఁ పావురములాడఁగ ॥పల్లవి॥
ఒక్కఁగానని యెక్కువదవ్వునఁ జుక్కలంకెక్కిపడి - సొంపెసఁగ 1
అట్టులనిట్టులఁ జుట్టులువెట్టుచుఁ - లట్టుగనిందుసందుఁ బారాడఁగ 2

12. బ్యాగ్ రాగము - ఆది తాళము.

పావురము లాటవాండ్రు (1).
ఈ దారి - నాడఁగబోదము - వేగమె!

మోదమున - మునుకొనినమురువున హయిపున బిరి ముగ మిదార ॥మ॥
ఈవేళ - వేడుక - లీదేర - వేగమె!
పావురముం బతయుదము - పదిబది - తదయక వెదలుచు॥ ॥ఈ దారి॥ !
పారాడి - వీడక పారాడి - వేగమ
పారువమును - లట్టుదము - బళి బళి యిటు వెలి గొలుపుచును
పాయక - చూతము - వేయిల వేగమె
యాయితమై - యలబలమై - యరుదుగ - బిరుదుగ - నెరుగుదము ॥ఈదారి॥ 3

13 ఖ్యాగ్ రాగము - అటతాళము

పావురము లాటవాంౢడు—(2):
మేలుర మేలుర మేలాయెరా ॥మే॥
మేలార యేమని నన్నుతి సేయుదు - మేలాయెర ....చేసె ॥మే॥
ఇంతటి దవ్వున కెట్టులబోయెను
వింతగ - నాడెదు నెంతని చూతుర సంతోషమునుదార 1
ఘూరిమహాబల! పారము వెలయగ
బారువ మాడెదు ఫంగినిజూడర - ధీరతనముమీఱ 2
కన్నులగనని యన్నతిమీఱుచు
సన్నుతి సేయగ జనియె నేమాయెర విన్నాణ మదిమీఱ. 3

14. బేగడ రాగము - అట తాళము

సుబుద్ధి . పోరాదు ధీరా - రాజకుమారా ॥పల్లవి॥
పినతల్లియని నీవు మనమున నమ్మెదు - ...
బారున్నా 1
శుభకరంబు గాదు చూడు చెప్పలేకైన - ...
...

15 బంజూటి రాగము - అది తాళము

సుబుద్ధి · చింత సేయుభూపరా పంత మేలనిక ॥పల్లవి॥

సారంగ. ఏలమాటలాడెదు మేలు మేలు చాలు ॥పల్లవి॥

సుబుద్ధి. అరయఁగ నొంటిగాఁ - దరలాక్షి యుండఁగాఁ
బురుషుండు పోఁగా - దరమే మహీవరా 1

సారంగ: పరఁగ నీమాటలె - యరుదాయె నాకును
హరిహరి యీవిధి - సరియౌనె సచివా 1

సుబుద్ధి: మిరిమీతి నీకునే - గతిఁ దోఁచెనో గదా
మరినెంచవేల నా - హితభాషణంబుల 2

సారంగ: హితమంచు నీవు నీ - గతి మాటలాడఁగాఁ
గతమేమి చాలు నీ - యతిభాషణంబులు. 2

16. జంఝూటి రాగము - ఆది తాళము

సుబుద్ధి: చింత సేయవే పంతమేల నీకు - వింతయంచు నెంచకింత యాదరించి ॥ప॥

సారంగ. చాలుమాటలు సారెకారఁబోకు పోలదిట్టి చింత యేలకల్గె నీకు ॥ప॥

సుబుద్ధి: పోవ నౌనె తల్లి యిల్లంచు 1

సారంగ. కటా చెప్ప నౌనె యీమాట 1

సుబుద్ధి: ఆసహింక వేఁడెద నా మనవిన్ వినవేల 2

సారంగ. ఇదియా సచివా మది నీ నుడులన్ వినఁజాల 2

సుబుద్ధి. ఎంతగ - వేఁడిన నీవిటు - పంతము
మానఁగఁ - జాలవు - హితమని మదిఁ దలపోయవె 3

సారంగ. వింతల మాటల నాడుట యెంతయు
మానవె యీగతిని హితమని యాడంగ 3

సుబుద్ధి: భూపాలకా యీ కోపంబగునే యీపంతము వోఁ గాపాడంగదే
పౌరులు మనసులు తెలియఁగఁ బురుషులు చాలరు 4

సారంగ: నానెయ్యపుమి - త్రా నీపలుకులే - పోనాడుము నే
సూనుఁడననుచున్ జననిని హితమతిఁ
గనుటకుఁ దనయుఁడు పోరాదె 4

17. కన్నడ రాగము - ఆదితాళము

సారంగ : ఇంక వినఁగఁజాల నీగాథ - ననుఁ గసలఁజేసె నీవేధ ॥ప॥

తల్లులఁ జూడఁగఁ దనయులు పోవరె-యొల్లను నీదగు-బోధ-
విన-నొల్లను 1

గాసిలి నేనా - యాసముఁ జెందఁగఁ - జేసితి వెంతపరాధివి 2

18 బ్యాగ్ రాగము - రూపకతాళము

సారంగ ఏమిచోద్యమో ఆహా ॥ప॥

ఎన్నఁడైనఁ జూడకున్న - చిన్న - తల్లి నాకుఁ గరుణ
నన్నుఁ తోపచారవిధము లెన్నిచేసెఁగా
అరుదుగాఁగఁ దనకుఁ దనయుఁ - డగుటఁజేసి యింతకరుణఁ
బరమ సుస్వభావయగుటఁ - పరఁగఁ జేసెఁగా. 2

19. కేదారరాగము - ఆదితాళము

చిత్రాంగి : అంతకంతకెక్కు మోహ - మెంత చూపినను గాని
యింతయైన తెలియఁడు - సంతసింప - డాయెఁగా హా ॥ప॥

తల్లియంచు నమ్మయంచు - నెల్లవేళఁ బల్కుఁగాని
యుల్లసిల్ల వేఱుమాట నొల్లఁడాయెఁగా హా
మరుఁడు చాపమెక్కు - పెట్టి శరము వేయసాగె నాపై
మరులు మీఱె నింక వావి - వరుస లెంచఁజాల నాహా.

20. సురటిరాగము - ఆదితాళము

చిత్రాంగి : జాలి యిదేటికి బోలఁగ సదయ - మేలిచిత్రపుల లీలఁగనుమా॥ప॥
ఇంపుగ రధిమథియింపఁగ నాసతి-సొంపగు చనుబట్టి జోలలాడెఁగా 1
ఓడక వానిని జూడక రతికై - వేడుకఁ జంద్రుని వేఁడెరుఁడారా. 2

21. కల్యాణిరాగము - రూపకతాళము

చిత్రాంగి : రాజమౌళి రతినిదేర్ప - రావె ప్రాణనాయకా ॥ప॥

మాపుఁ బుడు తీర్చునాదు - ప్రాణసమితిని
పూనికరుణ గావుమింక దీనరక్షక 1
ఇందు నన్ను విసులవేడి కొందు దీనయా 2
మందగమన యందు మాన్పకుందువే నృపా.

22 ఫరజురాగము - ఆదితాళము

సారంగ. తగునే యీగతినాథ - ఈమతి తగదు నీకు
ఈ పరిపాటిగ - నెట్టులఁ బలికితి
తాపము గలిగెడు నాహా తల్లిరో పాపమనవె 1
చింతసేయసేయ నింతటిమాటల
సంతసంబలికితి వాహా - తల్లిరో సంతాపముగల్గె 2

23. హిందూస్థానిరాగము - ఆదితాళము

చిత్రాంగి : రాజకుమారా తనుజితమారా రాఁగదవేయిటులన్
రమణఁగ మదియును సుమశరశరముల ॥పల్లవి॥
సారంగ : పాపము సుమ్మా పలుకకుమమ్మా తాపమునించెఁగదా
ఆశలకు బదలకు విడుము విడుము నన్ ॥పల్లవి॥
చిత్రాంగి : మనోనాథ నన్ను విడనాడిపో మనం బెట్టుకలిగెనీకు
మదనగద - సునిసితమనసిజశరముల 1
సారంగ : మాతా యీరీతిగను బాధించుట మహాసాహస కార్యముగా
మదిని నరకమునఁ బడుటిది తగునే. 2

24. కాంభోజి రాగము - ఆదితాళము

కమల : ఏమిసి చిత్రమో యేమియుఁదెలియదు
నామది తెంపుకో - సమ్మికగలుగదు ॥పల్లవి॥
ఏనాఁడు చూడని - సూనన కిందు మా
రాణియుఁబ్రతిక - నీనాఁడు వ్రాయునే 1
సారంగధరుఁడు - మారాణియింటికి
నేటిదెంచ్చెను - ఘోరామిఘేమియో. 2

25. బిలహరిరాగము-రూపకతాళము

చిత్రాంగి అయ్యో-దయలేదే నాయెడ ననయముకలదే ॥పల్లవి॥
నెయ్యము వియ్యము మీఱఁగ-దియ్యమోవి నియ్యవేల ॥అను॥

సారంగ అమ్మాయిటులేల పలికెదు - అనుచితముగ నీవమ్మా ॥పల్లవి॥
నెమ్మదినిమ్మెయిఁ గ్రమ్మగ-ముమ్మరమ్ము పాడియౌనె ॥అను॥

చిత్రాంగి : నా-థా-యే-లా వేలాఱు పఁగ 1

సారంగ : కరా-శపా-పఖా-షణం-బులీ-వరయవలదే 1

చిత్రాంగి . క్రూరుండై వైరంబున మారుండిదె నారాచము లీరూపున
నడఁగఁగడువడిఁబఱచెను సహింపదరమ హా రమణ 2

సారంగ . చే కూరఁ దల్లిరో లోకములో నేకడలన్ నీకరదిన్
వాకొనిరే వరసతుల్ దురితమౌ నరకమౌ సర
యుమా తరమగునౌకో దురితమునుడి

చిత్రాంగి : సుడివడి కుందెదునసదన్ లడతిని బోవిడుచుటయే మేలా
సుందరిమదనునిచేఁ గంది సెకలవలసన్ ప్రమందినఁగలుష
ముగాదందువో నవమదనా సందేహమగు

సారంగ : ఉల్లంబులోఁ దలఁపక నీరీతిన్ దల్లీ నన్నున్ బలుకఁగ
నాయంబె యుల్లాసమే చెవికిని ములాయెన్ వలదె
యీహృదయము నీరిదేవచియించెదన్గదా పదముల నేనిదెపడియెద. 3

చిత్రాంగి హానాథా-నినుగలయక నేనెందున్-మననిఁక సనుఁ
బోనార్పన్-దగునె వలపని-వగలన్ గలపకు-మొగినీ
పదములన్-మిగులన్ గొలుతున్ దగులనీ-తొగరు
మో-విఁగలుగురుచి యగపఱు-పవే.

26 హిందూస్తానిభైరవిరాగము-రూపకతాళము

చిత్రాంగి : పాపముగదా-నా పాపము
బాపముదీర్చి-యాపదలను-బాపగరాదా
వేమరు నాకేలు మొగిచి-వేఁడుచుండఁగా
కామిని బల్కిన యనుచుఁ-గరుణయె రాదా

వేఁడి వేఁడి కన్నునీరు-వెడలుచుండఁగా
వేఁడుచున్న నన్నుదయఁ జూడఁగరాదా. 2

27. సురటిరాగము-ఆదితాళము.

చిత్రాంగి : ఎంతసన్మాని రాజవరేణ్య-చెందఁబోయెనో॥ నానాథుఁడెందు ॥ప॥
తాళఁజాలమదకరముల-నాలలితాంగునిఁజూడక
పొందసేయఁదయ్యోనాదగు-ప్రాణకాంతుఁడు 1
వేయివిధముల వేఁడినఁగానీ-ప్రేయసిగా నన్నుప్రీతి
సేయక యెందో పోయెనిఁకనా-జీవమేటికి ! నాకిఁక. 2

28. ఝంఝూటిరాగము-ఆదితాళము.

రాజు . రావేలాలా రావదేలా-రమణీయాంగజ-లీలా ॥ప॥
రావే కొమ్మా రతనపుబొమ్మ-రావే బంగరు బొమ్మా 1
రావే దానా రహిగజయానా-రావే సరసనిధానా 2

29. తోడిరాగము-రూపకతాళము.

చిత్రాంగి. హా ప్రాణనాథా యేమి చెప్పుదానను
నా-మాన భంగమాయె నేనేమి సేయుదానను ॥ప॥
చండాలదైవ మింత నన్ను జేసెనే
ఆ-మాలవిధి యిట్టు నాకు వ్రాసెనే 1
ఈ-హీనభంగి నెట్టుతరియింతునో
నా-ప్రాణమింక నెట్లు భరియింతునో 2

30. హిందూస్తాని కాఫీరాగము-ఆదితాళము

రాజు : ఆహాహా యింక నేది దారి-ఆహాహా యిఁక ॥ప॥
ఇంతటిపాపము-నెన్నఁడైన వింటిమే
సంతాపమెంత దురంతమాయె నహాహా 1
ఈ నామభంగికి నేనేమి చేయుదుఁ
బోనార్పఁగా నేర-మానాపహరణము హాహా

31 హిందూస్థానిరాగము-ఆదితాళము

మతిమంతుఁడు, ఇంతటి యన్యాయమా-చింతింపఁగా ||ప||

నేరనివానికి ధరుణీనాథా-సారంగధరున కీరీతిపాపమె 1

ఆపినతల్లికి నాపాటు తెచ్చునె-పాపఁడెందైన భూపాలచంద్ర! 2

32 బ్యాగ్ రాగము-అటతాళము

చిత్రాంగి: ప్రాణమింక మానఁగఁదగదే-దీనిరీతిని దీర్పఁగవలదే ||ప||

ఇంతయేల చింతింప రమణ-అంతమొందెద నంతేలకరుణ 1

తాపమారఁ దలగోయునన్ను-బాపమొందదు పాటింప నిన్ను 2

32. భైరవిరాగము-రూపకతాళము

రాజు: వగపేటికి-మగువా-మదిలోఁ దగదిఁక

మిగులఁగ నీ పగిదిన్ ఇహ

సుగుణా-యీ-శోకమేల తగదిఁక ||అను||

నీ-కే-లా-బా-లా-తగదిఁక 1

మేలా-చాలా బాలా-యీలా-గేలా-తగదిఁక 2

రమణీ-తగనీ వగనీ-తగునే తరుణీ-తగదిఁక 8

శుకవైవడి-శోకింపఁగ-నీకేటికి-రాకారజనీకాంత ము

ఖీ కామిని-మిగులఁగ-బెగడఁగ-తగదిఁక 4

పొలఁతిరో నీ-వలమటఁదా-వలమగుపా-యల విడుమా

తెలియవుగా-కలుగఁగఁతగదిఁక ||నీ|| 5

కామిని విను-నా మనవిని-నేమరు విడు-యీ మతమును 6

34. ఫరజురాగము-ఆదితాళము

సారంగ: ఘోరపాపమకటా - దైవమా నన్ను - వైరమున బాధింపఁగ

నీకేయపరాధ మొనరించితి ||ఘోర|| ||ప||

భయోత్పాతమిది పైఁబడి నాదగు - సుయోగమునఁ గలిగె

అయ్యో నేనెట్టు లోర్చెద - నంగన యెంత యన్యాయ మొనర్చెను! 1

అపారమై పటి యవాచ్యమై తగ - ని పాపమునఁ బుడమి
నపాయమిటు రావచ్చునె నాకీఁకఁ-గృపాపరా నారాయణ కావవె 2

35. కేదారగౌళరాగము - రూపకతాళము

సుబుద్ధి : ధరాధీశ కుమారక - దురాహతి యిదేల నీకు
చనవలదను నా మాటల - వినవైతివి నాఁడుమిత్రా
పినతల్లి యనుచు నమ్మితి - వనఘా యిటయితి వా కట 1
ఎటులీమృదులాంగము లీ - పటుబంధనములకోర్చెను
కటకట చిత్రాంగికి నీ - కటికబుద్ధి యేల కలిగె. 2

36. బ్యాగ్ రాగము - రూపకతాళము

సుబుద్ధి : కాసలు నీకిటు లేటికిఁ దగునా ॥ప॥
అంతపూర్తి మేలకలిగె నారయ నీకు - నీ
వింతచింత చేయలేవె యెంతటి మతమో 1
ఓడక చిత్రాంగి చెరుఁగు - జాడఁదెలియఁగా 2
లేఁడు కీడుమూడు పాడు - వీడుకగలిగె 3

37. నీలాంబరిరాగము - త్రిపుటతాళము

రత్నాంగి : నా పుణ్యఫలమేఁడీ - నానోము ఫలమేఁడీ
నాపెన్నిధానమేఁడీ - నాదైవదైవమేఁడీ ॥ప॥
నాపూర్ణచంద్రుఁడేడీ - నన్నుఁ గన్నతండ్రియేడీ
నాపాలిదైవమేడీ - నాజీవరత్న మేఁడీ 1
నాబాలసూర్యుఁడేఁడీ - నాముద్దులాఁడదేడీ
నాభాగ్యరాశియేఁడీ - నాపుత్రరత్న మేఁడీ 2

38 తోడిరాగము - అటతాళము

రత్నాంగి: సారంగధరా - ధీరా సువినయా
ఘోరదుఃఖము - సారము తనయా ॥ప॥

రే(బాయముసనొప్ప - సీలాహువులకా
యోలాలకా చూడ - సీబంధములు 1

చీచీ యెంతటిజంత - చిత్రాంగి యవురా
వాదామగోచర - పైఖరినెఱపె 2

ఈతీరుగలిగిన నేనెందు(బోదు
నాతండ్రి నిను(బాయ - నాకేది తెరవు. 8

39. ధన్యాసిరాగము - రూపకతాళము

సారంగ తల్లిరో యవలవదలిపోవుమా - తల్లడిలకు శోకజలధి ॥ప॥
రత్నాంగి· తనయానా-యనఘరూపమనసిజా తాళ(గలనె నిన్నువిడిచి, ॥ప॥
సారంగ అమ్మాజనులకెపుడు - సమ్మోదములేకలుగ(గలవె చెపుమ. 1
రత్నాంగి తండ్రీ-ప్రాణం-బేలానాకు 2

సారంగ . దైవవిధికెపుడున్ - బ్రతిభావమిల(గలదే-యిది
భావ-మందు-నెంచి చింతలాసి నను(దల(పకుమ 2

రత్నాంగి వేయారు-ఆపమూర్ధపముల్-వ్రతముల్
సేయంగ(గులభూషణు(డౌ - తనయున్
మాయన్న-నినుగాం-చితినే(-దడవిన్
ద్రోయించి-యెటుతా-ళుదురా-తనయా. 2

సారంగ . హా(జనని యీగతి కదున్ వనటనీకగునె
చన(రొల్లిటినుండియునీ-కును సుతు(డే కలుగ(డనుచు
మనమున నూఅటవొరయుము. 9

రత్నాంగి . నాతండ్రి - యడుగడుగున కేతెంచి-ముదమొదవ(గ
నాతోడ - బలుపలుకుల నాతన్వి-దీఅన్వినోదముగ
నెపుడున్-గదు మనంబల(గనుదే యో తనూజ యిం(క
నెవరిం గనుగొని ఖుదమ్మొందుదు(జెపుమా, 8

40 హుసేనిరాగము - అటతాళము

చిత్రాంగి : కోపమునను మాటలాడెవయ్యారే
ఏపాటినేరమునేఁ జేసినానో ||ప||

తనయునిమాటకై గసుకని యీరీతి
ఘనముగనన్ను దూషణసేయ నేలా
మనసున వానిపై నెనరుగల్గియున్న
నను నిటులాడఁగఁదగునె యోనాథా. 1

41 హిందూస్థానిరాగము - ఆదితాళము

రాజు : కాంత యీచింతఁబరంపముగాదే స్వాంతమునంతాప మెంతలాయె ||ప||

కాలానుకూలము దాటిదుటాలా యీలాగునన్నింత తూలింతుఁగాదే 1

ఏదాదిమోహము పోదోలనయ్యో ఖేదమునన్నింత ఖేదముచేసె. 2

42 ఫరజురాగము - అటతాళము

రత్నాంగి: ఈవిధిఁజేసిరె యేమిటి నాథా
రాఁజె కరుణను గైకొని మనవిని ||ప||

ఎప్పుడుగానని విన్నియ నిజమటె
చిన్నికుమారుని మన్నింపఁగదే
కన్నవాఁడే కడుచెన్నైకాఁడే యేమన్నరాఁదే
నావిన్నపమాలకింపవే హాహా 1

సారసుచరితుని ధీరకుమారుని
మారణవిధికి నీ మనసొడఁబడెనే
ఘోరకలి నీ వైరమేం నేమీఅంజాల నీ
తీరని శోకాంబుధి హాహా 2

43. శ్రీరాగము-ఆదితాళము

రత్నాంగి. పతిఁబుత్రభిక్షయియ్యవే నాథా తడవేటికి రమణా ||ప||

తాపాతఁగ నిటు ఘనముగ వేఁడిన-తాపవు కరుణను గోపమా నాపై 1

వైరమిదేటికి నేరము లెఱుఁగఁడు-సారంగధరుఁడు సారాచారుఁడు 2

44. ముఖారిరాగము—రూపకతాళము

రత్నాంగి. నాకయ్యోపుత్రుఁడొకఁడే పోకార్చఁగ నేం రమణ ||ప||

తామసమున నీవియ్యెడఁ దాలిమి గలుగదు మదిలో
నా మనవిని విని నాసుతుఁ-బ్రేమఁ బ్రోవరాదె రమణ 1

పాపము పుణ్యా మనఁడె నా-ప్రాణవిభుఁడుదయమాలి
నా పాపని నాకొసంగి-కాపాడెడువారు లేరె 2

45. బిలహరిరాగము - ఆదితాళము

చిత్రాంగి. నన్నుబోలువారలుందురే-ఈలోకమున
చెన్నారఁగ నెంతబలు-విన్నాణముఁగలిగిన ||ప||

ఎంత చిత్రమైన భంగి-నేనుజేసియున్నదాన
ఇంతవారలెవ్వరుందు-రీజగంబులోనఁ జూడ 1

నీటిమూటగట్టి భూమి-నింగిసూత్రపెట్టఁజాలు
బోఁటియుండునే యొక్క- కోటితరుణులనైన 3

46. హిందూస్తానిరాగము - ఆదితాళము

చిత్రాంగి: సారంగావనీశ కోటి-సరసిజబాణ నికాశ ||ప||

పరిభవమొందితె కరుణాశాలీ సురచిరభానుప్రకాశ లహా ||సుర|| 1

విలసిల్లెడు నీ చెలువును జూడఁగఁ-గలిగె నాకు నిరాశ నేఁడు ||కరి||2

47 నాదనామక్రియరాగము-రూపకతాళము

రాజ : చింతసేయ సేయ నింతపాపమా-ఇంతపాపమా-ఇంతపాపమా ||ప||

మన్నింపగఁదగ దెన్నటికైననూ-కన్నకుమారుఁడేకాని ఎవఁడైన 1

కరుణించుటకై కలుగదు నామది-గురుయోజన యింతేలా యిందుకు '

48. బేహాగ్ రాగము - రూపకతాళము

సారంగ : గరుడసైంధవా - దేవారాతి వినాశనా ||ప||
దేవపాలవందనీయ - దినపలోచనా
పావనశృంగారనామ - భవ్యయోచనా 1
అమరసంయమీంద్రవినుత - ప్రవిమలచరణా
కమలజాతపూజితా - కలుషహరణా 2

49. కేదారగౌళరాగము - ఆదితాళము

కమల : నను - గాపాడుము భూవర - కరుణను జూపి ||ప||
అరయక చేసిన - యపరాధముల నెల్ల
గరుణించికావవె - తెరలఁ బలుకను - పరాకున నిటు
ధరాధిప నను నిరాకృతఁగను 1
మనమున నియ్యెడఁ - గనలు వహింపకు
వినుతిచేసెద నిదె దనరఁజేయకు - మనాదరణము
జనాధిప నిను - వినా యెఱుఁగను 2

50. రాగము - తాళము

రాజు : పోగ రెక్కినదో - మగువా నీకును
దగునే యీరీతి - తలపోయ - గదే ||ప||
వనితా నీకే - ఆనవిచ్చిన నీ
మనమునఁ దగురీతి - మాటాడెరవే 1
దురుకుతనమునను - నుడువులు బలికెదే
చెడుబుద్ధులు నీకు చీచీ - తగవే

51. ఆనందభైరవిరాగము - తాళము

సారంగ : ధీరమానసులెవరు లేరె - నాదు
ఘోరబాధల మాన్పరారే ||ప||

స్వాంతము ఘేపిల్ల - నెంతో యలసినాఁడ
నింతపేఁడినఁగాని - నారగు - చింతదీర్చెడువారులేరే 1
పెల్లుగనియ్యెఁడ-దల్లడిల్లెడు నన్ను
దల్లి యో పినతల్లి నీవిటు-లుల్లమలరంగఆాడరాదె. 2

52 హిందూస్తానిరాగము - తాళము

సుబుద్ధి : పిలిచిన నో యనపలదే ॥ప॥
చెలువుఁడ నీకై యడవుల వెదకెద నిదె సలలితగతి
నిటు - సారంగధరాయని ॥అను॥
ధీరసుగుణ నిర్వి - కారవిరాజిత
సారసూన్కృతసువి-చార యుదారా యని 1
శ్రీలసుకరుణాల-వాల రాజేశ్వర
బాలసమరమహా - ఖీల సుశీలా యని 2

53. రాగము - తాళము

సుబుద్ధి కరుణా భరణా ధరణీ వర
తలమే యిటులీ-ధరపైఁ బడఁగ ॥ప॥
మృగపాళులలో - దిగులొందుచు
వగలం బొగలం - దగునే సుగుణ 1
అనఘావని నం - దను నయ్యయో
తునుమాడిన యాజ్ఞనకుండుండునే. 2

54 కల్యాణిరాగము - రూపకతాళము

రాజు · బాల యిందురారా - యిలాగున వేలార్పఁగనేలా ॥ప॥
నేలాఁతినే యేలాయిఁక
నన్నుఁ జూడరారా - అన్నా యిటులున్నాదపె
విన్నామె-చెన్నారఁగ 1
తాళజాంలేరా శిలా యో
బాలాయిఁ - కేల నాకేల గోల 2

౯౯. రాగము - తాళము

పిల్సాంగి అహాహాహా - మహాశోక

ప్రహారంబు - స్ఫుహంతంబు ॥ప॥

హరీ నాకి దురవస్థపరిపాటి సరిమీతె 1

బుధాళ్యాళి ర్వ్యధానంబు - వృథాయాయె విధిమాయ 2

అయొ పుత్రి వియోగంబు-భయోత్పాత క్రియదంబు అహాహాహా 3

భూపాలరాగము - అటతాళము

రా- నాతీపరత్నము - నాభాగధేయము

నాతోడు చెలికాడు సనుజూడరాడే

ఘోరపాపమునని - యీరీతిఁ గలిగెనా

సారంగధరునిమ్ము - వారె లేరె

—*—

అనుబంధము - 2

చిత్రాంగి పాత్రసంపోషణము

తణికెళ్ల వీరభద్రుడుగారు, యం. ఏ.

చిత్రాంగి - సాధారణ దూషణము

ఈ నాటకమున కంతకును, ముఖ్యముగా దీని దుఃఖాంతమునకు, చిత్రాంగి పాత్రము మూలాధారము. చిత్రాంగిదేవి పాత్ర యీ నాటకమునకు ప్రాణము వంటిది. ఆమె లేనిచో రూపకము రసరహితమగునన్న, తప్పిదము లేదు. ఎల్లర కును నీ కథయందు మిక్కిలి పరిచయము కలదు. ఎన్నిమారులు నాటకము చదివినను, ప్రదర్శనము చూచినను చిత్రాంగి పొందినంత దూషణము సామాన్య ముగా మఱి యేనాటకములోని మఱి యేపాత్రమును బొందియుండదు. కాని, యీ నాటకము శ్రద్ధతో చదివి చూచిన, చిత్రాంగి పాత్రపోషణ మెంత భావగర్భితమై యున్నదో స్పష్టము కాగలదు.

రాజనరేంద్రుడు సారంగధరున కీయవలసిన కన్యను తానే పెండ్లియాడె నను మాట యటుండనిచ్చి, మనము చిత్రాంగి వర్తనమును గూర్చి యోచింతము. చిత్రాంగి గుణగణనము చేయువానికి ఆమె యందు మూడు పాపకార్యములు కాన్పించుచున్నవి. ప్రథమదోష మేమన, తానెవరిని వరించినను సరేకాని యగ్ని సాక్షిగా వివాహమాడిన భర్తయందు భక్తి లేకపోవుట. తాను పరిణయమాడ దలచిన పురుషుడు ప్రాప్తింపకపోవ, వెంటనే పూర్వపు మక్కువను మఱచి, నూరేండ్లు జీవించినను నుదుట వ్రాసిన వ్రాతలు తప్పవుసుమీ యని యూరట చెందవలెను. పుత్రసమానుడగు సారంగధరుని, తన దుర్మోహమునకు [illegible] పరచుటకై, మహాపాపమునకు పాల్పడ ప్రయత్నించుటయు, [illegible]

గణింపక మైమఱచి పరపురుషునిపొందు గోరుటయు రెండవ దుష్కార్యము. ఆమె మంచితనతో విరమింపక, యే కారణముచేనైన నేమి జితేంద్రియుండును సద్గుణ మూర్తియు నగు సారంగధరుని మరణమున కెక్కువెట్టుట మూడవ దుష్కా ర్యము. నిజముగా నీ మూడు కార్యములు ఘోరపాపములని యెంచనివారెవ్వరు [illegible] ప్రవృత్తి నుండరు.

వైవాహిక సందర్భములు - సారంధరునిపై ప్రేమ

కాని మనము నాటకమంతయు జాగరూకతతో చదివిన, చిత్రాంగి నిజ స్వరూపమును చూడగలుగుదుము. ఆమెను మన మెంతవఱకు నిందింపవచ్చునో, మామె దుర్మోహమును కించుకయున క్షమాపణ కలదేమో విశదము కాగలదు. చిత్రాంగి సౌందర్యాతిశయమునందు జగన్మోహనరూపిణి. ఆ భోజరాజపుత్రి విద్యావతియు, గుణవతియు నయియుండె. ఆమె బుద్ధి యసమానము. అట్టి సకల సద్గుణవతి యగు యువతికి వివాహార్థము యత్నము చేయుటలో సారంగధరుని వార్త తెలియవచ్చెను. అతని రూపలావణ్యమును సకలశాస్త్రపారంగతయును సకలసద్గుణ సంపత్తియును ధవళయశమును గూర్చిన కథలు వీనుల విందొ నర్చెను. అంతేగాక, యా నవమన్మథుని చిత్రపటము నామె చూచిన తోడనే తన మానసిక మున నా యాకృతి హెందెననియు తన తపమునకు ఫలము నిచ్చు [illegible] యనియు నతనికి పత్నిగా నుండుటకంటె మహాపదవి వేఱే లోకమునలో లేదనియు నామె నిశ్చయించెను. ఈ విషయమామె వాక్కుల [illegible] మనము గ్రహింపవచ్చును.

''సారంగధరా, ఆ బ్రాహ్మణుడు, నీ రూప పటమిచ్చినది మొదలంప [illegible] మహోత్సాహము లెక్కింపజాలను. నిన్నుంగా కింకొకనిఁ బతిగాఁ బడయ [illegible] నిన్ను నా పతిగఁజేయ వేయి దేవతలఁ గొలుతును అనవరతము [illegible] హృద్యమైన నీ రూపమును, లోకవిదితమైన నీ ధవళయశమును గూర్చిన [illegible]''

[illegible] బుద్ధిమతియు సద్గుణవతియు నగు విదుషాతోంద్ర రాకన్యయను [illegible] [illegible] బదియేండ్లకంటె నెక్కుడువయస్సు గల యొక ముదుసలి పాణి

గ్రహణము చేసికొనెను. ఆయన తండ్రి రాజరాజున కాంతరంగికుఁ డయినందున మీరరాదని, తానెంత వలదని పురస్కారభావము పట్టినను మానక ఆమె కానపెట్టి, బలిమాలి, నిర్బంధపెట్టి, మీఱరాకుండఁ జేసి, యామె నొప్పించెను; కాని, పేరునకు మాత్రమాతనికి భార్యయయినను, మనసు సారంగధరునియందు తప్పదాయెను. రాణివాసపు నిర్బంధము నుండి యతని నొకనాఁడును జూడలేక పోయినను, అతని రూప మామెకన్నులఁ గట్టినట్టె యుండెను. కాని యామె తన మనసును శాంతపఱుపలేనని తెలిసినచో, వివాహము కాక మునుపే, జూలి యటువలె, తగిన ప్రయత్నము చేసియే యుండును. ధైర్య సాహసములు కలిగి తమ మనోరథము నెటులయినను చెల్లింప నెంచిన కామినులకు-

''గరళంబు గ్రసవయ్యె నే, యకట, ఖడ్గంబైనఁ జేఁజిక్కదే?''

కాని తన భర్త వచ్చినప్పుడెల్ల సతనియందలి ప్రేమ నభినయించి యతనిని మోసపుచ్చుచు వచ్చెను. రాజు వృద్ధుఁడగుటయు, వార్ధకమందుఁ గలిగిన చిన్న భార్య యగుటచే నతఁడీమెకు ఆనవిచ్చుటయు కారణములు కావచ్చును, లేదా చిత్రాంగి యెప్పుడయినను తన కపాయము రాకుండ, రాజును నమ్మించి దాను చెప్పినదెల్ల అతనిచేఁ జేయించుటకు అతనిని జోకొట్టుచున్నదో తెలియదు. కాని యాతనిని గోలపెట్టుచున్నాననియు, పాపము చేయుచున్నాననియు, నామె చెప్పుచును జ్ఞాపకము వచ్చుచునే యున్నది

"ఆహా! యెంతటి కపటకృత్యము నభినయింపఁ బాల్పడితిని."

చిత్తక్షోభము—నైతికతత్పరత

చిత్రాంగిని మనము మొదటఁ జూచునదెప్పుడనఁగా, ఆమె మనోవేదన పడుచున్నపుడు (I-11). సారంగధరునియందు బద్ధానురాగయయి యామె తన మనసు నాతని నుండి మరల్చుటకు మనః పూర్తిగ యత్నము చేయుచున్నది. మునుపేమో మోహ మున్నను ఇప్పుడు పుత్రుఁడుగా నున్నాఁడని పరితపించుచున్నది. ఆ యనురాగమును జయింపవలెననియు నీతిమార్గమున వర్తింపవలె ననియు కోరుచున్నది. తామరాకుమీది నీటిబొట్టువలె నామె మనస్సు తల్లడిల్లు

చున్నది. ఆమె హృదయమందెట్టి ఘోరసంగ్రామము జరుగుచున్నదో మన మీ క్రింది వాక్యములఁ బరీక్షించిన, చూడఁగలము.

"మనసా! ఈ దుర్బుద్ధి నీకేల? మొదట నేమో మోహాతిశయ [illegible] గదా! ఇప్పుడు కుమారుఁ డయియున్నాఁడే? నీకీ చింత యేల? అకటా! నే నేమి చేయుదును? ఎంత యూఁడదీయుద మన్నను సాధ్యము కాకున్నది." (I-11)

[illegible] నా సారంగధరుని రూప పటము చూచి మది యుప్పొంగ, తా [illegible] తన దౌర్భాగ్యమునకు వెతచెంది—

"అయ్యో! నేనెట్లు సహింతును! ఈ జగన్మోహన రూపము నా మనః[illegible] [illegible] నెలకొని యున్నదికదా! అకటా! ఇట్టివాఁడు నాకు లభింపక పోయెఁగా? [illegible] దమిలే నే భయమును బాసి యెట్లయిన సీ మనోహరా [illegible] లోఁబఱచుకొని నర్తమింతును. తమకింతును యోచింతును. మహో [illegible] ! ఘోరపాపమే ! అని విలపింతును. మఱియు సుంకింతును. వెత [illegible] ఏమిసేయుదును?" (I-11)

అవాంతర సంఘటనము

చిత్రాంగి మన సిట్టిదురవస్థలో నుండ, రాజనరేంద్రుఁడు మృగయార్థము [illegible] పోవుదినము సంప్రాప్తించెను. దాఁజూర లేకపోవుటయు తానొంటరిగా [illegible] గూర్చి తపించుట కవకాశము కల్గుటయు ఆమె నదివఱ కే [illegible] పుష్పబాణునికి మిక్కిలి సహకారము లయ్యెను ఆమె—

"అయ్యో! ఒకవాఁడు పతి యూరలేకున్న నేమో మతివిభ్రమము గలు [illegible] ! [illegible] లొంటిపాటు గలిగెడునే! ఎట్లు తరింతును?"

[illegible] విలపించుచున్నది. చిత్రాంగి హృదయము మన్మథవికారమునకు తా [illegible] యమనాగమునను ఫలమున బొందు నవకాశము చిక్కినది. [illegible] చేయున దేమున్నది? ఆహా! అవకాశ మెంత పాటవము కలది! నీతి

పరులను దుర్నీతి పరులను చేయుటలో నవకాశమున కున్నంత శక్తి మతి యెవ్వరికిని లేదుగదా! ఎంతమంది సత్పురుషు లనిపించుకొనువారు తమ మనః స్థైర్యమును పరీక్షించు సమయము రేకపోవుటచే జితేంద్రియు లగుచున్నారు! చిత్రాంగి యెనిమిది రోజులవరకు కంటినుండి జలధారలు రాల్చుచుఁ గడపినది. ఇఁక నామె భరింపఁజాలదు.

"అనఘ విధంబు వాటిలె, ననంగుని బారికినోర్వఁజాల, నీ యెనిమిది నాళ్లు నొక్క గతి నేడ్చుచుఁ బాపితి, నింకఁ దాళ నా మనసిజ రూపవైభవుని మానవతీనవమోహనాంగునిన్ దినకరతేజునిన్ విభవదివ్యబిడౌజునిఁ గూడకుండినన్ " (I-iv)

తీర్మానము

ఆమె యొక నిమిషమయినను పుష్పకోదండుని బారికిఁ దాళలేక "నేనై నూఁదు పడినను సారంగధరుని కనురాగము నాపైఁ గలుగునా?" యని యత నిని బలవంత పెట్టుటకు సిద్ధపడి యున్నది. జాబు వ్రాయుటకు నిశ్చయించినది. ఒక్కవిషయ మీ సందర్భమున మనము మఱువదగినది కాదు. చిత్రాంగి మొదటి నుండియు కన్యాన్వేషణమప్పుడు వచ్చిన విభావసుండను బ్రాహ్మణుఁడు సారంగ ధరునితో తన రూపాతిశయమును గూర్చియు తన యభిలాషను గూర్చియు చెప్పి యుండెనని యూహించియున్నది. తన సందేశపత్రమునకు చేరలేదని యామెకు తెలిసినచో నేమి చేయునో?

ప్రేమరంగము - నిర్మలానురాగము

ద్వితీయాంకము ప్రథమరంగమునందు చిత్రాంగి ఘనత యంతయు స్పష్టమగును. ఇక్కడ చిత్రాంగి చిరకాలమునుండి వేచి వేచి చంద్రుని రాకకయి చకోరపక్షివలె, ఆదివిష్ణువు రాకకయి మహాభక్తునివలె, సారంగధరు నెదురు చూచుచున్నది. సారంగధరుఁడు మిగుల పెట్టినాఁడు. మొదట చిత్రాంగి ద్వంద్వార్థ మిచ్చు మాటలు పల్కును గాని యతఁడది గ్రహింపఁజాలఁడు. అతని వచనాముల

విప్పించును. అతనికి ఫలాహారమిచ్చును. తన పడకటిల్లు కూడ చూపించును. కొంతసేపటికి రాజకుమారుఁ డది స్ఫురించి "తల్లీ! నీ పనుమాట మిక్కిలి మర్మముగా నున్న" దని నుడివెను. ఆమె యతని మౌనమునకు విభ్రాంతపడి కన్యాన్వేషణ విషయ మతనిని ప్రశ్నించెను. నిజము వెలువడిన వెంటనే తాను మోసపోతినని గ్రహించినది మొదలు, ఈ రంగమందలి రెండవ భాగమారంభమగును. ఆమె తప్పిదము గ్రహించి యతనిని శృంగార విషయములను గూర్చి ప్రశ్నించుచు తుద కుండబట్టక "అంత యెందుకు? నేనే నిన్నుఁ గామించి పైఁబడిన వలదని త్రోయుదువా?" యని యాతనిఁ బరీక్షించెను. సారంగధరుఁడు చెవులుమూసికొని "కృష్ణ కృష్ణ! తల్లీ! యెంతమాట వింటిని" యని విదారింప, చిత్రాంగి యీ రా కుమారునితో చుట్టుమాట లింక పనికిరావని తన మనంబంతయు వెలిపుచ్చ నెంచె. ఇఁక తాళఁ జాలక, "నిక్కము దాఁప నేల?" యని యామన్మథ ప్రేరితురాలగు వరూధిని తేజోమూర్తియగు నా ప్రవరాఖ్యుని వేఁడినచందమున, మనోభీష్టమును వెలిపఱచెను ఆహా! ప్రేమ యెంత గాఢమయినది! ఈ దిగువ చెప్పఁబోవు వాక్యములు చూచి, చిత్రాంగికి సారంగుని యందు నిజమైన ప్రేమకలదో లేదో, నిజముగా నామె కతని యందలి యనురాగ మెంతమిక్కుటమో, యామె కామముచేత సారంగధరుని వలచి యున్నదో లేక నిక్కువముగా సారంగుని దైవముగా నెంచియున్నదో, సారంగుఁ డామె ప్రాణపదమైన యాశను చెల్లింపని యెడల నేమి మూడునో గ్రహింపఁ గలము. చిత్రాంగి సారంగధరునితో—

"నిన్నొకనాఁడైనను గని నీవనుగ్రహింప ధన్యత నొందవలయుననియే ప్రాణముల నతిభారముగ మోసికొని యుంటిని. నేనూరక యవిచారమూలమున నిపట్టుపట్టినదాన ననకుము ఎంత పాటువడి యెన్ని బాధలొంది యెన్ని దినము లాలోచింపకుండిన, నీవిన్నప మీలాగున నొనరింతును? ఇదియంతయుఁ గల్ల కాదు. ఇందునకు నా మన సొకసాక్షి. దైవమొక సాక్షి. ఇంకొకసాక్షి జూపె దను— ఇది చూడుమా! నీ రూపపటము! దీని నెల్లపుడు ప్రాణపదముగ భావించి నిదురించునపుడు సైతము స్తనసీముపై ధరించి 'అకటా! వటరూపములకు జీవ

మిచ్చి చక్కని ప్రాణులఁగాఁ జేయు మహామంత్ర మేమహాత్ముఁడయిన నాకుప దేశింపఁడా? అని వందురుచుండును. అనయము వేఁకరుచుండును. నీ యాస ! నే నీయసువుల భరింపఁజాల — పాలముంచినను నీట ముంచినను నీవే!''

ఆహా ! దీనినిబట్టి యామె సంగతి పూర్తిగా గ్రహింపఁగలము. చిత్రాంగి క్రమముగా నాలోచించి తాళలేక యీ పని పూనినది. ఆమెకు సారంగునియందు మోహమెంత గాఢమో విశదము. అది పట్టి కామముకాదు. తాను వరించిన మహా పురుషుని చూచి యానందించి జన్మము సఫలము చేసికొన వలెనని తీవించి యున్నది అట్టివానినే దైవముగా నమ్మి, నీట ముంచినను నీవే, పాలముంచినను నీవే యని తనతాయ మతని కర్పితము చేయుచున్నది. ఆహా ! అట్టి చిత్రాంగి సారంగధరునికే భార్య యయినచో వారిదాంపత్య మెట్లుండునో కదా !

భావోద్రేకము - ఆలింగనాభిలాష

ఆమె యెంత చెప్పినను సారంగధరుఁడు చెవిని పెట్టఁడు. ఆయమ మన స్సులో సలసల క్రాఁగుచున్నది మరి వెలికి రాక తప్పకపోఁగ, అతనికి తన బాధ యంతయు నగపఱచినది. మన్మథోద్రేకముచే శరీరము మఱచినది కుమా రుఁడనికాని, పాపమని కాని భీతి మఱచినది. దైవమామెకు జ్ఞాపకములేదు శరీ రము క్రుక్కుచున్నది. నిట్టూర్పు లధిక మయినవి. ఇఁక నొకింతసేపమునను వేచియుండఁజాలదు ఈ బాధ కంతకును నొకటియే నివారణము. ఆమె సర్వ మును మఱచి, యాలింగనసౌఖ్యమను మాటతప్ప మఱియేమియు నామెకు జ్ఞాపకము లేక ''ఎంతపాపమునకైనఁ దాళుదుఁగాని,ఈ మదనతాపము సహింపఁ జాల''నని నుడివెను సారంగధరుఁడు పోవఁ జూచుచుండ పోనియదు తన యభీష్టము చెల్లింపక వీలులేదని మఱి మఱి ప్రార్థించుచున్నది-

''ప్రాణేశా ! నీ వేమన్నను ఎంత భీతి చెప్పినను నిన్ను విడువను. నీ పాదములాఁ ! విడువను!'' (కాళ్ళంటఁబోవును. అతఁడు పోవఁబ్రయత్నింప, ఉత్తరీయము పట్టిలాగును). ''మనోహరా ! చల్చిన పిమ్మట నేమగుటయు నెవ్వ రెఱుంగుదురు ? ఇపుడు పంచబాణుఁడు సతనుత్రాణుఁడై యారోహిత ధను

బాంధవుఁడై నా ప్రాణానిలములఁ బోనార్చుచున్నాఁడు స్త్రీహత్యాదోషమునకు నీవోర్చుకుందువా?''

ఇంతటితో నామెశక్తి క్షీణించినది. ఆమె చెప్పవలసిన దంతయు విన్నవించినది. సారంగధరుని హృదయము వజ్రమునకంటెను కఠినమయిన దగుటచే నామె నిరాశచెందినది తానేమియు చేయఁజాలదు అతఁడెంత హితబోధచేసినను సైరింపకుండె, వేఱుమార్గములేక వానిం బ్రార్థింపఁజొచ్చెను అతని కాళ్ళంటెను, బలాత్కారమున నైన నాతనిఁ దాకఁబోవును. ఇఁకఁ దాళఁజాలక చిత్రాంగి-

''సారంగా ! నీ యాశ - నాయాశ - ఆ మదను నాన నినుమానఁజాల. నీయాశ్లేష సుఖము గోరు నా కామాతంగ మొనర్చునందున కొకటే ప్రతిక్రియ ! నేనే దాని రాఁదీసి చూపలాకుదును'' (ఆలింగనము చేసికొనఁబోవును).

ఆశాభంగము - ఆగ్రహోదయము

ఇప్పటికైనను సారంగధరుని మనసు కరఁగదు. ఆమెను దూషించి పోయత్నించును. చిత్రాంగి యావచ్ఛక్తియు ధారవోసినది విఫలమనోరథ యయినది రాకొమారుఁ డన్ననో యించుకయినను లొంగక పోవుటయే కాక ''తల్లీ! ఏ మతము దష్టకీటక విషముంబోలె నంతకంత కెక్కుడగుచువచ్చెను ! ఇంక సైఁపఁ జాలను'' అని యామెను దూషింపఁజొచ్చెను ఆమె నిరాశపొదను ఆ నిరాశ మప్పవించిన యాగ్రహము పట్టఁజాలక క్రోధాననయయి, మహిషాసురుని చంపు నాదిశక్తింబోలే, నరకాసురుని వధ కుద్యుక్తురాలయిన సత్యభామం బోలె నిప్పులురాల్చు తీక్ష్ణదృష్టితో—

''ఔనా? నిక్కమా? పోయెదవా? మానిని మాత్రము సాహసింపఁ దొడఁగెనా-యది యొనర్పఁజాలని కార్యమే లేదు నీపై నాకున్న బాళి యంతయు వెలిపుచ్చితిని నా మనోధనమును గ్రహించితివి. దాని ననుభవింపకున్న నిను దక్కనీయను సుమా! నన్ను నీవిటు వెలార్చుట కాలాహివాలము ద్రొక్కుట యగు. కడతేఱఁజాలవు. సాహసమున నీకుఁ బ్రాణాపాయము నొనఁగింతు.''

ఎంత వేడినను మొఱలాలకింపక మీఁదు మిక్కిలి దూషించుచున్న పురుషునిఁ జూచి కోపదీప్తయయి యట్టి వికారాకారము దాల్చినది.

పునరనురాగము

ఆమె నిరాశచే జనించిన క్రోధమున నతని తూలనాడెను గాని వెంటనే యామె నిజస్వభావము మఱియొకసారి వెలికి వచ్చును.

"అయ్యో! సారంగధరా! నన్నెంత మాటలాడఁ జేసితివి! ధనమువోలె సర్వస్వమువోలె, పెన్నిధానమువోలె, దైవమువోలె నమ్మియుంచిన నీపైఁగినియఁ జేసితివి! ఇది ప్రణయోన్ముఖ సంభాషణంబులు గాక నిక్కంపుటలుక గాదు. ఏదీ! నా మనోహరుఁడవే, నా మన్మథ మన్మథుఁడవే, నా ప్రాణదాయకుఁడవే, నా సారంగుఁడవే! నీ కేల కరుణరాదు? (సారంగధరుఁడు మానవ సమానుఁడే యయిన యెడల నతని హృదయము ఈ దీనాలాపములు రాఁకినంతనే లోహము వలె క్షణములో నవనీతమయి యుండును గదా?) ఏల సంశయించెదవు? ఒకసారి నీ యాశ్లేష సుఖమిచ్చిన మరియొకసారి కౌసరసు రమ్మా! (ఆమె ప్రేమ సాగరమున లోఁతు లెక్కింప నేరి తరము? అది యనుభవింప వలసినదే కాని వర్ణింప నలవికాదు.)

మన్మథ ప్రేరితులయిన వారి మనస్సింతకంటె చక్కఁగా నెక్కడనైనను చిత్రింపఁబడినదా? ఇట్టి తరుణీమణిని జూచి కనికరము లేనివా రెవరుందురు? ఆమె సారంగుని దైవముగా నమ్మియుండెనుగా! ఆ ముదుసలి రాజెంత మూర్ఖుఁడో కదా! కన్యాన్వేషణమునకయి పంపఁబడిన విభావసుఁ డెంత క్రూరుఁడు! వజ్ర పంజరనిభంబయిన సారంగధరుని హృదయమును భేదించుట కీజవ్వని ప్రయత్నము లన్నియు నిష్ప్రయోజనము లయినవి. నవమోహినియగు నొక స్త్రీ తన బుద్ధిబలిమి నంతయు వినియోగించెనన్నమాట యటుండ నట్టి యువతి తనపైఁబడి యాలింగనము సేయ నెన్ని సారులో ప్రయత్నించినను ఇంచుకయు నను చలనము లేక యామెను మాతృభావముతోఁ జూచునంతటి మహానుభావుఁడు మన కీశ్వర సమానుఁడే కదా!

హంస గీతలు

ఇంతటితో చిత్రాంగి బుద్ధివికాసమును మనోనైర్మల్యమును అస్తమించిన వని చెప్పవలెను మనము ఇంతవఱకు నామె యెట్టి ఘోరకార్యము సేయఁదలఁచి నను, ఆమె దృఢానురాగమును మెచ్చుటయు, ఆమె సారంగధరుని దైవముగా నమ్మి యతని పాదపద్మములపైఁ బడినపుడు నెనరు చూపుటయు తప్పినవికావు. ఇంతటితో మనము నిజ చిత్రాంగి యొద్ద సెలవు తీసికొనవచ్చును హంసలు తమ యవసాన కాలమందు దొకగీతమును పాడి ప్రాణము వాయునని వింటిమి కదా! ఆ రీతినే చిత్రాంగి నిజస్వభావము మన కదృశ్యము కాక మునుపే యామె కడసారి తన యనురాగమును గూర్చి యొక హంసగీతమును గానము చేసి విరమించును. తిరిగి మఱియొకసారి పంచమాంకమందు తప్ప నామె మన దృష్టికి గోచరమే కాదు

ఆర్జవము దౌర్జన్యమగుట

సారంగధరుని యందంత గాఢానురాగము కలిగి యాతని ముఖావలోకనమునకయి ఈ కష్టజీవమును ధరించుచున్న చిత్రాంగి యతనికి పరమశత్రువయి యాతని పాలిటి మృత్యుదేవత యగు విషయమొక సమస్య అయినను చిత్రాంగి పాత్ర సంపోషణ క్రమమును జాగరూకతతో చూచిన నిజము విశదము కాఁగలదు నాటక కర్తయొక్క కల్పనా శక్తియు తేట తెల్లమగును.

చిత్రాంగి ప్రతిభా విశేషము

చిత్రాంగి బుద్ధికుశలత యద్భుతము. సారంగధరుని లోఁబఱచుకొనుటకు యత్నించుచు "నవమోహనాంగా! నీ యెనలేని సరసతకును విలాసమునకును నిధివంటె?" యని వేఁడినపుడు ఆమె యప్రతిహత మయిన బుద్ధిని జూచి యాశ్చర్యము నొందని వారెవ్వరు? రాజనరేంద్రుని మనసున విష మెక్కించిన విధమును పెక్కు శృంగారపు పేర్లు పఠ్యాణించిన చందమును జూచిన నామె చతురత తెలియఁగలదు ఆమె విద్యాభ్యాస మీ రెడు ప్రశ్నసమంధు వినియోగించె

నని విచార మొందినను ఆమె కల్పనాశక్తిని జూచి యద్భుతపడమా? అడిగార యామె జాబు వ్రాయుటయందు చూపిన చమత్కృతియు తన చెడునడత యంతయు బయల్పడినను తుదవఱకు ధైర్యము వదలక రారాజుపై కడసారి తన వాల్గంటిచూపను సమ్మోహనాస్త్రమును ప్రయోగించుటయు చూచినపుడు చదువరులు దిగ్భ్రాంతులును అచ్చెరువొంది ''భళిరే! యేమి యీ చిత్రాంగి మేధా శక్తి! ఆమె యాలోచన లెంత భావగర్భితములు! ఆమె వ్యూహములు పద్మ వ్యూహములు కదా!'' యని తమలోతాము చెప్పుకొనని వారెవ్వరుందురు?

సాహసము - కార్యనిష్ఠ

చిత్రాంగియందు మన్మథప్రేమ మితిమీరినది. ఆమె మనసేమో కాని, తాఁదలఁచిన కార్యము కొనసాఁగువఱకామెకు నిద్రపట్టదు. దానినిబట్టి ప్రపంచ స్థితిగతులు మాఱవలెను దేశకాలముల ననుసరించుటకు మనసు చొరదు. కాలాను గుణముగా ప్రవర్తింపని మనస్సే కాకపోయినయెడల, ఆమె సారంగధరుని యందలి ప్రథమమోహము నడంచియే యుండును తన మనసునకుఁదోఁచిన కార్యము పూనుటకు ధైర్యసాహసములును కోరిన పని నెఱవేర్చుటకుఁ దగిన పట్టుదలయు, నామెయందు ప్రాముఖ్యము వహించినవి కావున నామెకు సదుద్దేశ మున్నను, దురుద్దేశమున్నను ఆమె పూనిన కార్యము నామెకుఁ జేర్పఁగలవు. మఱియు సాంఘిక మర్యాద లెటున్నను నీతిశాస్త్ర మెటున్నను తన మనసునకు తట్టిన సంగతి కొనసాగక తప్పదు ఆ ఫలాపేక్షయందెంత సాహసకృత్యము నయినను చేయ నుద్యుక్తురాలయి యుండును. ఈ విషయము గ్రహింపఁ గలిగినచో మనకు చిత్రాంగి పాత్ర స్వాభావతత్వ మఱచేతిలోని యద్దమువంటిది.

అవమానానుభవము

సారంగధరుఁడు చిత్రాంగి మొఱాలకింపక వెళ్ళినతోడనే చిత్రాంగి క్రుంగి నది. హాహా యని విలపించుచు, ''ఇందు నన్నాని రాజవరేణ్యుఁడెందుఁబోయెనో నా ప్రాణకాంతుఁ డెందుఁబోయెనో నా జీవమేది?'' కని రోదన మొనరించు చున్నది. కొంచెము సేపటికి తెలివి దెచ్చుకొని ప్రస్తుతపు స్థితి చూచి ఖేదపడి-

"అకటా! నేనెంత వీతిడినైతిని! ఎంత బేల నైతిని! ఎంత మోస పోయితిని! గాంభీర్యగుణ మింతైన లేక మనోధర్మము దాపఁజాలఁక పలుచఁదనము దెచ్చుకొంటి. నా బ్రతుకింకేల? అసువులఁ బాసెదను" అనుచున్నది.

సారంగధరుని నిరాదరణమువలనఁ దనకుఁ గలిగిన యాశాభంగము నోర్వఁజాలకున్నది. అతనికి తన మనమును వెలిబుచ్చుటవలన లాభము రవ్వంతయు లేదు. చింతించి తాను పలుచఁదనము దెచ్చుకొంటినని హేయపడుచున్నది. ఇంతలో నామెకు ధైర్యమును వదలుకామిని కామిని కాదని తోఁచ, తన్నింత హింసించిన వానిని విడువఁగూడదనియు వానిని శిక్షించు మార్గము కలదనియు స్ఫురింప-

క్రోధము-ప్రతీకారచింత

"ఎంత కట్టిడి యనిపించుకొన్నను, ఎంత రట్టడితనము వహించుకొన్నను, ధీరగుణము మాను కామిని యుక కామినియా? నన్నింత రచ్చచేసినవాని విడుతునా? ఎటు చేయఁజాలను? ఆ ముదుసలి నేనేమి చేయుమన్నఁజేయఁడు? సారంగధరుని యందలి మోహమా! ఇద్దే వెడలిపొమ్ము. క్రోధమా! తత్స్థానము నధిష్ఠింపుము కానిచూతము"

చిత్రాంగి మనస్సంతయు వైరముతో నిండియుండుటయు ఆమె యాగ్రహ దేవత నారాధించుటయు చూచితిమి. ఆ యాగ్రహ ముద్భవించుటకు కారణ మేదియో యోచింపవలెను. సారంగధరు నామె ప్రార్థించినపు డాతఁడామెను దూషింప నారంభించెను.

"నీ మదము దుష్టకీటక విషముంబోలె నంతకంత కెక్కుడగుచు వచ్చెను"

చిత్రాంగికి కోపము రాఁగా, "నన్ను నీవిటు వెలార్చుట కాలాహి వాలము ద్రొక్కుటయగు! కదతేరఁజాలవు. నా సాహసమున నీకుప్రాణాపాయము కొన్పసం

గింతు''నని చెప్పియున్నది ఇంతకును సారంగుని చంపఁబూనుటకు ముఖ్య కారణము మఱియొకటున్నది కదా! సారంగధరుఁడే యెప్పుడయిన తన దౌరాత్మ్యమును వెలిబెట్టినఁగాని మఱియేవిధమున నయిన నది బయల్పడినఁగాని తనకు ముప్పు రాదాయని చిత్రాంగి ముందె జాగ్రత్తపడుట మంచిదని యిట్టి క్రూరత వహించియుండవచ్చును ఇదివఱలో సారంగధరుఁ డొకసారి-

''నిక్కముగా మాతండ్రితో నీయుదంతమంతయు వివరింతును'' అని వాక్రుచ్చెను! అతఁడు చెప్పఁడు గాని యొక వేళ నేరీతినైనను పరులకుఁ దెలిసిన నేమిచేయఁగలదు? దీనికి సహాకారిగా-

''కలుషమానసము నీయెడ నుండుటచే భీతిగలిగి నీచరితము వెలిబెట్టిన నపాయమగునను తలంపున నాపై నప్పుడే మాయోపాయములఁ బన్నితివా?'' యని సారంగధరుఁడు చెప్పుచున్నాఁడు. ఇంతకును నిట్టి ఘోరకార్యము చేయుట కామె సాహసము తప్ప వేఱుకారణములేదు. పురుషులకంటె స్త్రీలకు సాహస మెక్కుడని పలుమాఱు వినియున్నాము. ''పట్టు తీర్పఁగ నెంత పనినైనఁ గావించు తరుణి సాహస మింత తలఁపవలదె?'' యని చిత్రాంగి చెప్పిన మాట లబద్ధములా ? ఈ సాహసమును గూర్చి పెక్కుసార్లు మనము వినఁగలము.

చి . మానిని మాత్రము సాహసింపఁదొడగెనా యది యొనర్పఁజాలని కార్యమే లేదు..............సాహసమున నీకుఁ బ్రాణాపాయము న్ప్రాపింగింతు.

సా మన మిరుపురమే యుందుండువారము గావున నేవేమి చెప్పినను చెల్లి వచ్చునని సాహసించితివా.......... .నీతోడఁ గూడి నరకశ్రేణి డిగ నుద్యమింతునా ? నీ సాహసము నే మఱఁగుదునా? ఆమ్మా ! నీ వెంతకుఁ దెగించితివి ?

చిత్రాంగి సాహసము చూచి సారంగధరుఁడేల, మనము మాత్ర మాశ్చర్య మొందుట తప్ప మఱియేమి చెప్పగలము ? ఇంతకును చిత్రాంగి చెప్పినట్లు ఆశ్చర్య పడనేల ?

"తనయువావి గణింపక యొనయసాహ
సంబుగల యింతి కన్యకంబు సంఘటించి
సరికి నోరక చంపించు సాహసంబు
గలుగ కుండునె యను మాట తలఁపవలదె?"

ఆత్మరక్షణాపేక్ష - కపటోపాయము

చిత్రాంగి దుర్మోహమునకు లోనయి యొక ఘోరకృత్యమును చేయఁ బూనినది. తన పనికి సహకారిగా నుండునటు లసత్యము నారాధించుచున్నది. మాక్బెత్తు ఒకానొక నేరము చేసి దానినుండి తనకు హాని కలుగకుండ రక్షణార్థము మఱికొన్ని నేరములు చేయుట తటస్థించినట్లే, చిత్రాంగి కూడ తన మహాపాపముచే తనకు కీడు వాటిల్లునని భీతిల్లి ప్రాణమంచలి యాశచే ననేక యుక్తులు పన్నినది. (II-ii) లో నామె రాజున కీవార్త తెలియఁ జేయుచు బొంకుటకొఱకై యతనిని నమ్మించుట యద్భుతము. తనకు సారంగధరుఁడు పరిభవము జరిపెనను తృప్తినొందక, ఒక మదోన్మత్తుఁడైన క్రూరుఁ డేకాంతమునఁ జేయునో వాని కాకృతి నిచ్చి యిట్టి దుష్కృతములను సంభాషణములందు వర్ణించి రాజు మనసును విషముతో పూరించినది. ఇట్లు చేయుటవలన చిత్రాంగి యుద్దేశ మేమని యోచించిన, ఆమె చెప్పిన విషయమందించుకయిన రాజునకు సందియముండుట కవకాశము లేకుండుటయు, హేయపు వర్ణనములచే రాజు మనస్సు రెచ్చి, యాతనికిఁదన కుమారునియందు మఱింత యసహ్యత పుట్టుటయు నామెకు ఫలితములు. చిత్రాంగి తలపెట్టిన కార్యము కొనసాగువఱకు ఆమెకు మనశ్శాంతి యుండదని యిదివఱలో వక్కాణించియుంటిమి కదా ? రాజు [illegible] యథార్థము చెప్పుమని ప్రశ్నించినపుడామె యుక్తియేసుని [illegible]

"రాజేంద్రా ! ఏల యిట్లు ఆలాపులు చేసెదు ? (పఱుపు క్రిందనున్న [illegible]) [illegible] నా విషయంతయు చెప్పఁగలను. ప్రాణము [illegible]"

సారంగధరుని మీద నింద మోపినను తగినంత కారణమున్నఁగాని యది నమ్ముట దుర్లభము పలుమారు సారంగుఁడామె సాహసమును జూచి నిరసన భావములోఁ బల్కినవాఁడు తనకేమియు భయము లేదని నొక్కివక్కాణించి నాఁడు

''నీవు దండింపఁగలనని విశ్వసించితివా ? ఎట్టి మూఢ విశ్వాసము ! నీ వేమి చేయఁగలవో చూచెదఁగాక !''

''నిజము కల్లగఁజేసి నీవెంత బొంకిన
వడి నమ్ము వారుండవలదఁటమ్మ ?
పిన్న నాఁటను గోలె నన్నెఱింగినవారు
పండితు లీయూర సుందరమ్మ !

"అయ్యో ! నీ బెదరింపులకు నాకు నవ్వు వచ్చుచున్నది.''

''వింటిరే యిట్టి యాశ్చర్యవృత్తమెందు
నమ్మయఁట ! బొంకునఁట ! బొంకినంత నమ్ము
వారఁట ! నమ్మి నను(జంపువారలంట
మీర లిందుకు సాక్షులుకారె లేరె ?''

సారంగధరుని కడతేర్చినఁ గాని చిత్రాంగి జీవించుట కష్టసాధ్యము సద్గుణమూర్తియగు పుత్రునియందు అతిప్రేమగల రాజును నమ్మించి సారంగుని మరణము సాధింపవలెనన్న, అసత్యములు పల్కి యుక్తులు పన్ననిచో పూనిన కార్యము సాధించు టెట్లు ?

ద్వితీయాఙ్కము ప్రథమరంగము దాఁటినదిమొదలు యనురాగమంతయు నాగ్రహముగా మార్పు చెందినది. అంతటితో సాధు చిత్రాంగి యదృశ్యమయి నది. అప్పటినుండియు కపట చిత్రాంగియే కథానాయిక సారంగధరుని నిరసన కామె కోపదీప్తయయినది ఆ మనోహరాకారుని యందాకుఁ కలిగినయాగ్రహము

మనః పరితాపము హెచ్చి, మూర్ఛిల్లినది కాని, వెంటనే యామె "సారంగధరా, ఒక ముద్దిమ్మా!" అని కలువరించుచున్నది. ఈ యాత్మగతము నందామె నిజస్వరూపమును స్పష్టముగా చూడవచ్చును. దీనిని చదివియుండ, చిత్రాంగిఁజూచి జాలిపడనివారుండరు శక్యము కాని మన్మథప్రేమకు లోనయి ఈ యువతి యెంత ఘోరకార్యము సేయ నెంచినది! అట్టి సుందరాంగి రా వలచిన వానింబరిణయ మాడినచో పరమసుస్వభావగా నుండకపోవుట కించు కయిన నవకాశము కలదా? అట్టి విద్యావతియు, గుణవతియునగు రాణిన్నియ యిట్టి మహాపరాధము చేయనెంచి నందులకు మూలవిధి కారణమయి యుండ, ఆమెను దూషించియేమి?

పునర్దర్శనము—ధైర్యసాహసములు

చిత్రాంగిని మరల చూచెదవి కలపడి రంగము (V-iii). రాజు క్రమముగా నామె దుష్కృతమును దెలిసికొనెను. కాలరుద్రునివలె నామె కడకుపోయి కాంచన్ని మూర్ఛనుండి యామెను లేపఁ జొచ్చెను సారంగధరుని నిరాదరణము వలనను, తాను చేసిన మహాపాపములని భీతిచేతను, ఇదిగాక తన ప్రాణ కాంతుని ఁ బంపించి క్షణమయినను భరింపఁజాలనను చింతచేతను, ఆమె మనస్సునందలి పాటవము క్షీణించినది. మనస్సు కలవరము చెందుటయే కాక, హృదయము చెదరిపోయెను, ధైర్యము వాసెను. ఇట్టి దుస్థితి యందు రాజామెను లేపి, క్రూరపుంజూపు చూచి, ప్రశ్నింపఁ దొడఁగెను. ఆమె స్థితి యంతయు గ్రహించి తన యంత్యము మూడినదని వెత చెందుచున్నను, ప్రాణ మందలి యాశచే కపటోపాయములు పన్నుట కారంభించెను కాని యట్టి సమయమందుఁగూడ నామెకు మనోనిశ్చలత కలదనుమాట మెచ్చఁదగినది. అన్నిటికంటె నొకవిషయము చిత్రమయినది పటమెట్లు తన పడకపైకి వచ్చె ననియు దానియందు కన్నీరు కురిపించినమాట యేమనియు రాజడిగినపుడామె ప్రత్యుత్తరమేమని చెప్పవచ్చును? మహాభయకంపితురాలయినను, ధైర్యము వహించి, కపట కృత్యము నభినయించి యా ముదుసలిని ముసుపటివలె మోస

పుచ్చుకొనుచు, ప్రియహృత్పుటమును భేదసము బొనర్పఁజాలు కటాక్ష వీక్షణము ప్రసరింపఁ జేసి, నవ్వి—

"అహా! తెలిసెను వెఱ్ఱిరాజా! ఇంతెఱుఁగవా? ఇది యంతయు రత్నాంగి కృత్రిమము. నాదాసిని లోఁజేసికొని నేను నిర్మింపకొనిన నా పథకపై దీని వేయించి వానిపాపుర మొందుంచునట్లు చేసితిని కదా!"

అట్టి సమయమందతని భుజముపై చేయి వైచి యతనిని మోహింపఁజేయ యత్నించుటయే యద్భుతము.

ఈ త్తరమునందలి యాదివర్ణములును అంత్యవర్ణములును సంకేతింపఁబడిన రహస్యము రాజునకుఁ దెలిసినపుడు, తన మహాపరాధమునొప్పికొని, "ఆహాహా! దైవమా" అని మూర్ఛిల్లును. ఇంతలో తెలివి రాఁగా, రాజామెను తలవరుల కిమ్మని యుత్తరువు చేయును.

"ఏ విచారణము లేకయే, యే విమర్శనము లేకయే......కత్తులు కటార్లు వేసిన మూఁత తొట్టిలో దీని నుంచి దిన మొక నాలుగైదుమార్లు దొరలించి యెనిమిది దినములకు ప్రాణము పోవునట్లు చేయుము."

చిత్రాంగి "అయ్యో! అయ్యో!—" అని క్రిందపడి తన్నుకొనును. ఆమె మతి యెంతో సేపి మనోవేదనమును భరింపఁజాలదు. కాని మఱునాటి క్షణమందే సారంగధరుని రక్షసమయము దాఁటిపోయెనని చెప్పిరి. తన కుమార రత్నము గతించిన వార్త వినినంతనే రాజు "హా కుమారా, సారంగధరా" యని మూర్ఛిల్ల, చిత్రాంగియు కృశించి శల్యమయి యుండిన హృదయమునకు తన ప్రాణనాథుఁడు ఖండింపబడె ననువార్త వినఁబడిన క్షణమే యామెయు ప్రాణము వాసినది.

దాసి, "అప్పలారా! ఈ దేవి ప్రాణములు పోయినవి"

చిత్రాంగి యింత హఠాత్తుగా మరణ మొందుట యొక వింతకాదు. ఆ కుసుమ కోమలి మనస్విదనలచే పేలవమయిన, నామె ప్రాణములు వాసె నిక్క నాశ్చర్యమేమి!

ప్రాత్రౌచిత్యసమర్థనము

ఇంతవరకు చిత్రాంగి చరిత్రము సమాప్తమయినది. ఆమెను గూర్చి యోచించిన విచార ముద్భవించును. చిత్రాంగి యొక్క ప్రేమ యతిగాఢమైనచో నామెను దూషింప వచ్చునా ? విజ్ఞానవతియు సౌందర్యవతియు యువతియునగు [illegible]ంచిన మహాపురుషుని కొఱకయి యింత ఘోరపాపమునకు సిద్ధపడెనుగా! ఆ[illegible] దేమున్నది? ఇంతకును జగదీశ్వరుఁ డంత మిక్కుటమగు ప్రేమ ప్ర[illegible] సృజించినపుడు నిరాయుధులగు మానవులను దూషించియేమి? కాని "అతి సర్వత్ర వర్జయేత్" అని శాస్త్రకారుఁడు చెప్పెను గాన, ఎవ్వరికయి [illegible] యతిప్రేమ కూడదని యనేకులు వాదించుట చూచితిమి. ప్రేమ యను [illegible] ప్రాణులకుఁగల పరస్పరానుబంధము. అట్టి పరస్పరమైత్రి [illegible]దే గాక యితర జీవులయందుఁ గూడ నుద్భవించుట స్వాభావి[illegible] పతులకుఁగాని, మాతా పుత్రులకుఁగాని, మిత్ర ద్వయమునకుఁ గాని [illegible] మిట్టిదియని వర్ణింప నాది శేషునకయినఁ దరమా? ఆ ప్రేమ [illegible] వలసినదే. ప్రేమ యనునది యెఱుఁగక పోవుటకంటె ప్రే[illegible] మంచిదని చెప్పిన యా మహాకవీశ్వరుని కెంత స్వాను[illegible]!

—o—

Chitrangi: A Study in Character[1]

BY PROF. T. VIRABHADRUDU

(*Osmania University, Hyderabad*)

Chitrangi is the romantic heroine of *Saranga-dhara*, a drama which is very popular on the South Indian stage There are different versions of the story, one of them being the Telugu drama of *Vishada Sarangadhara* (The Tragedy of Sarangadhara) by the late D. Krishnamacharlu of Bellary in which the author presents to us in his tragic heroine a most interesting study in character development. The

1. The Telugu essay on which the present article is based was written by me in 1916 and appeared in *The Andhra Patrika* Annual Number of that year. It can also be read in the 1927 Edition of *Vishada Sarangadhara* published by Messrs. D Krishnama-charlu and Brothers, Bellary, who quoted, with my consent, the whole essay in the Introduction The translations of extracts from the play, while attempting to be as faithful to the original as possible, are not literal in all places. They are, except in one or two cases, based on prose passages of which the drama is so full.-T.V.

story of the drama is briefly this. There was a certain king by name Rajanarendra (also Rajarajanarendra). Ratnangi and Chitragi were his two queens By the eldest he had a son, Sarangadhara, a young man of fine parts and steady character. Of the two queens, Chitrangi was the king's favourite She was very beautiful, as her name imports, and, barely sixteen years of age, was married to the king in his old days. Her charms were so great that, though she was originally intended for Prince Sarangadhara, the old king was tempted to make her his second wife. Chitrangi, however, had a secret love for Sarangadhara, even from the time, before her marriage, she saw his picture given her by the Brahmana who was deputed by King Rajanarendra to find out a suitable bride for his only son It so happened once that the King had to go on a hunting expedition. He expected to return to his capital in ten days, for he had to be at home a day before the Prince's birthday which was to be followed by his coronation. Sarangadhara was very clever and wise and attained now his twentieth year, and the old king wanted to put him on the throne, himself retiring from public duties. In the king's absence, Chitrangi at home was getting very uneasy, for being left alone, she began to think of Sarangadhara Her love, once suppressed, revived now with a mighty force and, unable to control it, she was waiting for an opportunity to see him. As ill-luck would have it, on a certain day Sarangadhara's

pigeon (he was very fond of pigeons) alighted on her palace and the young queen who was watching this from her royal apartments snatched the bird and kept in her room. The unwary Prince made up his mind to have it by going to his step-mother and asking for it. The warning given by his friend Subudhi, the Prime Minister's son, that a young prince of twenty should not visit a young queen of sixteen at her palace in the absence of the king, and that such a visit would surely land him in dangers, was of no avail. In the Prince's opinion, a step-mother was as much as a mother and there would be no room for suspicion or danger in such a visit So they met and Chitrangi revealed to him her heart and would not leave him unless he satisfied her heart's desire. Sarangadhara was adamant She adopted several ways to win him over but he was icy-cold. She threatened to report against him to her husband, the king, and he laughed at the idea. At last he escaped, but when the old king came home the report was made, a trial was held and the innocent Prince was declared guilty He was punished with loss of feet and hands, for his crime was a horrible one, committing rape on the queen and step-mother Chitrangi, however, soon regretted her revenge, for her love for Saranga not having left her, she could not be happy. Sense of guilt and shame was very heavy on her, and the king and, through him, the world discovered her guilt. The news arrived that the relief sent by the king to

save his son was too late and the cutting of the feet and hands was finished. Chitrangi's heart broke and she died.

At the outset, two or three points have to be noted as a preliminary to our discussion of Chitrangi's character. This essay deals with the character of this tragic heroine as depicted by Krishnamacharlu and does not consider the several versions of Chitrangi found in Telugu or in any other South Indian literature. Krishnamacharlu's Chitrangi is unique in Telugu dramatic fiction as a perfect type of tragic heroine. The author has a great title conferred on him by the public, 'Andhra Nataka Pitamaha' (Father of Andhra Drama), and it may be said that, though he has written several plays, this one character is enough to make him deserve that title. Secondly, this treatment should not be considered as a *justification* of her conduct. It is only an *explanation* or *interpretation* of her character and the circumstances which led to her crime. An 'appreciation' of the character of Othello is not necessarily a justification of his conduct, for no one would pretend to justify what is to human beings a beastly act, the murder of an innocent and chaste wife by her husband soon after the marriage. It is an attempt to understand the temper of Othello and to take note of the circumstances which involved him and his dear wife in an intrigue from which no escape was

humanly possible. In his preface to *Vishada Saranga-dhara* the author explains his attitude to Chitrangi He says there are two sources from which the plot is generally borrowed. One version says that as a result of the 'bride-search', the picture of Chitrangi was brought to King Rajanarendra, and bewitched by her beauty the old king married a girl originally intended for his son. In this the character of the King appears in a very bad light According to the second version, King Rajanarendra had two wives, Ratnangi and Chitrangi. Sarangadhara was born about ten years after the king's second marriage Thus Chitrangi, at the age of 95, fell in love with her step-son of 20, which is not quite credible Krishnamacharlu avoids these two extremes and tones down Chitrangi. When the king sent wise Brahma-nas to go to the various kingdoms to find out a suitable bride for his only son, they brought two pictures, one that of Chandrakala, daughter of the King of Vidarbha, and another that of Chitrangi, daughter of King Bhoja. The two girls looked so beautiful and clever that the king could not throw away either. So he chose to keep one for himself and that was Chitrangi. But Chitrangi told the Ambassador Brahmana that she loved Sarangadhara deeply and requested him to convey this news to the noble Prince. Unfortunately, the Brahmana in his enthusiasm for the 4,000 gold coins given him by the king for his precious embassy, forgot all about

Chitrangi's message to her lover, and the latter remained entirely ignorant of it. Mighty things often turn on a straw and Chitrangi's fate was thus determined by the fickle memory of this greedy Brahmana. Krishnamacharlu has introduced another innovation. Generally in Indian dramas we get a good deal of tragic element, but the drama suddenly gets a happy conclusion by the unforeseen arrival of a sage, prophet or god who can easily restore dead people to life by his magic touch. The author of *Vishada Sarangadhara* deliberately avoids this *deus ex machina* and allows the plot to end in a tragedy. Another change introduced in the story is that Rajanarendra is described as the king of Malwa while popular tradition associates the story with Rajahmundry. Rajanarendra of the play is identified with Rajarajanarendra, the great Andhra king and patron of learning. *Sarangadharunimetta*, the elevated place where Saranga was slain, is still shown and the nice buildings (now generally occupied by the highest officer of the place) overlooking the Godavari river is still called *Chitrangi-meda* (Chitrangi's palace). Though this point is not quite relevant to the present essay, it is brought in to show that the story of Sarangadhara is very popular in the Telugu country and Chitrangi is one of the best creations in Telugu drama.

Thus we see that the character of Chitrangi is the source of the tragedy of *Sarangadhara*. It is no

exaggeration to say Chitrangi is the soul of the drama. But there is no character in Telugu drama that we know of that is more severely condemned on moral grounds by the readers and spectators than Chitrangi, and there is no doubt that her conduct is shocking to any one with a little bias for morality. On analysis we find three aspects of this immorality. Firstly, she was unfaithful to the husband whom she married, or was married to. True it is that, before her marriage, her mind was fixed on Sarangadhara but once she married another person, she must have forgotten the old love, annihilated the old desire and must have been reconciled to her wedded husband. Secondly, she tried to seduce Sarangadhara who was in the relation of a son, and drag a saintly young man into immorality and sin. Thirdly, not content with this, she took revenge on him by aiming at his life and brought about the death of one whose virtuous character and control over passions would have been a model for the world to follow. Truly, these three acts are bad enough to make her one of the basest specimens of womanhood. But if we pause and see and make an attempt to get at her true character, this impression has to be altered to some extent. We have to look deep and understand her real nature and the change it underwent as the result of circumstances. In every great drama we get a close relation between plot and character, and we see an example of it here.

Chitrangi was a most accomplished woman. Her physical beauty was unparalleled. The daughter of King

Bhoja, she was very learned and was in possession of all royal virtues Her intellect was extraordinary. In the course of her father's enquiries regarding a worthy husband for his clever and accomplished daughter, the story of Sarangadhara reached her ears. His charming personality, wide learning, kindly virtues and spotless character were well known to all, and his story, told and retold by her friends, was music to her ears. On the top of this, she saw his beauty in the miniature given her by a Brahmana from Sarangadhara's country, who came to negotiate with her own father about her marriage with that far-famed Prince. The moment she saw his picture, she decided that she should be his life-companion She saw in him the shape which all her hopes assumed, the god whom her heart adored Below is an extract from one of her appeals to him in the famous Temptation Scene (Act II-1).

Sarangadhara ! Since the day that Brahmana gave me your picture, I have not been able to fathom the depths of my love. I would choose none else for my husband I would pray to a thousand deities to unite us in wedlock. Not one minute would I take away my thoughts from your world-bewitching beauty or world-wide reputation

A girl of such deep love and noble parts, a princess sixteen years old, was married against her will to an old king of nearly threescore ! No doubt the young

girl protested but to no purpose, for, her father, a great friend of Rajaraja, could not afford to displease him. Entreaties and threats and other strong measures proved too strong for her girlish protest. Thus the old man was forced on her. So far as she was concerned, it was a union 'of hands, not hearts' for Saranga was still enshrined in her heart. "Being confined to the royal palace she could not see him even once, but his image was ever present to her eyes." Probably if she knew at the time of the marriage that she could not at all get reconciled to her new lot, she would have, like Juliet, tried to resort to desperate methods. Another romantic heroine on a like occasion challenged her opponent by asking, "Has poison become a rarity in the world ? Are not swords within our reach ?" But a question arises If Chitrangi did not love her old husband, why should she pretend so much love whenever she meets him ? The answer is simple. As the young wife of one in dotage, she might have taken all liberty with the husband; he evidently fondled her too much. Or it might be that with a view to ward off any future danger, she lulled him to sleep, as it were For instance, when the king was ready to go on his hunting excursion, she said she would follow him. "The tigers and other wild beasts of the forest would not frighten her. She could not live in separation from her 'loving husband.' He might say it was only an absence of ten days but to her a day would mean an age." She however knows

that she is not sincere in all this flattery She recognises she is only acting a part. She confesses: "Alas! What a wrong path I have chosen, the path of hypocrisy and sin!"

We see Chitrangi for the first time in Act I - II when she is wading through among of heart. She is making strenuous efforts to suppress her love for Sarangadhara and divert her thoughts from him. She feels sincerely that her heart has now no reason to love him, as he is no longer a lover, on the other hand, the position is that of mother and son. She is trying honestly to kill that old desire and place herself on the road of pure morality But her mind is unsteady, as unsteady as the water drops on a lotus leaf The sentiments expressed below reveal to the reader the great conflict going on in her breast. Addressing her own heart, she says :

"Why should you choose this wicked path? True, you loved him once But now he is your son Why do you think of him now ?......Alas ! How helpless I am ! However much I try to combat it, this passion makes a salve of me "

and seeing, at that moment, Saranga's image in her hand, unable to stand the passion swelling up in her heart, she bewails her own fate thus

Alas ! How can I bear it" This world-seducing beauty is fixed for ever in my heart. What a pity that

such a treasure has been snatched away from me! What a perfection! There is no doubt the name Sarangadhara is well-deserved. Otherwise, the lustre of the full-moon, how could it be found here? No, that *Sarangadhara* (the Moon) has a dark spot! Or shall we compare him to another Sarangadhara (i. e., Siva). No good either. He (Siva) is never associated with pleasures, but being the God of Destruction is ever on the cremation ground My Sarangadhara is unrivalled ......O, that I should lose him! ...I shall shake off all fears and make an attempt to win him over. But will he agree to plunge into sin? Thus I think and think I doubt and pause' I sink and despair. Sometimes Hope pushes me forward : sometimes Sin makes me shudder. Alas, what a helpless condition !

While Chitrangi was in this state of mind, her old husband had to go on a hunting excursion to the Vindhya forest. The absence of the king and her solitude gave her full opportunities to feed on her old thoughts and thus did great service to the flower - arrowed god whose victim she had already become. She says . "When the husband is away for one day, the mind undergoes a great change But now ten days' solitude is in store for me. Can I cross this stream?" Her old love for Prince Sarangadhara suddenly rises, like a mountain stream in the flood season. When an excellent chance has arisen for fulfilling her old

suppressed desire, how can her heart keep silent now? Opportunity is a great factor in life and can play havoc with mortals however pious they may be. Are there not in the world men and women who pass for good and honest, simply because they have not been placed in circumstances which would tempt them to be otherwise? There are no doubt a few super-men who can perfectly control environment, but mortals generally are the creatures of circumstances. Poor Chitrangi was in this plight. For eight days after the old king's departure she was sleepless and tears were trickling down her cheeks. Her heart was about to burst and hence she decided to take this step :

I have adopted several ways to bring this passion under my control. I can wait no longer. If I take the initiative and offer myself, will he respond? How could I test this? He would not come to my palace even once so far. Can I attract him to this place? I shall, however, make bold to write a note with a double meaning. If in response to it he comes, the matter is settled. Otherwise it will be treated as an ordinary letter. Will he come when the Lord of my Heart—no, Lord of my Body—is not here? The Pandit Vibhuvasa must have spoken of me at that time. The noble Prince must have heard of my beauty and accomplishments. When a young woman of great charms offers herself, why, simply hints her willingness, can any one withstand the temp-

tation, be he a sage or a son (step-son) ? Here is my chance ! Now, who shall do this for me ? She must not be a talkative woman She must not be an idiot A clever, cunning creature is no good Yes, my maid Kamala is the only suitable person!

